శూద్రా (తజ్జాతి రఙ్గనా) ।	శూద్రా॥స్త్రీ॥౧ -తజ్జాతిః అఙ్గనా = శూద్రజాతి యందుఁ బుట్టిన స్త్రీపేరు. A woman of the *Sudra* tribe.
ఆభీరీతు మహాశూద్రీ (జాతిపుంయోగయో స్సమే)॥ ౨౭౩॥	ఆభీరీ - మహాశూద్రీ॥స్త్రీ॥ ౨ -జాతిపుంయోగయోః సమే=గొల్లజాతి స్త్రీకిని గొల్లనిపెండ్లామునకును పేళ్లు. A milk-woman or milkman's wife.
అర్యాణీ (స్వయ) మర్యా (స్యాత్)	అర్యాణీ-అర్యా॥స్త్రీ॥౨ - వైశ్యజాతియందుఁ బుట్టిన స్త్రీపేరు. A *Vaisya* woman.
క్షత్రియా క్షత్రియా ణ్యపి।	క్షత్రియా-క్షత్రియాణీ॥స్త్రీ॥౨-క్షత్రియజాతి యందుఁబుట్టి క్షత్రియునికిఁగాని మఱియొకనికిఁ గాని పెండ్లామయిన స్త్రీ. A *Kshatriya* woman.
ఉపాధ్యాయా ప్యుపా	ఉపాధ్యాయా-ఉపాధ్యాయీ॥స్త్రీ॥ ౨-తనంత

ధ్యాయీ
స్యాదాచార్యాఽపి
చ స్వతః)॥ ౨౭౪॥
ఆచార్యానీ (తుపుం
యోగే)
(స్యా) దర్యీ
క్షత్త్రియీ తథా।
ఉపాధ్యాయాన్యుపా
ధ్యాయీ
పోటా (స్త్రీపుంసల
క్షణా)॥ ౨౭౫॥
వీరపత్నీ వీరభార్యా
వీరమాతా తు వీర
సూః।
జాతాపత్యా ప్రజా
తాచ ప్రసూతాచ ప్ర
సూతికా॥ ౨౭౬॥
(స్త్రీ) నగ్నికా కోట
వీ (స్యా)
ద్దూతీసంచారికే(సమే)।
కాత్యాయన్య(ర్ధవృ
ద్ధా యా కాషాయవస
నాఽధవా)॥ ౨౭౭॥
సైరన్ధ్రీ (పరవేశ్మస్థా
స్వవశాశిల్పకారికా)।

టనే చదువుచెప్పెడి స్త్రీ. A female teacher.

ఆచార్యా॥స్త్రీ॥౧-తనంతటనేమంత్రవ్యాఖ్యానముచేసెడి స్త్రీ. A spiritual instructress.

ఆచార్యానీ॥స్త్రీ॥ ౧-తానుమూధురాలైనను, పుంయోగే=ఆచార్యుని పెండ్లామైన స్త్రీ. The wife of a spiritual preceptor.

అర్యీ॥స్త్రీ॥౧-తానుశూద్రదియయినను వైశ్యుని పెండ్లాముపేరు. Wife of a *Vaisya*.

క్షత్రియీ॥స్త్రీ॥ ౧ -తాను వైశ్యురాలయినను క్షత్రియుని పెండ్లాము పేరు. Wife of a *Kshatriya*.

ఉపాధ్యాయానీ-ఉపాధ్యాయీ॥స్త్రీ॥ ౨-ఉపాధ్యాయుని పెండ్లాము పేళ్లు. Wife of a tutor.

పోటా॥స్త్రీ॥౧-స్త్రీపుంసలక్షణా=స్త్రీపురుష లక్షణములుగల స్త్రీపేరు. A masculine woman.

వీరపత్నీ-వీరభార్యా॥స్త్రీ॥ ౨-వీరుని పెండ్లాము పేళ్లు. A hero's wife.

వీరమాతా॥బు॥-వీరసూః॥ స్త్రీ॥ ౨-వీరునితల్లి పేళ్లు. A hero's mother.

జాతాపత్యా-ప్రజాతా-ప్రసూతా- ప్రసూతికా (ప) ప్రసూతకా॥ స్త్రీ॥ ౪-బాలింతరాలిపేళ్లు. A woman recently delivered.

నగ్నికా(పా)లగ్నికా-కోటవీ॥స్త్రీ॥ ౨-దిసమొలతోనుండు స్త్రీపేళ్లు. A naked woman.

దూతీ-సంచారికా॥స్త్రీ॥౨-దూతిక పేళ్లు. A female messenger or go-between.

కాత్యాయనీ॥స్త్రీ॥ ౧ - ... అర్ధవృద్ధా=సగముముదిసి, కాషాయవసనా=కావిచీరకట్టి, అధవా=విధవయైయున్న స్త్రీపేరు.

సైరన్ధ్రీ॥స్త్రీ॥ ౧-స్వవశా=స్వతంత్రురాలై, పరవేశ్మస్థా=పరగృహముననుండి, శిల్పకారికా=గంధ

లేపనతిలకనిర్మాణాదులగుపనులుచేయు స్త్రీపేరు.

అసిక్నీ (స్యాదవృద్ధా యా ప్రేష్యా న్తఃపుర చారిణీ)॥ ౨౭॥

అసిక్నీ॥సీ॥ ౧ - అవృద్ధా=ముదుసలిగాక, ప్రేష్యా=రాజస్త్రీలుచెప్పినపనిచేయుచు,అన్తఃపుర చారిణీ=అంతఃపురముననుండు స్త్రీపేరు.

వారస్త్రీ గణికా వేశ్యా రూపాజీవాఽ (థ సాజనైః । సత్కృతా)వారముఖ్యా(స్యా)

వారస్త్రీ-గణికా-వేశ్యా-రూపాజీవా ॥సీ॥౪-లంజెపేళ్లు. A courtesan or harlot.

వారముఖ్యా ॥సీ॥ ౧ - జనైః=జనులచేత, సత్కృతా=సత్కరింపఁబడిన, సా=ఆ లంజెపేరు.

త్కుట్టనీ శమ్భలీ (సమే) ౨౮॥

కుట్టనీ-శమ్భలీ (పా) సమ్భలీ॥సీ॥ ౨-కుంటెనకత్తెపేళ్లు.లంజెనువిటునికిఁదార్చునది.A procuress.

విప్రశ్నికా త్వీక్షణికా దైవజ్ఞాఽ

విప్రశ్నికా - ఈక్షణికా-దైవజ్ఞా॥ సీ॥ ౩-వేల్పులసానిపేళ్లు. శుభాశుభములను దెలిసినది. A fortune-teller.

థ రజస్వలా । స్త్రీధర్మిణ్యవిరాత్రేయీ మలినీ పుష్పవత్యపి ॥ ఋతుమత్యప్యుదక్యాపి

రజస్వలా- స్త్రీధర్మిణీ-అవిః-ఆత్రేయీ- మలినీ-పుష్పవతీ - ఋతుమతీ-ఉదక్యా॥సీ॥ ౮-ముట్టయిన స్త్రీపేళ్లు. A woman in her courses.

స్యాద్రజః పుష్పమార్తవమ్ ।

రజః॥న॥-పుష్పమ్-ఆర్తవమ్ ॥న॥ ౩-ముట్టునెత్తురుపేళ్లు. The courses.

శ్రద్ధాలు ర్దోహదవతీ

శ్రద్ధాలుః-దోహదవతీ॥సీ॥ ౨ - గర్భవశమున మంచివస్తువులను గోరు స్త్రీపేళ్లు. వేవిళ్లుగలది A pregnant woman longing for anything.

నిష్కలా విగతార్తవా॥ ౨౯॥

నిష్కలా (ప) నిష్కలీ-విగతార్తవా॥సీ॥ ౨-ముట్లుడిగినస్త్రీపేళ్లు. A woman past child-bearing.

ఆపన్నసత్త్వా స్యాద్గుర్విణ్యన్తర్వత్నీ చ గర్భిణీ ।

ఆపన్నసత్త్వా-గుర్విణీ-అన్తర్వత్నీ-గర్భిణీ॥సీ॥ ౪-గర్భిణీ స్త్రీపేళ్లు. A pregnant woman.

(గణికాదేస్తు)గాణిక్యం గార్భిణం యౌవతం (గణే)॥ ౩౦॥

గాణిక్యమ్ - గార్భిణమ్ - యౌవతమ్ ॥ న॥ ౩-గణికాదేః గణే = వరుసగా గణికా సమూహమునకును (An assemblage of harlots); గర్భిణీ

పునర్భూర్దిధిషూ(రూ
ఢా ద్వి)
స్తస్యాదిధిషుః (పతిః)।
(సతు ద్విజో)ఽగ్రేది
ధిషుః (సైవయస్య కు
టుమ్బినీ)॥ ౨౮౩॥

కానీనః (కన్యకాజాత
స్సుతో)
ఽథసుభగాసుతః।సౌ
భాగినేయః
(స్యా) త్పారస్త్రైణే
య (స్తుపరస్త్రియాః)॥
పైతృష్వసేయః (స్యా
త్) పైతృష్వస్రీయశ్చ
(పితృష్వసుః)।
(సుతో మాతృష్వసు
శ్చైవం)

వైమాత్రేయో విమా
తృజః॥ ౨౮౫॥
అథబాన్ధకినేయస్స్యా
ద్బన్ధుల శ్చాసతీసుతః।
కౌలటేయః కౌలటేరో
(భిక్షుకీ తు సతీ యది॥
తదా) కౌలటినేయో

సమూహామునకును,—of pregnant women; యువతీ సమూహామునకును,—of young women.

పునర్భూః-దిధిషూః॥ స్త్రీ॥ ౨-ద్విః=రెండుమార్లు, ఊఢా=పెండ్లాడిన స్త్రీ పేళ్లు. A virgin widow re-married.

దిధిషుః॥ పు॥ ౧ - తస్యాః పతిః=దాని రెండవ మగని పేరు. Her second husband.

అగ్రేదిధిషుః॥ పు॥ ౧-ఆమాఱుమనువు దాని యందు బిడ్డలఁగన్న ద్విజుని పేరు. One to whom she has borne children.

కానీనః॥ ౧-కన్యకాజాతః సుతః=పెండ్లి కాని పడుచుకొడుకు. Son of an unmarried woman.

సుభగాసుతః-సౌభాగినేయః॥పు॥౨-భాగ్యవంతురాలి కొడుకు పేళ్లు. Son of an auspicious mother.

పారస్త్రైణేయః॥పు॥ ౧-పరస్త్రియాః=పరస్త్రీకిఁబుట్టిన కొడుకుపేరు. Son by another's wife.

పైతృష్వసేయః-పైతృష్వస్రీయః॥ పు॥ ౨ - పితృష్వసుః=తండ్రితోఁబుట్టినదాని కొడుకు పేళ్లు. మేనత్తకొడుకు. Paternal aunt's son.

మాతృష్వసుః సుతశ్చ ఏవమ్=తల్లితోఁబుట్టిన దానికొడుకును ఇట్లే, మాతృష్వసేయః-మాతృష్వస్రీయః, అనఁబడును. Maternal aunt's son.

వైమాత్రేయః-విమాతృజః॥ పు॥ ౨ - సవతి తల్లికొడుకు పేళ్లు. Step-mother's son.

బాన్ధకినేయః - బన్ధులః - అసతీసుతః- కౌలటేయః-కౌలటేరః॥ పు॥ ౫-జంకులాఁడికొడుకు పేళ్లు. A bastard. Son of a disloyal wife.

కౌలటినేయః-కౌలటేయః॥పు॥౨-పతివ్రతయై, భిక్షార్థముగా గృహములనుగూర్చి సంచారము

ఉస్యాత్కౌలటేయో౽ (పిచాత్మజః)।

చేయు స్త్రీయొక్క కొడుకునకును పేళ్లు. A son of a female beggar.

ఆత్మజ స్తనయస్సూను స్సుతః పుత్త్రః

ఆత్మజః-తనయః-సూనుః-సుతః-పుత్త్రః॥పు॥ ౫-కొడుకుపేళ్లు. A son.

(స్త్రియాం త్వమీ॥ ౨౮॥ ఆహుర్దుహితరం సర్వే)

అమీసర్వే=ఈ ౫-ను, స్త్రియామ్=స్త్రీలింగమందును వర్తించి, దుహితరమాహుః=కూఁతుపేళ్లగును. అపుడు, ఆత్మజా-తనయా-సూనుః-సుతా-పుత్త్రీ-పుత్రికా-దుహితా ॥ఋ॥ అనిరూపంబులు. A daughter.

ఉపత్యం తోకం (తయో స్సమే)।

అపత్యమ్-తోకమ్॥ న॥ ౨ - కొడుకునకును కూఁతునకును సమానమైనపేళ్లు. Offspring.

(స్వజాతే) త్వౌరసౌరస్య

ఔరసః-ఔరస్యః॥ పు॥ ౨-స్వజాతే=సవర్ణవివాహస్త్రీయందుఁ దనవలనఁబుట్టినకొడుకుపేళ్లు. A legitimate son. [Father.

తాతస్తుజనకఃపితా॥

తాతః-జనకః-పితా॥ ఋ, పు॥ ౩-తండ్రిపేళ్లు.

జనయిత్రీ ప్రసూర్మాతా జననీ

జనయిత్రీ-ప్రసూః-మాతా॥ ఋ॥ - జననీ॥సీ॥ ౪-తల్లిపేళ్లు. Mother. [ళ్లు. Sister.

భగినీ స్వసా।

భగినీ-స్వసా॥ ఋ, సీ॥ ౨-తోఁబుట్టినదానిపే

ననన్దాతు (స్వసా పత్యుః)

ననన్దా[సా]ననాన్దా॥ఋ, సీ॥ ౧-మగనికితోఁబుట్టినదానిపేరు. ఆఁడుబిడ్డ. Husband's sister.

నప్త్రీ పౌత్రీ (సుతాత్మజా)॥ ౨౯॥

నప్త్రీ[సా]నప్తా॥ఋ॥-పౌత్రీ॥ సీ॥ ౨ - సుతాత్మజా=కొడుకుకూఁతునకును, కూఁతుకూఁతునకును పేళ్లు. మనుమరాలు. Grand-daughter.

(భార్యాస్తుభ్రాతృవర్గస్య) యాతరః (స్యుః పరస్పరమ్)।

యాతరః॥ఋ,సీ,బ॥ ౧-భ్రాతృవర్గస్య=తోడఁబుట్టినవారియొక్క, భార్యాస్తు=పెండ్లాలు,పరస్పరమ్=తమలోఁదమకుపేరు. తోడికోడండ్రు.

ప్రజావతీ భ్రాతృజాయా (brother's wife)

ప్రజావతీ-భ్రాతృజాయా॥సీ॥౧-తోడఁబుట్టినవాని పెండ్లాముపేళ్లు. అన్నపెండ్లామని కొందఱు.

మాతులానీ తు మాతులీ॥ ౩౦॥

మాతులానీ-మాతులీ॥ సీ॥ ౨ - మేనమామపెండ్లాముపేళ్లు. Maternal uncle's wife.

(పతిపత్న్యోః ప్రసూః) శ్వశ్రూః
శ్వశ్రూః॥ స్త్రీ॥ ౧-పతిపత్న్యోః ప్రసూః=మగని తల్లికిని ఆలితల్లికిని పేరు. అత్త. Mother-in-law.

శ్వశురస్తు పితా తయోః ।
శ్వశురః॥ పు॥ తయోఃపితా = మగనితండ్రికిని ఆలితండ్రికినిపేరు. మామ. Father-in-law.

(పితుర్భ్రాతా) పితృవ్య(స్స్యాత్)
పితృవ్యః॥ పు॥ ౧ - పితుర్భ్రాతా=తండ్రితోఁ బుట్టినవానిపేరు. Paternal uncle.

(మాతుర్భ్రాతా తు) మాతులః॥ ౨౯-౧॥
మాతులః॥ పు॥ ౧-మాతుర్భ్రాతా=తల్లితోఁ బుట్టినవానిపేరు. మేనమామ. Maternal uncle.

స్యాలా(స్స్యుర్భ్రాతరః పత్న్యాః)
స్యాలాః [పా] శ్యాలాః॥ పు, బ॥ ౧-పత్న్యాః భ్రాతరః=పెండ్లాముతోఁ బుట్టినవారిపేరు. బావమఱఁదులు. Wife's brothers.

(స్వామినో) దేవృదేవరౌ ।
దేవా॥ ఋ॥ - దేవరః॥ పు॥ ౨-స్వామినః=పెనిమిటితోఁ బుట్టినవారిపేళ్లు. Husband's brother.

స్వస్రీయో భాగినేయ (స్స్యాత్)
స్వస్రీయః-భాగినేయః॥ పు॥ ౨-తోఁడఁబుట్టినదానికొడుకుపేళ్లు. మేనల్లుఁడు. Sister's son.

జామాతా (దుహితుః పతిః)॥ ౨౯-౨॥
జామాతా॥ పు, ఋ॥ ౧ - దుహితుః పతిః = కూఁతుమగనిపేరు. అల్లుఁడు. Son-in-law.

పితామహః పితృపితా
పితామహః॥ పు॥-పితృపితా॥ ఋ॥ ౨-తండ్రితండ్రిపేళ్లు. తాత. Paternal grand-father.

(తత్పితా) ప్రపితామహః ।
ప్రపితామహః॥ పు॥ ౧ - తత్పితా=తాతతండ్రి. ముత్తాత. Paternal great grand-father.

(మాతు)ర్మాతామహా(ద్యేవం)
ఏవమ్ = ఇట్లే, మాతామహః = తల్లితండ్రి, Maternal grand-father; ప్రమాతామహః తల్లితాత, Maternal great grand-father. అనఁబడుదురు. ఇవి॥ పు॥

సపిణ్డా(స్తు) సనాభయః॥ ౨౯-౩॥
సపిణ్డాః-సనాభయః॥ పు॥ ౨-ఏడుతరములకు లోఁబడినజ్ఞాతులపేళ్లు. Kinsmen.

సమానోదర్య సోదర్య సగర్భ్య సహజాః
సమానోదర్యః-సోదర్యః-సగర్భ్యః-సహజః॥ పు॥ ౪-ఒకతల్లికొడుకులపేళ్లు. A brother of the

(స్సమాః) ।

whole blood.

సగోత్రబాన్ధవజ్ఞాతి బన్ధుస్వస్వజనా (స్సమాః)॥

సగోత్రః-బాన్ధవః-జ్ఞాతిః-బన్ధుః-స్వః-స్వజనః-పు॥ ౬-ఒక గోత్రముగలజ్ఞాతులపేళ్లు. A distant kinsmen.

జ్ఞాతేయం బన్ధుతా (తేషాం క్రమాద్భావ సమూహయోః) ।

జ్ఞాతేయమ్॥న॥౧-బన్ధుతా॥స్త్రీ॥౧-ఈరెండును క్రమాత్ =వరుసగా, తేషాంభావసమూహయోః = జ్ఞాతిభావమునకును (Relationship), బంధుసమూహమునకును (Aggregate of kinsmen). జ్ఞాతిభావమనఁగా చుట్టఱికము. [పేళ్లు. Husband.

ధవః ప్రియః పతిర్భర్తా జారస్తూపపతి (స్సమౌ)॥ ౩౫॥

ధవః-ప్రియః-పతిః - భర్తా॥ ఋ, పు॥ మగని జారః-ఉపపతిః॥ పు॥ ౨-ఱంకు మగనిపేళ్లు. Paramour.

(అమృతే జారజః) కుణ్డో An adulterine.

కుణ్డః॥ పు॥ ౧-అమృతే=మగఁడుజీవించియుండఁగా, జారజః = ఱంకుమగనికిఁ బుట్టినకొడుకు.

(మృతే భర్తరి) గోలకః। A widow's bastard.

గోలకః॥ పు॥ ౧-భర్తరిమృతే = మగఁడు చనిపోయిన వెనుక ఱంకుమగనికిఁ బుట్టిన కొడుకు.

భ్రాత్రీయో భ్రాతృజో

భ్రాత్రీయః(పా)భ్రాతృవ్యః-భ్రాతృజః॥పు॥౨-తోడఁబుట్టినవానికొడుకుపేళ్లు. A brother's son.

(భ్రాతృ భగిన్యౌ) భ్రాతరావుభౌ॥ ౩౬॥

భ్రాతరౌ॥ ఋ, పు, ద్వి॥ ౧-భ్రాతృభగిన్యౌఉభౌ = తోడఁబుట్టిన యన్న చెల్లెండ్రకుఁ గాని, తమ్ముఁడు అక్కలకుఁగానిపేరు. Brother & sister.

మాతాపితరౌ పితరౌ మాతరపితరౌ ప్రసూజనయితారౌ ।

మాతాపితరౌ॥ ఋ॥ -పితరౌ॥ ఋ॥ -మాతరపితరౌ॥అ॥[ప]ఋ॥- ప్రసూజనయితారౌ॥ఋ,పు,ద్వి॥ ౪-తల్లిదండ్రులపేళ్లు. Father and mother.

శ్వశ్రూశ్వశురౌ శ్వశురౌ

శ్వశ్రూశ్వశురౌ-శ్వశురౌ॥ పు, ద్వి॥ ౨-అత్తమామలకు పేళ్లు. Husband's or wife's father & mother.

పుత్త్రౌ (పుత్త్రశ్చ దుహితా చ)॥ ౩౭॥

పుత్త్రౌ॥పు,ద్వి॥ ౧-పుత్త్రశ్చదుహితాచ=కొడుకునకును కూఁతునకునుపేళ్లు. Son and daughter.

దమ్పతీజమ్పతీజాయాపతీభార్యాపతీ (చతౌ)।	దమ్పతీ-జమ్పతీ - జాయాపతీ - భార్యాపతీ ॥ పు, ద్వి॥౪-ఆలుమగలపేళ్లు. Husband & wife.
గర్భాశయో జరాయుః (పుం) స్యుల్బంచ కలలో(ఽస్త్రియామ్)॥ ౨౯౮॥	గర్భాశయః-జరాయుః॥ఉ[స]న్,పు॥౨-గర్భమును చుట్టుకొనియున్న మావిపేళ్లు, Womb. ఉల్బమ్॥న॥-కలలః॥ప్న॥-౨-శుక్లశోణితములుగూడినపిండము, Embryo. ౪-మావిపేళ్లనికొందఱు.
సూతిమాసో వైజననో	సూతిమాసః-వైజననః॥పు॥ ౨-బిడ్డగను నెల పేళ్లు. The last month of gestation.
గర్భో భ్రూణ (ఇమౌ సమౌ)। తృతీయాప్రకృతి శ్శణ్ఢః క్లీబః పణ్డో నపుంసకమ్। ౨౯౯॥	గర్భః-భ్రూణః॥పు॥౨-గర్భముపేళ్లు. Fetus. తృతీయాప్రకృతిః॥స్త్రీ॥-శణ్ఢః [షా] షణ్ఢః॥ పు॥ - క్లీబః - పణ్డః॥పు॥-నపుంసకమ్॥ న ॥ ౫-నపుంసకుని పేళ్లు. A eunuch.
శిశుత్వం శైశవం బాల్యం	శిశుత్వమ్-శైశవమ్ - బాల్యమ్ ॥ న ॥ 3-పదియాఱేండ్లకు లోపలివయస్సుపేళ్లు. Childhood.
తారుణ్యం యౌవనం (సమే)।	తారుణ్యమ్-యౌవనమ్॥ న ॥౨-మంచివయస్సు పేళ్లు. Youth or manhood.
(స్యాత్) స్థావిరం (తు) వృద్ధత్వం (వృద్ధసఙ్ఘేఽపి) వార్ధకమ్॥ 300॥	స్థావిరమ్-వృద్ధత్వమ్- వార్ధకమ్ (పా) వార్ధక్యమ్॥న॥3-ఏఁబదియేండ్లకుమీఁది ముదిమివయస్సుపేళ్లు.Old age.వార్ధకమ్॥౧-వృద్ధసఙ్ఘేఽపి=వృద్ధుల సమూహమునకును పేరు. Assemblage of old men.
పలితం (జరసా శౌక్ల్యం కేశాదౌ)	పలితమ్ ॥న॥ ౧-కేశాదౌ=వెండ్రుకలు మొదలయినవానియందలి, జరసా=ముదిమిచేత, శౌక్ల్యమ్=తెల్లదనముపేరు. Greyness of hair.
విస్రసా జరా।	విస్రసా-జరా॥స్త్రీ॥౨ - మిక్కిలి ముదిమిపేళ్లు. Decrepitude. ముందుఁజెప్పఁగలఉత్తానశయాదిశబ్దములకు“ త్రిషు జరావరాః” అను చోలింగముప్రాయఁబడును.
(స్యా) దుత్తానశయా డిమ్భా స్తనపా (చ) స్త	ఉత్తానశయా - డిమ్భా - స్తనపా॥ఆ॥- స్తనంధయీ॥ ౪-చన్నుగుడుచు చిన్నపాపపేళ్లు. An

నంధయీ॥ ౩౦౧॥	infant.
బాల (స్తుస్యా) న్మాణవకో	బాలః-మాణవకః॥ ౨-పదియాణేండ్లకులోఁబడినవయస్సుగలవానిపేళ్లు. A child.
వయస్థ స్తరుణో యువా।	వయస్థః-తరుణః - యువా ॥ న్ ॥ ౩ -ప్రాయపువానిపేళ్లు. A young man.
ప్రవయాః స్థవిరో వృద్ధో జీనో జీర్ణో జరన్నపి॥	ప్రవయాః॥స్॥-స్థవిరః - వృద్ధః - జీనః-జీర్ణః-జరన్॥త్॥౬-ముదిసినవానిపేళ్లు. An old man.
వర్షీయాన్ దశమీ జ్యాయాన్	వర్షీయాన్॥స్॥-దశమీ॥న్॥-జ్యాయాన్॥స్॥ ౩-మిక్కిలిముదిసినవానిపేళ్లు. One very aged.
పూర్వజ స్త్వగ్రియో ఽగ్రజః।	పూర్వజః-అగ్రియః [పా] అగ్రిమః-అగ్రజః॥ ౩-అన్నపేళ్లు. Elder brother; first born. అగ్ర్యః-అగ్రీయః, అనియు రూపములు.
జఘన్యజే (స్యుః) కనిష్ఠయవీయో ఽవరజానుజాః॥ ౩౦౩॥	జఘన్యజః-కనిష్ఠః - యవీయాన్॥ స్ ॥ - అవరజః-అనుజః॥౫-తమ్ముని పేళ్లు. Younger brother. కనీయాన్-కన్యసః-యవిష్ఠః,అనియురూపములు.
అమాంసో దుర్బలశ్ఛాతో	అమాంసః-దుర్బలః-ఛాతః [పా] శాతః॥ ౩-బక్కవానిపేళ్లు. చిక్కినవాఁడు. Feeble; thin.
బలవాన్ మాంసలో ఽంసలః।	బలవాన్॥త్॥-మాంసలః- అంసలః॥ ౩-బలిసినవానిపేళ్లు. Strong; lusty.
తున్దిల స్తున్దిభ స్తున్దీ బృహత్కుక్షిః పిచణ్డిలః॥ ౩౦౪॥	తున్దిలః- తున్దిభః [పా] తున్దికః-తున్దీ॥ న్॥-బృహత్కుక్షిః-పిచణ్డిలః [పా] పిచిణ్డిలః ॥ ౫-పెద్దకడుపుగలవానిపేళ్లు. Corpulent; pot-bellied.
అవటీటో ఽవనాటశ్చావభ్రటో నతనాసికే।	అవటీటః-అవనాటః-అవభ్రటః-నతనాసికః॥ ౪-చప్పిడి ముక్కుగలవానిపేళ్లు. Flat-nosed.
కేశవః కేశికః కేశీ	కేశవః-కేశికః-కేశీ॥న్॥ ౩-మంచివెండ్రుకలుగలవానిపేళ్లు. Having much or fine hair.
వలినో వలిభ (స్సమౌ)॥ ౩౦౫॥	వలినః - వలిభః ॥ ౨ - ముదిమిచేత ముడతలుపడిన చర్మముగలవానిపేళ్లు. Flaccid.
వికలాఙ్గస్తు పోగణ్డః	వికలాఙ్గః-పోగణ్డః [పా] అపోగణ్డః॥౨-అంగ

హీనునిపేళ్లు. Deformed.

ఖర్వో హ్రస్వశ్చ వామనః ।

ఖర్వః-హ్రస్వః-వామనః॥ ౩-పొట్టివానిపేళ్లు. A dwarf.

ఖరణాస్స్యాత్ఖరణసో విగ్ర (స్తు) గతనాసికః॥ ౩౦౬॥

ఖరణాః॥స్॥-ఖరణసః॥ ౨-వాఁడిముక్కుగల వానిపేళ్లు. Sharp-nosed.

విగ్రః [పా] విఖ్యః-గతనాసికః॥ ౨-ముక్కుపోయినవానిపేళ్లు. Noseless.

ఖురణాస్స్యాత్ఖురణసః

ఖురణాః॥స్॥-ఖురణసః॥ ౨-బుఱ్ఱముక్కుగల వానిపేళ్లు. Potato-nosed.

ప్రజ్ఞుః ప్రగతజానుకః ।

ప్రజ్ఞుః [పా] ప్రజ్ఞః-ప్రగతజానుకః॥ ౨-ఒకటి కొకటి యెడముగల మోకాళ్లుగల వానిపేళ్లు. Bandy-legged.

ఊర్ధ్వజ్ఞు రూర్ధ్వజానుః (స్యాత్)

ఊర్ధ్వజ్ఞుః [పా] ఊర్ధ్వజ్ఞః-ఊర్ధ్వజానుః॥ ౨-పొడుగుమోఁకాళ్లుగలవానిపేరు. Long-shanked.

సంజ్ఞు స్సంహతజానుకః॥ ౩౦౭॥

సంజ్ఞుః[పా]సంజ్ఞః-సంహతజానుకః॥ ౨-ముట్టిమోకాళ్లుగలవానిపేళ్లు. Knock-kneed.

స్యా దేడే బధిరః

ఏడః-బధిరః॥ ౨-చెవిటివానిపేళ్లు. Deaf.

కుబ్జే గడులః

కుబ్జః - గడులః॥ ౨-ఱొమ్మునఁగాని వీపునఁగాని కణితిగలపొట్టివాఁడు. Hump-backed.

కుకరే కుణిః ।

కుకరః-కుణిః (ప) కూణిః॥ ౨-ఈచఁబోయిన చేతుగలవానిపేళ్లు. Having a withered arm.

పృశ్ని రల్పతనౌ

పృశ్నిః - అల్పతనుః॥ ౨-అల్పదేహముగల వానిపేళ్లు. కుఱుమట్టపు అలిపిరివాఁడు. Small, short or thin.

శ్రోణః పఙ్గౌ

శ్రోణః- పఙ్గుః॥ ౨ - పిచ్చకుంటువానిపేళ్లు. A cripple.

ముణ్డస్తు ముణ్డితే॥

ముణ్డః-ముణ్డితః॥ ౨ - బోడివానిపేళ్లు. Bald; close-shaved.

వలిరః కేకరే

వలిరః-కేకరః॥ ౨ - మెల్లకంటివానిపేళ్లు. Squint-eyed.

ఖోడే ఖఞ్జః

ఖోడః-ఖఞ్జః॥ ౨-కాలుకుంటివానిపేళ్లు. Lame.

(స్త్రిషు జరావరాః) ।

జరావరాః త్రిషు = జరా శబ్దమునకు వెనుకఁ జెప్పిన శబ్దములన్నియు ఖఞ్జశబ్దమువఱకు ॥ త్రి॥

జటులః కాలకః పిప్లు
స్తిలక స్తిలకాలకః ॥ ౩౦౯॥

జటులః [పా] జడులః-కాలకః-పిప్లుః-తిలకః-తిలకాలకః॥పు॥ ౫-తిలకాకారములయిన నల్లమచ్చలపేళ్లు. పుట్టుమచ్చలు. A freckle or mole.

అనామయం స్యా దారోగ్యం

అనామయమ్ ఆరోగ్యమ్॥ న॥ ౨-రోగము లేక యుండుటపేళ్లు. Health.

చికిత్సా (రుక్ప్రతిక్రియా)।

చికిత్సా-రుక్ప్రతిక్రియా॥స్త్రీ॥ ౨-రోగమునకుఁ బ్రతిక్రియచేయుటపేరు. Medical treatment.

భేషజౌషధభైషజ్యా
న్యగదో జాయు (రిత్యపి)॥ ౩౧౦॥

భేషజమ్-ఔషధమ్-భైషజ్యమ్॥న॥-అగదః-జాయుః॥ పు॥ ౫-మందుపేళ్లు. Medicament.

(స్త్రీ) రుగ్రుజా చోపతాప రోగ వ్యాధి గదా ఽమయాః।

రుక్ ॥ జ్ ॥ - రుజా॥ స్త్రీ ॥ - ఉపతాపః-రోగః-వ్యాధిః - గదః - ఆమయః॥ పు॥ ౭-రోగముపేళ్లు. A disease.

(పుమాన్) యక్ష్మాక్షయ శ్శోషః

యక్ష్మా॥ న్ ॥-క్షయః-శోషః॥ పు॥౩-క్షయరోగముపేళ్లు. Pulmonary consumption.

ప్రతిశ్యాయ స్తు పీనసః॥ ౩౧౧॥

ప్రతిశ్యాయః-పీనసః॥ పు॥ ౨-పీనసపడిసెముపేళ్లు. Catarrh.

(స్త్రీ) క్షుత్క్షుతం క్షవః (పుంసి)

క్షుత్ ॥ధ్,స్త్రీ॥ - క్షుతమ్॥ న॥ - క్షవః॥ పు॥౩-తుమ్ముపేళ్లు. Sneezing.

కాస స్తు క్షవథుః (పుమాన్)।

కాసః[పా] కాశః-క్షవథుః॥ పు॥ ౨-దగ్గుపేళ్లు. Cough.

శోఫ స్తు శ్వయథు శ్శోథః

శోఫః-శ్వయథుః-శోథః [పా] శోషః॥ పు॥౩-వాపుపేళ్లు. Intumescence.

పాదస్ఫోటో విపాదికా॥ ౩౧౨॥

పాదస్ఫోటః॥పు॥-విపాదికా॥స్త్రీ॥ ౨-కాళ్లుపగులుకుష్ఠభేదముపేళ్లు. Kibe.

కిలాసం సిధ్మ

కిలాసమ్-సిధ్మ॥న్॥ [పా] సిధ్మమ్॥న॥ ౨-సిబ్బెముపేళ్లు. Blotch.

కచ్ఛ్వాం(తు) పామ పామే విచర్చికా।

కచ్ఛూః - పామా॥ న్ ॥ - పామా॥ఆ॥-విచర్చికా॥స్త్రీ॥ ౪-గజ్జిపేళ్లు. Scab.

కణ్డూః ఖర్జూశ్చ క

కణ్డూః-ఖర్జూః-కణ్డూయా॥ స్త్రీ॥ ౩-తీఁటపేళ్లు.

ణ్డూయా	Itch.
విస్ఫోటః పిటక (స్త్రిషు)॥ ౩౦౩॥	విస్ఫోటః॥పు॥-పిటకః॥త్రి॥ ౨-పొక్కుల పేళ్లు. బొబ్బలు. Boil.
వ్రణో (ఽస్త్రియా) మీర్మ మరుః (క్లీబే)	వ్రణః॥ పు॥ - ఈర్మమ్-అరుః॥న,న॥౩-పుంటి పేళ్లు. Sore or wound.
నాడీవ్రణః (పుమాన్)।	నాడీవ్రణః॥పు॥౧-సెలవేసిన పుంటి పేరు. Ulcer.
కోఠో మణ్డలకం	కోఠః॥పు॥-మణ్డలకమ్॥న॥ ౨-మండలాకారమయినకుష్ఠు పేళ్లు. ఎఱ్ఱపులుము. Leprosy with round spots.
కుష్ఠ శ్విత్రే	కుష్ఠమ్-శ్విత్రమ్॥న॥ ౨-తెల్లకుష్ఠు పేళ్లు. తెల్ల [పులుము. Leprosy.
దుర్నామకా ఽర్శసీ॥ ౩౦౪॥	దుర్నామకమ్-అర్శః॥న,న॥ ౨-మూలవ్యాధి పేళ్లు. Hemorrhoids.
ఆనాహ (స్తు) విబన్ధ (స్స్యాత్) Epistasis.	ఆనాహః-విబన్ధః [పా] నిబన్ధః॥పు॥ ౨-ఇరువాయిగట్టురోగము పేళ్లు. మలమూత్రములుగట్టుట.
గ్రహణీరుక్ ప్రవాహికా।	గ్రహణీరుక్॥జ॥-ప్రవాహికా॥సీ॥ ౨- గ్రహణి పేళ్లు. Diarrhœa.
ప్రచ్ఛర్దికా వమి(శ్చ స్త్రీ పుమాంస్తు) వమథు (స్సమాః)॥ ౩౦౫॥	ప్రచ్ఛర్దికా-వమిః[పా]వమీ॥సీ॥ -వమథుః॥పు॥ ౩-వాంతి పేళ్లు. కక్కు వ్యాధి. Vomitting.
(వ్యాధిభేదా) విద్రధిః (స్త్రీ) జ్వర మేహ భగన్దరాః।	విద్రధిః॥సీ॥కడుపులోఁబుట్టుబల్లగడ్డ,An internal abscess. జ్వరః॥పు॥జ్వరము, Fever. మేహః॥పు॥ ప్రమేహము, Gonorrhœa. భగన్దరః॥ పు॥ చూడరానితావునఁ బుట్టు భగందరమను వ్రణము. Fistula in ano. ఈ ౪ ను, వ్యాధిభేదములు.
అశ్మరీ మూత్రకృచ్ఛ్రం (స్యాత్)	అశ్మరీ ॥సీ॥=Stone. మూత్రకృచ్ఛ్రమ్॥ న ॥=Strangury. ౨ - మూత్రకృచ్ఛ్రము పేళ్లు. నీరువిడువఁగూడని తెవులు.
(పూర్వే శుక్రావధే స్త్రిషు)॥ ౩౦౬॥	ఇది మొదలుకొని శుక్రావధేః=శుక్రం రేతోఽ రేతసిచ' అను శుక్రశబ్దము వఱకు, పూర్వే=ముం

దుఁజెప్పఁగల శబ్దములన్నియు ॥ త్రి॥

రోగహార్యగదఙ్కారో భిషగ్వైద్యౌచికిత్సకే।

రోగహారీ॥ న్॥-అగదఙ్కారః - భిషక్॥ జ్॥-వైద్యః-చికిత్సకః॥ ౫-వైద్యుని పేళ్లు. Physician.

వార్తో నిరామయః కల్య ఉల్లాఘో (నిర్గతో గదాత్)॥ ౩౧౭॥

వార్తః-నిరామయః-కల్యః॥ ౩-రోగము లేనివాని పేళ్లు, Healthy. ఉల్లాఘః॥ ౧-గదాత్ నిర్గతః=రోగము తీఱిన వాని పేళ్లు. Recovered from sickness.

గ్లాన గ్లాస్నూ ఆమయావీ వికృతో వ్యాధితో ఽపటుః। ఆతురో ఽభ్యమితో ఽభ్యాన్తః (సమౌ) పామనకచ్ఛురౌ॥ ౩౧౮॥

గ్లానః - గ్లాస్నుః ॥ ౨ - చిక్కిన వాని పేళ్లు, Emaciated or weak. ఆమయావీ ॥ న్ ॥ - వికృతః-వ్యాధితః - అపటుః-ఆతురః - అభ్యమితః-అభ్యాన్తః॥ పు॥ ౮-తెవులుగలవాని పేళ్లు. Diseased.
పామనః - కచ్ఛురః॥ ౨ - గజ్జిగలవాని పేళ్లు. Scabby.

దద్రుణో దద్రురోగీ (స్యా)

దద్రుణః-దద్రురోగీ॥ న్ ॥-౨-దద్రువను కుష్ఠభేదముగలవాని పేళ్లు. Afflicted with herpes.

దర్శో రోగయుతో ఽర్శసః।

అర్శోరోగయుతః-అర్శసః ॥ ౨-మూలరోగముగలవాని పేళ్లు.—with hemorrhoids.

వాతకీ వాతరోగీ (స్యా)

వాతకీ॥ న్॥-వాతరోగీ॥ న్॥ ౨-వాతరోగముగలవాని పేళ్లు.—with gout or rheumatism.

త్సాతిసారో ఽతిసారకీ॥ ౩౧౯॥

సాతిసారః-అతిసారకీ॥ న్॥ ౨-అతిసార రోగముగలవాని పేళ్లు.—with dysentery.

(స్యుః) క్లిన్నాక్షే చుల్ల చిల్ల పిల్లాః (క్లిన్నే ఽక్ష్ణి చాప్యమీ)।

క్లిన్నాక్షః - చుల్లః - చిల్లః - పిల్లః॥ ౪-తడిసిన కన్నులుగలవాని పేళ్లు, Blear-eyed. అమీ=ఈ ౪ శబ్దములు, క్లిన్నే అక్ష్ణి = తడిసిన కంటియందును వర్తించును. Diseased eye. [వానిపేళ్లు. Insane.

ఉన్మత్త ఉన్మాదవతి

ఉన్మత్తః-ఉన్మాదవాన్॥ త్॥ ౨-వెఱ్ఱియెత్తిన

శ్లేష్మలః శ్లేష్మణః కఫీ॥ ౩౨౦॥

శ్లేష్మలః-శ్లేష్మణః-కఫీ॥ న్॥ ౩-శ్లేష్మవ్యాధిగలవాని పేళ్లు. తెమడ తెవులు. Phlegmatic.

న్యుబ్జో (భుగ్నే రుజా)

న్యుబ్జః॥ ౧॥ రుజా=రోగముచేత, భుగ్నే=వక్రమయిన వాని పేరు. Gibbous from disease.

వృద్ధనాభౌ తుణ్డిల తుణ్డిభౌ ।	వృద్ధనాభిః - తుణ్డిలః - తుణ్డిభః॥ ౩-పొడవైన బొడ్డుగలవాని పేళ్లు. Having an elevated navel.
కిలాసీ సిధ్మలో	కిలాసీ॥న్॥-సిధ్మలః॥ ౨ - సిబ్బెముగలవాని పేళ్లు. Having blotches.
ఽన్ధోఽదృ	అన్ధః-అదృక్॥శ్॥ ౨-గుడ్డివాని పేళ్లు. Blind.
ఙ్మూర్ఛాలే మూర్త మూర్ఛితౌ॥ ౩_౨౧॥	మూర్ఛాలః-మూర్తః-మూర్ఛితః॥ ౩-మూర్ఛరోగముగలవాని పేళ్లు, Fainting.
శుక్రం తేజో రేతసీ చ బీజ వీర్యేన్ద్రియాణి చ।	శుక్రమ్[పా]శుక్లమ్-తేజః॥స్॥-రేతః॥స్॥-బీజమ్-వీర్యమ్-ఇన్ద్రియమ్॥న॥౬-రేతస్సు పేళ్లు. Seed.
మాయుః పిత్తం	మాయుః॥పు॥-పిత్తమ్॥న॥-౨-పైత్తము పేళ్లు. Bile.
కఫః శ్లేష్మా	కఫః-శ్లేష్మా॥న్,పు॥ ౨-కఫము పేళ్లు. Phlegm.
(స్త్రియాం తు) త్వగసృగ్వరా॥ ౩_౨౨॥	త్వక్॥చ్॥-అసృగ్వరా[పా]అసృగ్ధరా॥స్త్రీ॥-౨-చర్మము పేళ్లు. The skin.
పిశితం తరసం మాంసం పలలం క్రవ్య మామిషమ్ ।	పిశితమ్-తరసమ్ - మాంసమ్-పలలమ్ -క్రవ్యమ్-ఆమిషమ్॥ న॥ ౬-మాంసము పేళ్లు. Flesh. మాంసామిషశబ్దములు ౨-ను॥ పు॥ అనికొందఱు.
ఉత్తప్తం శుష్కమాంసం(స్యాత్)వల్లూరం (త్రిలిఙ్గకమ్)॥ ౩_౨౩॥	ఉత్తప్తమ్-శుష్కమాంసమ్॥న॥-వల్లూరమ్॥త్రి॥ ౩-ఎండినమాంసము పేళ్లు. Dry flesh.
రుధిరేఽసృ ల్లోహితాస్రరక్త క్షతజ శోణితమ్।	రుధిరమ్-అసృక్॥జ్॥-లోహితమ్-అస్రమ్-రక్తమ్-క్షతజమ్-శోణితమ్॥న॥౭-నెత్తురు పేళ్లు. Blood.
వృక్కాగ్రమాంసం	వృక్కా [పా] బుక్కా॥ స్త్రీ॥-అగ్రమాంసమ్॥ న॥ ౨ - శ్రౌతమునందు వృక్యమని ప్రసిద్ధమైన మంచిమాంసము పేళ్లు. The thorax.
హృదయం హృత్	హృదయమ్-హృత్॥ ద్, న॥ ౨-గుండెకాయ పేళ్లు, హృదయకమలము. The heart. వృక్కాదులు ౪ ను గుండెకాయపేళ్లని కొందఱందురు.
మేదస్తు వపా వసా॥ ౩_౨౪॥	మేదః॥స్,న॥ ౧ -హృదయమునందున నస్థులయందుండెడు మెదడు, The marrow of bones. వపా॥

సీ॥ ౧-బొజ్జక్రింద కోకవలెనుండు పొరమాంసము, The skin of the intestines. వసా॥సీ॥౧-అన్ని మాంసములలో మేలైన క్రొవ్వు, The serum of flesh. ఈ 3 ను పర్యాయములని కొందఱందురు.

పశ్చాద్గ్రీవాసిరా మన్యా

మన్యా॥సీ॥౧-పశ్చాద్గ్రీవాసిరా=పెడతలనుండు బోలునరము. Muscle at the nape of the neck.

నాడీతు ధమనిస్సిరా।

నాడీ-ధమని-[పా]ధమనీ-సిరా [పా] శిరా॥సీ॥ 3-సామాన్యముగా బోలునరముల పేళ్లు. A nerve.

తిలకం క్లోమ

తిలకమ్-క్లోమ॥న్॥[ప]క్లోమమ్॥న॥౨-కడుపులోనొక ప్రక్క నెఱ్ఱనై యుండు మాంసవిశేషము పేళ్లు. నీరుతిత్తియనికొందఱు. The bladder.

మస్తిష్కం గోర్దం

మస్తిష్కమ్-గోర్దమ్॥న॥౨-మెదడు. The brain.

కిట్టం మలో (౽స్త్రియామ్) ॥ ౩౨౫॥

కిట్టమ్॥న॥-మలః॥పు॥౨-క్రొవ్వు, రేతస్సు, నెత్తురు, మెదడు, మూత్రము, విష్ఠ, గులిమి, చీమిడి, తెమడ, కన్నీరు, కంటిపుసి, చెమట, అనుపండ్రెడు మలముల పేళ్లు. An excretion.

అన్త్రం పురీతత్

అన్త్రమ్[పా]ఆన్త్రమ్-పురీతత్॥న॥౨-పేగుల పేళ్లు. పురీతచ్ఛబ్దము పుంలింగమును. Entrails.

గుల్మ స్తు ప్లీహా (పుంస్యథ)

గుల్మః-ప్లీహా॥న్,పు॥౨-కడుపున నెడమదిక్కున పచ్చనై యుండుమాంసవిశేషము. Spleen.

వస్నసా। స్నాయుః (స్త్రియాం)

వస్నసా[ప]స్నసా-స్నాయుః॥సీ॥౨-సన్నపు నరముల పేళ్లు. A tendon or muscle.

కాలఖణ్డయకృతీ (తు నమే ఇమే)॥ ౩౨౬॥

కాలఖణ్డమ్-యకృత్॥న॥౨-కడుపున(గుడి ప్రక్కనున్న నల్లనిమాంసవిశేషము. The liver.

సృణికాస్యన్దినీ లాలా

సృణికా [పా] సృణీకా - స్యన్దినీ - లాలా॥సీ॥ 3-నోటిజొల్లు పేళ్లు. Saliva.

దూషికా (నేత్రయోర్మలమ్)।

దూషికా [పా] దూషీకా॥ సీ॥ ౧-నేత్రయోః మలమ్=కంటిపుసిపేరు. The rheum of the eyes.

[నాసామలం తు సిం

సింఘాణం=చీమిడి, the mucus of the nose.

ఘూణం పింజూషం కర్ణ
యో ర్మలమ్]
మూత్రం ప్రస్రావ
ఉచ్చారావ స్కరౌశ
మలం శకృత్ ॥ పురీష
గూథే వర్చస్క (మస్త్రీ)
విష్ఠా విషా (స్త్రియాం)।
(స్యా)త్కర్పరకపా
లో (౽స్త్రీ)
కీకసం కుల్య మస్థి చ॥
(స్యా చ్ఛరీరాస్థ్ని) క
ఙ్కాలః
(పృష్ఠాస్థ్ని తు) కశే
రుకా।
(శిరోస్థ్ని తు) కరోటిః
(స్త్రీ)
(పార్శ్వాస్థని తు) ప
ర్శుకా॥ 3౨౯॥
అఙ్గం ప్రతీకో౽ వయ
వో౽పఘనో౽
థ కలేబరమ్। గాత్రం
వపుస్సంహననంశరీరం
వర్ష్మవిగ్రహః॥ 33౦॥
కాయో దేహః (క్లీబ
పుంసోః స్త్రియాం)మూ
ర్తి స్తను స్తనూః।
పాదాగ్రం ప్రపదం
పాదః ప దఙ్ఘ్రి శ్చర

పింజూషం=గుమిలి, ear-wax.

[పేళ్లు. Urine.

మూత్రమ్॥న॥-ప్రస్రావః॥పు॥ ౨-మూత్రము
ఉచ్చారః-అవస్కరః॥పు॥-శమలమ్-శకృత్-
పురీషమ్-గూథమ్॥ప్న॥-వర్చస్కమ్॥ప్న॥-విష్ఠా-
విట్॥ష॥[ప] విట్॥శ్,సీ॥ ౯ - అమేధ్యము పేళ్లు.
Fæces.

కర్పరః॥ పు॥-కపాలః॥ ప్న॥ ౨-తలయెముక
తునుక పేళ్లు. The skull-bone. [Bone.

కీకసమ్-కుల్యమ్-అస్థి॥ న॥ 3 - ఎముక పేళ్లు.

కఙ్కాలః॥పు॥౧-(చర్మమాంసరహితమైఒక
టితో నొకటికూడుకొనియున్న) శరీరాస్థి=ఒడలి
యెముకలసమూహము పేరు. The skeleton.

కశేరుకా ॥ సీ ॥ ౧-పృష్ఠాస్థి = వెన్నెముక
పేరు. The back-bone.

కరోటిః ॥ సీ ॥ ౧ - శిరోస్థి= తలపుఱ్ఱెపేరు.
The skull; cranium.

పర్శుకా॥ సీ॥౧ - పార్శ్వాస్థని= ప్రక్కయెముక
పేరు. A rib.

అఙ్గమ్॥న॥-ప్రతీకః-అవయవః-అపఘనః॥ పు॥
౪-కరచరణాద్యవయవముల పేరు. A limb.

కలేబరమ్-గాత్రమ్-వపుః॥న్॥-సంహననమ్-
శరీరమ్-వర్ష్మ॥న్,న॥ - విగ్రహః - కాయః॥పు॥-
దేహః॥ప్న॥-మూర్తిః-తనుః-తనూః॥ సీ॥ ౧౨-ఒ
డలిపేళ్లు.తనుశబ్దము సొంతనపుంసకమునుకలదు.
The body.

పాదాగ్రమ్-ప్రపదమ్॥న॥ ౨- పాదముయొక్క
కొనపేళ్లు. మీగాళ్లు. Point of the foot.

పాదః-పత్॥ద్॥-అఙ్ఘ్రిః॥పు॥-చరణః॥ప్న॥౪-పా

ణో(ఽస్త్రియామ్)॥
(తద్గ్రన్థీ) ఘుటికే గు
ల్ఫౌ
(పుమా) న్పార్ష్ణి (స్త
యో రధః)।
జఙ్ఘాతు ప్రసృతా
జా నూరుపర్వాష్ఠీవ
(ద(స్త్రియామ్)॥ ౩౩౨॥
సక్థి(క్లీబేపుమా) నూరు
(స్తత్సన్ధిః పుంసి) వ
ఙ్క్షణః।
గుదంత్వపానంపాయు
(ర్నా)
వస్తి(ర్నా భేరధో ద్వ
యోః)॥ ౩౩౩॥
కటో (నా) శ్రోణిఫలకం
కటిః శ్రోణిః కకుద్మ
తీ।
(పశ్చా) న్నితమ్బః
(స్త్రీకట్యాః)
(క్లీబేతు) జఘనం (పు
రః)॥ ౩౩౪॥
(కూపకౌతునితమ్బస్థౌ
ద్వయహీనే) కుకున్దరే।
(స్త్రియాం) స్ఫిచౌ క
టిప్రోథౌ
వుపస్థో (వక్ష్యమాణ

దము పేళ్లు. A foot.

ఘుటికా॥స్త్రీ॥-గుల్ఫః॥పు॥ ౨-పాదముయొక్క పార్శ్వములయందుండు బుడిపి. చీలమండ. The ancles.

పార్ష్ణిః॥పు॥ [ప]పార్ష్ణీ॥స్త్రీ॥౧-తయోరధః=ఆచీలమండక్రిందిప్రదేశము పేరు, మడమ. A heel.

జఙ్ఘా-ప్రసృతా॥స్త్రీ॥ ౨-పిక్క పేళ్లు. The shank.

జాను॥న॥ [ప] జానుః॥పు॥-ఊరుపర్వ॥ న్,న॥-అష్ఠీవత్॥న్న॥ ౩-మోంకాలిపేళ్లు, A knee.

సక్థి॥న॥-ఊరుః॥పు॥ ౨-తొడపేళ్లు. A thigh.

వఙ్క్షణః॥పు॥ ౧ - తత్సన్ధిః=ఆతొడలకునుపిఱుందులకును సంధిపేరు, గజ్జలనుట. The groin.

గుదమ్-అపానమ్॥ న॥--పాయుః॥ పు॥ ౩-గుదస్థానము పేళ్లు. The anus.

వస్తిః॥పు॥ ౧ - నాభేరధః=బొడ్డుక్రిందిపొత్తికడుపుపేరు. The abdomen. [The hip.

కటః॥పు॥ - శ్రోణిఫలకమ్॥న॥ ౨-మొలపేళ్లు.

కటిః[పా]కటీ-శ్రోణిః [పా] శ్రోణీ-కకుద్మతీ॥స్త్రీ॥ ౨-పిఱుందులపేళ్లు. Loins. ఈ ౪ మొలపేళ్లును.

నితమ్బః॥ పు॥ ౧-స్త్రీకట్యాః = స్త్రీలయొక్క మొలకు, పశ్చాత్=వెనుకదిక్కున నున్నప్రదేశమునకుపేరు. పిఱుందు. A woman's buttocks.

జఘనమ్॥న॥౧-పురః=స్త్రీలమొలముందరిప్రదేశముపేరు, మడికట్టు. Mons veneris.

కుకున్దరమ్॥న॥౧-నితమ్బస్థౌ=ఆండుదానిపిఱుందులమీందనుండు, కూపకౌ=గుంతలపేళ్లు. Cavities of the loins.

స్ఫిక్॥చ్, స్త్రీ॥-కటిప్రోథః॥పు॥ ౨-పిఱుందులపైనియున్నతప్రదేశముల పేళ్లు. The buttocks.

ఉపస్థః॥పు[ప]న॥౧-వక్ష్యమాణయోః=ముం

యోః) ॥ ౩౩౫ ॥

దుఁజెప్పఁగల యోనిశిశ్నముల పేరు. Organs of generation of either sex.

భగం యోని(ర్ద్వయోః)

భగః॥న॥-యోనిః॥స్త్రీ॥౨-యోని పేళ్లు. Vulva.

శిశ్నో మేఢ్రో మేహన శేఫసీ ।

శిశ్నః-మేఢ్రః॥పు॥[ప] మేఢ్రమ్॥న॥-మేహనమ్-శేఫః॥స్॥[ప] శేఫమ్॥న॥ ౪-శిశ్నము పేళ్లు. Penis.

ముష్కో ఽణ్డకోశో వృషణః

ముష్కః-అణ్డకోశః[ప] అణ్డః-కోశః-వృషణః॥పు॥౩-వృషణముల పేళ్లు. The scrotum and the testicles.

(పృష్ఠవంశాధరే) త్రికమ్ ॥ ౩౩౬ ॥

త్రికమ్॥న॥ ౧-పృష్ఠవంశాధరే=వెన్నెముకకు దిగువనున్న ప్రదేశము పేరు. The end of the spine.

పిచణ్డ కుక్షీ జఠరోదరం తున్దం

పిచణ్డః[పా]పిచిణ్డః-కుక్షిః॥పు॥ - జఠరమ్॥స్త్రీ॥ ఉదరమ్-తున్దమ్॥న॥ ౫-కడుపు పేళ్లు. The belly.

స్తనౌ కుచౌ ।

స్తనః-కుచః॥పు॥౨-చన్నుల పేళ్లు. The paps.

చూచుకంతు కుచాగ్రం (స్యాత్)

చూచుకమ్॥ స్త్రీ॥-కుచాగ్రమ్॥ న॥ ౨-చను మొనల పేళ్లు. A nipple.

(నసా) క్రోడం భుజాన్తరమ్ ॥ ౩౩౭ ॥ ఉరో వత్సం చ వక్షశ్చ

క్రోడమ్॥స్త్రీ॥-భుజాన్తరమ్॥న॥ ౨-చేతుల నడుము పేళ్లు. ఉరః॥స్॥-వత్సమ్-వక్షః॥స్, న॥ ౩-ఱొమ్ము పేళ్లు. The bosom.

పృష్ఠం (తు చరమం తనోః) ।

పృష్ఠమ్॥న॥ ౧-తనోః=శరీరముయొక్క, చరమమ్=వెనుకటిపార్శ్వము పేరు. The back.

స్కన్ధో భుజశిరోఽంసో (ఽస్త్రీ)

స్కన్ధః॥పు॥-భుజశిరః॥న్, న॥-అంసః॥స్త్రీ॥ ౩-మూఁపు పేళ్లు. A shoulder; Scapula.

(సన్ధీ తస్యైవ) జత్రుణీ ॥ ౩౩౮ ॥

జత్రు॥న॥ ౧ - తస్యైవ = ఆ మూఁపుయొక్క, సన్ధీ=సంధుల పేరు. The collar bones.

బాహుమూలే (ఉభౌ) కక్షౌ

బాహుమూలమ్॥న॥-కక్షః॥ పు॥ ౨ - చంక పేళ్లు. The arm-pit.

పార్శ్వ (మస్త్రీ తయో రధః) ।

పార్శ్వమ్॥స్త్రీ॥౧-తయోరధః=ఆ చంకలకుదిగువనున్న ప్రదేశము పేరు, ప్రక్క. A side.

మధ్యమం చావలగ్నం చ మధ్యో (ఽస్త్రీ)

మధ్యమమ్-అవలగ్నమ్ - మధ్యః॥ స్త్రీ॥ ౩ - నడుము పేళ్లు. The waist.

(ద్వాపరౌద్వయోః)॥ ౩౭౯॥

పరౌ ద్వౌ=ముందుఁజెప్పఁబడు భుజబాహుశబ్దములు ౨-ను, ద్వయోః = పుంస్త్రీలింగములు.

భుజబాహూ ప్రవేష్టో దోః

భుజః - బాహుః-ప్రవేష్టః-దోః॥ స్, పు॥ [ప] దోః॥స్,న॥[ప]దోషా॥స్త్రీ॥౪-చేతులపేళ్లు. An arm.

(స్యా) త్కఫోణి స్తు కూర్పరః।

కఫోణిః॥పు[ప] స్త్రీ॥-కూర్పరః[పా]కర్పరః॥పు॥ ౨-మోఁచేతిపేళ్లు. An elbow.

(అస్యోపరి) ప్రగణ్డ (స్స్యాత్)

ప్రగణ్డః॥ పు॥ ౧-అస్యోపరి=చంకవఱకునున్న మోఁచేతిమీఁదిచేతిపేరు. Humerus.

ప్రకోష్ఠ (స్తస్య చాప్యధః) ॥ ౩౮౦॥

ప్రకోష్ఠః॥పు॥౧-తస్యఅధః=మణికట్టువఱకునున్న మోఁచేతిక్రిందటి ముంజేతిపేరు. A fore-arm.

(మణిబన్ధాదాకనిష్ఠం కరస్య)కరభో(బహిః)।

కరభః॥పు॥ ౧-మణిబన్ధాత్=మణికట్టు మొదలు, ఆకనిష్ఠమ్=చిటికెనవ్రేలివఱకు, కరస్య=చేతియొక్క, బహిః=వెలుపలిభాగము. Metacarpus.

పఞ్చశాఖశ్శయః పాణి

పఞ్చశాఖః-శయః [పా] శమః-పాణిః॥పు॥ ౩-మణికట్టునుండి వ్రేళ్లతోఁగూడిన చేయి. A hand.

స్తర్జనీస్యాత్ప్రదేశినీ॥ ౩౮౧॥

తర్జనీ - ప్రదేశినీ[పా]ప్రదేశనీ॥ స్త్రీ॥ ౨-జుట్టన వ్రేలిపేళ్లు. A fore-finger.

అఙ్గుల్యః కరశాఖా (స్స్యుః)

అఙ్గులీ[ప]అఙ్గులిః-కరశాఖా॥ స్త్రీ॥ ౨-సామాన్యముగా వ్రేళ్లపేళ్లు. Fingers.

(పుంస్య)ఙ్గుష్ఠః ప్రదేశినీ। మధ్యమాఽనామికా(చాపి) కనిష్ఠా (చేతి తాః క్రమాత్) ౩౮౨॥

అఙ్గుష్ఠః॥పు॥పెనువ్రేలు, The thumb. ప్రదేశినీ॥స్త్రీ॥జుట్టనవ్రేలు, Fore finger. మధ్యమా॥ స్త్రీ॥ నడిమివ్రేలు, Middle finger. అనామికా॥స్త్రీ॥దర్భవ్రేలు, Ring finger. కనిష్ఠా॥స్త్రీ॥[పా]కనిష్ఠికా, కన్యసా, కనీసీ, కనీనికా=చిటికెనవ్రేలు. Litte finger.

పునర్భవః కరరుహో నఖో(ఽస్త్రీ) నఖరో(ఽస్త్రియామ్)।

పునర్భవః [పా] పునర్నవః-కరరుహః॥ పు॥-నఖః॥పు॥-నఖరః॥పు॥[ప]త్రి॥౪-గోరుపేళ్లు, A nail.

ప్రాదేశ తాలగోకర్ణా (స్తర్జన్యాదియుతే తతే। ౩౮౩॥ అఙ్గుష్ఠే.)

ప్రాదేశః॥పు॥=లొడితెడు, Spithama. తాలః॥పు॥, గోకర్ణః॥పు॥=జుత్తిలి, ఈ౩-ను, తర్జన్యాదియుతే=వరుసగా, జుట్టనవ్రేలు, నడిమివ్రేలు, దర్భవ్రేళ్ల

తోఁగూడి, తతే=పఱుపఁబడిన, అఙ్గుష్ఠే=పెనువ్రేలి చేతఁ గొలిచిన, ౩-కొలతలకుపేళ్లు. A short span.

(సకనిష్ఠే స్యా)ద్వితస్తి ర్ద్వాదశాఙ్గులః। A long span.

వితస్తిః॥పు[ప]సీ॥-ద్వాదశాఙ్గులః॥పు॥ ౨-సకనిష్ఠే స్యాత్=చిటికెనవ్రేలితోఁగూడ పఱుపఁబడిన పెనువ్రేలిచేఁ గొలిచిన కొలతపేళ్లు. జానెఁడు.

(పాణౌ) చపేట ప్రతల ప్రహస్తౌ (విస్తృతాఙ్గులౌ)॥ ౩౮౪॥

చపేటః-ప్రతలః-ప్రహస్తః॥ పు॥ ౩-విస్తృతాఙ్గులౌ = చాఁచినవ్రేళ్లుగల యఱచేతి పేళ్లు. The palm with extended fingers.

(ద్వౌసంహతౌ) సంహతలః (ప్రతలౌవామదక్షిణౌ)।

సంహతలః[సా]సింహతలః॥పు॥౧-సంహతౌ=చాఁచిన వ్రేళ్లుగలిగికూడియున్న, ద్వౌవామదక్షిణౌ ప్రతలౌ=ఎడమ కుడి చేతులు రెంటికిని పేరు. అనఁగా మొక్కెడుచేతులు. Both such palms joined.

(పాణిర్నికుబ్జః) ప్రసృతి

ప్రసృతిః॥ సీ [ప] పు॥ ౧-నికుబ్జః=వంచఁబడిన, పాణిః = అఱచేతిపేరు, చేర, పుడిసిలియు, The palm bent as if to hold a liquid.

(స్తౌయుతౌ) వఞ్జలిః (పుమాన్)॥ ౩౮౫॥

అఞ్జలిః॥పు॥౧-యుతౌ=వంచికూర్చఁబడిన,తౌ= ఆరెండుచేతులుదోసిలి. Both such palms joined.

(ప్రకోష్ఠే విస్తృతకరే) హస్తో

హస్తః॥ పు॥ ౧-విస్తృతకరే=చాఁపఁబడిన యఱచేయిగల, ప్రకోష్ఠే=ముంజేతిపేరు,మూర, A cubit.

(ముష్ట్యాతుబద్ధయా। స) రత్ని (స్స్యాత్)

రత్నిః॥పు [ప] సీ॥ ౧-ముడువఁబడినయఱచేతి తోఁగూడినమూరపేరు,పిడికిమూర. A short cubit.

దరత్ని(స్తునిష్కనిష్ఠేన ముష్టినా)॥ ౩౮౬॥

అరత్నిః॥పు [ప]సీ॥ ౧-నిష్కనిష్ఠేన=చాఁచిన చిటికెన వ్రేలుగల, ముష్టినా = పిడికిలితోఁగూడిన యామూరపేరు. A cubit from the elbow to the tip of the little finger.

వ్యామో(బాహ్వోస్సకరయో స్తతయో స్తిర్యగన్తరమ్)।

వ్యామః॥పు॥ ౧-సకరయోః=అఱచేతులతోఁ గూడుకొని, తిర్యక్=అడ్డముగా, తతయోః= చాఁపఁబడిన, బాహ్వోః=భుజములయొక్క, అన్తరమ్=నడుముపేరు, బార. A fathom. Orgya.

(ఊర్ధ్వవిస్తృతదోః

పౌరుషమ్॥త్రి॥ ౧-ఊర్ధ్వవిస్తృతదోఃపాణినృ

పాణిర్నృమానే) పౌరుషం త్రిషు॥ ౩౮౭॥	మానే=మీఁదికిఁజాఁపఁబడిన బాహువులతోఁగూడిన యఱచేతులుగలపురుషుని ప్రమాణమునకు పేరు, మానిసిచేయెత్తు పొడవు. The measure of a man's reach.
కణ్ఠో గలో ఽథ	కణ్ఠః-గలః॥పు॥ ౨-కుత్తుక పేళ్లు. The throat.
గ్రీవాయాం శిరోధిః కన్ధరే (త్యపి) ।	గ్రీవా-శిరోధిః॥స్త్రీ॥-కన్ధరా॥ స్త్రీ॥ ౩-మెడ పేళ్లు. The neck.
కమ్బుగ్రీవా (త్రిరేఖాసా)	కమ్బుగ్రీవా॥స్త్రీ॥౧-త్రిరేఖా సా=మూఁడు రేఖలుగల యామెడపేరు. A conch-shaped neck.
ఽవటుర్ఘాటా కృకాటికా॥ ౩౮౯॥	అవటుః॥పు॥ - ఘాటా-కృకాటికా॥స్త్రీ॥ ౩- పెడతల పేళ్లు. Back of the neck.
వక్త్రాస్యేవదనం తుణ్డమాననం లపనం ముఖమ్ । (క్లీబే)	వక్త్రమ్-ఆస్యమ్ - వదనమ్-తుణ్డమ్ - ఆననమ్-లపనమ్-ముఖమ్॥న॥౬-నోటిపేళ్లు, మోము. The mouth ; the face.
ఘ్రాణంగన్ధవహో ఘోణా నాసాచ నాసికా॥	ఘ్రాణమ్॥న॥ - గన్ధవహః-ఘోణా-నాసా[పా] నస్యా-నాసికా॥స్త్రీ॥౫-ముక్కు పేళ్లు. The nose.
ఓష్ఠాధరౌ (తు) రదనచ్ఛదౌ దశనవాససీ ।	ఓష్ఠః-అధరః-రదనచ్ఛదః॥పు॥ - దశనవాసః॥స్, న॥ ౪-పెదవి పేళ్లు. The lips.
(అధస్తా) చ్చిబుకం	చిబుకమ్॥న॥౧-అధస్తాత్ =పెదవిదిగువనున్న గడ్డముపేరు. The chin.
గణ్డౌ కపోలౌ	గణ్డః-కపోలః॥ పు॥ ౨-చెక్కిళ్లపేళ్లు. The cheeks.
(తత్పరౌ) హనుః ॥ ౩౯౦॥	హనుః ॥స్త్రీ (ప) పు॥ ౧ - తత్పరౌ = ఆ చెక్కిళ్ల మీఁది భాగమునకుఁగాని వెనుకటిభాగమునకుఁగాని పేరు. వెలి దవుడలును. The jaw.
రదనా దశనా దన్తా రదా	రదనాః-దశనాః - దన్తాః-రదాః॥ పు, బ ॥ ౪-పండ్ల పేళ్లు. Teeth.
స్తాలు తు కాకుదమ్ ।	తాలు॥న్॥-కాకుదమ్॥ న॥ ౨ - దవుడలపేళ్లు, తాలువులు, The palate.
రసజ్ఞా రసనా జిహ్వా	రసజ్ఞా-రసనా-జిహ్వా॥స్త్రీ॥౩-నాలుకపేళ్లు. The [tongue.

(ప్రాన్తావోష్ఠస్య) సృక్కణీ॥ ౩౫౧॥

సృక్వన్॥[పా]సృక్విణీ॥న॥౧-ఓష్ఠస్య=పెదవియొక్క,ప్రాన్తౌ=కడపటిభాగముల పేరు. పెలవులు. The corners of the mouth.

లలాటమలికం గోధి

లలాటమ్-అలికమ్(ప)అలీకమ్॥న॥-గోధిః॥పు॥ ౩-నుదురుపేళ్లు. The forehead.

(ఊర్ధ్వే దృగ్భ్యాం) భ్రువౌ (స్త్రియామ్)।

భ్రూః॥స్త్రీ॥ ౧-దృగ్భ్యామూర్ధ్వే=కంటిమీఁది భాగములపేరు, కనుబొమలు. The eye-brows.

కూర్చ (మస్త్రీ భ్రువో ర్మధ్యం)

కూర్చమ్॥ప్న॥౧-భ్రువోర్మధ్యమ్=కనుబొమలనడుము పేరు. The space between the eye-brows.

తారకా(ఽక్ష్ణః) కనీనికా॥ ౩౫౨॥

తారకా-కనీనికా॥స్త్రీ॥౨-కంటినల్లగుడ్డు పేళ్లు. Pupil of the eye.

లోచనం నయనం నేత్ర మీక్షణం చక్షు రక్షిణీ। దృగ్దృష్టీ

లోచనమ్-నయనమ్-నేత్రమ్-ఈక్షణమ్-చక్షుః॥న॥-అక్షి॥న॥-దృక్॥శ్॥-దృష్టిః॥స్త్రీ॥ ౮-కన్నులపేళ్లు. An eye.

చాశ్రు నేత్రామ్బు రోదనం చాస్రమ స్రుచ॥

అశ్రు-నేత్రామ్బు-రోదనమ్-అస్రమ్(ప) అశ్రమ్-అస్రు॥౫-కన్నీళ్ల పేళ్లు. A tear.

అపాఙ్గౌ (నేత్రయోరన్తౌ)

అపాఙ్గః॥పు॥౧-నేత్రయోః=నేత్రములయొక్క, అన్తౌ=కడలపేరు,కడగన్ను. The outer corner of the eye.

కటాక్షోఽపాఙ్గదర్శనే।

కటాక్షః॥పు॥ ౧-అపాఙ్గదర్శనే=కడగంటి చూపుపేరు. A glance or side-look.

కర్ణ శబ్దగ్రహా శ్రోత్రం శ్రుతిః (స్త్రీ) శ్రవణం శ్రవః॥ ౩౫౪॥

కర్ణః-శబ్దగ్రహః॥పు॥-శ్రోత్రమ్॥న॥-శ్రుతిః॥స్త్రీ॥-శ్రవణమ్-శ్రవః॥స్,న॥ ౬-చెవులపేళ్లు. An ear.

ఉత్తమాఙ్గం శిర శ్శీర్షం మూర్ధా(నా)మస్తకో(ఽస్త్రియామ్)।

ఉత్తమాఙ్గమ్-శిరః॥స్॥-శీర్షమ్॥న॥-మూర్ధా॥న్,పు॥-మస్తకః॥ప్న॥(ప) మస్తః॥౫-తలపేళ్లు. శిరః-అనిఅకారాంతపుల్లింగమును. The head.

చికురఃకున్తలో వాలః కచః కేశ శ్శిరోరుహః॥

చికురః-కున్తలః-వాలః-కచః-కేశః-శిరోరుహః॥పు॥౬-తలవెంట్రుకలపేళ్లు. The hair.

(తద్వృన్దే) కైశికం

కైశికమ్-కైశ్యమ్॥న॥ ౨-తద్వృన్దే= ఆవెం

కైశ్య	డ్రుకలయొక్క సమూహము పేళ్లు. The head of hair.
మలకా శ్చూర్ణకుస్త లాః ।	అలకాః॥పు॥(ప)న॥-చూర్ణకుస్తలాః॥ పు॥ ౨-కురులపేళ్లు. ముంగురులు. Curls.
(తే లలాటే) భ్రమరకాః	భ్రమరకాః॥పు॥ ౧-లలాటే=నొసటిమీఁద వ్రాలెడి, తే=ఆముంగురుల పేరు. నెఱికురులు. Curls on the forehead.
కాకపక్ష శ్శిఖణ్డకః ॥ ౩౫౬॥	కాకపక్షః-శిఖణ్డకః॥ పు ॥ ౨-కూఁకటిపేళ్లు. చిప్పకూఁకటినెఱులు. Locks of hair left at the tonsure. [A braid or tress.
కబరీ కేశవేశో	కబరీ॥స్త్రీ॥-కేశవేశః॥పు॥ ౨-తుఱుముపేళ్లు, కొప్పు.
థ ధమ్మిల్ల (స్సంయతాః కచాః) ।	ధమ్మిల్లః॥పు॥ ౧-సంయతాః= (మౌక్తిక దామాదులచే) కట్టఁబడిన, కచాః=వెండ్రుకలపేరు, కీలుగంటు. Braided and ornamented hair.
శిఖా చూడా కేశపాశీ	శిఖా-చూడా-కేశపాశీ॥స్త్రీ॥౩-సిగపేళ్లు. A lock on the crown of the head.
(వ్రతినాం తు) జటా సటా॥ ౩౫౭॥	జటా-సటా॥స్త్రీ॥౨-వ్రతినామ్=వ్రతులయొక్క జడపేళ్లు. An ascetic's clotted hair.
వేణీ ప్రవేణీ	వేణీ[పా]వేణిః-ప్రవేణీ [పా] ప్రవేణిః॥ స్త్రీ॥ ౨-అల్లినజడపేళ్లు. Braided and unornamented hair.
శీర్షణ్య శిరస్యా (విశదే కచే) ।	శీర్షణ్యః-శిరస్యః॥పు॥ ౨-విశదే=ఒకటినొకటి గలియని, కచే=వెండ్రుకలపేళ్లు. unentangled hair.
పాశః పక్షశ్చ హస్తశ్చ (కలాపార్థాః కచాత్పరే)॥ ౩౫౮॥	పాశః-పక్షః-హస్తః॥పు॥ ఈ౩ను, కచాత్పరే=కేశపర్యాయములపైఁ బ్రయోగింపఁబడి, కలాపార్థాః=కేశసమూహ వాచకములౌను.॥ఉ॥ కచపాశః, కేశపక్షః, కుస్తలహస్తః. Much hair.
తనూరుహం రోమ లోమ	తనూరుహమ్-రోమ॥న్॥-లోమ॥న్॥,న॥౩-శరీరమునందుఁబుట్టిన వెండ్రుకలపేళ్లు. Hair of the body.
(తద్వృద్ధౌ) శ్మశ్రు (పుమ్ముఖే) ।	శ్మశ్రు॥న॥ ౧-పుమ్ముఖే=పురుషునిముఖమందు, తద్వృద్ధౌ=ఆవెండ్రుకలవృద్ధియందు వర్తించును, అనఁగా గడ్డమును మీసమును. The beard.

ఆకల్పవేషౌ నేపథ్యం ప్రతికర్మప్రసాధనమ్ ॥ ౩౫౯॥

ఆకల్పః-వేషః (ప) వేశః॥ పు॥ - నేపథ్యమ్ - ప్రతికర్మ॥న్॥-ప్రసాధనమ్॥న॥ ౫ - సువర్ణవస్త్రమాల్యాదులచేతనయిన యొప్పిదముపేళ్లు. ప్రతికర్మప్రసాధనశబ్దములు తిలకపత్త్రరచనాదులకు పేళ్లని కొందఱందురు. Dress or embellishment.

(దశైతే త్రి)ష్వలంకర్తాఽలంకరిష్ణుశ్చమణ్డితః॥ ప్రసాధితోఽలంకృతశ్చ భూషితశ్చ పరిష్కృతః॥ ౩౬౦ ॥విభ్రాడ్భ్రాజిష్ణు రోచిష్ణూ

అలంకర్తా॥ ఋ॥-అలంకరిష్ణుః॥ ౨-అలంకరించువానిపేళ్లు, Skilled in adorning. మణ్డితః-ప్రసాధితః-అలంకృతః-భూషితః-పరిష్కృతః॥౫-అలంకరింపఁబడినవానిపేళ్లు, Adorned. విభ్రాట్॥జ్॥-భ్రాజిష్ణుః-రోచిష్ణుః-౩-భూషణాదులచేతఁ బ్రకాశించుచున్నవానిపేళ్లు, Resplendent. ఈ ౧౦ యు॥ త్రి॥

భూషణం(స్యా) దలంక్రియా ।

భూషణమ్॥ న॥ [పా]భూషా-అలంక్రియా॥సీ॥ ౨-అలంకరించుట పేళ్లు. Act of adorning.

అలంకార స్త్వాభరణం పరిష్కారో విభూషణమ్॥ మణ్డనం చాథ

అలంకారః॥పు॥-ఆభరణమ్॥న॥-పరిష్కారః॥పు॥-విభూషణమ్-మణ్డనమ్॥న॥౫ - సొమ్ములపేళ్లు. Ornaments; Jewels.

మకుటం కిరీటం (పు న్నపుంసకమ్) ।

మకుటమ్ [పా] ముకుటమ్॥న॥-కిరీటమ్॥ ప్న॥ ౨-కిరీటముపేళ్లు, A crest, or crown.

చూడామణి శ్శిరోరత్నం

చూడామణిః॥పు॥ - శిరోరత్నమ్॥న॥ ౨-తలమానికముపేళ్లు. A gem on the crest.

తరలో (హారమధ్యగః) ॥ ౩౬౧॥

తరలః॥పు॥౧-హారముయొక్క నడిమినాయకముపేరు. The central gem of a neck-lace.

బాలపాశ్యా పారితథ్యా

బాలపాశ్యా-పారితథ్యా॥సీ॥ ౨-కొప్పునలంకారార్థమై పెట్టుసువర్ణాది రచితవలయముపేళ్లు.

పత్త్రపాశ్యా లలాటికా ।

పత్త్రపాశ్యా-లలాటికా॥సీ॥ ౨-నొసటఁగట్టు బాసికముపేళ్లు, పాపట బొట్టును.

కర్ణికా తాలపత్త్రం (స్యాత్)

కర్ణికా॥సీ॥-తాలపత్త్రమ్॥న॥ ౨-చెవులకమ్మలపేళ్లు. An ear-ring worn by women.

కుణ్డలం కర్ణవేష్టనమ్॥

కుణ్డలమ్-కర్ణవేష్టనమ్॥ న॥ ౨-పోఁగులపేళ్లు.

౩౬౩॥	An ear-ring worn by men.
గ్రైవేయకం కణ్ఠభూషా A short neck-lace.	గ్రైవేయకమ్[పా] గ్రైవేయమ్,గ్రైవం॥న॥-కణ్ఠభూషా॥సీ॥ ౨- మెడ నంటుకొన్న సొమ్ముల పేళ్లు.
లమ్బనం స్యాల్లలన్తికా ।	లమ్బనమ్॥న॥-లలన్తికా॥సీ॥ ౨- మెడయందు వ్రేలుచున్న పేరుల పేళ్లు. A loose necklace.
(స్వర్ణైః)ప్రాలమ్బికాఽథ	ప్రాలమ్బికా॥సీ॥ ౧ - స్వర్ణైః = బంగారుచేతఁ జేయఁబడిన పేరులపేరు.A golden necklace.
ఉరస్సూత్రికా(మౌక్తికైః కృతా) ॥౩౬౪॥	ఉరస్సూత్రికా ॥సీ॥ ౧ - మౌక్తికైః కృతా = ముత్యములచేత చేయఁబడిన పేరులపేరు. A necklace of pearls. [A garland of pearls.
హారో ముక్తావలీ	హారః॥పు॥-ముక్తావలీ॥సీ॥ ౨-ముత్యములదండ.
దేవచ్ఛన్దోఽసౌ (సా శతయష్టికః) ।	దేవచ్ఛన్దః॥పు॥ ౧-శతయష్టికః = నూఱుసరములుగల, అసౌ=ఈముత్యముల దండపేరు. A garland composed of 100 strings.
(హారభేదా యష్టిభేదా)ద్గుత్సగుత్సార్ధ గోస్తనాః॥ ౩౬౫॥ అర్ధహారో మాణవక	గుత్సః- గుత్సార్ధః-గోస్తనః-అర్ధహారః-మాణవకః॥పు॥-ఈ౫ను, యష్టిభేదాత్ =సరములభేదమువలన, హారభేదాః=వేర్వేఱుహారముల పేళ్లు. అవి వరుసగా ౩౨,౨౪,౪,౧౨,౨౦. సరములుగలవి.
ఏకావ(ల్యేక యష్టికా) ।	ఏకావలీ॥సీ॥౧-ఒంటిసరముగలహారముపేరు.
(సైవ)నక్షత్రమాలా (స్యాత్సప్తవింశతిమౌక్తికా)॥ ౩౬౬॥	నక్షత్రమాలా॥సీ॥౧-సప్తవింశతిమౌక్తికా= ౨౭ముత్యములుగల, సైవ=ఆహారముపేరు. A garland containing 27 pearls.
ఆవాపకః పారిహార్యః కటకో వలయోఽ(స్త్రియామ్)।	ఆవాపకః-పారిహార్యః॥పు॥ ౨-సూడిగముపేళ్లు. కటకః॥పు॥వలయః॥పు॥ ౨-కడియము పేళ్లు. ౪-కడియముపేళ్లని కొందఱందురు. A bracelet.
కేయూరమఙ్గదం(తుల్యే)	కేయూరమ్-అఙ్గదమ్॥న॥ ౨-బాహుపురి పేళ్లు. Ornament of the arm.
అఙ్గులీయక మూర్మికా॥ ౩౬౭॥	అఙ్గులీయకమ్॥న (ప) పు॥-ఊర్మికా ॥సీ॥ ౨- ఉంగరము పేళ్లు. A finger-ring.

(సాఙ్కురా) ఽఙ్గులిముద్రా (సా)

అఙ్గులిముద్రా॥సీ॥ ౧- సాఙ్కురా = అఙ్కురములతోఁగూడిన, సా = ఆయుంగరముపేరు, ముద్దుటుంగరము. A seal-ring.

కఙ్కణం కరభూషణమ్।

కఙ్కణమ్॥పు॥-కరభూషణమ్॥న॥-౨-మూర్తకాదులతోఁగూడినకడియముపేళ్లు. A wrist ornament.

(స్త్రీకట్యాం)మేఖలా కాఞ్చీ సప్తకీరశనా తథా॥౩౬౮॥ (క్లీబే) సారసనం చాథ

మేఖలా-కాఞ్చీ [సా] కాంచిః-సప్తకీ-రశనా [సా]రసనా॥సీ॥-సారసనమ్॥న॥ఇవి,స్త్రీకట్యామ్= స్త్రీలయొక్క ౫ విధములయిన మొలనూళ్లపేళ్లు. వానికి వరుసగా, ౮, ౧, ౭, ౧౬, ౩-సరములుండును. A woman's girdle.

(పుంస్కట్యాం) శృఙ్ఖలం (త్రిషు)।

శృఙ్ఖలమ్॥త్రి॥౧= పుంస్కట్యామ్ = పురుషుని మొలనూలుపేరు. A man's belt.

పాదాఙ్గదం తులాకోటిర్మఞ్జీరో నూపురోఽ (స్త్రియామ్) ॥ ౩౬౯॥ హంసకః పాదకటకః Ornament of the feet.

పాదాఙ్గదమ్॥ న॥-తులాకోటిః॥ సీ॥-మఞ్జీరః॥ పు॥-నూపురః॥ పు॥ - హంసకః-పాదకటకః॥ పు॥ ౬-అందెపేళ్లు. ఇచటకొందఱుపాదాంగదతులాకోటిశబ్దములు పెండెరముపేళ్లనియు, హంసకపాదకటకశబ్దములు కాలిసొమ్ముపేళ్లనియు పలికిరి.

కిఙ్కిణీక్షుద్రఘణ్టికా।

కిఙ్కిణీ-క్షుద్రఘణ్టికా॥సీ॥ ౨ - చిఱుగంటలపేళ్లు, గజ్జెలును. Bells or tinkling ornaments.

(త్వక్ఫల క్రిమి రోమాణి) వస్త్రయోని

త్వక్=నార, ఫలమ్=కాయ, క్రిమిః=పురుగు, రోమ॥న్॥= వెండ్రుకలు. ఈ రను, వస్త్రయోనిః= వస్త్రమునకుఁ గారణములు. Materials of cloth.

(దశత్రిషు) ॥ ౩౭౦ ॥ వాల్కం క్షౌమాది

ముందుఁజెప్పఁగలవాల్కాదిశబ్దములు౧౦॥త్రి॥ వాల్కమ్-క్షౌమమ్॥౨-నారచీర. Made of bark.

ఫాలం తు కార్పాసం బాదరం (చతత్)।

ఫాలమ్-కార్పాసమ్-బాదరమ్॥౩-నూలుచీరపేళ్లు. Made of cotton.

కౌశేయం (క్రిమికోశోత్థం)

కౌశేయమ్॥౧-క్రిమికోశోత్థమ్ = పురుగులచేతనైన బుజ్జలనూలుచేతఁ జేయఁబడినపట్టుచీర మొదలగువానిపేరు. Silken.

రాఙ్కవం (మృగరోమజమ్)॥౩౨౦॥ Wollen.	రాఙ్కవమ్॥౧-మృగరోమజమ్=మృగరోమములచేఁజేయఁబడిన శాలూలు మొదలగువానిపేరు.
అనాహతంనిష్ప్రవాణి తన్త్రకం (చ నవామ్బరే)।	అనాహతమ్-నిష్ప్రవాణి-తన్త్రకమ్॥౩-నవామ్బరే=క్రొత్తచీరపేళ్లు. New and unbleached cloth.
(తత్స్యాత్) ఉద్గమనీయం (యద్ధౌతయోర్వస్త్రయోర్యుగమ్)॥	ఉద్గమనీయమ్॥న॥ ౧-ధౌతయోః=ఉదుకఁబడిన,వస్త్రయోః=వస్త్రములయొక్క, యుగంతత్=జంటపేరు. A pair of bleached cloths.
పత్త్రోర్ణం ధౌతకౌశేయం	పత్త్రోర్ణమ్ ॥న॥ ౧- ధౌతకౌశేయమ్=కడిగినపట్టుచీరమొదలయినవానిపేరు. Bleached silk.
(బహుమూల్యం) మహాధనమ్।	మహాధనమ్॥న॥ ౧-బహుమూల్యమ్=గొప్పవెలగలచీరపేరు, దొడ్డవెలగలవస్తువులకన్నిటికిని పేళ్లని కొందఱందురు. Anything precious.
క్షౌమందుకూలం(స్యాత్)	క్షౌమమ్ [పా] క్షోమమ్-దుకూలమ్॥న॥ ౨-వెలిపట్టుచీరపేళ్లు, తెల్లనివలువయును. wove silk.
(ద్వేతు) నివీతం ప్రావృతం (త్రిషు)॥ ౩౨౩॥	నివీతమ్-ప్రావృతమ్॥త్రి॥ ౨- కప్పుకొనుకోకపేళ్లు. A veil or mantle.
(స్త్రియాం బహుత్వే వస్త్రస్య) దశాః స్యుర్వస్తయో ద్వయోః।	దశాః॥ సీ, బ॥-వస్తిః॥ పు॥ ౨-వస్త్రస్య=వస్త్రముయొక్క కొనపేళ్లు, బద్దె. Ends of a cloth.
దైర్ఘ్య మాయామ ఆరోహః	దైర్ఘ్యమ్॥న॥-ఆయామః-ఆరోహః[పా]ఆనాహః॥పు॥౩-నిడుపుపేళ్లు. Length.
పరిణాహో విశాలతా॥ ౩౨౪॥	పరిణాహః॥పు॥-విశాలతా॥ సీ॥ ౨-వెడల్పుపేళ్లు. Width.
పటచ్చరంజీర్ణవస్త్రం (సమౌ)నక్తకకర్పటౌ।	పటచ్చరమ్-జీర్ణవస్త్రమ్॥న॥ ౨- పాతవస్త్రముపేళ్లు. Old cloth. నక్తకః-కర్పటః॥పు॥౨-చినిఁగినవస్త్రముపేళ్లు. మాసినకోకయనియు. Dirty or tattered cloth.
వస్త్ర మాచ్ఛాదనం వాస శ్చేలం వసనమం	వస్త్రమ్, ఆచ్ఛాదనమ్-వాసః॥ న॥-చేలమ్-వసనమ్-అంశుకమ్॥న॥ ౬-కోకపేళ్లు. నక్తకశబ్ద

శుకమ్॥ ౩౨౫॥
సుచేలకః పటోఽ
(స్త్రీస్యాత్)
వరాశిః స్థూలశాటకః।
నిచోలః ప్రచ్ఛదపట

(స్సమౌ) రల్లకకమ్బలౌ॥
అన్తరీయోపసంవ్యానపరిధానాన్యధోంశుకే।
(ద్వౌ) ప్రావారోత్తరాసఙ్గౌ (సమౌ) బృహతికా(తథా)॥ ౩౨౬॥ సంవ్యానముత్తరీయంచ
చోలఃకూర్పాసకోఽ (స్త్రియామ్)।
నీశార(స్స్యాత్ప్రావరణే హిమానిలనివారణే)॥ ౩౨౭॥
(అర్ధోరుకం వరస్త్రీణాం స్యా) చ్చణ్డాతక (మంశుకమ్)।
(స్యాత్త్రి) ష్వాప్రపదీనం (తత్ప్రాప్నోత్యాప్రపదంహియత్)॥ ౩౨౮॥
(అస్త్రీ) వితాన ముల్లోచో
దూష్యాద్యం వస్త్ర

ము మొదలు ౮ యుకోకపేళ్లనికొండఱు. Cloth.

సుచేలకః॥పు॥-పటః॥పు॥-౨-మంచికోకపేళ్లు. Fine cloth.

వరాశిః [పా] వరాసిః-స్థూలశాటకః॥పు॥ ౨-ముదుగుకోకపేళ్లు. Coarse cloth.

నిచోలః-ప్రచ్ఛదపటః॥పు॥ ౨-పఱుపుపైఁబఱుచుకోకపేళ్లు. A cover or wrapper.

రల్లకః-కమ్బలః॥పు॥. ౨-కంబళిపేళ్లు. A blanket.

అన్తరీయమ్-ఉపసంవ్యానమ్-పరిధానమ్-అధోంశుకమ్॥న॥౪-కట్టువస్త్రముపేళ్లు. Lower garment.

ప్రావారః-ఉత్తరాసఙ్గః॥పు॥-బృహతికా॥స్త్రీ॥-సంవ్యానమ్-ఉత్తరీయమ్॥న॥ ౫-ఉత్తరీయముపేళ్లు. పైనివేసికొను వంగివస్త్రము. Upper garment.

చోలః॥పు॥-కూర్పాసకః॥పు॥ ౨-స్త్రీపురుషులకుబునుముపేళ్లు. అవికపేళ్లనికొండఱు. A bodice.

నీశారః॥పు॥౧-హిమానిలనివారణే = మంచునుగాలినిపోఁగొట్టు, ప్రావరణే = పచ్చడముపేరు. A warm cloak.

చణ్డాతకమ్॥పు॥౧-వరస్త్రీణామ్=వారస్త్రీలగుయొక్క, అర్ధోరుకమ్=తొడలనుసగనుకప్పుచున్న, అంశుకమ్=వస్త్రముపేరు. చల్లాడము. A petticoat.

ఆప్రపదీనమ్॥త్రి॥౧-యత్=ఏవస్త్రము, ఆప్రపదమ్=మీఁగాలువఱకు, ప్రాప్నోతి = వ్యాపించును, తత్=ఆవస్త్రముపేరు. అంగీ పావడమొదలైనది. A dress reaching to the feet.

వితానమ్॥పు॥-ఉల్లోచః [పా] ఉల్లాభః॥పు॥ ౨-మేల్కట్టుపేళ్లు, చందువ. An awning.

దూష్యమ్-వస్త్రవేశ్మ॥న,న॥-ఈ ౨ను అద్య

వేశ్మని।	పదము చేఁ బటకుటీరాదిశబ్దములును గుడారము పేళ్లు. A tent.
ప్రతిసీరా యవనికా స్యాత్తిరస్కరిణీ(చ సా)॥	ప్రతిసీరా-యవనికా [పా] జవనికా-తిరస్కరిణీ॥సీ॥౩- తెరబట్ట పేళ్లు. A screen.
పరికర్మాఙ్గసంస్కారః Personal decoration.	పరికర్మ॥న్,న॥-అఙ్గసంస్కారః॥పు॥౨-చందన కుంకుమాదులచే దేహము నలంకరించుకొనుట.
(స్యా) న్మార్ష్టి ర్మార్జనా మృజా।	మార్ష్టిః-మార్జనా-మృజా॥సీ॥౩- దేహమునం దలిమురికిపోఁగొట్టుటపేళ్లు. Cleaning the body.
ఉద్వర్తనోత్సాదనే (ద్వేసమే)	ఉద్వర్తనమ్-ఉత్సాదనమ్॥న॥ ౨-నలుఁగు పేళ్లు. Cleaning with perfumes.
ఆప్లావఆప్లవః॥౩౮౧॥ స్నానం	ఆప్లావః-ఆప్లవః॥పు॥-స్నానమ్ ॥న॥ ౩- స్నానము పేళ్లు. Bathing.
చర్చా తు చార్చిక్యం స్థాసకో౽	చర్చా॥సీ॥- చార్చిక్యమ్॥న॥- స్థాసకః॥పు॥ ౩- కుంకుమము మొదలైనవానిపూఁత పేళ్లు. Smearing the body with fragrant unguents.
థ ప్రబోధనమ్। అనుబోధః Reviving the scent of a perfume.	ప్రబోధనమ్॥న॥- అనుబోధః॥పు॥౨-సుగంధ ద్రవ్యములయందు నణఁగియున్న పరిమళమును తైలాదులచే ప్రకాశింపఁజేయుట.
పత్త్రలేఖా పత్త్రాఙ్గులి (రిమే సమే)॥ ౩౮౨॥	పత్త్రలేఖా [పా] పత్త్రరేఖా-పత్త్రాఙ్గులిః॥ సీ॥ ౨- స్త్రీల స్తనాదులయందు కస్తూరికాదులచే వ్రాయఁబడు మకరికాపత్త్రాదులపేళ్లు. Delineations with saffron &c on the breast, Cheeks, &c.
తమాలపత్త్ర తిలక చిత్రకాణి విశేషకమ్। (ద్వితీయం చ తురీయం చ నస్త్రియా)	తమాలపత్త్రమ్॥న॥-తిలకమ్॥పున॥-చిత్రకమ్ ॥న॥-విశేషకమ్ ॥పున॥ ౪- నొసటిబొట్టు పేళ్లు, A beauty-spot on the forehead.
(అథ) కుఙ్కుమమ్ ॥ ౩౮౩॥ కాశ్మీరజన్మాగ్నిశిఖం వరం బాహ్లీకపీత	కుఙ్కుమమ్-కాశ్మీరజన్మ॥న్॥ -అగ్నిశిఖమ్-వరమ్-బాహ్లీకమ్-పీతనమ్- రక్తమ్ - సంకోచపిశునమ్[పా]సంకోచమ్-పిశునమ్-ధీరమ్ [పా] వీర

నేర క్తసంకోచపిశునం ధీరలోహితచన్దనమ్ ॥ — రమ్-లోహితమ్-చన్దనమ్[న] లోహితచన్దనమ్॥ న॥౧౧-కుంకుమపువ్వుపేళ్లు. Saffron.

లాక్షా రాక్షా జతు(క్లీబే) యావోఽలక్తోద్రుమామయః । — లాక్షా-రాక్షా [పా] రక్షా॥స్త్రీ॥-జతు॥న॥-యావః-అలక్తః-ద్రుమామయః ॥పు॥ ౬- లక్క పేళ్లు. Lac.

లవఙ్గం దేవకుసుమం శ్రీసంజ్ఞ — లవఙ్గమ్-దేవకుసుమమ్ - శ్రీసంజ్ఞమ్॥న॥ ౩-కరాపువుపేళ్లు. లవంగము. Cloves.

(మథ)జాపకమ్॥౩౮౬॥ కాలీయకంచ కాలానుసార్యంచా — జాపకమ్ [పా] జాయకమ్- కాలీయకమ్-కాలానుసార్యమ్॥న॥౩-పచ్చనంటిగంధము పేళ్లు, నల్లనిగంధద్రవ్యమని కొందఱు.

(థసమార్థకమ్)।వంశకాగురు రాజార్హ లోహ క్రిమిజ జోఙ్గకమ్॥ — వంశకమ్[పా]వంశికమ్-అగురు-రాజార్హమ్-లోహమ్-క్రిమిజమ్-జోఙ్గకమ్॥ న॥ ౬-అగురుపేళ్లు. A gallochum.

కాలాగు ర్వగురుః — కాలాగురు॥న॥-అగురుః॥పు॥ ౨-కృష్ణాగురువు. Black gallochum.

(స్యా త్త) న్మఙ్గల్యా (మల్లి గన్ధియత్) । — మఙ్గల్యా॥స్త్రీ॥౧ - మల్లెపువ్వులవాసనగల కృష్ణాగురుపేరు. A fragrant sort.

యక్షధూపస్సర్జరసోఽరాల సర్వరసావపి ॥ ౩౮౭॥ బహురూపోఽ — యక్షధూపః-సర్జరసః- అరాలః [పా] రాలః-సర్వరసః-బహురూపః॥పు॥౫ - సజ్జరసము పేళ్లు. Resin.

(పృథ)వృకధూపకృత్రిమధూపకౌ। — వృకధూపః-కృత్రిమధూపకః॥పు॥ ౨- అనేక పరిమళవస్తువులచేఁ జేయఁబడినధూపము పేళ్లు. Compounded perfume.

తురుష్కః పిణ్డకః సిహ్లో యావనోఽప్యథ — తురుష్కః-పిణ్డకః-సిహ్లః-యావనః॥పు॥౪-తురుష్క దేశమునందుఁ బుట్టు అందుగుబంక పేళ్లు. Incense.

పాయసః॥౩౮౮॥ శ్రీవాసో వృకధూపోఽపి శ్రీవేష్టసరలద్రవౌ। — పాయసః-శ్రీవాసః - వృకధూపః-శ్రీవేష్టః-సరలద్రవః॥ పు॥ ౫ -సరళదేవదారువులబంక పేళ్లు. Terpentine.

మృగనాభి ర్మృగమ — మృగనాభిః॥పు॥-మృగమదః॥పు॥- కస్తూరీ॥స్త్రీ॥

దశ కస్తూరీ చాథ

౩-కస్తూరిపేళ్లు. Musk.

కోలకమ్॥ ౩౮౯॥ తక్కోలకం కోశఫల

కోలకమ్-తక్కోలకమ్[పా]కంకోలకమ్ [పా] కక్కోలకమ్-కోశఫలమ్॥న॥ ౩-తక్కోలపుచెట్టు పేళ్లు. దానియొక్క ఫలమనికొందఱు. Bdellium.

(మథ)కర్పూర(మస్త్రియామ్)(ఘనసారశ్చన్ద్ర(సంజ్ఞ) స్సితాభ్రో) హిమవాలుకా ॥గన్ధసారో మలయజో భద్రశ్రీ శ్చన్దనోఽ (స్త్రియామ్)।

కర్పూరమ్॥ప్న॥ - ఘనసారః - చన్ద్రః - సితాభ్రః[పా]సితాభః॥పు॥- హిమవాలుకా॥సీ॥ ౫-కర్పూరముపేళ్లు. Camphor.

గన్ధసారః-మలయజః-భద్రశ్రీః॥ పు॥-చన్దనః॥ ప్న॥ ౪-చందనముపేళ్లు. Sandal wood.

తైలపర్ణిక గోశీర్షహరిచన్దన (మస్త్రియామ్)॥ ౩౯౧॥

తైలపర్ణికమ్॥ న॥ ౧-మిక్కిలిచల్లనైన తెల్ల చందనము, white & cool sort. గోశీర్షమ్॥ న॥ ౧-మిక్కిలి వాసనగలచందనము, very fragrant sort. హరిచన్దనమ్॥ప్న॥౧-మాంమిడిపండువాసనగల పసుపువన్నె చందనము, yellow sort smelling like a ripe mango. ఈ ౩ ను పసుపువన్నె చందనము పేళ్లని కొందఱు.

తిలపర్ణీ తు పత్త్రాఙ్గం రఞ్జనం రక్తచన్దనమ్। కుచన్దనం

తిలపర్ణీ॥సీ॥ [ప] తిలపర్ణి॥న్,పు॥-పత్త్రాఙ్గమ్-రఞ్జనమ్-రక్తచన్దనమ్-కుచన్దనమ్॥ న॥ ౫-ఎఱ్ఱని చందనము పేళ్లు, Red sanders.

(చాథ) జాతికోశ జాతిఫలే (సమే)॥ ౩౯౨॥

జాతికోశమ్-జాతిఫలమ్॥ న॥ ౨-జాజికాయ పేళ్లు. Mace.

(కర్పూరాగరుకస్తూరీతక్కోలై) ర్యక్షకర్దమః।

యక్షకర్దమః॥పు॥౧-కర్పూరాగరు కస్తూరీతక్కోలములతోఁగూడినగంధముపేరు. Perfumed paste.

గాత్రానులేపనీ వర్తి ర్వర్ణకం (స్యా) ద్విలేపనమ్॥ ౩౯౩॥

గాత్రానులేపనీ-వర్తిః ॥ సీ ॥ ౨-సుగంధద్రవ్యములను జేర్చి మెదిపినముద్దపేళ్లు.వర్ణకమ్-విలేపనమ్॥ న॥ ౨-మైపూఁతకై మెదపినగంధాదుల పేళ్లు. కొందఱీ నాలుగును మైపూఁతయనిరి.

Perfume for the person

చూర్ణాని వాసయో

చూర్ణమ్॥న॥-వాసయోగః॥పు॥ ౨-గందపొడి

గాస్స్యా
ర్భావితం వాసితం (త్రి
షు) । (సంస్కారో గన్ధ
మాల్యాద్యైర్యస్స్యా
త్త) దధివాసనమ్॥
౩౽౪॥

పేళ్లు. Perfumed powder. [వృపేళ్లు.Perfumed.
భావితమ్-వాసితమ్-॥ త్రి॥ ౨-వాసనగట్టినవస్తు
అధివాసనమ్॥ న॥ ౧-గన్ధమాల్యాద్యైః=గంధమాల్యాదులచే వస్త్రాదులకు, యః సంస్కారః స్యాత్=ఏసంస్కారముగలదో, తత్=దానిపేరు. Adjusting with perfumes.

మాల్యం మాలా స్ర
జౌ (మూర్ధ్ని)
(కేశమధ్యేతు) గర్భ
కః ।

మాల్యమ్॥న॥-మాలా-స్రక్॥ జ్,సీ॥ ౩-మూర్ధ్ని=శిరస్సునందలి పువ్వులదండ పేళ్లు.A chaplet.
గర్భకః॥ పు॥ ౧ - కేశమధ్యే = వెండ్రుకలలో బయటికి తెలియసట్లు ముడిచిన పూదండ పేరు. A chaplet worn in the hair.

ప్రభ్రష్టకం (శిఖాల
మ్బి)
(పురోన్యస్తం) లలా
మకమ్॥ ౩౽౫॥

ప్రభ్రష్టకమ్॥న॥౧-శిఖాలమ్బి = సిగనువ్రేలెడి పూదండపేరు. Suspended from the middle lock.
లలామకమ్ ॥ న ॥ ౧-పురోన్యస్తమ్=నొసటిమీఁదఁ బడునట్లు ముందుగట్టిన పూదండపేరు. Falling over the forehead.

ప్రాలమ్బ(మృజులమ్బి
స్యాత్కణ్ఠాత్)

ప్రాలమ్బమ్॥న॥౧-కణ్ఠాత్=మెడనుండి, ఋజులమ్బి = చక్కఁగాఱొమ్మునవ్రేలు పూదండపేరు. Hung round the neck.

వైకక్షకం (తుతత్।
య త్తిర్యక్ క్షిప్తము
రసి)

వైకక్షకమ్[పా]వైకక్ష్యకమ్॥ న॥ ౧-ఉరసి=ఱొమ్మున,తిర్యక్=జందెమువలెనడ్డముగా,క్షిప్తం=వైచికొన్న,తత్=ఆపూదండపేరు.Worn as a scarf.

(శిఖాస్వా) పీడశేఖ
రౌ॥ ౩౽౬॥

ఆపీడః-శేఖరః॥ పు॥ ౨-శిఖాసు=శిఖమీఁదఁ జుట్టఁబడిన పూదండపేరు. Tied on the crest.

రచనాస్యాత్పరిస్పన్ద
Decoration of hair.

రచనా॥సీ॥-పరిస్పన్దః॥పు॥ ౨-మాల్యాదులచేనైన శృంగార విశేషమును బుట్టించుట పేళ్లు.

ఆభోగః పరిపూర్ణ
తా । Completion.

ఆభోగః॥పు॥-పరిపూర్ణతా॥సీ॥ ౨-(వస్తువులయొక్కగాని గుణాదులయొక్కగాని)నిండియుండుట పేరు.

ఉపధానం తూపబర్హః

ఉపధానమ్॥న॥-ఉపబర్హః॥ పు॥ ౨-తలగడ. A Pillow,

శయ్యాయాం శయనీయవత్ ॥౩౯౭॥ శయనం	శయ్యా॥స్త్రీ॥-శయనీయమ్-శయనమ్॥న॥ ౩-పఱుపు పేళ్లు, పానుపు. A bed.
మఞ్చపర్యఙ్కపల్యఙ్కాః ఖట్వయా (సమాః)।	మఞ్చః-పర్యఙ్కః-పల్యఙ్కః॥పు॥-ఖట్వా॥స్త్రీ॥ ౪-మంచము పేళ్లు. A bedstead.
గేన్దుకః కన్దుకో	గేన్దుకః-కన్దుకః॥పు॥ ౨-చెండు పేళ్లు, బంతి. A ball [to play with.
దీపః ప్రదీపః	దీపః-ప్రదీపః॥పు॥ ౨-దీపము పేళ్లు. A lamp.
పీఠమాసనమ్॥ ౩౯౮॥	పీఠమ్-ఆసనమ్॥న॥ ౨-పీట పేళ్లు. A stool.
సముద్గక స్సంపుటకః	సముద్గకః - సంపుటకః॥ పు॥ ౨-కరాటము పేళ్లు. సంపుటము. A casket.
ప్రతిగ్రాహః పతద్గ్రహః।	ప్రతిగ్రాహః-పతద్గ్రహః॥పు॥ ౨-తమ్మపడిగము పేళ్లు. A spitting pot.
ప్రసాధనీ కఙ్కతికా	ప్రసాధనీ-కఙ్కతికా॥ స్త్రీ॥ ౨-దువ్వెన పేళ్లు. [A comb.
పిష్టాతః పటవాసకః॥ ౩౯౯॥	పిష్టాతః-పటవాసకః॥ పు॥ ౨-చీరలు వాసనకట్టు ద్రవ్యము పేళ్లు. Perfumed powder.
దర్పణే ముకురాదర్శౌ	దర్పణః-ముకురః [పా] మకురః-ఆదర్శః॥పు॥ ౩-అద్దము పేళ్లు. A mirror.
వ్యజనం తాలవృన్తకం।	వ్యజనమ్-తాలవృన్తకమ్॥ న॥ ౨-విసనకఱ్ఱ పేళ్లు. A fan.
ఇతి మనుష్యవర్గః.	మనుష్యులతోఁ జేరిన పదసమూహము ముగిసెను.
సన్తతి ర్గోత్రజనన కులా న్యభిజనాన్వయౌ ॥ ౪౦౦ ॥ వంశోఽన్వవాయ స్సన్తానో	సంతతిః॥స్త్రీ॥-గోత్రమ్-జననమ్-కులమ్॥న॥-అభిజనః-అన్వయః-వంశః-అన్వవాయః-సంతానః॥పు॥ ౯-వంశము పేళ్లు. Race or lineage.
వర్ణా (స్స్యు ర్బ్రాహ్మణాదయః)। [విప్రక్షత్త్రియ విట్ఛూద్రా శ్చాతుర్వర్ణ్యమితి స్మృతం]।	వర్ణః॥ పు॥ ౧ - జాతిపేరు. Tribe or class. బ్రాహ్మణ క్షత్త్రియ వైశ్యశూద్ర వర్ణములు గూడి చాతుర్వర్ణ్యమనఁబడును.
రాజబీజీ రాజవంశ్యో	రాజబీజీ॥న్॥-రాజవంశ్యః॥ పు॥ ౨-రాజవంశమున బుట్టినవాఁడు. Sprung from a royal family.

బీజ్య స్తుకులసమ్భవః॥ ౪౦౧॥	బీజ్యః-కులసంభవః॥ పు॥ ౨-ఏదైన నొక వంశము నందుఁబుట్టినవాఁడు. Sprung from any family.
మహాకుల కులీనార్య సభ్య సజ్జనసాధవః।	మహాకులః- కులీనః- ఆర్యః-సభ్యః-సజ్జనః-సాధుః॥పు॥౬-మంచికులమునఁబుట్టినవాని పేళ్లు. Of honorable parentage.
బ్రహ్మచారీ గృహీ వా నప్రస్థో భిక్షు	బ్రహ్మచారీ॥న్॥ - గృహీ॥న్॥ - వానప్రస్థః॥-భిక్షుః॥ పు॥ ఈ౪ను వరుసగా బ్రహ్మచారికిని (the unmarried religious student), గృహస్థునకును (the married householder), తపస్వికిని (the hermit), సన్యాసికిని (the ascetic) పేళ్లు.
(శ్చతుష్టయే)॥౪౦౨॥ ఆశ్రమోఽ(స్త్రీ)	ఆశ్రమః॥ప్న॥౧-ఇది, చతుష్టయే=బ్రహ్మచర్యము మొదలగు నాల్గింటికిని పేరు. Religious state.
ద్విజాత్యగ్రజన్మ భూదేవ బాడబాః। విప్రశ్చ బ్రాహ్మణోఽ	ద్విజాతిః-అగ్రజన్మా॥న్॥-భూదేవః-బాడబః॥-విప్రః-బ్రాహ్మణః॥పు॥ ౬-బ్రాహ్మణునిపేళ్లు. A man of the sacerdotal class. ద్విజః-ద్విజన్మా, అనియును.
(సౌ) షట్కర్మా (యాగాదిభి ర్యుతః)॥ ౪౦౩॥	షట్కర్మా॥ న్, పు॥ ౧-యాగాదిభిః= యజన (Sacrifice), యాజన (assisting to sacrifice), అధ్యయన (study), అధ్యాపన (teaching), దాన (benefaction), ప్రతిగ్రహ (accepting alms), ములతో, యుతః=కూడిన, అసౌ=బ్రాహ్మణుని పేరు.
విద్వా న్విపశ్చి ద్దోషజ్ఞ స్సన్ సుధీః కోవిదో బుధః। ధీరో మనీషీ జ్ఞః ప్రాజ్ఞ స్సంఖ్యావా న్పణ్డితః కవిః ॥ ౪౦౪ ॥ ధీమాన్ సూరిః కృతీ కృష్టిర్లబ్ధవర్ణో విచక్షణః। దూరదర్శీ దీర్ఘదర్శీ	విద్వాన్॥స్॥-విపశ్చిత్॥త్॥-దోషజ్ఞః - సన్॥త్॥-సుధీః-కోవిదః-బుధః -ధీరః-మనీషీ॥న్॥-జ్ఞః-ప్రాజ్ఞః-సంఖ్యావాన్॥త్॥-పణ్డితః-కవిః-ధీమాన్॥త్॥-సూరిః [ప] సూరీ ॥న్॥-కృతీ॥ న్॥-కృష్టిః-లబ్ధవర్ణః-విచక్షణః॥ పు॥ ౨౦-విద్వాంసుని పేళ్లు, Wise or learned man. దూరదర్శీ॥న్॥-దీర్ఘదర్శీ॥న్, పు ॥ ౨-దూరపు ఆలోచనగలవాని పేళ్లు, Provident. ఈ ౨౨ను విద్వాంసుని పేళ్లనియు.
శ్రోత్రియ శ్ఛాన్దసౌ	శ్రోత్రియః-ఛాన్దసః॥ పు॥ ౨-వేదముఁజదివిన

(సమా॥) ౪౦౫॥

వాని పేళ్లు. A priest conversant with scripture.

ఉపాధ్యాయోఽధ్యాపకో ఽ

ఉపాధ్యాయః-అధ్యాపకః॥ పు॥ ౨-వేదముఁ జదివించువాని పేళ్లు. A teacher.

(థ స్యాన్నిషేకాదికృ) ద్గురుః।

గురుః॥పు॥౧-నిషేకాదికృత్= గర్భాధానము పుంసవనము మొదలయిన కర్మములను చేయించు తండ్రి పేరు. A spiritual parent.

(మన్త్ర వ్యాఖ్యా కృ) దాచార్య An instructor in holy writ.

సున్దరం రుచిరం చారు సుషమంసాధు శోభనమ్॥౫౨ ॥కాన్తం మనోహరం రుచ్యం మనోజ్ఞం మఞ్జుమఞ్జులమ్।	సున్దరమ్-రుచిరమ్-చారు-సుషమమ్- సాధు-శోభనమ్ - కాన్తమ్- మనోహరమ్ [పా] మనోరమమ్ - రుచ్యమ్- మనోజ్ఞమ్-మఞ్జు-మఞ్జులమ్॥౧౨-చక్కనివస్తువుపేళ్లు. Beautiful or pleasing.
(త)దాసేచనకం(తృప్తేర్నాస్త్యన్తో యస్య దర్శనాత్)॥ ౫౩॥	ఆసేచనకమ్॥౧-యస్య=ఏవస్తువుయొక్క, దర్శనాత్ =చూచుటవలన,తృప్తేః =తనివికి,అన్తః=తుద,నాస్తి=లేదో, తత్ =ఆవస్తువుపేరు. Charming.
అభీష్టే౽ భీప్సితం హృద్యం దయితం వ	అభీష్టమ్-అభీప్సితమ్-హృద్యమ్-దయితమ్-వల్లభమ్-ప్రియమ్॥౬- మనస్సునకుంబ్రియమయిన

ల్లభం ప్రియమ్।
నికృష్ట ప్రతికృష్టా
ర్వ రేఫ యాప్యావ
మాధమాః॥ కుపూయ
కుత్సి తావద్య ఖేట గ
ర్హ్యాణకాస్సమాః।
మలీమసంతుమలినం
కచ్చరంమలదూషితం॥
పూతం పవిత్రం మే
ధ్యంచ।
వీధ్రం(తువిమలార్థక
మ్।।
నిర్ణిక్తం శోధితంమృ
ష్టం నిశ్శోధ్య మనవ
స్కరమ్॥ ౫౬॥
అసారం ఫల్గు
శూన్యం తు వశికం
తుచ్ఛరిక్తకే।
(క్లీబే)ప్రధానం ప్రము
ఖ ప్రవే కానుత్తమో
త్తమాః॥ ముఖ్య వర్య
వరేణ్యాశ్చ ప్రబర్హో
నవరార్ధ్య(వత్)।పరా
ర్ధ్యాగ్ర ప్రాగ్రహర ప్రా
గ్ర్యాగ్ర్యాగ్రీయ మగ్రి
యమ్॥ శ్రేయాన్ శ్రే
ష్ఠః పుష్కల (స్స్యా)
త్సత్తమ శ్చాతిశోభనే।
(స్యురుత్తరపదే) వ్యా

వస్తువుపేళ్లు. Beloved, desired.

నికృష్టః-ప్రతికృష్టః-అర్వా॥న్॥-రేఫః [ప] రేపః॥స్॥-యాప్యః-అవమః-అధమః-కుపూయః-కుత్సితః-అవద్యః-ఖేటః-గర్హ్యః-అణకః॥౧౩-జాత్యాచారాదులచేత నిందితుఁడైనవాని పేళ్లు. Inferior; low.

మలీమసమ్-మలినమ్-కచ్చరమ్-మలదూషితమ్॥౪-మాసినవస్తువుపేళ్లు. Foul, dirty.

పూతమ్-పవిత్రమ్-మేధ్యమ్॥౩-పవిత్రమయినవస్తువుపేళ్లు. Purified.

వీధ్రమ్॥౧-విమలార్థకమ్=(స్వభావముచేత)నిర్మలమయిన స్ఫటికాదివస్తువులపేరు. Clean.

నిర్ణిక్తమ్-శోధితమ్-మృష్టమ్-నిశ్శోధ్యమ్-అనవస్కరమ్॥౫-కల్మషము లేనట్టు శోధింపఁబడినవస్తువుపేళ్లు. Cleansed. [యినవస్తువులపేళ్లు. Pithless.

అసారమ్-ఫల్గు॥౨-సారము లేనిదూది మొదల

శూన్యమ్-వశికమ్-తుచ్ఛమ్-రిక్తకమ్॥౪-రిత్తయైన యిల్లు మొదలయినవాని పేళ్లు. Void, empty.

ప్రధానమ్॥నిత్యనపుంసకలింగము॥-ప్రముఖః-ప్రవేకః-అనుత్తమః-ఉత్తమః-ముఖ్యః-వర్యః-వరేణ్యః-ప్రబర్హః-అనవరార్ధ్యః-పరార్ధ్యః-అగ్రః-ప్రాగ్రహరః-ప్రాగ్ర్యః-అగ్ర్యః-అగ్రీయః-అగ్రియః॥౧౭ ప్రధానవస్తువుపేళ్లు. Chief; principal

శ్రేయాన్॥స్॥-శ్రేష్ఠః-పుష్కలః-సత్తమః-అతిశోభనః॥౫-మిక్కిలిశ్రేష్ఠునిపేళ్లు. Excellent. ప్రధానశబ్దము మొదలు ౨౨ అను శ్రేష్ఠునిపేళ్లనికొందఱు.

వ్యాఘ్రః-పుఙ్గవః-ఋషభః-కుఞ్జరః-సింహః-

ఘర్షభ పుఙ్గవ ర్షభ కుఞ్జరాః॥౫౯॥ సింహశార్దూల నాగాద్యాః (పుంసి శ్రేష్ఠార్థగోచరాః)।

శార్దూలః-నాగః॥ ఈ ౭ను - ఆదిశబ్దము చేతముఖ చంద్రశబ్దములును, ఉత్తరపదే=సమాసమునందుత్తరపదములగుచు, శ్రేష్ఠార్థగోచరాః=పూర్వప్రపదార్థశ్రేష్ఠత్వమును జెప్పును. అపుడు, పుంసి స్యుః=పుంలింగములౌను. Pre-eminent.

అప్రాగ్ర్యం (ద్వయహీనే ద్వే) అప్రధానోపసర్జనే॥ ౬౦॥

అప్రాగ్ర్యమ్- అప్రధానమ్ - ఉపసర్జనమ్॥౩-ప్రధానముకానిదానిపేళ్లు. Secondary, subordinate. అప్రధానోపసర్జనశబ్దములు నియత॥ న॥

విశఙ్కటం పృథు బృహ ద్విశాలం పృథులం మహత్। వడ్రోరువిపులం పీన పీవ్నీ తు స్థూల పీవరే॥ ౬౧॥

విశఙ్కటమ్-పృథు-బృహత్॥ద్॥-విశాలమ్-పృథులమ్-మహత్-వడ్రమ్-ఉరు- విపులమ్॥౯-విరివియైనదానిపేళ్లు. Spacious. Copious.

పీనమ్-పీవ॥న్॥-స్థూలమ్-పీవరమ్॥౪- బలిసినదానిపేళ్లు. Fat; large.

స్తోకాల్ప క్షుల్లకాస్సూక్ష్మం శ్లక్ష్ణం దభ్రం కృశం తను। (స్త్రియాం) మాత్రా త్రుటీ (పుంసి) లవ లేశ కణాణవః॥ ౬౨॥

స్తోకః-అల్పః-క్షుల్లకః-సూక్ష్మమ్-శ్లక్ష్ణమ్-దభ్రమ్-కృశమ్-తను-మాత్రా-త్రుటిః॥నియత స్త్రీ॥-లవః-లేశః-కణః-అణుః॥నియత పు॥ ౧౪- కొంచెమయినదాని పేళ్లు. సన్నమైనదియు. Minute. Little, Small.

అత్యల్పే ఽల్పిష్ఠ మల్పీయః కనీయో ఽణీయ (ఇత్యపి)।

అల్పిష్ఠమ్-అల్పీయః॥స్॥-కనీయః॥ స్॥ - అణీయః॥స్॥౪-అపిశబ్దమువలన, కనిష్ఠమ్-అణిష్ఠమ్, ఈ ౬నుమిక్కిలికొంచెమయినదానిపేళ్లు. Very small.

ప్రభూతం ప్రచురం ప్రాజ్య మదభ్రం బహులం బహు॥ పురుహం పురు భూయిష్ఠం స్ఫిరం భూయశ్చ భూరి చ।

ప్రభూతమ్-ప్రచురమ్-ప్రాజ్యమ్ - అదభ్రమ్-బహులమ్-బహు - పురుహమ్ [పా] పురుహూః-పురు-భూయిష్ఠమ్-స్ఫిరమ్ [పా] స్ఫారమ్ - భూయః ॥స్॥-భూరి॥ ౧౨- అధికమయినదానిపేళ్లు. Much, many.

పరశ్శతా(ద్యా_స్తే యేషాం పరా సంఖ్యా

యేషామ్=ఏవస్తువులకు, శతాదికాత్=నూఱుమొదలయినసంఖ్యకంటె, పరా=అధికమైన, సం

శతాదికాత్)॥ ౬౪॥
More than a hundred, Etc.

ఖ్యా=సంఖ్యగలదో, తే=ఆనస్తువులు, పరశ్శతాద్యాః=పరశ్శతము మొదలయినపేళ్లుగలవియాను ఇవి సంఖ్యామాత్ర వాచకములయినపుడు ॥ న॥

గణనీయే గాణేయం
Calculable.

గణనీయమ్-గాణేయమ్ [పా] గణేయమ్॥ ౨-లెక్కపెట్టఁదగినదాని పేళ్లు. Numerable.

సంఖ్యాతే గణిత

సంఖ్యాతమ్-గణితమ్॥ ౨-లెక్కపెట్టఁబడిన దాని పేళ్లు. Numbered, Counted.

(మథ)సమం సర్వమ్। విశ్వమశేషం కృత్స్నం సమస్త నిఖిలాఖిలాని నిశ్శేషమ్॥ ౬౫॥ సమగ్రం సకలం పూర్ణమఖణ్డం స్యా దనూనకే।

సమం-సర్వమ్ - విశ్వమ్- అశేషమ్-కృత్స్నమ్-సమస్తమ్-నిఖిలమ్ - అఖిలమ్ - నిశ్శేషమ్-సమగ్రమ్-సకలమ్- పూర్ణమ్-అఖణ్డమ్ - అనూనకమ్॥-ఈ౧౪ను - ఆదిపదము చేత,సంపూర్ణమ్-పుష్కలమ్-అవికలమ్-అభిన్నమ్, ఇవి మొదలయినవియు - అంతయు ననునర్థము పేళ్లు. All; entire.

ఘనం నిరన్తరం సాన్ద్రం
Without interstices.

ఘనమ్-నిరన్తరమ్-సాన్ద్రమ్॥ ౩-దట్టమయినదాని పేళ్లు. Dense. Clustered together. [Delicate, fine.

పేలవం విరలం తను॥

పేలవమ్-విరలమ్-తను॥ ౩-పలుచనిదాని పేళ్లు.

సమీపే నికటాసన్న సన్నికృష్ట సనీడ(వత్)। సదేశాభ్యాశ సవిధ సమర్యాద సవేశ (వత్)॥ ఉపకణ్ఠాన్తికాభ్యర్ణాభ్యగా(అప్య)భితో(వ్యయమ్)।

సమీపమ్-నికటమ్-ఆసన్నమ్-సన్నికృష్టమ్-సనీడమ్-సదేశమ్-అభ్యాశమ్[పా] అభ్యాసమ్-సవిధమ్-సమర్యాదమ్-సవేశమ్-ఉపకణ్ఠః-అన్తికః-అభ్యర్ణః-అభ్యగ్రః- అభితః॥ ౧౫ - దాపు పేళ్లు. అభితః, అనునది యవ్యయము. Near, proximate.

సంసక్తే (త్వ) వ్యవహిత మపదాన్తర (మిత్యపి)॥ ౬౬॥

సంసక్తమ్-అవ్యవహితమ్- అపదాన్తరమ్॥ ౩-కదిసినదాని పేళ్లు. Adjoining, Contiguous.

నేదిష్ఠ మన్తికతమం

[యిన దాని పేళ్లు. Very near.
నేదిష్ఠమ్-అన్తికతమమ్॥ ౨- మిక్కిలి దాప

స్యాద్దూరం విప్రకృష్టకమ్।

దూరమ్-విప్రకృష్టకమ్। ౨-దవ్వయినదాని పేళ్లు. Distant.

దవీయశ్చ దవిష్ఠంచ సుదూరం

దవీయః॥స్॥-దవిష్ఠమ్ - సుదూరమ్॥౩-మిక్కిలి దవ్వయినదాని పేళ్లు. Very remote. [Long.

దీర్ఘమాయతమ్॥౧౯॥

దీర్ఘమ్-ఆయతమ్॥౨-నిడుపయినదానిపేళ్లు.

వర్తులం నిస్తలం వృత్తం

వర్తులమ్-నిస్తలమ్-వృత్తమ్॥ ౩-వట్రువైన దానిపేళ్లు. Round. Circular. Globular.

బన్ధురం (తూన్నతానతమ్)।

బన్ధురమ్॥౧-ఉన్నతానతమ్= స్వభావము చేత పొడవై యుపాధివశమున నించుకవంగినదాని పేరు. Naturally high but factitiously bent.

ఉచ్చప్రాంశూన్నతో దగ్రోచ్ఛ్రితా స్తుఙ్గే ౭థ వామనే॥న్యఙ్నీచ ఖర్వ హ్రస్వా స్స్యు రవాగ్రే౭వన తానతమ్।

ఉచ్చః - ప్రాంశుః- ఉన్నతః-ఉదగ్రః-ఉచ్ఛ్రితః-తుఙ్గః॥౬ - పొడవయినదానిపేళ్లు. High, tall.

వామనః- న్యక్॥చ్॥-నీచః - ఖర్వః-హ్రస్వః-౫-కుఱుచైనదానిపేళ్లు. Short.

అవాగ్రమ్-అవనతమ్- ఆనతమ్॥౩ - వంగిన దానిపేళ్లు. Bent down.

అరాలం వృజినం జిహ్మ మూర్మిమత్కుఞ్చితం నతమ్॥౨౦॥ఆవిద్ధం కుటిలం భుగ్నం వేల్లితం వక్ర(మిత్యపి)।

అరాలమ్ - వృజినమ్- జిహ్మమ్-ఊర్మిమత్॥త్॥-కుఞ్చితమ్-నతమ్-ఆవిద్ధమ్- కుటిలమ్ - భుగ్నమ్-వేల్లితమ్-వక్రమ్ ॥ ౧౧ - వంకరయైన దానిపేళ్లు. Crooked.

ఋజావజిహ్మప్రగుణౌ వ్యస్తే త్వప్రగుణాకులౌ॥ ౨౧॥

ఋజుః-అజిహ్మః-ప్రగుణః॥౩- చక్కనైయుండు [దానిపేళ్లు. Straight.

వ్యస్తః-అప్రగుణః-ఆకులః ॥ ౩-చెదరినదాని పేళ్లు. Confounded.

శాశ్వత(స్తు) ధ్రువో నిత్య సదాతన సనాతనాః।

శాశ్వతః-ధ్రువః-నిత్యః-సదాతనః-సనాతనః॥౫-ఎన్నటికిని నాశము లేక యుండు దానిపేళ్లు. Eternal.

స్థాస్నుః స్థిరతరః స్థేయా

స్థాస్నుః - స్థిరతరః-స్థేయాన్॥స్॥౩- పెక్కుకాలముండు దానిపేళ్లు. Permanent. Firm.

(నేకరూపతయా తు యః ॥ 23 ॥ కాలవ్యా

కూటస్థః॥పు॥౧-ఏకరూపతయా = వికారము లేక యొకలాగుననే, యః కాలవ్యాపీ = ఏదినిరవ

పీ స) కూటస్థః

ధిక కాలముండునదో యట్టి యాత్మాదుల పేరు. Uniform; perpetually the same.

స్థావరో జఙ్గమేతరః।

స్థావరః- జఙ్గమేతరః॥౨ - కదలక యుండుగిరి వృక్షాదుల పేళ్లు. Immoveable.

చరిష్ణుజఙ్గమచరం త్ర సమిఙ్గంచరాచరమ్॥

చరిష్ణు- జఙ్గమమ్- చరమ్- త్రసమ్- ఇఙ్గమ్- చరాచరమ్॥౬ -తిరుగులాడుమనుష్యాదుల పేళ్లు. Movable.

చలనం కమ్పనం క మ్ప్రం

చలనమ్-కమ్పనమ్-కమ్ప్రమ్॥౩ - కదలుస్వ భావముగలయశ్వత్థదళాదుల పేళ్లు. Tremulous.

చలం లోలం చలాచ లమ్। చఞ్చలం తరలం చైవపారిప్లవపరిప్లవే॥

చలమ్-లోలమ్- చలాచలమ్- చఞ్చలమ్-తర లమ్-పారిప్లవమ్- పరిప్లవమ్॥౭ - కదలుదాని పేళ్లు. Quaking, moving.

అతిరిక్తః సమధికో

[దాని పేళ్లు. Exceeding.

అతిరిక్తః-సమధికః॥౨ - మిక్కిలియధికమైన

దృఢసన్ధిస్తు సంహ తః। Strong knit.

దృఢసన్ధిః-సంహతః॥౨- దృఢమయినకీలుగల యవయవాదుల పేళ్లు. తెన్నగానదికినది.

కర్కశంకఠినం క్రూ రం కఠోరం నిష్ఠురం దృఢమ్॥ ౭౬ ॥ జఠరం మూర్తిమ న్మూర్తం

కర్కశమ్[పా]కక్ఖటమ్ - కఠినమ్-క్రూరమ్- కఠోరమ్-నిష్ఠురమ్-దృఢమ్-జఠరమ్॥౭- బిరుసైన దాని పేళ్లు. గట్టిది. Hard, solid. మూర్తిమత్॥ త్॥-మూర్తమ్॥౨ - Material, corporeal.

ప్రవృద్ధం ప్రౌఢ మేధి తమ్।

ప్రవృద్ధమ్-ప్రౌఢమ్-ఏధితమ్॥౩ - పెరిగిన దాని పేళ్లు. Full-grown.

పురాణ ప్రతన ప్రత్న పురాతనచిరంతనాః॥

పురాణః- ప్రతనః- ప్రత్నః- పురాతనః - చిరం తనః॥౫-ప్రాత దాని పేళ్లు. Old, ancient.

ప్రత్యగ్రోఽభినవో న వ్యో నవీనో నూతన నో నవః। నూత్నశ్చ

ప్రత్యగ్రః-అభినవః- నవ్యః-నవీనః-నూతనః- నవః-నూత్నః॥౭-క్రొత్తదాని పేళ్లు. New.

సుకుమారం తు కో మలంమృదులంమృదు॥

సుకుమారమ్-కోమలమ్-మృదులమ్-మృదు॥ ౪- మెత్తనిదాని పేళ్లు. Soft.

అన్వగన్వక్ష మను

అన్వక్॥చ్॥ - అన్వక్షమ్-అనుగమ్ - అను

గేఽనుపదం (క్లీబమ
వ్యయమ్)।
ప్రత్యక్షం (స్యా) దై
న్ద్రియక Perceptible.
మప్రత్యక్ష మతీన్ద్రి
యమ్॥౭౯॥ Beyond the
reach of the senses.
ఏకతానోఽనన్యవృ
త్తి రేకాగ్రై కాయనా
(వపి)। (అ)ప్యేక సర్గ
ఏకాగ్ర్యోఽప్యేకాయ
నగతోఽ(పిచ)॥౮౦॥
(పుం)స్యాదిః పూర్వ
పౌరస్త్య ప్రథమాద్యా
(అథాస్త్రియామ్)॥అ
న్త్యోజఘన్యం చరమమ
న్త్య పాశ్చాత్య పశ్చి
మాః॥ ౮౧॥
మోఘం నిరర్థకం
స్పష్టం స్ఫుటం ప్రవ్య
క్త ముల్బణమ్।
సాధారణం (తు) సా
మాన్య
మేకాకీ త్వేక ఏకకః॥
౮౨॥
భిన్నా(ర్థకా) అన్య
తర ఏక త్వో న్యేతరా
(అపి)।

పదమ్॥ ౧-వెనుకపోవువాని పేళ్లు. అనుపదమ్॥న, అవ్య॥ Following.

ప్రత్యక్షమ్-ఐన్ద్రియకమ్॥ ౨ - పంచేంద్రియములచేత నెఱుంగఁబడు దాని పేళ్లు. Visible.

అప్రత్యక్షమ్ [పా] అసధ్యక్షమ్ - అతీన్ద్రియమ్॥ ౨- నేత్రాదిపంచేన్ద్రియములచేత నెఱుఁగఁబడనిరూపరసాదుల పేళ్లు. Unperceived : absent.

ఏకతానః-అనన్యవృత్తిః-ఏకాగ్రః- ఏకాయనః-ఏకసర్గః-ఏకాగ్ర్యః - ఏకాయనగతః॥౭-ఏకాగ్రచిత్తుని పేళ్లు. Closely attentive.

ఆదిః॥నియతపుంలింగము॥-పూర్వః-పౌరస్త్యః-ప్రథమః-ఆద్యః॥ ౫ - మొదటిదాని పేళ్లు. Prior ; first ; initial.

అన్త॥స్త్రీ॥-జఘన్యమ్-చరమమ్-అన్త్యమ్-పాశ్చాత్యమ్-పశ్చిమమ్॥౬-తుదయైన దాని పేళ్లు. Last ; ultimate.

మోఘమ్-నిరర్థకమ్॥ ౨ - ప్రయోజనములేని [దాని పేళ్లు. Vain, useless.

స్పష్టమ్-స్ఫుటమ్-ప్రవ్యక్తమ్-ఉల్బణమ్॥ ౪ - ప్రకటమయిన దాని పేళ్లు. Apparent, evident.

సాధారణమ్-సామాన్యమ్॥ ౨- అనేకులకు ప్రాప్తియైన దాని పేళ్లు. Common.

ఏకాకీ॥న్॥-ఏకః-ఏకకః॥౩ - సహాయములేక యొక్కటియైన దాని పేళ్లు. Alone, solitary.

భిన్నాః-అన్యతరః-ఏకః-త్వః-అన్యః-ఇతరః॥౬-భిన్నార్థకాః = ప్రకృతార్థముకంటె వేఱైన దాని పేళ్లు. ఇవి సర్వనామశబ్దములు. Other, different.

ఉచ్చావచం నైకభేద
High and low.

ఉచ్చావచమ్-నైకభేదమ్॥ ౨ - అనేక ప్రకారములయిన చిత్రాదుల పేళ్లు. Variegated.

ముచ్చణ్డ మవిలమ్బి
తమ్॥ ౮౩॥

ఉచ్చణ్డమ్-అవిలమ్బితమ్॥ ౨ - త్వరగలదాని పేళ్లు. Quick, Expeditious.

అరున్తుద (స్తు) మర్మ
స్పృక్ Painful.

అరుంతుదః-మర్మస్పృక్॥ శ్లో ॥ ౨-మర్మమును నొప్పించుమాటలు మొదలయినదాని పేళ్లు. Sharp.

అబాధంతు నిరర్గలమ్।

అబాధమ్-నిరర్గలమ్॥ ౨- అడ్డపాటు లేనిదాని పేళ్లు. Unobstructed.

ప్రసవ్యం ప్రతికూలం
(స్యా) దపసవ్య మప
ష్ఠు (చ)॥ ౮౪॥

ప్రసవ్యమ్-ప్రతికూలమ్- అపసవ్యమ్ - అపష్ఠు॥ ౪ - ప్రతికూలమయిన దాని పేళ్లు. Contrary.

వామం(శరీరే)సవ్యం
(స్యా)

వామమ్-సవ్యమ్॥ ౨-శరీరే = శరీరమున నెడమపార్శ్వము పేళ్లు. Left.

దపసవ్యం (తు) దక్షి
ణమ్।

అపసవ్యమ్-దక్షిణమ్॥ ౨ - శరీరమునఁగుడి దిక్కు పేళ్లు. Right.

సంకటం (నాతు) సం
బాధః

సంకటమ్-సంబాధః॥ ౨-ఇరకటపుచోటి పేళ్లు, సంబాధశబ్దము నియతపుంలింగము. Narrow.

కలిలం గహనం (స
మే)॥ Impervious.

కలిలమ్-గహనమ్॥ ౨ - చొరరానిదానికిని, ఎఱుఁగనిదానికిని పేళ్లు. Hard to be understood.

సంకీర్ణే సంకులాకీర్ణే

సంకీర్ణమ్-సంకులమ్-ఆకీర్ణమ్॥ ౩- ఒకటికొకటి కలిసిన దాని పేళ్లు. Crowded, confused.

ముణ్డితం పరివాపిత
మ్।

ముణ్డితమ్-పరివాపితమ్॥ ౨- గొఱుఁగఁబడిన దాని పేళ్లు. Shaved.

గ్రథితం సందితం దృ
బ్ధం Strung; tied.

గ్రథితమ్[పా]గ్రన్థితమ్, గుమ్ఫితమ్-సన్దితమ్-దృబ్ధమ్॥ ౩-కూర్పఁబడిన పుష్పమాలికాదుల పేళ్లు.

విసృతం విస్తృతం త
తమ్॥ ౮౫॥

విసృతమ్-విస్తృతమ్-తతమ్॥ ౩- వ్యాపించిన దాని పేళ్లు. విరివిగలది. Spread; diffuse.

అన్తర్గతం విస్మృతం
(స్యాత్)

అన్తర్గతమ్-విస్మృతమ్॥ ౨ - మఱవఁబడిన దాని పేళ్లు. Forgotten.

ప్రాప్త ప్రణిహితే (సమే) ।	ప్రాప్తమ్-ప్రణిహితమ్॥ ౨-పొందఁబడినదాని పేళ్లు. Placed, obtained.
వేల్లితప్రేఙ్ఖితాఽఽధూత చలితాఽ కమ్పితాధుతే ॥ ౮౭॥	వేల్లితః-ప్రేఙ్ఖితః-ఆధూతః-చలితః - ఆకమ్పితః-ధుతః॥ ౬-కదలింపఁబడినదానిపేళ్లు. Shaken.
నుత్త నున్నాస్త నిష్ఠ్యూతా విద్ధ క్షిప్తేరితా (స్సమాః) ।	నుత్తః-నున్నః - అస్తః - నిష్ఠ్యూతః - ఆవిద్ధః-క్షిప్తః - ఈరితః॥ ౭- త్రోయఁబడినదాని పేళ్లు. Thrown, cast, sent.
పరిక్షిప్తం (తు) నివృతం	పరిక్షిప్తమ్-నివృతమ్॥ ౨- కోటమొదలయిన దానిచేతఁజుట్టఁబడినదానిపేళ్లు. Intrenched.
మూషితం ముషితా (ర్థకమ్) ॥ ౮౮॥	మూషితమ్-ముషితమ్॥ ౨-దొంగిలింపఁబడిన దానిపేళ్లు. Stolen.
ప్రవృద్ధ ప్రసృతే	ప్రవృద్ధమ్-ప్రసృతమ్॥ ౨ - కొనసాగి పెరుఁగు దానిపేళ్లు. Expanded; dispersed.
న్యస్త నిసృష్టే	న్యస్తమ్-నిసృష్టమ్॥ ౨ - ఉంచఁబడినదాని పేళ్లు. Deposited.
గుణితాఽఽహతే ।	గుణితమ్-ఆహతమ్॥ ౨-గుణింపఁబడినసంఖ్య [పేళ్లు. Multiplied.
నిదిగ్ధోపచితే	నిదిగ్ధః-ఉపచితః॥ ౨- లేపాదులచేత పేరినదా నిపేళ్లు. Plastered.
గూఢ గుప్తే	గూఢమ్-గుప్తమ్॥ ౨ - దాఁచఁబడినదాని [పేళ్లు. Hidden.
గుణ్ఠితరూషితే॥ ౮౯॥	గుణ్ఠితమ్ [పా] గుణ్డితమ్-రూషితమ్॥ ౨-ధూళ్యాదులచేత గప్పఁబడినదాని పేళ్లు. Overspread.
ద్రుతావదీర్ణే Melted.	ద్రుతమ్ - అవదీర్ణమ్॥ ౨ - కరఁగించినదాని పేళ్లు.
ఉద్గూర్ణోద్యతే	ఉద్గూర్ణమ్-ఉద్యతమ్॥ ౨-పొడవుగానెత్తఁబడినదానిపేళ్లు. Raised; held up.
కాచిత శిక్యితే । Suspended in a swing.	కాచితమ్-శిక్యితమ్॥ ౨-ఉట్టియందుఁ బెట్టఁబడినదానిపేళ్లు. "కారితశిక్షితే" అనుపాఠమునలౌకిక వైదికకర్మములయందు కృతాభ్యాసునిపేళ్లు.
ఘ్రాణ ఘ్రాతే	ఘ్రాణమ్-ఘ్రాతమ్॥ ౨ - మూర్కొనఁబడిన

దాని పేళ్లు. Smelled. [Smeared, anointed.

దిగ్ధ లి ప్తే

దిగ్ధమ్-లి ప్తమ్॥ ౨-పూయఁబడిన దాని పేళ్లు.

సముదక్తోద్ధృతే (స మే)॥ ౯౧॥

సముదక్తమ్-ఉద్ధృతమ్॥ ౨- చేఁదఁబడిన దాని పేళ్లు. Drawn; raised from a deep place.

వేష్టితం(స్యా)ద్వలయితం సంవీతం రుద్ధ మావృతమ్। Surrounded.

వేష్టితమ్-వలయితమ్-సంవీతమ్-రుద్ధమ్ - ఆవృతమ్॥ ౫-నద్యాదులచేతఁజుట్టఁబడినపట్టణాదులపేళ్లు. Encompassed; Secured from access.

రుగ్ణ భుగ్నే౽థ

రుగ్ణమ్-భుగ్నమ్॥ ౨-విఱువఁబడిన దాని పేళ్లు. Bent, crooked.

నిశిత క్ష్ణుత శాతాని తేజితే॥ ౯౦॥

నిశితమ్-క్ష్ణుతమ్-శాతమ్- తేజితమ్॥ ౪-వాఁడిగాఁ జేయఁబడినవి. Sharpened, whetted.

(స్యాద్వినాశోన్ముఖం) పక్వం

పక్వమ్॥ ౧-వినాశోన్ముఖమ్=నశింపనాయి త్తమయిన దాని పేళ్లు. పండినది. Mature.

హ్రీణ హ్రీతౌ తు లజ్జితే।

హ్రీణః-హ్రీతః-లజ్జితః॥౩-సిగ్గువడిన దాని పేళ్లు. Ashamed.

వృతే తు వృత్త వావృత్తౌ Chosen.

వృతః-వృత్తః-వావృత్తః॥ ౩-కన్యాదులచేత వరింపఁబడిన వరుఁడు మొదలయినవాని పేళ్లు.

సంయోజిత ఉపాహితః॥ ౯౨॥ Joined

సంయోజితః-ఉపాహితః॥ ౨-మఱియొకపదార్థములోఁగూర్పఁబడిన దాని పేళ్లు. Annexed.

ప్రాప్యం గమ్యం సమాసాద్యం

ప్రాప్యమ్-గమ్యమ్-సమాసాద్యమ్॥౩-పొందఁదగినవస్తువుపేళ్లు. Attainable.

స్యన్నం రీణం స్రుతం స్నుతమ్। Dripping.

స్యన్నమ్-రీణమ్-స్రుతమ్-స్నుతమ్॥౪-కాఱిననీళ్లు మొదలయిన దాని పేళ్లు. Flowing; dropping.

సంగూఢ (స్యా) త్సంకలితో౽

సంగూఢః-సంకలితః॥౨ - కూర్పఁబడినసంఖ్య పేళ్లు. Arranged; heaped. Added.

వగీతః ఖ్యాతగర్హణః॥ ౯౩॥

అవగీతః-ఖ్యాతగర్హణః॥౨ - నిందింపఁబడిన దాని పేళ్లు. Detested.

వివిధ (స్యా) ద్బహువిధో నానారూపః పృ

వివిధః-బహువిధః-నానారూపః-పృథగ్విధః॥ ౪ - పెక్కువిధములయిన వస్తువుపేళ్లు. Various,

ధగ్విధః ।	multiform.
అవరీణో ధిక్కృత (స్స్యాత్)	అవరీణః - ధిక్కృతః॥ ౨ - ధిక్కరింపఁబడిన దానిపేళ్లు. Censured, blamed.
దపధ్వస్తో౽వచూర్ణితః॥ ౯౮॥	అపధ్వస్తః-అవచూర్ణితః॥ ౨-పొడిగాఁగొట్టఁబడినదానిపేళ్లు. Coarsely pounded.
(అనాయాసకృతం) ఫాణ్టం	ఫాణ్టమ్॥ ౧. అనాయాసకృతమ్ = ఆయాసములేక చేయఁబడిన కషాయాదులు. Easily prepared.
స్వనితంధ్వనితం(స మే)।	స్వనితమ్-ధ్వనితమ్॥ ౨-మ్రోయుదానిపేళ్లు. Making a noise.
బద్ధేసన్దానితం మూతముద్దితంసన్దితం సితమ్॥	బద్ధమ్- సన్దానితమ్- మూతమ్- ఉద్దితమ్- సన్దితమ్-సితమ్॥ ౬-కట్టఁబడినదానిపేళ్లు. Bound.
నిష్పక్వం క్వథితం Well-cooked.	నిష్పక్వమ్-క్వథితమ్॥ ౨ - ఎనిమిదవపాలుమిగులునట్లుకాఁచఁబడినకషాయాదులపేళ్లు. Decocted.
(పాకే క్షీరాజ్యహవిషాం) శృతమ్ ।	శృతమ్॥ ౧ - పాలునెయ్యి హవిస్సులయొక్క పాకముపేరు. Boiled (milk, &c.)
నిర్వాణో (మునివహ్న్యదౌ)	నిర్వాణః॥ ౧-మునివహ్న్యదౌ=శాంతుఁడైన మునికిని అగ్ని మొదలయినదానికిపేరు. Attained beattitude (as a saint). Put out (as a fire).
నిర్వాత (స్తుగతే౽నిలే)॥ Become calm.	నిర్వాతః॥ ౧-గతే అనిలే= సంచారముడిగిన వాయువుపేరు. Wind no longer blowing.
పక్వం పరిణతే	పక్వమ్-పరిణతమ్॥ ౨-కాలవశమునఁబరిపాకమునుబొందినబుద్ధిమొదలయినదానిపేళ్లు. Ripe.
గూనం హన్నే	గూనమ్-హన్నమ్॥ ౨-విడువఁబడినవిష్ఠపేళ్లు. Passed (as ordure).
మీఢం (తు) మూత్రితే।	మీఢమ్-మూత్రితమ్॥ ౨- విడువఁబడినమూత్రముపేళ్లు. Passed (as urine.)
పుష్టే (తు) పుషితం	పుష్టమ్-పుషితమ్॥ ౨-పోషింపఁబడినపక్షిమృగాదులపేళ్లు. Nourished.
సోఢే క్షాన్త	సోఢమ్-క్షాన్తమ్॥ ౨ - ఓర్వఁబడినతిట్టుకొట్టు మొదలయినవానిపేళ్లు. Borne. Endured.

ముద్వాన్త ముద్గతే॥ ౬౭॥

ఉద్వాన్తమ్-ఉద్గతమ్ ॥ ౨ - క్రక్కఁబడిన దానిపేళ్లు. Vomited.

దాన్త (స్తు) దమితే Trained, endured.

దాన్తః-దమితః॥ ౨-ఆచార్యులచేత శిక్షింపఁబడినశిష్యాదులపేళ్లు. భారక్లేశాదులను సహించినదానిపేళ్లనికొందఱందురు.

శాన్తశ్శమితే

శాన్తః-శమితః॥ ౨-శమింపఁబడిన రాగాదుల పేళ్లు. Pacified. Cured. Allayed. [Asked.

ప్రార్థితేఽర్దితః।

ప్రార్థితః-అర్దితః॥ ౨-అడుగఁబడినవస్తువుపేళ్లు.

జ్ఞప్త (స్తు) జ్ఞాపితే Made known.

జ్ఞప్తః-జ్ఞాపితః॥ ౨ - గురూపదేశాదులచేత నెఱింగింపఁబడిన దానిపేళ్లు. [Covered.

ఛన్నశ్ఛాదితే

ఛన్నః-ఛాదితః॥ ౨ - కప్పఁబడిన దానిపేళ్లు.

పూజితేఽఞ్చితః॥ ౯౮॥

పూజితః-అఞ్చితః[పా]అర్చితః॥౨-పూజింపఁబడిన దానిపేళ్లు. Worshipped. Revered.

పూర్ణ (స్తు) పూరితే

పూర్ణః-పూరితః॥ ౨-జలాదులచేనిండింపఁబడినకలశాదులపేళ్లు. Filled; full.

క్లిష్టః క్లిశితే

క్లిష్టః-క్లిశితః॥౨-పీడింపఁబడినమనుష్యాదుల పేళ్లు. Tired, fatigued. [Finished.

ఽవసితే సితః।

అవసితః - సితః॥ ౨ - ముగిసిన దానిపేళ్లు.

ప్రుష్ట ప్లుష్టోషితా దగ్ధే

ప్రుష్టః-ప్లుష్టః-ఉషితః-దగ్ధః॥౪- కాల్పఁబడిన దానిపేళ్లు. Burnt. [ష్ఠాదులపేళ్లు. Pared.

తష్ట త్వష్టౌ తనూకృతే॥

తష్టః-త్వష్టః-తనూకృతః॥౩- చెక్కఁబడినకా

వేధిత చ్ఛిద్రితౌ విద్ధే

వేధితః - ఛిద్రితః - విద్ధః॥ ౩ - బెజ్జము వేయఁబడినరత్నాదులపేళ్లు. Pierced.

విన్న విత్తౌ విచారితే।

విన్నః-విత్తః-విచారితః॥ ౩ - విచారింపఁబడిన కార్యాదులపేళ్లు. Judged; discussed.

నిష్ప్రభే విగతారోకౌ

నిష్ప్రభః-విగతః - అరోకః॥ ౩ - కాంతిలేని దివాచంద్రాదులపేళ్లు. Gloomy, obscured.

విలీనే విద్రుత ద్రుతౌ॥ ౧౦౦॥

విలీనః-విద్రుతః-ద్రుతః॥౩ - కరగినఘృతాదుల పేళ్లు. Liquefied. Melted.

సిద్ధే నిర్వృత్త నిష్పన్నౌ
సిద్ధః-నిర్వృత్తః-నిష్పన్నః॥ ౩-సిద్ధించినదాని పేళ్లు. Accomplished.

దారితే భిన్న భేదితౌ।
దారితః-భిన్నః-భేదితః॥ ౩-వ్రక్కలింపఁబడిన దానిపేళ్లు. Split.

ఊతం స్యూతముతం చేతి (త్రితయం తన్తుసన్తతే)॥ ౧౦౧॥
ఊతమ్-స్యూతమ్-ఉతమ్॥ ౩-తన్తుసంతతేః=పోగులచే నేయఁబడిన వస్త్రాదులపేళ్లు. Woven; stitched.

(స్యా)దర్హితే నమస్యిత నమసిత మపచాయితార్చితాపచితమ్।
అర్హితమ్-నమస్యితమ్-నమసితమ్-అపచాయితమ్-అర్చితమ్-అపచితమ్॥ ౬-నమస్కరింపఁబడిన దేవతాదులపేళ్లు. Honoured, saluted.

వరివసితే వరివస్యిత ముపాసితం చోపచరితంచ॥ ౧౦౨॥
వరివసితమ్-వరివస్యితమ్-ఉపాసితమ్-ఉపచరితమ్॥ ౪-సేవింపఁబడిన యుపాధ్యాయునిపేళ్లు. Served, adored.

సంతాపిత సంతప్తౌ ధూపితధూపాయితౌ చ దూనశ్చ।
సంతాపితః-సంతప్తః-ధూపితః-ధూపాయితః-దూనః॥ ౫ - తపింపఁబడిన దానిపేళ్లు. Suffering pain.

హృష్టో మత్త స్తృప్తః ప్రహ్లన్నః ప్రముదితః ప్రీతః॥ ౧౦౩॥
హృష్టః-మత్తః-తృప్తః-ప్రహ్లన్నః-ప్రముదితః-ప్రీతః॥ ౬ - సంతోషించినవానిపేళ్లు. Pleased; content.

ఛిన్నం ఛాతం లూనం కృత్తం దాతం దితం ఛితం వృక్ణమ్।
ఛిన్నమ్-ఛాతమ్-లూనమ్-కృత్తమ్-దాతమ్-దితమ్-ఛితమ్-వృక్ణమ్॥ ౮-కోయఁబడినతృణాదులపేళ్లు. Cut.

స్రస్తం ధ్వస్తం భ్రష్టం స్కన్నం పన్నం చ్యుతం గలితమ్॥ ౧౦౪॥
స్రస్తమ్-ధ్వస్తమ్-భ్రష్టమ్-స్కన్నమ్-పన్నమ్-చ్యుతమ్-గలితమ్॥ ౭ - జాఱిపడిన దానిపేళ్లు. Fallen.

లబ్ధం ప్రాప్తం విన్నం భావిత మాసాదితం చ భూతంచ।
లబ్ధమ్-ప్రాప్తమ్-విన్నమ్-భావితమ్-ఆసాదితమ్-భూతమ్॥ ౬-పొందఁబడిన దానిపేళ్లు. Obtained

అన్వేషితం గవేషిత మన్విష్టం మార్గితం
అన్వేషితమ్-గవేషితమ్-అన్విష్టమ్-మార్గితమ్-మృగితమ్॥ ౫ - వెదకఁబడినదాని పేళ్లు.

మృగితమ్॥ ౧౦౫॥

sought.

ఆర్ద్రం సార్ద్రం క్లిన్నం తిమితం స్తిమితం సమున్న ముత్తంచ।

ఆర్ద్రమ్-సార్ద్రమ్-క్లిన్నమ్-తిమితమ్- స్తిమితమ్-సమున్నమ్-ఉత్తమ్॥౭-తడిసిన వస్తువుపేళ్లు. Wet; moistened.

త్రాతం త్రాణం రక్షిత మవితం గోపాయితం (చ) గుప్తంచ ॥౧౦౬॥

త్రాతమ్-త్రాణమ్-రక్షితమ్- అవితమ్-గోపాయితమ్-గుప్తమ్॥౬ - రక్షింపఁబడిన దానిపేళ్లు. Preserved, saved, guarded.

అవగణిత మవమతావజ్ఞాతే అవమానితం (చ) పరిభూతే।

అవగణితమ్-అవమతమ్ - అవజ్ఞాతమ్ - అవమానితమ్-పరిభూతమ్॥ ౫ - తిరస్కరింపఁబడిన దానిపేళ్లు. Disregarded, despised.

త్యక్తం హీనం విధుతం సముజ్ఝితం ధూత ముత్సృష్టమ్॥ ౧౦౭॥

త్యక్తమ్-హీనమ్ - విధుతమ్-సముజ్ఝితమ్-ధూతమ్ - ఉత్సృష్టమ్॥౬ - విడువఁబడినదాని పేళ్లు. Abandoned, left.

ఉక్తం భాషిత ముదితం జల్పిత మాఖ్యాత మభిహితం లపితమ్।

ఉక్తమ్-భాషితమ్-ఉదితమ్ - జల్పితమ్ - ఆఖ్యాతమ్ - అభిహితమ్-లపితమ్॥ ౭ - పలుకఁబడినదాని పేళ్లు. Spoken, said.

బుద్ధం బుధితం మనితం విదితం ప్రతిపన్న మవసితావగతే॥ ౧౦౮॥

బుద్ధమ్-బుధితమ్ - మనితమ్ - విదితమ్- ప్రతిపన్నమ్-అవసితమ్ - అవగతమ్॥ ౭ - ఎఱుఁగఁబడినదానిపేళ్లు. Known, understood.

ఊరీకృత మురరీకృత మఙ్గీకృత మాశ్రుతం ప్రతిజ్ఞాతమ్। సంగీర్ణ విదిత సంశ్రుత సమాహిత ముపశ్రుతోపగతమ్॥ ౧౦౯॥

ఊరీకృతమ్ [ప] ఉరీకృతమ్ - ఉరరీకృతమ్- అఙ్గీకృతమ్-ఆశ్రుతమ్-ప్రతిజ్ఞాతమ్ - సంగీర్ణమ్-విదితమ్-సంశ్రుతమ్-సమాహితమ్- ఉపశ్రుతమ్-ఉపగతమ్॥ ౧౧- అంగీకరింపఁబడినదాని పేళ్లు. Accepted. Promised.

ఈడిత శస్త పణాయిత పనాయిత ప్రణుత పణిత పనితాని। అపిగీర్ణ వర్ణితాభిష్టుతే

ఈడితమ్ - శస్తమ్-పణాయితమ్ - పనాయితమ్-ప్రణుతమ్-పణితమ్-పనితమ్ - అపిగీర్ణమ్ - [ప] గీర్ణమ్ - వర్ణితమ్ - అభిష్టుతమ్-ఈలితమ్ - స్తుతమ్॥ ౧౨ - పొగడఁబడిన దేవతాదులపేళ్లు.

లితాని స్తుతా (ర్థాని)॥ Praised.

భక్షిత చర్విత లిప్త ప్రత్యవసిత గిలిత ఖాదిత ప్సాతమ్ । అభ్యవహృతాన్న జగ్ధ గ్రస్త గ్లస్తాశితం భుక్తే॥ ౧౧౧॥

భక్షితమ్-చర్వితమ్-లిప్తమ్[పా] లీఢమ్-ప్రత్యవసితమ్-గిలితమ్-ఖాదితమ్- ప్సాతమ్ - అభ్యవహృతమ్-అన్నమ్-జగ్ధమ్- గ్రస్తమ్-గ్లస్తమ్-అశితమ్- భుక్తమ్ ॥ ౧౪-భుజింపఁబడినయన్నాదుల పేళ్లు. Eaten.

క్షేపిష్ఠ క్షోదిష్ఠ ప్రేష్ఠ వరిష్ఠ స్థవిష్ఠ బంహిష్ఠాః । (క్షిప్ర క్షుద్రా భీప్సిత పృథు పీవర బహు ప్రకర్షార్థాః)॥ ౧౧౨॥

క్షేపిష్ఠమ్=మిక్కిలివేగముగలది, Most quick. క్షోదిష్ఠమ్=మిక్కిలి క్షుద్రమయినది, Most small. ప్రేష్ఠమ్=మిక్కిలి ప్రియమయినది, Most dear. వరిష్ఠమ్=మిక్కిలివిరివియైనది, Most large. స్థవిష్ఠమ్=మిక్కిలిబలిసినది, Most corpulent. బంహిష్ఠమ్=మిక్కిలితఱచైనది. Most numerous. ఇవిక్షిప్రాదులాఱింటియతిశయముల పేళ్లు.

సాధిష్ఠ ద్రాఘిష్ఠ స్ఫేష్ఠ గరిష్ఠ హ్రసిష్ఠ బృన్దిష్ఠాః ॥ (బాఢ వ్యాయత బహు గురు వామన బృన్దారకాతిశయే)॥౧౧౩॥

సాధిష్ఠమ్=మిక్కిలి పదిలమయినది, Most hard. ద్రాఘిష్ఠమ్=మిక్కిలినిడుపయినది, Most long. స్ఫేష్ఠమ్=మిక్కిలియధికమయినది, Most abundent, largest. గరిష్ఠమ్ = మిక్కిలిభారమయినది, Most heavy. హ్రసిష్ఠమ్=మిక్కిలికుఱుచైనది, Most short. బృన్దిష్ఠమ్ = మిక్కిలి మనోహరమయినది, Most handsome. ఇవి బాఢాదులాఱింటియతిశయము.

ఇతి విశేష్యనిఘ్నవర్గః.

విశేషణములయినపదసమూహముముగిసెను.

గ్రంథకర్త మునుపుచెప్పిన రూపభేదాదులచేతను ప్రకృతిప్రత్యయార్థములచేతను నీసంకీర్ణవర్గయందు లింగము నెఱుఁగవలెనని చెప్పుచున్నాఁడు.

మూ॥ ప్రకృతిప్రత్యయార్థాద్యైః సంకీర్ణే లిఙ్గ మున్నయేత్ ।

టీక॥ సంకీర్ణే=ఈసంకీర్ణవర్గయందు, ప్రకృతిప్రత్యయార్థాద్యైః = నామార్థ ప్రత్యయార్థ రూపభేద సాహచర్యములచేతను, లిఙ్గమ్=స్త్రీపున్నపుంసకలింగములను, ఉన్నయేత్=ఊహింపవలెను. నామార్థముచే నెట్ల

నఁగా "అపరస్పరాఃపురుషాః-అపరస్పరాః స్త్రియః-అపరస్పరాణికులాని" - ప్రత్యయార్థముచేత నెట్లనిన 'శాన్తిః-దాన్తిః' ఇవి 'స్త్రియాం క్తిన్' అనుసూత్రముచేత స్త్రీలింగబోధకమయిన తిప్రత్యయాంతములు గనుక స్త్రీలింగములని యెఱుఁగవలయు. రూపభేదసాహచర్యములచే మునుపటివలె నెఱుఁగవలయు. Acl.

కర్మ క్రియా	కర్మ॥న్,న॥[ప]పు॥-క్రియా॥ సీ॥ ౨-చేయుట పేళ్లు. Action. Act.
(తత్సాతత్యే గమ్యే స్యు) రపరస్పరాః॥	అపరస్పరః॥ త్రి॥౧-తత్సాతత్యేగమ్యే=ఎడతెగనిగమనాదిక్రియగలసార్థాదులపేరు. Continual (in respect of action)
(సాకల్యాసఙ్గవచనే) పారాయణ పరాయణే।	పారాయణమ్॥న॥-పరాయణమ్[పా] తురాయణమ్॥త్రి॥ ౨-సాకల్యాసఙ్గవచనే=వరుసగా అంతయుననునర్థమునకును (Totality) ఒకవస్తువునందు నాసక్తిగలవానికిని(Adherence, attachment) పేళ్లు.
యదృచ్ఛా స్వైరితా	యదృచ్ఛా-స్వైరితా॥సీ॥౨-విచ్చలవిడివర్తించుటపేళ్లు. Wilfulness, independenee.
(హేతుశూన్యా త్వా స్యా)విలక్షణమ్॥౧౧౫॥	విలక్షణమ్॥న॥౧-హేతుశూన్యా=నిష్కారణమయిన,ఆస్యా=ఉనికిపేరు. Causeless state.
శమథస్తుశమశ్శాన్తి	శమథః-శమః॥పు॥-శాన్తిః॥సీ॥౩-కామక్రోధాదులులేకయుండుపేళ్లు. Absence of passion.
ర్దాన్తి స్తు దమథో దమః।	దాన్తిః॥ సీ॥-దమథః-దమః॥ పు॥ ౩-బ్రహ్మచర్యాదిక్లేశమునుసహించుటపేళ్లు. Endurance of the pain of austerities. Self-command.
అపదానం (కర్మవృత్తం)	అపదానమ్॥ న॥ ౧-వృత్తమ్=పూర్వము నడిచిన, కర్మ = పరిశుద్ధ వ్యాపారముపేరు. An act accomplished. An approved occupation.
(కామ్యదానం) ప్రవారణమ్॥ ౧౧౬॥	ప్రవారణమ్[పా]ప్రహారణమ్॥న॥ ౧-కామ్యదానమ్=కోరిన వస్తువును తానొక్క ఫలము నపేక్షించియిచ్చుటపేరు. A gift made with an object.

వశక్రియా సంవన
నం

వశక్రియా-సంవననమ్[పా]సంవదనమ్॥న॥౨-మణిమంత్రౌషధాదుల చేతవశముగాఁ జేసికొనుట Subduing by charms, drugs or incantations.

మూలకర్మ (తు) కా
ర్మణమ్ । Witch-craft.

మూలకర్మ॥న్॥-కార్మణమ్॥ న॥ ౨-మూలికలచేతనైన స్తంభనవశీకరణాదులపేళ్లు. Magic.

విధూననం విధువనం

విధూననమ్-విధువనమ్॥న॥౨- విదిలించుట పేళ్లు. Tremour. [బొందించుటపేళ్లు. Satisfaction.

తర్పణం ప్రీణనావనే॥

తర్పణమ్-ప్రీణనమ్-అవనమ్॥ న॥ ౩-తృప్తిఁ

పర్యాప్తి(స్త్రీ) ప
రిత్రాణం హస్తధారణ
(మిత్యపి)।

పర్యాప్తిః॥స్త్రీ॥-పరిత్రాణమ్ - హస్తధారణమ్ [పా] హస్తవారణమ్॥ న॥ ౩-చంపెదననివచ్చినవాని నడ్డగించుటపేళ్లు. Warding off a blow.

సేవనం సీవనంస్యూతి

సేవనమ్-సీవనమ్॥న॥-స్యూతిః॥స్త్రీ॥ ౩- కోకలు మొదలైనవికుట్టుటపేళ్లు. Sewing.

ర్విదరఃస్ఫుటనం భిదా॥
Rending. ౧౧౮॥

విదరః॥పు॥-స్ఫుటనమ్॥న॥-భిదా॥స్త్రీ॥ ౩ - వ్రక్కలౌటకును వ్రక్కలించుటకును పేళ్లు. Tearing.

ఆక్రోశన మభిషఙ్గ

ఆక్రోశనమ్॥న॥-అభిషఙ్గః॥పు॥౨-తిట్టుటపేళ్లు. Curse, imprecation.

స్సంవేదో వేదనా (న
నా)।

సంవేదః॥పు॥-వేదనా॥స్త్రీ॥౨- సుఖదుఃఖాద్యనుభవముపేళ్లు. Sensation, perception.

సమ్మూర్ఛనమభివ్యా
ప్తి

సమ్మూర్ఛనమ్॥న॥-అభివ్యాప్తిః॥స్త్రీ॥ ౨-అంతట వ్యాపించుటపేళ్లు. Pervading.

ర్యాచ్ఞా భిక్షార్థనా
ఽర్దనా॥ ౧౧౯॥

యాచ్ఞా-భిక్షా-అర్థనా-అర్దనా॥ స్త్రీ॥ ౪-అడుగుటపేళ్లు. Begging. [Cutting.

వర్ధనం ఛేదనే(థ ద్వే) ఆనన్దనసభా
జనే। ఆప్రచ్ఛన
civility; welcome.

వర్ధనమ్ - ఛేదనమ్ ॥ న॥ ౧ - నఱుకుటపేళ్లు.

ఆనన్దనమ్[పా] ఆమన్త్రణమ్-సభాజనమ్-ఆప్రచ్ఛనమ్॥న॥ ౩-బాంధవాదులనాలింగనస్వాగతాదులచేత సంతోషపెట్టుటపేళ్లు. Courtesy.

మథామ్నాయ స్స
మ్ప్రదాయః

ఆమ్నాయః-సమ్ప్రదాయః॥పు॥ ౨-శిష్యపరంపరాగతమైన యుపదేశము. Traditional doctrine.

క్షయే క్షియా॥౧౨౦॥
గ్రహే గ్రాహో
వశః కాన్తౌ
రక్షణ స్త్రాణే Defence.
రణః క్వణే। noise.
వ్యధో వేధే
పచా పాకే
హవో హూతౌ
వరో వృతౌ॥ ౧౨౧॥
ఓషః ప్లోషే
నయో నాయే
Course of conduct.
జ్యాని ర్జీర్ణౌ
భ్రమో భ్రమా।
స్ఫాతి ర్వృద్ధౌ
ప్రథా ఖ్యాతౌ
స్పృష్టిః పృక్తౌ touch.
స్నవ స్స్రవే॥౧౨౨॥
ఏధా సమృద్ధౌ
స్ఫురణం స్ఫురణే
ప్రమితౌ ప్రమా।
ప్రసూతిః ప్రసవే
శ్చ్యోతే ప్రాఘారః

క్షయః॥పు॥-క్షియా॥స్త్రీ॥౨-చెడుట పేళ్లు.Loss.

గ్రహః-గ్రాహః॥పు॥౨-పుచ్చుకొనుట పేళ్లు. Seizure; acceptance. [Wish.

వశః॥పు॥-కాన్తిః॥స్త్రీ॥౨-ఇచ్ఛయించుట పేళ్లు.

రక్షణః॥పు॥-త్రాణః॥౨-రక్షించుట.Protection.

రణః-క్వణః॥పు॥౨-[మ్రోయుట. Sound.

వ్యధః-వేధః॥పు॥౨-బెజ్జము వేయుట.Perforation.

పచా॥స్త్రీ॥-పాకః॥పు॥౨-వండుట పేళ్లు.Cooking

హవః॥పు॥-హూతిః॥స్త్రీ॥౨-పిలుచుట. Calling.

వరః॥పు॥-వృతిః॥స్త్రీ॥౨-వరించుట. Engaging.

ఓషః-ప్లోషః[పా]ప్రోషః॥పు॥౨-కాల్చుటకును కాలుటకును పేళ్లు. Combustion, burning.

నయః-నాయః॥పు॥౨-పొందించుట పేళ్లు.నీతియు. Guiding; Policy. [Growing old.

జ్యానిః-జీర్ణిః॥స్త్రీ॥౨-ముదిమి పేళ్లు. Wearing,

భ్రమః॥పు॥-భ్రమిః [ప] భ్రమా॥స్త్రీ॥౨-తిరుగుట పేళ్లు. Whirling; going round.

స్ఫాతిః-వృద్ధిః॥స్త్రీ॥౨-పెరుగుట పేళ్లు.Growth.

ప్రథా-ఖ్యాతిః॥స్త్రీ॥౨-ప్రసిద్ధి పేళ్లు. Fame.

స్పృష్టిః-పృక్తిః॥స్త్రీ॥౨-ముట్టుట పేళ్లు.

స్నవః-స్రవః॥పు॥౨-కురియుట పేళ్లు.Dripping.

ఏధా[పా]విధా-సమృద్ధిః॥స్త్రీ॥౨-సమృద్ధి పేళ్లు. Thriving. [Throbbing.

స్ఫురణమ్-స్ఫురణా॥న॥౨-అదరుట పేళ్లు.

ప్రమితిః-ప్రమా॥స్త్రీ॥౨-నిజముగా నెఱుగుట పేళ్లు. True knowledge.

ప్రసూతిః॥స్త్రీ॥-ప్రసవః॥పు॥౨-బిడ్డను గనుట పేళ్లు. Bringing forth. [Pouring forth.

శ్చ్యోతః-ప్రాఘారః॥పు॥౨-కాఱుట పేళ్లు.

క్లమథఃక్లమే॥ ౧౨౩॥	క్లమథః-క్లమః॥పు॥౨-బడలుటపేళ్లు. Fatigue.
ఉత్కర్షోఽతిశయే	ఉత్కర్షః - అతిశయః॥పు॥ ౨- దొడ్డతనము పేళ్లు. Excellence.
సన్ధిః శ్లేషే. Junction.	సన్ధిః-శ్లేషః॥పు॥౨-కదియుటపేళ్లు. Union.
విషయ ఆశ్రయే। Asylum.	విషయః-ఆశ్రయః[పా]ఆశయః॥పు॥ ౨-నిత్యముగానుండుతావుపేళ్లు. Refuge. [ing. Directing.
క్షిపాయాం క్షేపణం	క్షిపా-క్షేపణమ్॥న॥ ౨- ప్రేరేచుటపేళ్లు. Throw-
గీర్ణి ర్గిరౌ	గీర్ణిః-గిరిః॥స్త్రీ॥౨-మ్రింగుటపేళ్లు. Swallowing.
గురణ ముద్యమే॥ ౧౨౪॥	గురణమ్ [పా] గూరణమ్॥న॥-ఉద్యమః॥ పు॥ ౨-యత్నముపేళ్లు. Effort, exertion.
ఉన్నాయ ఉన్నయే Inference.	ఉన్నాయః-ఉన్నయః॥పు॥౨ - మీఁదికినెత్తుటకుఁగాని యూహించుటకుఁగాని పేళ్లు. Raising.
శ్రాయ శ్శ్రియణే	శ్రాయః॥పు॥-శ్రయణం॥న॥౨-ఆశ్రయించుట పేళ్లు. Reliance. Taking refuge.
జయనే జయః।	జయనమ్॥న॥-జయః॥పు॥౨-గెలుచుట పేళ్లు. Conquest, victory. [పేళ్లు. Discourse, speech.
నిగాదో నిగదే	నిగాదః-నిగదః॥పు॥౨-స్పష్టముగాఁబలుకుట
మాదో మద Joy.	మాదః-మదః॥పు॥౨-గర్వముపేళ్లు. Pride.
ఉద్వేగ ఉద్భ్రమే॥ ౧౨౫॥	ఉద్వేగః-ఉద్భ్రమః॥పు॥ ౨-అవ్యవస్థితచిత్తత్వముపేళ్లు. Agitation; Regret.
విమర్దనం పరిమలోఽ	విమర్దనమ్॥న॥-పరిమలః॥పు॥౨-కుంకుమాదుల మెదుపుటపేళ్లు. Trituration of perfumes.
భ్యుపపత్తి రనుగ్రహః।	అభ్యుపపత్తిః॥స్త్రీ॥-అనుగ్రహః॥పు॥ ౨-దానాద్యనుగ్రహముపేళ్లు. Confering a benefit.
నిగ్రహ (స్తద్విరుద్ధ స్స్యాత్)	నిగ్రహః॥పు॥ ౧-తద్విరుద్ధః=ఆయనుగ్రహమునకు విరుద్ధమయినయపకారముపేరు. Disfavour. "నిగ్రహస్తునిరోధస్స్యాత్" అను పాఠమున ౨-ను నిగ్రహించుటపేళ్లు. Restraint.
దభియోగ స్త్వభిగ్ర	అభియోగః-అభిగ్రహః॥పు॥౨ - యుద్ధాదుల

హాః॥ ౧౨౬॥	యం దెదురుగా నుద్యోగించుట పేళ్లు. Attack. కలహమునకుపిలుచుటయునియు. Challenge to fight.
ముష్టిబన్ధ(స్తు) సంగ్రాహాః	ముష్టిబన్ధః-సంగ్రాహః॥౨-గట్టిగాపిడికిలించుట పేళ్లు,పిడికిలి పేళ్లనికొందఱు. Clinching of the fist.
డిమ్బే డమర విప్లవౌ। Irregular war.	డిమ్బః-డమరః-విప్లవః॥పు॥3-కొల్ల మొదలయిన దేశోపద్రవము. Devastation; assault.
బన్ధనం ప్రసితి శ్చార Ligament.	బన్ధనమ్॥ న॥-ప్రసితిః॥స్త్రీ॥-చారః॥ పు॥ 3-కట్టు సాధనములకు పేళ్లు. Fetters.
స్స్పర్శః స్ప్రష్టో పతప్తరి॥ ౧౨౭॥	స్పర్శః-స్ప్రష్టా॥ఋ॥-ఉపతప్తా॥ ఋ, పు॥ 3-తపింపఁజేయు రోగాదులపేళ్లు. Morbid heat.
నికారో విప్రకార స్స్యా	నికారః-విప్రకారః॥పు॥౨-చెడుపనిఁజేసెనని యొకని దుర్జనునిగాఁజేయుట పేళ్లు. Malice. అపకారమాత్రము పేళ్లనికొందఱు. Injury.
దాకార స్త్విఙ్గ ఇఙ్గితమ్। Hint.	ఆకారః-ఇఙ్గః॥పు॥-ఇఙ్గితమ్॥న॥ 3 - అభిప్రాయము నుప్రకటించుచేష్ట పేళ్లు. Indication of sentiment
పరిణామో (వికారో) Change of form.	పరిణామః-వికారః॥పు॥౨-పాలుపెరుఁగౌటవలె వేఱురూపమును బొందు వికారవిశేషము పేరు.
(ద్వేసమే) వికృతి విక్రియే॥ ౧౨౮॥	వికృతిః-విక్రియా॥స్త్రీ॥ ౨-పరిణామరూపముకాని వేఱుగానివికారమునకు పేళ్లు. Temporary change.
అపహార స్త్వపచయ	అపహారః-అపచయః॥పు॥౨-హాని పేళ్లు. Stealing. Removing.
స్సమాహార స్సముచ్చయః।	సమాహారః-సముచ్చయః॥పు॥౨- చెదరినవస్తువులను ప్రోగుచేయుట. Gathering together.
ప్రత్యాహార ఉపాదానం	ప్రత్యాహారః॥పు॥-ఉపాదానమ్॥న॥ ౨- విషయమువలన నింద్రియమును మరలించుట పేళ్లు. Restraining the organs of sense.
విహార స్తు పరిక్రమః॥ ౧౨౯॥	విహారః-పరిక్రమః॥ పు॥ ౨ - ఉద్యానాదులయందుఁ గ్రీడార్థమై తిరుగుట. Walking for pleasure.
అభిహారో౽భిగ్రహ	అభిహారః॥పు॥-అభిగ్రహణమ్॥ న॥౨-ఎదురు

౹౦ Robbery.	గాదొంగిలించుట. Seizure in one's presence.
నిర్హారో౽భ్యవకర్షణమ్।	నిర్హారః॥పు॥-అభ్యవకర్షణమ్॥న॥ ౨ - నాటిన ముల్లు మొదలయినవితీయుట. Extraction.
అనుహారో౽నుకార	అనుహారః-అనుకారః॥పు॥ ౨ - సరిపోలుటపేళ్లు. Imitation.
స్స్యా(దర్థస్యాపగమే) వ్యయః॥ ౧౩౦॥	వ్యయః॥పు॥౧-అర్థస్య=అర్థముయొక్క, అపగమే=వ్యయముపేరు. Expenditure.
ప్రవాహ (స్తు) ప్రవృత్తి (స్స్యాత్)	ప్రవాహః॥పు॥-ప్రవృత్తిః॥స్త్రీ॥ ౨-ఎడతెగకవచ్చు జలాదిపరంపర పేళ్లు.Continuous flow.
ప్రవహో (గమనం బహిః)।	ప్రవహః॥పు॥౧- బహిర్గమనమ్ = గృహాదుల నుండి వెలుపలికినడుచుటపేరు. Going forth.
వియామో వియమో యామో యమ స్సంయామ సంయమౌ॥ Forbearance. ౧౩౧॥	వియామః-వియమః॥పు॥ ౨ - పరపీడాదులను చాలించుటపేళ్లు. యామః - యమః॥పు॥ ౨-చాలించుటమాత్రమునకుపేళ్లు. సంయామః-సంయమః॥ పు॥ ౨-అన్నియు లెస్సగాచాలించుటపేళ్లు, ఈ౬ను, పర్యాయములనికొందఱు. Restraint.
(హింసాకర్మా)భిచార స్స్యాత్	అభిచారః॥ పు॥ ౧-చంపుటకుఁజేసినహోమాదిక్రియపేరు. Incantation to destroy.
జాగర్యా జాగరా(ద్వయోః)।	జాగర్యా॥స్త్రీ॥-జాగరా॥ప్స॥ ౨ - మేలుకొని యుండుటపేళ్లు. Waking. Watching.
విఘ్నో౽న్తరాయః ప్రత్యూహ	విఘ్నః - అన్తరాయః - ప్రత్యూహః॥పు॥౩ విఘ్నముపేళ్లు. Obstacle; impediment.
(స్స్యా)దుపఘ్నో౽(న్తికాశ్రయే)॥ ౧౩౨॥	ఉపఘ్నః॥పు॥౧-అన్తికాశ్రయే = సమీపము నందుండు నాధారము. Contiguous support.
నిర్వేశ ఉపభోగ(స్స్యా)	నిర్వేశః-ఉపభోగః॥పు॥ ౨- భోగించుటపేళ్లు. Enjoyment. [ళ్లు.Surrounding;Encompassing.
త్పరిసర్పః పరిక్రియా।	పరిసర్పః॥పు॥-పరిక్రియా॥స్త్రీ॥ ౨-చుట్టువాఱుటపే
విధురం (తు) ప్రవిశ్లేషో౽	విధురమ్॥న॥-ప్రవిశ్లేషః॥పు॥ ౨-ఎడఁబాయుట పేళ్లు. Separation.

భిప్రాయ శ్ఛన్ద ఆశ యః॥ ౧౩౩॥	అభిప్రాయః-ఛన్దః [ప]ఛన్దః॥న్॥-ఆశయః॥పు॥ ౩-అభిప్రాయముపేళ్లు. Meaning; intention.
సంక్షేపణం సమసనం	సంక్షేపణమ్-సమసనమ్॥న ॥౨ - గొప్పను కొంచె పఱచుట పేళ్లు. Abridgment.
పర్యవస్థావిరోధనమ్।	పర్యవస్థా॥స్త్రీ॥-విరోధనమ్॥న॥ ౨- విరోధించుటపేళ్లు. Contradiction.
పరిసర్యా పరీసార	పరిసర్యా॥స్త్రీ॥-పరీసారః॥పు॥ ౨-అంతటతిరుగుట పేళ్లు. Moving about.
(స్స్యా) దాస్యా ఆ సనా స్థితిః॥ ౧౩౪॥	ఆస్యా-ఆసనా-స్థితిః॥స్త్రీ॥౩-ఉనికిపేళ్లు. Stay.
విస్తారో విగ్రహో వ్యాస	విస్తారః-విగ్రహః-వ్యాసః॥ పు॥ ౩-విరివిపేళ్లు. Diffusion. Expansion.
(స్స)తుశబ్దస్య విస్తరః	విస్తరః॥పు॥ ౧-శబ్దస్య=శబ్దసంబంధమైన, స తు=ఆ విరివిపేరు. Lengthy discourse.
సంవాహనం మర్దనం (స్యా)	సంవాహనమ్-మర్దనమ్॥౨ - ఒడలు పిసుకుటపేళ్లు. Shampooing.
ద్వినాశ(స్స్యా)దదర్శ నమ్॥ ౧౩౫॥	వినాశః॥పు॥-అదర్శనమ్॥న॥౨ - అగపడకుండుటపేళ్లు. Disappearance.
సంస్తవ(స్స్యా)త్పరి చయః	సంస్తవః-పరిచయః॥పు॥౨-చిరకాల మొక వస్తువుతోఁ గూడియుండుట. Acquaintance.
ప్రసర స్తువిసర్పణమ్।	ప్రసరః॥పు॥-విసర్పణమ్॥న॥ ౨-తైలబిందువాదులు జలాదులయందు నెరయుట. Spreading.
నీవాక స్తు ప్రయామ (స్స్యా)	నీవాకః-ప్రయామః॥పు॥౨-ధాన్యాదులయందలియాదరాతిశయము పేళ్లు. Increased demand for grain in times of scarcity.
త్సన్నిధి స్సన్నికర్ష ణమ్॥ ౧౩౬॥	సన్నిధిః॥పు॥-సన్నికర్షణమ్॥న॥౨ - సమీపమౌట. Proximity.
లవో౽భిలావో లవనే	లవః-అభిలావః॥పు॥-లవనమ్॥న॥-౩-పైర్లు మొదలైనవి కోయుటపేళ్లు. Reaping.

నిష్పావః పవనే పవః।

నిష్పావః॥పు॥-పవనమ్॥న॥-పవః॥పు॥3-ధాన్యాదులను తూర్పెత్తుట. Winnowing, cleaning.

ప్రస్తావ(స్స్యా)దవసర

ప్రస్తావః-అవసరః॥పు॥౨ - అవసరముపేళ్లు. Occasion, opportunity.

త్రసర స్సూత్ర వేష్టనమ్॥A shuttle. ౧౩౭॥

త్రసరః [పా]తసరః॥పు॥-సూత్రవేష్టనమ్॥న॥ ౨-సాలెవాండ్రు నూలుచుట్టు పంజె పెండె పేళ్లు.

ప్రజన (స్స్యా) దుపసరః

ప్రజనః-ఉపసరః॥పు॥ ౨ - ఆంబోతు పసులను చూలు చేయం బ్రవర్తించుట పేళ్లు, The impregnation of a cow by the bull. చూలగు కాలమనియు. The season of impregnation.

ప్రసర ప్రణయా (స్సమా)।

ప్రసరః [పా] ప్రశ్రయః-ప్రణయః॥పు॥ ౨-ప్రీతిచేతం బ్రార్థించుట. Affectionate solicitation.

ధీశక్తిర్నిష్క్రమో౽ Intellectual faculty.

ధీశక్తిః-నిష్క్రమః॥పు॥ ౨=శుశ్రూషా శ్రవణములు మొదలైన బుద్ధి సామర్థ్యముపేరు.

(స్త్రీతు) సంక్రమో దుర్గసఞ్చరః॥ ౧౩౮॥

సంక్రమః॥పు॥-దుర్గసఞ్చరః॥పు॥ ౨-పోరాని జలప్రవాహాదులయందుం బోవుటకుం గట్టిన కట్ట మొదలయిన వానిపేళ్లు. A difficult passage.

ప్రత్యుత్క్రమః ప్రయోగార్థః Preparations for war.

ప్రత్యుత్క్రమః [పా] ప్రత్యుత్క్రాన్తిః-ప్రయోగార్థః [పా] ప్రయుద్ధార్థః॥పు॥ ౨-యుద్ధముకొఱకు భటులయొక్క యుద్యోగముపేరు.

ప్రక్రమ (స్స్యా) దుపక్రమః।

ప్రక్రమః-ఉపక్రమః॥పు॥ ౨-ప్రథమారంభమునకుపేళ్లు. A first beginning.

(స్యా)దభ్యాదాన ముద్ఘాత ఆరమ్భః

అభ్యాదానమ్॥న॥-ఉద్ఘాతః-ఆరమ్భః॥పు॥3-ఆరంభమాత్రమునకుపేళ్లు. Commencement.

స్సమ్భ్రమ స్త్వరా॥ ౧౩౯॥

సమ్భ్రమః॥పు॥-త్వరా॥స్త్రీ॥ ౨ - వేగిరపడుట పేళ్లు. Haste. Hurry.

ప్రతిబన్ధః ప్రతిష్టమ్భో౽వనాయస్తు నియాతనమ్।

ప్రతిబన్ధః-ప్రతిష్టమ్భః॥పు॥౨ - కార్యవిఘాతము పేళ్లు. Impediment.

అవనాయః॥ పు॥-నియాతనమ్ [పా] నిపాతనమ్॥న॥౨-దిగువ ద్రొబ్బుటపేళ్లు. Causing to

	descend. [ము పేళ్లు. Direct perception.
ఉపలమ్భ స్త్వనుభవ స్సమాలమ్భో విలే పనమ్॥ ౧౮౦॥	ఉపలమ్భః-అనుభవః॥పు॥౨- సాక్షాత్కార సమాలమ్భః॥పు॥-విలేపనమ్॥న॥౨-నలుగిడు ట పేళ్లు. Smearing with sandalwood, &c.
విప్రలమ్భో విప్ర యోగో	విప్రలమ్భః-విప్రయోగః॥పు॥౨-ఎడఁబాసిన స్త్రీ పురుషుల శృంగారము పేళ్లు. separation of lovers.
విలమ్భ స్త్వతి సర్జనమ్।	విలమ్భః॥పు॥-అతిసర్జనమ్॥ న॥ ౨ - ఇచ్చుట పేళ్లు. Liberality.
విశ్రాన (స్తు) ప్రవిఖ్యాతి	విశ్రావః॥పు॥-ప్రవిఖ్యాతిః [పా] ప్రతిఖ్యాతిః॥ స్త్రీ॥ ౨-మిక్కిలి ప్రసిద్ధి పేళ్లు. Celebrity.
రవేక్షా ప్రతిజాగరః॥ ౧౮౧॥	అవేక్షా॥స్త్రీ॥-ప్రతిజాగరః॥ పు॥ ౨ - ఎచ్చరిక పేళ్లు. Attention. [Reading.
నిపాఠ నిపఠౌ పాఠే	నిపాఠః-నిపఠః-పాఠః॥ పు॥ ౩-చదువుట పేళ్లు.
తేమ స్తేమౌ సముస్దనే।	తేమః- స్తేమః॥పు॥-సముస్దనమ్॥న॥౩-తడియు ట పేళ్లు. Wetness. [Distress.
ఆదీన వాస్రవౌ క్లేశే	ఆదీనవః-ఆస్రవః-క్లేశః॥ పు॥ ౩-క్లేశము పేళ్లు.
మేలకే సఙ్గ సఙ్గమౌ॥	మేలకః-సఙ్గః-సఙ్గమః॥పు॥౩-కూడుకొనుట పేళ్లు. Union.
అన్వేషణం విచయనం మార్గణం మృగణా మృగః।	అన్వేషణమ్ [పా] అన్వేషణమ్, గవేషణమ్- విచయనమ్-మార్గణమ్॥ న॥ - మృగణా॥ స్త్రీ॥-మృ గః॥ పు॥ ౫ - వెదకుట పేళ్లు. Searching; Research.
పరిరమ్భః పరిష్వఙ్గ స్సంశ్లేష ఉపగూహన మ్॥ ౧౮౩॥	పరిరమ్భః-పరిష్వఙ్గః-సంశ్లేషః॥ పు॥-ఉపగూ హనమ్॥న॥౪-కౌఁగిలించుట పేళ్లు. Embrace.
నిర్వర్ణనంతు నిధ్యానం దర్శనాలోక నేక్షణమ్।	నిర్వర్ణనమ్-నిధ్యానమ్-దర్శనమ్-ఆలోకనమ్- ఈక్షణమ్॥న॥ ౫-చూచుట పేళ్లు. Sight; seeing.
ప్రత్యాఖ్యానం నిరస నం ప్రత్యాదేశో నిరా కృతిః॥ ౧౮౪॥	ప్రత్యాఖ్యానమ్-నిరసనమ్॥ న॥ - ప్రత్యాదే శః॥పు॥-నిరాకృతిః॥ స్త్రీ॥ ౪-తిరస్కరించుట పేళ్లు. Rejection; disallowance.
ఉపశాయో విశాయ	ఉపశాయః-విశాయః॥పు॥౨-పర్యాయశయ

శ్చ (పర్యాయశయనార్థకా)।

నార్థకా = ప్రహరిదిరుగువాండ్రు వరుసపెట్టుకొని నిద్రపోవుటపేళ్లు. Watching alternately.

అర్తనం(చ)ఋతీయా(చ)హృణీయా(చ)ఘృణా(ర్థకాః)॥ ౧౪౫॥

అర్తనమ్॥ న॥ - ఋతీయా-హృణీయా॥ స్త్రీ॥-ఘృణా॥ ౪-రోయుటపేళ్లు. Censure; reproach.

(స్యాత్) వ్యత్యాసో విపర్యాసో వ్యత్యయ(శ్చ)విపర్యయః।

వ్యత్యాసః - విపర్యాసః - వ్యత్యయః - విపర్యయః॥ పు॥ ౪-తడఁబడుటపేళ్లు. Contrariety; opposition.

పర్యయో ఽతిక్రమ(స్తస్మి)న్నతిపాత ఉపాత్యయః॥ ౧౪౬॥

పర్యయః - అతిక్రమః - అతిపాతః - ఉపాత్యయః॥ పు॥ ౪-క్రమము దప్పిపోవుటపేళ్లు. Transgression.

(ప్రేషణంయత్సమాహూయ తత్ర స్యాత్)ప్రతిశాసనమ్।

ప్రతిశాసనమ్॥ ౧-భృత్యులను బిలిచి పనులకుఁ బంపుట. Sending of a servant on an errand after calling him.

(స) సంస్తావః (క్రతుషు యా స్తుతిభూమి ర్ద్విజన్మనామ్)॥ ౧౪౭॥

సంస్తావః॥పు॥౧-క్రతుషు=యజ్ఞములయందు, ద్విజన్మనామ్ = ఉద్గాత మొదలగు బ్రాహ్మణుల యొక్క, స్తుతిభూమిః = స్తోత్రము చేయు భూమి పేరు. ఆస్తోత్రముపేరనికొందఱు. A place where the priests stand reciting hymns and prayers.

(నిధాయతక్ష్యతేయత్రకాష్ఠేకాష్ఠం స) ఉద్ఘనః।

ఉద్ఘనః॥ పు॥ ౧-యత్రకాష్ఠే = ఏకొయ్యమీద, కాష్ఠమ్= మఱియొకకొయ్యను, నిధాయ=పెట్టి తక్ష్యతే = చెక్కఁబడునో, సః = ఆదాతిమ్రాని పేరు. A carpenter's work-bench.

స్తమ్బఘ్నస్తు స్తమ్బఘనః (స్తమ్బో యేన నిహన్యతే)॥ A hoe.

స్తమ్బఘ్నః - స్తమ్బఘనః॥పు॥ ౨-యేన=దేనిచేత, స్తమ్బః=కసవుగంటలు, నిహన్యతే=పెల్లగింపఁబడునో,సః=ఆగుద్దలిపేళ్లు.A sickle for cutting corn.

ఆవిధో (విధ్యతే యేన తత్ర) An auger.

ఆవిధః॥ పు॥ ౧-యేన=దేనిచేత, విధ్యతే=రత్నాదులుబెజ్జమువేయఁబడుచున్నదో, తత్ర=బెజ్జము వేయు వజ్రము పొగరు మొదలైనదాని పేరు.

(విష్వక్సమే) నిఘః ।

నిఘః॥పు॥ ౧-విష్వక్సమే=వెడల్పు నిడుపుసరియయిన వేదికాదులపేరు. Circular, round.

ఉత్కార(శ్చ)నికార(శ్చ ద్వౌ ధాన్యోత్క్షేపణార్థకౌ)॥ ౧౪౯॥

ఉత్కారః-నికారః॥ పు॥ ౨-ధాన్యోత్క్షేపణార్థకౌ=ధాన్యముపొడవుగాఁగుప్పచేయుటకుఁగాని తూర్పెత్తుటకుఁగాని పేళ్లు. Piling up corn or winnowing.

నిగారోద్గార విక్షావోద్గ్రాహా(స్తుగిరణాదిషు)।

నిగారః, Swallowing; ఉద్గారః, Vomiting; విక్షావః, Cough, a sound; ఉద్గ్రాహః, Taking up, replying in argument. పు॥ ౪-గిరణాదిషు=వరుసగా మ్రింగుటకును, క్రక్కుటకును, త్రాయుటకును, ఎగరవేసిపట్టుటకును పేళ్లు. ఉద్గారశబ్దము తేపునకుం జేరనికొందఱు.

ఆరత్యవరతి విరతయ ఉపరామే

ఆరతిః-అవరతిః-విరతిః॥ స్త్రీ॥- ఉపరామః [ప] ఉపరమః॥ పు॥౪-చాలించుటపేళ్లు. Ceasing.

(వాస్త్రియాంతు) నిష్ఠేవః॥ నిష్ఠ్యూతిర్నిష్ఠీవననిష్ఠేవన (మిత్యభిన్నాని)।

నిష్ఠేవః॥పు॥-నిష్ఠ్యూతిః॥స్త్రీ॥-నిష్ఠీవనమ్-నిష్ఠేవనమ్॥ న॥ ౪-ఉమియుటపేళ్లు. Spitting.

జవనే జూతి

జవనం-జూతిః॥స్త్రీ॥-౨-వేగముగఁబోవుట.Speed.

స్సాతి స్త్వవసానే(స్యా

సాతిః॥స్త్రీ॥- అవసానమ్॥న॥ ౨-క్రియాంతము పేళ్లు. Conclusion. End of action.

దథ) జ్వరే జూర్తిః॥

జ్వరః॥పు॥-జూర్తిః॥స్త్రీ॥-౨-జ్వరముపేళ్లు. Fever.

ఉదజ(స్తుపశుప్రేరణ)

ఉదజః॥పు॥౧-పశుప్రేరణమ్=పసులఁదోలుటపేళ్లు Driving of cattle.

అకరణి (రిత్యాదయశ్శాపే)।

అకరణిః-అజననిః॥స్త్రీ॥-అవగ్రాహః॥పు॥-ఇవిమొదలయినవి శపించుటయందు వర్తించును. Curse.

(గోత్రాన్తేభ్య స్తస్య బృన్దమి) త్యౌపగవకా (దికమ్)॥ ౧౫౨॥

గోత్రాన్తేభ్యః= అపత్య ప్రత్యయాంతములయిన ఔపగవగార్గ్య దాక్ష్యాది శబ్దములమీఁదను, తస్యబృన్దమితి= వానిసమూహ మనునర్థమునందు, ఔపగవకాదికమ్=ఔపగవకమ్-గార్గకమ్-

	దాతుకమ్॥న॥-అనునవి మొదలైనశబ్దరూపములు పుట్టుచున్నవి. ఉపగునియొక్క అపత్యములు ఔపగవములు. ఔపగవములయొక్క సమూహము
A multitude of descendants of Upagu.	ఔపగవకము. ఇట్లన్యంబులూహ్యములు.
ఆపూపికం శాష్కులిక (మేవ మాద్య మచేతసామ్)। A multitude of loaves and pies.	అచేతనామ్= ప్రాణివ్యతిరిక్తములయినయపూపములు శష్కులులు మొదలయినవాని సమూహమునందు వరుసగా "ఆపూపికమ్, శాష్కులికమ్" ఇవి మొదలయినవివర్తించును. అవి ॥ న॥
(మాణవానాం తు) మాణవ్యం	మాణవ్యమ్॥న॥ ౧-మాణవానామ్=పిన్నవాండ్రసమూహము పేరు. Multitude of boys.
(సహాయానాం) సహాయతా॥ ౧౫౩॥	సహాయతా॥స్త్రీ॥౧-సహాయానామ్ = తోడువచ్చినవారి సమూహము పేరు.—of coadjutors.
హాల్యా (హాలానాం)	హాల్యా॥ స్త్రీ॥ ౧-హాలానామ్ = నాఁగేళ్ల గుంపు పేరు.—of ploughs.
బ్రాహ్మణ్య బాడబ్యే (తు ద్విజన్మనామ్)।	బ్రాహ్మణ్యమ్-బాడబ్యమ్ ॥ న॥ ౨-బ్రాహ్మణుల సమూహము పేళ్లు.—of priests.
(ద్వేపర్శుకానాం పృష్ఠానాం) పార్శ్వం పృష్ఠ్య (మనుక్రమాత్)॥ ౧౫౪॥	పార్శ్వమ్-పృష్ఠ్యమ్॥న॥ ఈ౨ను,అనుక్రమాత్ =వరుసగా, పర్శుకానామ్ = పక్కటెముకలసమూహమునకును,A multitude of ribs.పృష్ఠములను యజ్ఞసంబంధములయిన స్తోత్రవిశేషముల సమూహమునకును పేళ్లు.A collection of hymns.
(ఖలానాం) ఖలినీ ఖల్యా (పృ	ఖలినీ-ఖల్యా॥స్త్రీ॥౨-ఖలానామ్=కళ్లాలసమూహము పేళ్లు. A multitude of threshing floors.
థ)మానుష్యకం (నృణామ్)।	మానుష్యకమ్॥ న॥ ౧-నృణామ్=మనుష్యుల సమూహము పేళ్లు.—of men.
గ్రామతాజనతాధూమ్యా పాశ్యా గల్యా (పృథక్పృథక్)॥౧౫౫॥	గ్రామతా,—of villages.జనతా,—of people. ధూమ్యా, accumulation of smoke. పాశ్యా, Abundance of fetters. గల్యా,—of reeds. ౫-ను, పృథక్పృథక్=వేఱువేఱుగా, గ్రామములు, జను

లు, ధూమములు, పాశములు, జెల్లుకనవులు, ఈ యైదింటి గుంపులపేళ్లు. గల్యా-అనునది కంఠములసమూహమని కొందఱు,—of throats.

(అపి)సాహస్రకారీష
వార్మణాథర్వణాదికమ్॥

సాహస్రమ్, A multitude of thousands. కారీషమ్,—of pieces of dry cow-dung. వార్మణమ్, Abundance of armour. ఆథర్వణమ్, Collection of incantations. ఈ రను, ఆదిశబ్దముచేత ఆఙ్గారమ్* చార్మణమ్† మొదలయినశబ్దములును వేఱువేఱుగా, సహస్రములు, పిడకలు, కవచములు, అథర్వమంత్రములు, అంగారములు, కేడెములు, మొదలైనవానిసమూహములపేళ్లు.

* of burning coals.
† of shields.

ఇతిసంకీర్ణవర్గః.

{ ప్రకృతిప్రత్యయార్థాదులచేత లింగభేదము నొందియుండు నానావిధశబ్దముల సమూహము ముగిసెను. }

గ్రంథకర్త యనేకపర్యాయపదములకు నొకయర్థము గలుగునట్లుగా నన్నివర్గలను జెప్పి యిపు డొకపదమునకు ననేకార్థంబులు గలుగునట్లుగా నానార్థవర్గను జెప్ప నారంభించి యీశబ్దములు పూర్వవర్గలయందుఁ జెప్పినవో చెప్పనివో యను శంక రాఁగా దాని నివర్తించుచున్నాఁడు.

మూ॥ నానార్థాః కేఽపి కాన్తాదివర్గేష్వేవాత్ర కీర్తితాః॥
భూరిప్రయోగా యే యేషు పర్యాయేష్వపి తేషు తే।

టీ॥ అత్ర=ఈగ్రంథమున, నానార్థాః=అనేకార్థములుగల, కేఽపి=ఏయర్థమునందును ప్రసిద్ధప్రయోగము లేని కొన్నిశబ్దములు, కాన్తాదివర్గేష్వేవ=కాంతగాంతాదివర్గలయందే, కీర్తితాః=చెప్పఁబడినవి. అనఁగాఁ బర్యాయపదములయందుఁ జెప్పఁబడలేదనుట. యే=ఏశబ్దములు, యేషు=ఏయర్థములయందు, భూరిప్రయోగాః = ప్రచురప్రయోగములుగలవో, తే=ఆశబ్దములు, తేషు=ఆయర్థమును జెప్పెడి, పర్యాయేష్వపి= పర్యాయములయందును, ప్రసిద్ధముగాని యర్థమును జెప్పనొఱకు కాంతాదివర్గలయందును, కీర్తితాః=చెప్పఁబడినవి. అనఁగా నీవర్గయందుఁ

జెప్పఁగలశబ్దములలోఁ గొన్ని పర్యాయములయందుఁ జెప్పనివియుఁ గొన్ని చెప్పినవియునని తాత్పర్యము.

(ఆకాశేత్రిదివే)నాకో Ether; Heaven.

నాకః॥పు॥ ఇది, ఆకాశే = ఆకాశమందును, త్రిదివే=స్వర్గమునందును వర్తించును. Sky.

లోకస్తు(భువనేజనే)॥ ౧౫౭॥

లోకః॥పు॥ఇది, భువనే = స్వర్గాది లోకములయందును, జనే=జనులయందును,(ప) జనసమూహమునందును వర్తించును. World; People.

(పద్యేయశసిచ)శ్లోక

శ్లోకః॥పు॥ఇది, పద్యే=నాలుగుపాదములుగల పదసమూహమునందును, యశసిచ=కీర్తియందును వర్తించును. Verse ; glory.

(శ్శరే ఖడ్గేచ) సాయకః। Sword.

సాయకః॥పు॥ ఇది, శరే = బాణమునందును, ఖడ్గే=ఖడ్గమునందును వర్తించును. Arrow.

జమ్బుకౌ(క్రోష్టువరుణౌ) Jackal.

జమ్బుకః॥పు॥ ఇది, క్రోష్టు=నక్కకును, వరుణౌ=వరుణదేవునికిని పేరు. God of water.

పృథుకౌ(చిపిటార్భకౌ)॥ ౧౫౮॥ Infant.

పృథుకః॥పు॥ఇది, చిపిట=అటుకులకును, అర్భకౌ=పిన్నవానికి పేరు. Fried paddy flattented.

ఆలోకౌ (దర్శనోద్ద్యోతౌ) Sight.

ఆలోకః ॥ పు ॥ ఇది, దర్శన=చూచుటకును, ఉద్ద్యోతౌ=ప్రకాశమునకును పేరు. Light.

(భేరీపటహా)వానకౌ।

ఆనకః॥పు॥ఇది, భేరీ=భేరికిని, పటహమ్=తప్పెటకును పేరు. A double drum; a drum.

(ఉత్సఙ్గచిహ్నయో)రఙ్కః

అఙ్కః॥పు॥ ఇది, ఉత్సఙ్గ=తొడకును, చిహ్నయోః=గురుతునకును పేరు. Flank; Mark.

కలఙ్కో౽ఙ్క (అఙ్కాపవాదయోః)॥ ౧౫౯॥

కలఙ్కః॥పు॥ ఇది, అఙ్క=గురుతునకును,అపవాదయోః=నిందకును పేరు. Spot; Slur.

తక్షకో(నాగవర్ధకోః) Chief of snakes.

తక్షకః॥పు॥౧- నాగ = తక్షకుఁడనుసర్పమునకును, వర్ధకోః=వడ్లవానికిని పేరు. Carpenter.

రర్కః (స్ఫటికసూర్యయోః)। Crystal.

అర్కః॥పు ॥౧-స్ఫటిక=స్ఫటికమునకును, సూర్యయోః=సూర్యునికిని పేరు. The sun.

(మారుతే వేధసి బ్ర

కః॥పు॥ఇది,మారుతే= వాయువునకును,వేధసి=

ఘ్నే పుంసి)కః కం(శిరో ఽమ్బునోః)॥ ౧౬౦॥

Brahma; the sun.

బ్రహ్మకును, బ్రఘ్నే = సూర్యునికిని, అత్మకును పేరు. కమ్ ॥న॥ ౧-శిరః=శిరస్సునకును, అమ్బునోః=ఉదకును పేరు. Wind; Soul; head; water.

(స్యా) త్పులాక (స్తుచ్ఛధాన్యే సంక్షేపే భక్తసిక్థకే)।

పులాకః॥పు॥ ఇది, తుచ్ఛధాన్యే = క్షుద్రధాన్యమునకును (ప)పొల్లవడ్లకును, సంక్షేపే=సంక్షేపమునకును, భక్తసిక్థకే=మెతుకునకును పేరు. Shrivelled grain; brevity; boiled rice.

(ఉలూకే కరిణః పుచ్ఛమూలోపాన్తే చ) పేచకః॥ ౧౬౧॥

Owl.

పేచకః॥పు॥ ఇది, ఉలూకే = గుడ్లగూబకును, కరిణః = ఏనుఁగుయొక్క, పుచ్ఛమూలోపాన్తే = తోఁక మొదటనుండు మాంసవిశేషమునకును(ప) తోఁక మొదటికిని పేరు. Root of an elephants' tail.

(కమణ్డలౌ చ) కరక

Pomegranate; curlew.

కరకః॥పు॥ ఇది, కమణ్డలౌ = కమండలువునకును, చకారమువలన పక్షివిశేషమునకును, వడగండ్లకును, దానిమ్మకును పేరు. Water-pot; hail.

(స్సుగతే చ) వినాయకః। Obstacle; difficulty. A Buddha; Ganesha.

వినాయకః॥పు॥ ఇది, సుగతే=బుద్ధదేవరకును, చకారమువలన విఘ్నేశ్వరునికిని, గరుత్మంతునికిని, గురువునకును పేరు. Garuda; a spiritual teacher.

కిష్కుః (ర్హస్తే వితస్తౌ చ)

కిష్కుః॥ పు॥ ఇది, హస్తే=మూరకును, Cubit; వితస్తౌ = జేనకును, Span; చకారమువలన ముంజేతికిని, Fore-arm; కుత్సితునికిని పేరు. Vile man.

(శూకకీటే చ)వృశ్చికః॥ ౧౬౨॥ The sign Scorpio of the Zodiac; a caterpillar; a crab.

వృశ్చికః॥పు॥ఇది, శూకకీటే = కణుఁదురునకును, చకారమువలన తేలునకును, తేలుమందుచెట్టునకును, వృశ్చికరాశికిని పేరు. Scorpion; the tree called Vangueria Spinosa.

(ప్రతికూలే) ప్రతీక (స్త్రిష్వేకదేశే తు పుంస్యయమ్)।

ప్రతీకః॥ ఇది ప్రతికూలే = ప్రతికూలమునకు పేరయినపుడు॥ త్రి॥. ఏకదేశే=అవయవమునకును పేరయినపుడు॥ పు॥ Contrary; a limb.

(స్యా)ద్భూతికం(తు భూనిమ్బే కత్తృణే భూస్తృ

భూతికమ్॥న॥ఇది,భూనిమ్బే= నేలవేమునకును, Gentian; కత్తృణే= కామంచికసవునకును, భూ

ణే౽పిచ)॥ ౧౬౩॥
(జ్యోత్స్నికాయాం చ
ఘోషేచ) కోశాతక్య
(థకట్ఫలేసితేచ ఖది
రే) సోమవల్క-(స్స్యాత్)
(గంధసిల్హకే॥ ౧౬౪॥
తిలకల్కే చ) పిణ్యాకో
Oil cake.
బాహ్లీకంరామఠేఽపి
చ।Asafœtida; A horse bred in Bahlik.
(మహేన్ద్రే గుగ్గులూ
లూక వ్యాలగ్రాహిషు)
కౌశికః॥ ౧౬౫॥
(రుక్తాప శఙ్కా-స్స్వ)
తఙ్కః
sound of a drum.
(స్వల్పేఽపి) క్షుల్లక
(స్త్రిషు)।
జైవాతృక (శ్శశా
ఙ్కేఽపి) Long-lived.
(ఖురేఽప్యశ్వస్య) వ
ర్తకః॥ A horse's hoof.
వ్యాఘ్రేఽపి) పుణ్డరీ
కో(నా)A white lotus; a white parasol;
(యమానీన్యామపి)దీపకః॥

స్త్రణే=చిప్పకసవునకును పేరు. Fragrant grass.
కోశాతకీ॥సీ॥ఇది, జ్యోత్స్నికాయామ్= పొట్ల
చెట్టునకును, ఘోషే=ఆవడ చెట్టునకును పేరు.
సోమవల్కః॥పు॥ ఇది, కట్ఫలే=గుమ్ముడు చెట్టు
నకును, సితేఖదిరే=తెల్ల చండ్ర చెట్టునకును పేరు.
పిణ్యాకః॥పు॥ ఇది, సిల్హకే = అందుగు బంక
మొదలయినసుగంధద్రవ్యములచేతఁజేసిన ధూప
మునకును, Incense; తిలకల్కే =గానుగుపిండికిని.
బాహ్లీకమ్(పా) బాహ్లీకమ్॥న॥ఇది, రామఠే=
ఇంగువకును, అపి, బాహ్లీక దేశమునఁబుట్టిన గుఱ్ఱ
మునకును, కుంకుమపువ్వునకును పేరు. Saffron.
కౌశికః॥పు। ఇది, మహేంద్రే=దేవేంద్రునికిని,
గుగ్గులు=గుగ్గిలపు చెట్టునకును, ఉలూకే= గుడ్లగూ
బకును, వ్యాలగ్రాహిషు = పాముల వానికిని పేరు.
Indra; Bdellium; owl; snake-catcher.
ఆతఙ్కః॥పు॥ ఇది, రుక్=రోగమునకును, తా
పః=తాపమునకును, శఙ్కా-ను = భయమునకును,
మద్దల మ్రోతకును పేరు. Disease; pain; fear.
క్షుల్లకః॥త్రి॥ఇది, స్వల్పే = కొంచెమయినదా
దానికిని, అపిశబ్దముచేత చులుకనయిన దానికిని,
క్షుద్రునికిని పేరు. Small; low; vile; poor.
జైవాతృకః॥పు॥ ఇది,శశాఙ్కే-ఽపి=చంద్రుని
కిని, ఆయుష్మంతునికిని పేరు. The moon.
వర్తకః॥పు॥ ఇది, అశ్వస్యఖురే=గుఱ్ఱపుగొరిజ
కును,అపిశబ్దమువేత వెలిచెపిట్టకును పేరు. A quail.
పుణ్డరీకః॥పు॥ ఇది, వ్యాఘ్రే=పులికిని, అపిశబ్ద
ముచేత దిగ్గజమునకును పేరు. తెల్లదామరకును,
తెల్ల గొడుగునకు పేరైనపుడు॥న॥. A tiger; the elephant posted in the S. E.
దీపకః॥ పు॥ ఇది, యమానీన్యామపి = ఓమమున

A lamp; a certain elegance of construction.

కును, దీపమునకును, జీలకఱ్ఱకును, అలంకారవిశేషమునకును పేరు. An aromatic seed.

శాలావృకాః (కపిక్రోష్టు శ్వానః)

శాలావృకః॥పు॥ఇది,కపి=కోఁతి,క్రోష్టు=నక్క, శ్వానః=కుక్కకును పేరు. Ape; dog; Jackal.

(స్వర్ణేఽపి) గైరికమ్॥ ౧౬౭॥ Red chalk.

గైరికమ్॥న॥ ఇది, స్వర్ణే=బంగారమునకును, అపిశబ్దమువలన జేగురునకును పేరు. Gold.

(పీడార్థేఽపి) వ్యలీకం స్యా Pain; displeasing; an improper act.

వ్యలీకమ్॥న॥ ఇది, పీడార్థే = దుఃఖమునకును, అపిశబ్దము చేత అప్రియమునకును, అకార్యమునకును, సిగ్గునకును, కామినీ జనాపరాధమునకును.

దలీకం (త్వప్రియేఽనృతే)।

అలీకమ్॥న॥ఇది, అప్రియే=అప్రియమునకును, అనృతే=అసత్యమునకును, లలాటమునకును పేరు. Displeasing; falsehood; forehead.

శీలాన్వయా వనూకే ద్వే

Disposition; Race.

అనూకమ్॥న॥ ఇది, శీల = స్వభావమునకును, అన్వయా = వంశమునకును; పూర్వ జన్మమునకును పేరు. A former state of existence.

శల్కే (శకలవల్కలే)॥ ౧౬౮॥ Scale of a fish.

శల్కమ్॥న॥ ఇది, శకల=తునుకకును, వల్కలే=నారకును,మత్స్యకవచమునకును పేరు. Part; bark.

(సాష్టేశతే సువర్ణానాం హేమ్న్యురోభూషణే పలే। దీనారేఽపి చ) నిష్కోఽ(స్త్రీ)

Ornament worn on the breast.

నిష్కః॥పు॥ ఇది, సువర్ణానామ్=సువర్ణముల యొక్క,సాష్టేశతే=౧౦౮ కిని, హేమ్ని=బంగారు మాత్రమునకును, ఉరోభూషణే=ఱొమ్మున వ్రేలు భూషణమునకును, పలే=పలమునకును, పైఁడి టంకమునకును పేరు. సువర్ణమనఁగా౦ గురిగింజలయెత్తుబంగారము. పలమనఁగా 3౨౦ గురిగింజలయెత్తు. A weight; gold.

కల్కో (ఽస్త్రీ శమలైనసోః॥ దమ్భే)ఽప్య

కల్కః॥పు॥ ఇది, శమల=విష్ఠకును, ఏనసోః=పాపమునకును, దమ్భే = దంభమునకును పేరు. Ordure; sin; fraud.

థ పినాకోఽ(స్త్రీ శూలం శఙ్కరధన్వనోః)।

పినాకః॥పు॥ఇది,శూల=శూలమునకును,శఙ్కరధన్వనోః=శివునివింటికిని. Trident; Siva's bow.

ధేనుకా(తుకరేణ్వాం

ధేనుకా॥స్త్రీ॥ఇది, కరేణ్వామ్ చ=ఆఁడుఏనుఁగు

చ) Milch cow.	నకును, తేగటావునకును పేరు. A female elephant.
(మేఘజాలే చ) కాలి కా॥ ౧౭౦॥ A succession of clouds;	కాలికా॥సీ॥ఇది, మేఘజాలేచ= మేఘసమూహమునకును, చకారమువలన పార్వతీదేవికిని, నలుపునకును, స్వర్ణాది ధాతుదోషమునకును పేరు. Flaw in gold; Parvati; blackness.
కారికా (యాతనాకృత్యోః) Agony; action.	కారికా॥సీ॥ ఇది, యాతనా=తీవ్రవేదనకును, కృత్యోః = చేయుటకును పేరు. "యాతనావృత్త్యోః" అనుపాఠమున వృత్తియనఁగా సూత్రార్థమునేర్పడఁజెప్పువాక్యము. Explanatory verse.
కర్ణికా (కర్ణభూషణే। కరిహస్తాఙ్గులౌ పద్మబీజకోశ్యాం). The tip of an elephant's trunk.	కర్ణికా॥సీ॥ ఇది, కర్ణభూషణే=కర్ణభూషణమునకును, కరిహస్తాఙ్గులౌ = ఏనుఁగుతొండముకొనకును, పద్మబీజకోశ్యామ్=తామరపువ్వులోనిదుద్దునకును పేరు. An ear-ring; the pericarp of a lotos.
త్రిషూత్తరే॥ ౧౭౧॥	ముందుఁజెప్పఁగల బృందారక శబ్దము మొదలు కాంతములు మూఁడుయవఅకు నన్నిశబ్దములు॥ త్రి॥
బృన్దారకౌ (రూపిముఖ్యౌ) Handsome; Chief.	బృన్దారకః॥ త్రి॥ ఇది, రూపి=చక్కనివానికిని, ముఖ్యౌ=గుంపులో ముఖ్యుఁడయినవానికిని పేరు.
ఏకే(ముఖ్యాన్యకేవలాః) । Alone; one.	ఏకః॥ త్రి॥ ఇది, ముఖ్య = ప్రధానునికిని, అన్య = ప్రకృతముకంటె వేఱయినవానికిని, కేవలాః=తోడులేనివానికిని పేరు. Chief; other.
(స్యాద్దామ్భికః) కౌక్కుటికో (యశ్చాదూరేరితేక్షణః)॥ ౧౭౨॥	కౌక్కుటికః॥ త్రి॥ ఇది, దామ్భికః=డంబముగలవానికిని, యశ్చ = ఎవఁడు, అదూరే=సమీపప్రదేశమునందు, ఈరితేక్షణః = ప్రేరేపఁబడినచూపుకలిగిన వాఁడో, అట్టిభిక్షువునకును పేరు. A mendicant who walks always fixing his eyes on the ground for fear of treading upon worms; (hence) a hypocrite.
లాలాటికః (ప్రభోర్భావదర్శీ కార్యాక్షమశ్చ యః) ।	లాలాటికః॥ త్రి॥ఇది, యః = ఎవఁడు, ప్రభోః= ప్రభువుయొక్క, భావ = భావమును, దర్శీ = తెలిసికొనువాఁడో వానికిని, కార్య=కార్యమునందు,

Incapable of work.

అక్షమః = అసమర్థుండైన వానికని పేరు. Watchful of his master's look.

(భూభృన్నితమ్బవలయచక్రేషు) కటకోఽస్త్రియామ్॥ ౧౨౩॥

కటకః॥పు॥ఇది, భూభృన్నితమ్బ = కొండపసడి మికిని, వలయ = కడియమునకును, చక్రేషు = రాష్ట్రమునకును [ఐ] మూంటికిని పేరు. Side of a hill; bracelet; metropolis; an army.

(సూచ్యగ్రే క్షుద్రశత్రౌ చ రోమహర్షే చ) కణ్టకః। The point of a needle; a paltry foe; horripilation; a thorn.

కణ్టకః॥పు॥ ఇది, సూచ్యగ్రే = సూదికొనకును, క్షుద్రశత్రౌ = అల్పశత్రువునకును, రోమహర్షే = రోమాంచమునకును, చకారము వలన ముంటికిని పేరు. ఇచట 'భూభృన్నితమ్బ' యనునది మొదలు ప్రక్షిప్తము.

→ఇతి కాన్తాః।←

{ క యనునక్షరము తుదనుగల నానార్థకశబ్దములుముగిసెను. }

మయూఖ(స్త్విట్కర జ్వాలా)

మయూఖః॥పు॥ ఇది, త్విట్ = కాంతికిని, కర = కిరణమునకును, జ్వాలాను = మంటకును పేరు. Brightness; ray of light; flame.

(స్వలిబాణౌ) శిలీముఖౌ॥ ౧౨౪॥

శిలీముఖః॥పు॥ ఇది, అలి = తుమ్మెదకును, బాణౌ = బాణమునకును పేరు. A bee; an arrow.

శఙ్ఖో (నిధౌ లలాటాస్థ్ని కమ్బౌ నస్త్రీ) the bone on the fore-head.

శఙ్ఖః॥పు॥ఇది,నిధౌ=నిధివిశేషమునకును,లలాటాస్థ్ని=నొసటియెముకకును,కమ్బౌ=శంఖమునకును పేరు. A hundred billions; the conch-shell.

(ఇన్ద్రియేఽపి) ఖమ్। Organ of sense.

ఖమ్॥న॥ఇది, ఇన్ద్రియే = ఇంద్రియమునకును, అపిశబ్దమువలన ఆకాశమునకును పేరు. Sky.

(ఘృణిజ్వాలేఅపి) శిఖే Ray of light; flame.

శిఖా॥స్త్రీ॥ ఇది, ఘృణి = కిరణమునకును, జ్వాలే=మంటకును, అపిశబ్దమువలన సిగకును పేరు. Lock of hair on the head.

→ఇతి ఖాన్తాః।←

{ ఖ యనునక్షరముతుదనుగలనానార్థక శబ్దములు ముగిసెను. }

(శైల వృక్షౌ) నగావగౌ॥ ౧౨౫॥ A tree.

నగః-అగః॥ పు॥ ఈ రెండును, శైల=పర్వతమునకును, వృక్షౌ=చెట్టునకును పేళ్లు. A mountain.

ఆశుగౌ (వాయు విశిఖౌ) — ఆశుగః॥పు॥ఇది, వాయు = వాయువునకును, విశిఖౌ=బాణమునకును పేరు. Wind; an arrow.

(శరార్క విహాగాః)ఖగాః। the sun; a bird. — ఖగః॥పు॥ఇది, శర = బాణమునకును, అర్క = సూర్యునికిని, విహగః=పక్షికిని పేరు. An arrow.

పతఙ్గౌ(పక్షి సూర్యౌ చ) A grasshopper. — పతఙ్గః॥పు॥ ఇది, పక్షి=పక్షికిని, సూర్యౌ=సూర్యునికిని,(చ)మిడుతకును పేరు. A bird; the sun.

పూగః(క్రముక బృన్దయోః)॥ Multitude. — పూగః॥పు॥ ఇది,క్రముక = పోఁక చెట్టునకును, బృన్దయోః=సమూహమునకును పేరు. Areca.

(పశవోఽపి) మృగాః a constellation ; search; a kind of elephant. — మృగః॥పు॥ఇది,పశవః=పశువులకును,(అపి)లేళ్లకును, మృగశీర్ష నక్షత్రమునకును, ఏనుఁగుజాతివిశేషమునకును, వెదకుటకును పేరు. cattle; deer.

వేగః (ప్రవాహ జవయోరపి)। Call of nature. — వేగః॥పు॥ ఇది, ప్రవాహ=ప్రవాహమునకును, జవయోరపి=వేగమునకును, అపి శబ్దమువలన మలమూత్రాది ప్రవృత్తికిని పేరు. Stream; speed.

పరాగః (కౌసుమే రేణౌ స్నానీయాదౌ రజస్యపి)॥ ౧౭౭॥ — పరాగః॥పు॥ఇది, కౌసుమే రేణౌ = పుప్పొడికిని, స్నానీయాదౌ = స్నానసాధనమయిన పిండిమొదలయినవానికిని, రజస్యపి = ధూళికిని పేరు. Pollen of flowers; fragrant powder ; dust.

(గజేఽపి) నాగమాతఙ్గౌ A race of mountaineers. — నాగః॥పు॥ఇది,గజే=ఏనుఁగునకును, (అపి)సర్పమునకును,సీసమునకును పేరు. Elephant ; Snake. మాతఙ్గః॥పు॥ఇది, గజే=ఏనుఁగునకును,అపిశబ్దమువలన చండాలునికిని పేరు. Elephant.

అపాఙ్గ(స్తిలకేఽపిచ)। Corner of the eye. — అపాఙ్గః॥ పు॥ ఇది, తిలకే = బొట్టునకును,(అపి) కడకంటికిని పేరు. A circlet on the forehead.

సర్గ(స్స్వభావ నిర్మోక్ష నిశ్చయాధ్యాయ సృష్టిషు)॥ Relinquishment ; certainty ; chapter ; — సర్గః॥పు॥ ఇది, స్వభావ = స్వభావమునకును, నిర్మోక్ష = విడుచుటకును, నిశ్చయ = నిశ్చయమునకును, అధ్యాయ = కావ్యపరిచ్ఛేదమునకును, సృష్టిషు = నిర్మాణమునకును పేరు. creation; nature.

యోగ (స్సన్నహనో — యోగః॥పు॥ఇది, సన్నహన=కవచాదులకును,

పాయ ధ్యాన సంగతి యుక్తిషు)।
Meditation; junction.

ఉపాయ = సామాద్యుపాయములకును, ధ్యాన= ధ్యానమునకును, సంగతి = కూటమికిని, యుక్తిషు=కూర్పుటకును పేరు. Armour; means; union.

భోగ (సుఖే స్త్ర్యాదిభృతా వహేశ్చ ఫణ కాయయోః)॥ ౧౭౯॥
Body of a serpent; eating.

భోగః॥పు॥ఇది, సుఖే = సుఖమునకును, స్త్ర్యాదిభృతౌ = స్త్రీలు మొదలగువాని పోషణమునకును, అహేః ఫణకాయయోః=పాముపడగకును పాముశరీరమునకును, భోజనమునకును పేరు. Enjoyment; hire; explanded head of a serpent.

(చాతకే హరిణే పుంసి)సారఙ్గ(శ్శబలే త్రిషు)।
Variegated.

సారఙ్గః॥పు॥ఇది, చాతకే = వానకోయిలకును హరిణే=ఇఱ్ఱికిని పేరు, శబలే= నానావర్ణములుగల వస్తువునకు పేరైనపుడు॥ త్రి॥ A sort of bird;deer.

(కపౌ చ) ప్లవగ
A frog; the dawn.

ప్లవగః॥పు॥ ఇది, కపౌ = కోతికిని, చకారము వలన కప్పకును, అనూరునకును పేరు. An ape.

(శాపే)త్వభిషఙ్గః (పరాభవే)॥ Groundless imputation; embrace.

అభిషఙ్గః॥పు॥ఇది, శాపే= శాపమునకును,పరాభవే = తిరస్కారమునకును, లేనియపవాదమునకును, ఆలింగనమునకును పేరు. Curse; defeat.

(యానాద్యఙ్గే)యుగః (పుంసి)యుగం (యుగ్మే కృతాదిషు)।

యుగః॥ఇది,యానాద్యఙ్గే= కాడికిపేరైనపుడు॥ పు॥, a yoke. యుగ్మే= రెంటికిని, కృతాదిషు=నాలుగుయుగములకును పేరైనపుడు॥ న॥ A pair; an age.

(స్వర్గేషు పశు వాగ్వజ్ర దిఙ్నేత్ర ఘృణి భూ జలే॥ ౧౮౦॥ లక్ష్యదృష్ట్యా స్త్రియాం పుంసి) గౌ
Heaven; an arrow; speech; the thunderbolt; a region; an eye; a ray of light; the earth; water; a bull.

గౌః॥పు,ఓ॥ ఇది, స్వర్గ = స్వర్గమునకును,ఇషు= బాణమునకును, పశు = పశువులకును, వాక్=వాక్కునకును, వజ్ర = వజ్రాయుధమునకును, దిక్= దిక్కునకును, నేత్ర=కంటికిని, ఘృణి = కిరణమునకును, భూ=భూమికిని, జలే=నీళ్లకును పేరు. ఈశబ్దము. ''స్వర్గే వజ్రే చ రశ్మౌ చ బలీవర్దే చ గౌః పుమాన్। స్త్రీ బాణ రోహిణీ దృగ్ గ్వాగ్భూమి ష్వప్సుభూమ్ని చ'' అని త్రికాండశేషమునందుఁ జెప్పినట్లు, లక్ష్యదృష్ట్యా = ప్రయోగానుసారముచేత, స్త్రియాం పుంసి = స్త్రీలింగ పుంలింగములయందూహింపవలయు.

లిఙ్గం(చిహ్నే శేఫసోః)

లిఙ్గమ్॥న॥ ఇది, చిహ్నే = గుఱుతునకును, శేఫసోః=శిశ్నమునకును పేరు. Mark; membrum virile.

శృఙ్గం (ప్రాధాన్య సానోశ్చ) A horn; a sort of plant.

శృఙ్గమ్॥న॥ఇది, ప్రాధాన్య = ప్రభుత్వమునకును, సానోః=పర్వత శిఖరమునకును, చకారమువలన కొమ్మునకును, జీవకమను గంధద్రవ్యమునకును పేరు. Sovereignty ; summit of a mountain;

వరాఙ్గం (మూర్ధ్ని గుహ్యయోః)॥ ౧౮_౨॥

వరాఙ్గమ్॥ న॥ ఇది, మూర్ధ్ని = శిరస్సునకును, గుహ్యయోః=యోనికిని, ఏనుగకును పేరు. The head; pudendum muliebre; elephant.

భగం (శ్రీ కామ మాహాత్మ్య వీర్య యత్నార్క కీర్తిషు) ।
Prosperity; love; excellence.

భగం॥న॥ [పు] ॥పు॥ ఇది, శ్రీ=ఐశ్వర్యమునకును, కామ=కోరికకును, మాహాత్మ్య=దొడ్డతనమునకును, వీర్య=శక్తికిని, యత్న=ప్రయత్నమునకును, అర్క=సూర్యునికిని, కీర్తిషు=కీర్తికిని పేరు. Strength; attempt; one of the twelve suns; glory.

ఇతి గాన్తాః.

{ గ యనునక్షరము తుదనుగల నానార్థక శబ్దములు ముగిసెను. }

పరిఘః (పరిఘాతేఽస్త్రేఽప్యో) One of the Yogas in astrology.

పరిఘః॥ పు॥ ఇది, పరిఘాతే=హింసకును, అస్త్రే=ఇనుపకట్లగుదియకును, అపిశబ్దమువలన పరిఘుయోగమునకు పేరు. Destruction; an iron club;

ఓఘో (బృన్దేఽమ్భసాం రయే) ॥ ౧౮ ౩॥

ఓఘః॥ పు॥ ఇది, బృన్దే = సమూహమునకును, అమ్భసాం రయే=నీటివేగమునకు పేరు. Multitude; a current of water.

(మూల్యే పూజావిధా) వర్ఘోఽ Price.

అర్ఘః॥పు॥ ఇది, మూల్యే=వెలకును, పూజావిధౌ=పూజ సేయుటకును పేరు. Mode of adoration.

(ంహో దుఃఖవ్యసనే) ష్వఘమ్ ।

అఘమ్॥న॥ఇది, అంహః=పాపమునకును, దుఃఖ=దుఃఖమునకును, వ్యసనేషు = జూదము మొదలైన వ్యసనములకును పేరు. Sin; pain; passion.

(త్రిష్విష్టేఽల్పే) లఘుః Small, light.

లఘుః॥ త్రి॥ ఇది, ఇష్టే=ఇష్టమయినదానికిని, అల్పే=చులుకనయినదానికిని పేరు. Pleasing.

✽ ఇతి ఘాన్తాః. ✽

{ ఘ యనునక్షరముతుదనుగల నానార్థక శబ్దములు ముగిసెను. }

కాచాః (శిక్యమృద్భేదదృగ్రుజః॥ ౧౮౪॥

కాచః॥ పు॥ ఇది, శిక్య=ఉట్టికిని,మృద్భేద=గాజునకును,దృగ్రుజః=కంటిరోగమునకును పేరు. A swing for suspending a load;glass; a disease of the eye.

(విపర్యాసేవిస్తరేచ) ప్రపఞ్చః Copiousness.

ప్రపఞ్చః॥పు॥ఇది, విపర్యాసే=వైపరీత్యమునకును, విస్తరే చ=విస్తారమునకును పేరు. Reverse.

(పావకే)శుచిః (మాస్యమాత్యే చాత్యుపధే పుంసి మేధ్యే సితే త్రిషు)॥ ౧౮౫॥ Pure; white.

శుచిః॥ఇది, పావకే=అగ్నికిని, మాసి=ఆషాఢమాసమునకును, అత్యుపధే=సర్వోపధాపరీక్షలచేతఁ బరిశుద్ధుఁడయిన, అమాత్యే=మంత్రికిని పేరైనపుడు॥ పు॥, మేధ్యే=పవిత్రమయినవస్తువునకును, సితే = తెల్లని వస్తువునకును పేరైనపుడు॥ త్రి॥ Fire; name of a month; a tried minister.

(అభిష్వఙ్గే స్పృహాయాంచ గభస్తౌచ) రుచిః (స్త్రియామ్)।

రుచిః॥స్త్రీ॥ఇది, అభిష్వఙ్గే=అత్యాసక్తికిని,స్పృహాయాం చ=ఇచ్ఛకును, గభస్తౌ చ = కాంతికిని పేరు. Passion; desire; splendour.

✽ ఇతి చాన్తాః. ✽

{ చ యను నక్షరముతుదనుగల నానార్థక శబ్దములు ముగిసెను. }

[ప్రసన్నే భల్లుకేఽప్యచ్ఛో గుచ్ఛః స్తబకహారయోః।పరిధానాఞ్చలే కచ్ఛో జలప్రాన్తే త్రిలిఙ్గకః॥] అధికపాఠము.

అచ్ఛః॥పు॥ఇది, ప్రసన్నే=నిర్మలమయినదానికిని,భల్లుకే=ఎలుఁగుగొడ్డునకును పేరు. clear; a bear. గుచ్ఛః॥పు॥ఇది, స్తబక=గుత్తునకును, హారయోః=ముత్యాలహారమునకును పేరు. A cluster; a sort of necklace. కచ్ఛః॥ ఇది, వస్త్రము చెఱఁగునకు పేరైనపుడు॥పు॥కస్సెమునకుపేరైనపుడు॥త్రి॥ Hem of a garment; bank or shore.

✽ ఇతి ఛాన్తాః. ✽

{ ఛ యను నక్షరముతుదనుగల నానార్థక శబ్దములు ముగిసెను. }

(కేకి తార్క్ష్యా)వహిభుజౌ

అహిభుక్॥జ్,పు॥ఇది, కేకి=నెమిలికిని,తార్క్ష్యే=గరుత్మంతునికిని పేరు. A peacock; Garuda,

(దన్తవిప్రాణ్డజా) ద్విజాః॥౧౮౬॥ A tooth; a regenerate man of the first three tribes.

ద్విజః॥పు॥ ఇది, దన్తే=నోటిపండ్లకును, విప్ర=బ్రాహ్మణక్షత్రియవైశ్యులకును, అణ్డజాః=పక్షులుసర్పములు మొదలైన యండజములకును పేరు. An oviparous animal: a bird &c.

అజా (విష్ణు హరచ్ఛాగా)

అజః॥పు॥ఇది,విష్ణు=విష్ణువునకును, హర=శివునికిని, ఛాగాః=మేఁకకును, బ్రహ్మకును; మన్మథునికిని పేరు. Vishnu; Siva; a goat; Brahma; cupid.

(గోష్ఠాధ్వ నివహా) వ్రజాః।

వ్రజః॥పు॥ ఇది, గోష్ఠ=పసులదొడ్డికిని, అధ్వ=త్రోవకును, నివహాః=సమూహమునకును పేరు. A cowpen; a road; a multitude.

ధర్మరాజౌ (జినయమౌ) Buddha.

ధర్మరాజః॥పు॥ఇది, జిన=బుద్ధదేవరకును, యమౌ=యమునికిని పేరు. The god of death.

కుఞ్జో (దన్తేఽపి న స్త్రియామ్)॥ ౧౮౭॥

కుఞ్జః॥పు॥ ఇది,దన్తే=ఏనుఁగుదంతమునకును, అపిశబ్దమువలన పొదరింటికిని పేరు. An elephant's tooth; an arbour.

వలజే(క్షేత్ర పురద్వారే)వలజా(వల్గుదర్శనా) A pretty woman.

వలజమ్॥న॥ఇది, క్షేత్ర=చేనికిని, పురద్వారే=పట్టణపువాఁకిటికిని పేరు. A field; city gate. వలజా॥స్త్రీ॥ వల్గుదర్శనా=మంచిరూపుగల స్త్రీకిపేరు.

(సమే క్ష్మాంశే రణే) ప్యాజిః War; an instant.

ఆజిః॥స్త్రీ॥ఇది, సమే క్ష్మాంశే=చదరమయిన నేలకును, రణే=యుద్ధమునకును, అపిశబ్దమువలన క్షణకాలమునకును పేరు. Even ground; race-course.

ప్రజా (స్యాత్సంతతౌ జనే) ౧౮౮॥

ప్రజా॥ స్త్రీ॥ ఇది, సంతతౌ=సంతానమునకును, జనే=జనులకును పేరు. Progeny; people.

అబ్జౌ (శఙ్ఖశశాఙ్కౌ చ) A couch; the moon; the lotus.

అబ్జః॥పు॥ ఇది, శఙ్ఖ=శంఖమునకును, శశాఙ్కౌ=చంద్రునికిని, చకారమువలన తామరకును, ధన్వంతరికిని పేరు. Physician of the gods.

(స్వకే నిత్యే) నిజం త్రిషు।

నిజమ్॥ త్రి॥ఇది, స్వకే= తనవస్తువునకును, నిత్యే=నిత్యమగునదానికిని పేరు. Perpetual; own.

ఇతి జాన్తాః.

జాన్త నానార్థక శబ్దములు ముగిసెను.

(పుంస్యాత్మని ప్రవీ

క్షేత్రజ్ఞః॥ ఇది, ఆత్మని=ఆత్మకు పేరయినపుడు॥

నేతు) క్షేత్రజ్ఞో (వాచ్యలిఙ్గకః)॥ ౧౮౯॥

పు॥, ప్రవీణే = నేర్పరికి పేరయినపుడు ॥ త్రి ॥ Soul; skilful.

సంజ్ఞా (స్యాచ్చేతనా నామ హస్తాద్యైశ్చార్థసూచనా)। Thought.

సంజ్ఞా॥స్త్రీ॥ఇది, చేతనా=బుద్ధికిని, నామ=పేరునకును, హస్తాద్యైః=హస్తాదులచేత, అర్థసూచనా=అర్థముసూచనచేయుటకును. Name; hint.

దోషజ్ఞౌ (వైద్య విద్వాంసౌ)

దోషజ్ఞః॥పు॥ఇది,వైద్యునికిని, విద్వాంసునికిని పేరు. A physician. A wise man.

జ్ఞో (విద్వానోస్మిమజో ఽపిచ)

జ్ఞః॥ పు ॥ ౧-విద్వాంసునికిని, బుధునికినిపేరు. A wise man; the first of the lunar race.

ఇతి ఞాన్తాః.

ఞాన్త నానార్థక శబ్దములు ముగిసెను.

(కాకేభగణ్డౌ)కరటౌ A crow.

కరటః॥పు॥ఇది,కాక=కాకికిని,ఇభగణ్డౌ=ఏనుఁగుగండస్థలమునకును పేరు. An elephant's cheek.

(గజగణ్డ కటీ) కటౌ॥ The hip.

కటః॥పు॥ఇది, గజగణ్డ=ఏనుఁగుచెక్కిలికిని, కటీ=మొలకును పేరు. An elephant's cheek.

శిపివిష్ట(స్తుఖలతౌ దుశ్చర్మణి మహేశ్వరే)।

శిపివిష్టః॥పు॥ఇది, ఖలతౌ=బట్టతలవానికిని, దుశ్చర్మణి=కుష్ఠరోగికిని, మహేశ్వరే=శివునికిని పేరు. Bald; leper; Siva.

(దేవశిల్పిన్యపి) త్వష్టా Divine artist.

త్వష్టా॥ఋ,పు॥ఇది, దేవశిల్పిని=విశ్వకర్మకును, అపిశబ్దమువలన వడ్లవానికిని. A carpenter.

దిష్టం (దైవేఽపినద్వయోః)॥ ౧౯౧॥

దిష్టమ్॥ఇది,దైవే=పురాకృతకర్మమునకుపేరైనపుడు॥న॥, Destiny. కాలమునకు॥పు॥ Time.

(రసే) కటుః కట్వకార్యే త్రిషు మత్సరతీక్ష్ణయోః)। Improper act. Envious; fierce.

కటుః॥ఇది,రసే=కారమునకుపేరైనపుడు॥ పు ॥ అకార్యే=చేయఁదగినదానికి పేరయినపుడు॥ న ॥ మత్సర=మచ్చరముగలవానికిని, తీక్ష్ణయోః=తీక్ష్ణముగానవస్తువునకును పేరైనపుడు॥ త్రి ॥ Pungency.

రిష్టం (క్షేమాశుభాభావే)

రిష్టమ్॥న॥ఇది, క్షేమ=క్షేమమునకును,అశుభ=అశుభమునకును, అభావేషు=నాశమునకును పేరు. Happiness; ill luck; destruction.

ష్వరిష్టే (తు శుభాశు

అరిష్టమ్॥న॥ఇది, శుభ=శుభమునకును, అశు

భే)॥ ౧౯౨॥

భే=అశుభమునకును పేరు. Happiness; misery.

(మాయా నిశ్చల యన్త్రేషు కైతవానృత రాశిషు। అయోఘనే శైలశృఙ్గే సీరాఙ్గే) కూట (మస్త్రియామ్)॥ ౧౯౩॥ Hammer; summit of a hill; ploughshare. a trap; fraud; a lie.

కూటమ్॥ పు॥ ఇది, మాయా=ఇంద్రజాలము మొదలయినమాయకును, నిశ్చల=కదలని యాకాశాదులకును, యన్త్రేషు= మృగాదులనుహింసించు నురులు మొదలయిన వానికిని, కైతవ=కపటమునకును, అనృత=బొంకునకును, రాశిషు=రాశికిని, అయోఘనే=సమ్మెటకును, శైలశృఙ్గే=పర్వతశిఖరమునకును, సీరాఙ్గే=నాఁగేటికఱ్ఱునకును పేరు. Illusion; uniform substance (as the etherial element)

(సూక్ష్మైలాయాం) త్రుటిః (స్త్రీ స్యాత్కాలేఽల్పే సంశయేఽపి చ)। An atom; an instant;

త్రుటిః॥ స్త్రీ॥ ఇది, సూక్ష్మైలాయామ్=సన్నయేలకులకును, అల్పేకాలే= అల్పకాలమునకును, (ప) అల్పే=లేశమునకును, సంశయే = మరణసంశయమునకును పేరు. Small cardamum; doubt.

(అర్త్యుత్కర్షాశ్రయః కోట్యః) Edge; corner.

కోటిః॥స్త్రీ॥ ఇది, అర్తి=వింటికొప్పునకును, ఉత్కర్ష = అతిశయమునకును, అశ్రిః = అంచునకును పేరు. End of a bow; eminence.

(మూలే లగ్నకచే) జటా॥ ౧౯౪॥

జటా॥స్త్రీ॥ఇది,మూలే=ఊడకును, లగ్నకచే=జడకును పేరు. A root; clotted hair.

వ్యుష్టిః (ఫలే సమృద్ధౌ చ) Consequence.

వ్యుష్టిః॥స్త్రీ॥ఇది, ఫలే=ప్రయోజనమునకును, సమృద్ధౌ=సమృద్ధికిని పేరు. Opulence.

దృష్టి(ర్జ్ఞానేఽక్ష్ణి దర్శనే)। knowledge.

దృష్టిః॥స్త్రీ॥ఇది, జ్ఞానే=జ్ఞానమునకును;అక్ష్ణి=కంటికిని, దర్శనే=చూపునకును పేరు. An eye; sight.

ఇష్టి(ర్యాగేచ్ఛయోః)

ఇష్టిః॥స్త్రీ॥ ఇది, యాగ=యాగమునకును,ఇచ్ఛయోః=ఇచ్ఛకును పేరు. A sacrifice; desire.

సృష్టం (నిశ్చితే బహులే త్రిషు)॥ ౧౯౫॥

సృష్టమ్ ॥త్రి॥ ఇది, నిశ్చితే=నిశ్చయింపఁబడిన దానికిని, బహులే = బహుళమైన దానికిని పేరు. The subject of ascertainment; much.

కష్టేతు (కృచ్ఛ్రగహనే) Painful.

కష్టమ్॥ఇది,కృచ్ఛ్రే=దుఃఖమునకును, గహనే=చొరరాని దానికిని పేరు. Not easily attainable.

(దక్షామన్దాగదేషు చ)। పటు (ర్ద్వావాచ్య లిఙ్గౌ చ) Diligent.

పటుః॥ ఇది, దక్షః=సమర్థునికని, అమన్దః=మందుఁడుగానివానికిని, అగదేషు=రోగములేనివానికిని పేరు. ఈ ౨ను॥ త్రి. Skilful; healthy.

❀ ఇతి టాన్తాః. ❀

టాన్త నానార్థక శబ్దములు ముగిసెను.

నీలకణ్ఠ (శ్శివేఽపిచ)॥ ౧౯౬॥

నీలకణ్ఠః॥ పు॥ ఇది, శివే=శివునికిని, అపిశబ్దమువలన నెమిలికని పేరు. Siva; a peacock.

పుంసికోష్ఠోఽ (న్తర్జఠరం కుసూలోఽన్తర్గృహం తథా)। Stomach.

కోష్ఠః॥ పు॥ ఇది, అన్తర్జఠరమ్=లోనికడుపునకును, కుసూలః=గాదెకును, అన్తర్గృహమ్=లోపలి యింటికిని పేరు. Granary; an apartment.

నిష్ఠా (నిష్పత్తి నాశాన్తాః)

నిష్ఠా॥ స్త్రీ॥ ఇది, నిష్పత్తిః=కార్యసమాప్తికిని, నాశః=కానరాకుండుటకును, అన్తః=చెడుటకును పేరు. Confirmation; disappearance; destruction.

కాష్ఠో (త్కర్షే స్థితౌ దిశి)॥ Limit; region.

కాష్ఠా॥ స్త్రీ॥ ఇది, ఉత్కర్షే=ఉత్కర్షకును, స్థితౌ=మర్యాదకును, దిశి=దిక్కునకును పేరు. Excellence.

(త్రిషు) జ్యేష్ఠోఽ (తిశస్తేఽపి)

జ్యేష్ఠః॥ త్రి॥ ఇది, అతిశస్తే=మిక్కిలి శ్రేష్ఠమయినవానికిని, (అపి) తోడఁబుట్టిన యన్నకును, వృద్ధునికిని పేరు. Pre-eminent; eldest; very old.

కనిష్ఠోఽ (తియువాఽల్పయోః)।

కనిష్ఠః॥ త్రి॥ ఇది, అతియువా=మిక్కిలి కొంచెమైన వయస్సుగలవానికిని, అల్పయోః=అల్పునికిని పేరు. Very young; small.

❀ ఇతి ఠాన్తాః. ❀

ఠాన్త నానార్థక శబ్దములు ముగిసెను.

దణ్డోఽ (స్త్రీ లగుడేఽపి స్యాత్) A companion of the sun;

దణ్డః॥ పు॥ ఇది, లగుడే=దుడ్డుకోలకును, (అపి) సూర్యపార్శ్వవర్తికిని, చతుర్థోపాయమునకును, కప్పమునకును, ఆజ్ఞకును పేరు. Staff; punishment.

గుడో (గోలేక్షుపాకయోః)॥ ౧౯౭॥

గుడః॥ పు॥ ఇది, గోల = మృత్తికాదులచేతఁ జేయంబడినయుంటకును, ఇక్షుపాకయోః = బెల్లమునకును పేరు. A globe or ball; raw sugar.

(సర్పమాంసాత్పశూ) వ్యాడౌ

వ్యాడః॥ పు॥ ఇది, సర్పే=సర్పమునకును, మాంసాత్పశూ = మాంసమునుదిను క్రూరమృగమునకును పేరు. A serpent. A carnivorous beast.

(భూ గో వాచ) స్త్విడా ఇలాః। The earth.

ఇడా-ఇళా॥సీ॥ఈ౨ను, భూ=భూమికిని, గో=ఆవు నకును,వాచః=వాక్కునకును పేరు.A cow;speech.

క్ష్వేడా (వంశశలాకా ౨పి) A bamboo rod.

క్ష్వేడా॥సీ॥ఇది, వంశశలాకా = వెదురుచివ్వ కును, సింహనాదమునకును పేరు. War whoop.

నాడీ (కాలే౨పి షట్క్షణే)॥A measure of time equal to 24 minutes;

నాడీ॥సీ॥ఇది,షట్క్షణేకాలే-ఆఱుక్షణముల కాలమునకును,(అపి)క్రోవిసరములకును,కూరకాడలు మొదలైనవానికిని పేరు. Hallow stalk; an artery.

కాణ్డో౨ (స్త్రీ దణ్డబాణార్వ వర్గావసర వారిషు)।
A stem; an arrow; bad ; a chapter.

కాణ్డః॥పు॥ఇది,దణ్డ=కోలకును,బాణః=బాణమునకును,అర్వ=కుత్సితునికిని,వర్గ=కావ్యాదులయందు పరిచ్ఛేదమునకును[వ]సమూహమునకును, అవసర=అవసరమునకును, వారిషు=నీళ్లకును పేరు. Multitude; opportunity; water.

స్యాద్భాణ్డ(మశ్వాభరణే౨ మత్రే మూలవణిగ్ధనే)॥ Trappings of a horse ; a vessel.

భాణ్డమ్॥న॥ఇది,అశ్వాభరణే=గుఱ్ఱాలసామ్మునకును,అమత్రే=మృణ్మయాదిపాత్రమునకును,మూలవణిగ్ధనే=వర్తకుని చేతలాభముకొఱకు నుంచఁబడిన మూలధనమునకును పేరు. Stock or capital.

* ఇతి డాన్తాః. *

డాన్తనానార్థక శబ్దములు ముగిసెను.

(భృశ ప్రతిజ్ఞయో) ర్బాఢం Promise.

బాఢమ్॥త్రి॥ఇది, భృశ=మిక్కిలియనుటకును; ప్రతిజ్ఞయోః = అంగీకారమునకును పేరు. Much.

ప్రగాఢం (భృశకృచ్ఛ్రయోః।

ప్రగాఢమ్॥త్రి॥ఇది, భృశ=మిక్కిలియనుటకును, కృచ్ఛ్రయోః=దుఃఖమునకును [వ] చొరరానందుకును పేరు. Much; pain; difficult.

(శక్తస్థూలౌ త్రిషు) దృఢౌ

దృఢమ్॥త్రి॥ఇది, శక్త=లావుగలవానికిని, స్థూలౌ=బలిసినవానికిని పేరు. Able ; bulky.

. వ్యూఢౌ(విన్యస్త సంహతౌ)॥ ౨౦౧॥
Compact.

వ్యూఢః॥త్రి॥ఇది, విన్యస్త = రచనావిశేషముచేతనుంచఁబడిన సేనకును, సంహతౌ=దట్టమైనదానికిని పేరు. Arranged, (as an army.)

* ఇతిఢాన్తాః. *

ఢాన్తనానార్థక శబ్దములు ముగిసెను.

భ్రూణో౨ (ర్భకే

భ్రూణః॥పు॥ఇద,అర్భకే=పిన్నవానికని, స్త్రైణగర్భే

స్త్రైణగర్భే) Child.

=స్త్రీలగర్భమునకును పేరు. Human fœtus.

బాణో(బలిసుతేశరే) An arrow.

బాణః॥ పు॥ ఇది, బలిసుతే=బలిచక్రవర్తికుమారునికిని, శరే=అమ్మునకును పేరు. Son of Bali.

కణో౽ (తిసూక్ష్మేధాన్యాంశే; A particle;

కణః॥ పు॥ ఇది, అతిసూక్ష్మే=మిక్కిలి కొంచెమైనదానికిని, ధాన్యాంశే=నూకలకును పేరు. A grain.

(సంఘాతే ప్రమథే)గణః॥ Sivas attendants.

గణః॥ పు॥ ఇది, సంఘాతే=సమూహమునకును, ప్రమథే=ప్రమథగణమునకును పేరు. Multitude.

పణో (ద్యూతాదిషూత్సృష్టే భృతౌ మూల్యే ధనే౽పిచ)। A stake at play; wages; price; wealth.

పణః॥ పు॥ ఇది, ద్యూతాదిషు=జూదము కోడిపందెము మొదలయిన వానియందు, ఉత్సృష్టే=ఒడ్డునట్టి, భృతౌ=పందెమునకును, మూల్యే=కూలికిని, వెలకును, ధనే౽పిచ=ధనమునకును, (అపి) ౩...౨ గురిగింజల యెత్తు రాగిముద్రకును పేరు. A weight.

(మౌర్వ్యాం ద్రవ్యాశ్రితే సత్త్వశుక్లసన్ధ్యాదికే)గుణః॥ A bow-string; an object of sense; property.

గుణః॥ పు॥ ఇది, మౌర్వ్యామ్ = వింటినారికిని, ద్రవ్యాశ్రితే = ద్రవ్యాశ్రితములయిన గూపరసాదులకును, త్యాగశౌర్యాదులకును, సత్త్వ=సత్త్వరజస్తమస్సులకును, శుక్ల = శుక్లనీలపీతాదులకును. సన్ధ్యాదికే = సంధి విగ్రహాదులకును పేరు. Virtue; an ingredient of nature; an expedient

(నిర్వ్యాపారస్థితౌ కాలవిశేషోత్సవయోః)క్షణః। State of being unemployed.

క్షణః॥ పు॥ ఇది, నిర్వ్యాపారస్థితౌ=వ్యాపారము లేక యూరకుండుటకును, కాలవిశేష = గడియలో నాలవభాగమునకును, ఉత్సవయోః=ఉత్సవమునకును పేరు. A moment; a festival.

వర్ణో (ద్విజాదౌ శుక్లాదౌ స్తుతౌ వర్ణంతు వా౽క్షరే)॥ ౨౦౮॥ Tribe; colour; praise.

వర్ణః॥ ఇది, ద్విజాదౌ = బ్రాహ్మణాదిజాతులకును, శుక్లాదౌ = తెలుపు మొదలయిన వన్నెలకును, స్తుతౌ=స్తోత్రమునకును పేరయినపుడు॥ పు॥, అక్షరమునకు పేరయినపుడు॥ న్న॥ A letter.

అరుణో(భాస్కరే౽పిస్యాద్వర్ణభేదే పిచ త్రిషు)।

అరుణః॥ పు॥ ఇది, భాస్కరే = సూర్యునికిని, (అపి) అనూరునికిని పేరు. వర్ణభేదే=ఎఱుపువన్నెనకును॥ త్రి॥ The sun; the dawn; dark red.

స్థాణు (శ్శర్వేఽపి) A pollard.

స్థాణుః॥పు॥ ఇది, శర్వే=శివునికిని, అపిశబ్దము వలన మోటుచెట్టునకును పేరు. Siva.

ద్రోణః (కాకేఽ)

ద్రోణః ॥ పు ॥ ఇది, కాకే = కాకికిని, (అపి) నలుతుమునకును పేరు. A raven; a measure.

(స్యాదాజౌ రవే) రణః ॥ ౨౦౫॥

రణః॥ పు॥ ఇది, ఆజౌ=యుద్ధమునకును, రవే= ధ్వనికిని పేరు. War; sound.

గ్రామణీ (ర్నాపితే పుంసి శ్రేష్ఠే గ్రామాధిపే త్రిషు) ।

గ్రామణీః॥ పు ॥ ఇది, నాపితే=మంగలవానికిని, ॥త్రి॥ శ్రేష్ఠే=శ్రేష్ఠునికిని,గ్రామాధిపే= గ్రామాధిపతికిని, A barber. Superintendent of a village.

ఊర్ణా(మేషాదిలోమ్ని స్యాదావర్తే చాన్తరా భ్రువోః)॥ Wool; felt.

ఊర్ణా॥స్త్రీ॥ఇది, మేషాదిలోమ్ని=గొఱ్ఱెబొచ్చులు మొదలయిన వానిరోమమునకును, భ్రువోః=కనుబొమలయొక్క,అన్తరా=నడుమనుండు, ఆవర్తే= సుడికిని. A circle of hair between the eye-brows.

హరిణీ(స్యాన్మృగీ హేమప్రతిమా హరితా చ యా) A doe.

హరిణీ॥స్త్రీ॥ఇది, మృగీ = లేడికిని, హేమప్రతిమా=బంగారుప్రతిమకును, యా హరితా=పచ్చనివన్నెగల దానికిని పేరు. A golden image; green.

(త్రిషు పాణ్డౌ చ) హరిణః A deer.

హరిణః॥ ఇది, పాణ్డు= తెలుపు పసుపువన్నెలు గూడినవస్తువునకు పేరయినపుడు॥ త్రి ॥-చకారము వలన ఇఱ్ఱికి పేరయినపుడు॥ పు॥. Yellowish white.

స్థూణా(స్తమ్భేఽపి వేశ్మనః)॥an iron image.

స్థూణా॥ స్త్రీ॥ ఇది, వేశ్మనః స్తమ్భే=ఇంటికంబమునకును,(అపి)ఇనుపప్రతిమకును పేరు. A house post.

తృష్ణే (స్పృహా పిపాసే ద్వే)

తృష్ణా॥స్త్రీ॥ ఇది, స్పృహా=ఆశకును, పిపాసే=దప్పికిని పేరు. Desire; thirst.

(జుగుప్సాకరుణే) ఘృణే।

ఘృణా॥స్త్రీ॥ ఇది, జుగుప్సా=రోతకును, కరుణే= దయకును పేరు. Blame; pity.

(వణిక్పథే చ) విపణి A stall or shop.

విపణిః॥ స్త్రీ॥ ఇది, వణిక్పథే=అంగడివీథికిని, చకారమువలన అంగడికిని పేరు. A market.

(స్సురా ప్రత్యక్చ)వారుణీ॥ ౨౦౬॥ West.

వారుణీ॥ స్త్రీ॥ ఇది, సురా=కల్లుకును, ప్రత్యక్= పడమటిదిక్కునకును పేరు. Spirituous liquor.

కరేణు(రిభ్యాం స్త్రీ నేభే)

కరేణుః॥పు॥ఇది, ఇభే=మగయేనుఁగునకును,కరేణూ॥స్త్రీ॥ ౧-ఇభ్యామ్=ఆఁడుఏనుఁగునకును పేరు.

ద్రవిణంతు (బలేధనే)।

ద్రవిణమ్॥న॥ఇది, బలే=బలమునకును, ధనే=ధనమునకును పేరు. Strength; wealth.

శరణం (గృహరక్షిత్రోః)

శరణమ్॥న॥ఇది,గృహ=ఇంటికిని, రక్షిత్రోః=రక్షించువానికిని పేరు. Preserver; a house.

శ్రీపర్ణం (కమలేఽపి చ)॥ ౨౦౯॥ A lotos.

శ్రీపర్ణమ్॥ న॥ ఇది, కమలే = తామరపువ్వునకును, (అపి) నెల్లిచెట్టునకును పేరు. Nelumbium.

(విషాభిమర లోహేషు)తీక్ష్ణం(క్లీబే ఖరే త్రిషు)। Poison; war.

తీక్ష్ణమ్॥న॥ఇది,విష=విషమునకును, అభిమర=యుద్ధమునకును, లోహే=ఇనుమునకును పేరు,ఖరే=వాఁడిగైన దానికి పేరైనపుడు॥త్రి॥. Iron; sharp.

ప్రమాణం(హేతుమర్యాదా శాస్త్రేయత్తా ప్రమాతృషు)॥ Proof; authority; limit; sacred ordinace; magnitude; measure; principal.

ప్రమాణమ్॥న॥ ఇది, హేతు = ప్రత్యక్షాదిజ్ఞానకారణమునకును,మర్యాదా=మర్యాదకును,శాస్త్ర=శాస్త్రమునకును, ఇయత్తా = కొలతతూనికమొదలైన మానములకును, ప్రమాతృషు=ఎఱుఁగువానికిని పేరు. మరియుసత్యవాదికిని, నిత్యమైనదానికిని,ఏకత్వమునకును పేరనిరభసుఁడు.Unity.

కరణం సాధకతమం క్షేత్రగాత్రేన్ద్రియేష్వపి। Field; body; organ of sense; performance; a kind of rythmical pause; a scribe; a cause.

కరణమ్॥న॥ ఇది, సాధకతమ=ఛేదనాదిక్రియలయందుమిక్కిలియుపయోగించుఖడ్గాదులకును, క్షేత్ర = క్షేత్రమునకును, గాత్ర=శరీరమునకును. ఇన్ద్రియేషు = చక్షురాదీంద్రియములకును, అపిశబ్దమువలన కారణమునకును, క్రియకును, గణకునికిని,నాట్యగీతభేదమునకును పేరు. Instrument;

(ప్రాణ్యుత్పాదే) సంసరణ (మసంబాధే చమూగతౌ॥ ౨౧౦॥ ఘణ్టాపథేఽ)

సంసరణమ్॥ న॥ ఇది,ప్రాణి=ప్రాణులయొక్క, ఉత్పాదే= ఉత్పత్తిరూపమయిన సంసారమునకును, అసంబాధే=ఇఱుకటములేని, చమూగతౌ = సేననడుచుటకును, ఘణ్టాపథే = పెద్దవీధికిని పేరు.

birth and re-birth. Unresisted march of troops; a high way.

(థవాన్తాన్తే) సము

సముద్ధరణమ్॥న॥ఇది, వాన్త=క్రక్కిన,అన్నే=

ద్గరణ (మున్న యే.)। | అన్నమునకును, ఉన్నయే = ఎత్తుటకును పేరు. Food vomitted; raising.

(అథ త్రిషు) | ఇఁకముందుఁజెప్పఁగల ణాన్తశబ్దములు॥ త్రి॥.

విషాణం(స్యాత్పశుశృ జ్గేభద న్తయోః)॥ ౨౧౨॥ | విషాణమ్॥ త్రి॥ఇది, పశుశృఙ్గ=పసరపుకొమ్మునకును,ఇభదన్తయోః=ఏనుఁగు దంతమునకును పేరు. A horn; an elephant's tooth.

ప్రవణః (క్రమనిమ్నోర్వ్యాం ప్రహ్వే నాతు చతుష్పథే)। Declivity; humble. | ప్రవణః॥ఇది, క్రమ = వాటముగా, నిమ్నోర్వ్యామ్=పల్లమయిన నేలకును, ప్రహ్వే=నమ్రుఁడైనవానికిని పేరై నపుడు॥ త్రి॥- చతుష్పథే=నాలుగు తెరువులు గూడినచోటికి పేరయినపుడు ॥ పు॥. A place where four roads meet.

సంకీర్ణో (నిచి తాశుద్ధో) Miscellaneous; impure; mixed. | సంకీర్ణః॥ త్రి ॥ఇది,నిచిత=మ్లేచ్ఛసంకీర్ణము దేశమన్నట్టునెరసిన దానికిని, అశుద్ధో=సంకీర్ణముజాతి యన్నట్టుమరియొక దానితోఁగలసిన దానికిని పేరు.

విరిణం (శూన్యమూషరమ్॥ ౨౧౩॥ | ఇరిణమ్ [పా] ఈరిణమ్॥ త్రి॥ ఇది, శూన్య = పాడైన దానికిని, ఊషరమ్ = చౌటినేలకును పేరు. Desert; salt and barren soil.

ఇతిణాన్తాః. | ణాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

(దేవసూర్యౌ) వివస్వన్తౌ | వివస్వాన్॥ త్,పు॥ఇది, దేవ= దేవతలకును,సూర్యౌ=సూర్యునికిని పేరు. A god; the sun.

సరస్వన్తౌ (న దార్ణవౌ)। A river; the sea. | సరస్వాన్॥ త్,పు॥ ఇది, నద=సరస్వంతమను పేరుగలనదమునకును,అర్ణవౌ=సముద్రమునకును పేరు.నదమనఁగాఁబ్రత్యక్ప్రవాహముగల యేఱు.

(పక్షితార్క్ష్యౌ) గరుత్మన్తౌ Vishnu's vehicle. | గరుత్మాన్॥త్,పు॥ఇది, పక్షి = పక్షిమాత్రమునకును, తార్క్ష్యౌ=గరుడునికిని పేరు. A bird.

శకున్తౌ (భాస పక్షిణౌ)॥ ౨౧౪॥ | శకున్తః॥పు॥ఇది, భాస=చమురుకాకికిని, పక్షిణౌ=పక్షిమాత్రమునకును పేరు. Vulture; a bird.

(అగ్న్యుత్పాతౌ)ధూమకేతూ Fire. | ధూమకేతుః॥ పు॥ ఇది, అగ్ని=అగ్నికిని,ఉత్పాతౌ=ఉత్పాతమునకును పేరు. A comet.

జీమూతౌ (మేఘపర్వతౌ) । Mountain.

జీమూతః॥పు॥ఇది, మేఘ = మేఘమునకును, పర్వతౌ=పర్వతమునకును పేరు. Cloud.

హస్తౌతు(పాణి నక్షత్రే) The asterism corvus.

హస్తః॥పు॥ ఇది, పాణిః=చేతికిని, నక్షత్రే=నక్షత్రవిశేషమునకును పేరు. A hand; a cubit.

మరుతౌ (పవనామరౌ)॥ ౨౧౫॥

మరుత్॥పు॥ ఇది, పవన=వాయువునకును, అమరౌ=దేవతలకును పేరు. A deity; wind.

యన్తా(హస్తిపకేసూతే)An elephant driver.

యన్తా॥ ఋ,పు॥ఇది, హస్తిపకే= ఏనుఁగుమావటివానికిని,సూతే= సారథికిని పేరు. A charioteer.

భర్తా(ధాతరి పోష్టరి)। Supporter; husband.

భర్తా॥పు, ఋ॥ఇది, ధాతరి=మోయువానికిని, పోష్టరి=పోషించువానికిని,మగనికిని పేరు.A bearer.

(యానపాత్రే శిశౌ)పోతః A young animal.

పోతః॥పు॥ఇది,యానపాత్రే = ఏఱుదాఁటునట్టి యోడకును, శిశౌ=శిశువునకును పేరు. A boat.

ప్రేతః (ప్రాణ్యన్తరే మృతే)॥ ౨౧౬॥

ప్రేతః॥పు॥ ఇది, ప్రాణ్యన్తరే=నరకమునందుండు జంతువునకును, మృతే=చచ్చినవానికిని పేరు. Evil spirit; departed soul; dead.

(గ్రహభేదేధ్వజే) కేతుః The ninth planet; a flag; brightness; comet.

కేతుః॥పు॥ఇది, గ్రహభేదే = కేతుగ్రహమునకును, ధ్వజే=టెక్కెమునకును, [ప] కాంతికిని, ఉత్పాతమునకును, చిహ్నమునకును పేరు. Mark.

(పార్థివే తనయే) సుతః ।

సుతః॥పు॥ఇది, పార్థివే=రాజునకును, తనయే=కొడుకునకును పేరు. King; son.

స్థపతిః(కారుభేదేఽపి) An architect.

స్థపతిః॥పు॥ ఇది, కారుభేదే = శిల్పికిని, (అపి) బృహస్పతియాగము చేసినవానికిని పేరు. A person performing a sacrifice to the planet jupiter.

భూభృ (ద్భూమిధరే నృపే)॥ ౨౧౭॥

భూభృత్ ॥ పు॥ ఇది, భూమిధరే=పర్వతమునకును, నృపే=రాజునకును పేరు. Mountain; king.

మూర్ధాభిషిక్తో (భూపేఽపి) A king.

మూర్ధాభిషిక్తః॥పు॥ఇది, భూపే=రాజమాత్రునికిని, (అపి) పట్టాభిషిక్తునికిని. One of the military tribe.

ఋతుః (స్త్రీకుసుమేఽపిచ) ।

ఋతుః॥ పు॥ ఇది, స్త్రీకుసుమేఽపిచ=స్త్రీలరజస్సునకును, అపిశబ్దమువలన వసంతాది ఋతువు

లకును పేరు. A woman's courses; a season.

(విష్ణావప్య) జితావ్యక్తౌ Vishnu. Unconqeured. Any invisible principle.

అజితః॥ ఇది, విష్ణౌ=విష్ణువునకు పేరయినపుడు॥ పు॥-అపిశబ్దమువలన గెలువఁబడనిదానికి పేరయినపుడు॥ త్రి॥-అవ్యక్తః॥ ఇది, విష్ణౌ=విష్ణువునకు పేరయినపుడు॥పు॥-అపిశబ్దమువలన స్ఫుటముగా నేర్పడనిదానికిపేరయినపుడు॥ త్రి॥. Indistinct.

సూత (స్త్వష్టరి సారథౌ)॥ ౨౦౮॥

సూతః॥పు॥ఇది, త్వష్టరి=వడ్లవానికిని, సారథౌ=సారథికిని పేరు. A cartwright; charioteer.

వ్యక్తః (ప్రాజ్ఞేఽపి) Wise; evident.

వ్యక్తః॥ఇది, ప్రాజ్ఞే=ప్రాజ్ఞునికి పేరయినపుడు॥పు॥ (అపి) స్పష్టమయినదానికి పేరయినపుడు॥ త్రి॥.

దృష్టాన్తౌ (వుభే శాస్త్ర నిదర్శనే)।

దృష్టాన్తః॥పు॥ ఇది, శాస్త్ర=శాస్త్రమునకును, నిదర్శనే=ప్రకృతార్థమునకు ప్రతిగాచూచిచెప్పుటకును పేరు. A science; an example.

క్షత్తా (స్యాత్సారథౌ ద్వార్స్థే క్షత్త్రియాయాం చ శూద్రజే)॥ Charioteer; porter.

క్షత్తా॥పు, ఋ॥ ఇది, సారథౌ=సారథికిని, ద్వార్స్థే=వాకిలిగాచువానికిని, క్షత్త్రియాయామ్=క్షత్త్రియస్త్రీయందు, శూద్రజే=శూద్రునివలనఁ బుట్టినవానికిని పేరు. A man of the mixed tribe.

వృత్తాన్త (స్స్యాత్ప్రకరణే ప్రకారే కార్త్స్న్యవార్తయోః)।

వృత్తాన్తః॥పు॥ ఇది, ప్రకరణే=ప్రస్తావమునకును, ప్రకారే= విధమునకును, కార్త్స్న్యే=అంతయునను నర్థమునకును, వార్తయోః = వార్తకును పేరు. Topic; mode; whole; rumour.

ఆనర్త (స్సమరే నృత్యస్థాన నీవృద్విశేషయోః)॥ ౨౦౯॥ Name of a country.

ఆనర్తః॥ పు॥ ఇది, సమరే=యుద్ధమునకును, నృత్యస్థానే= నాట్యమాడుస్థలమునకును, నీవృద్విశేషయోః = పశ్చిమసముద్రతీరమునందుండు దేశవిశేషమునకును పేరు. A stage; war.

కృతాన్తో (యమ సిద్ధాన్త దైవాకుశలకర్మసు)। Demonstrated doctrine

కృతాన్తః॥పు॥ఇది, యమ=యమునికిని, సిద్ధాన్త=సిద్ధాంతమునకును, దైవ = పురాకృతశుభాశుభకర్మమునకును, అకుశలకర్మసు=పాపకర్మమునకును పేరు. Yama; destiny; sinful act.

(శ్లేష్మాది రసరక్తాది మహాభూతాని తద్గుణాః ॥ ౨౨౦॥ ఇన్ద్రియాణ్యశ్మవికృతి శ్శబ్దయోని శ్చ)ధాతవః। Phlegm, wind and bile. Blood, flesh, marrow &c. The primary elements; their qualities: odour &c.

ధాతుః॥పు॥ఇది, శ్లేష్మాది = శ్లేష్మవాతపిత్తములకును, రసరక్తాది=రసాసృఙ్మాంసమేదోఽస్థిమజ్జాశుక్లములకును, మహాభూతాని=పృథివ్యప్తేజోవాయ్వాకాశములకును, తద్గుణాః= శబ్దస్పర్శరూపరసగంధములకును, ఇన్ద్రియాణి=త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వఘ్రాణములకును, అశ్మవికృతిః=జేగురు మొదలయిన శిలావికారములకును, శబ్దయోనిః=శబ్దములకుఁ గారణమయిన భూవాదిక్రియలకును పేరు. Fossil; crude verb; the five organs.

(కక్షాన్తరేఽపి) శుద్ధాన్తో (నృపస్యాసర్వగోచరే)॥ ౨౨౧॥ The king's wife.

శుద్ధాన్తః॥ పు॥ ఇది, అసర్వగోచరే=సకలజనులుచూడఁగూడని, నృపస్య=రాజుయొక్క, కక్షాన్తరే=లోకట్టునందు అనఁగా నంతఃపురమునందును,అపిశబ్దమువలన నంతఃపురస్త్రీలయందును వర్తించును. The king's private palace.

(కాసూ సామర్థ్యయో) శ్శక్తిః Energy of a divinity.

శక్తిః॥స్త్రీ॥ఇది, కాసూ=భల్లమను నాయుధవిశేషమునకును, సామర్థ్యయోః=ప్రభుత్వాది శక్తులకును(ప) అన్నివస్తువులయందునుండు నొకానొక ధర్మమునకును పేరు. An iron spear; power.

మూర్తిః (కాఠిన్య కాయయోః)। Matter.

మూర్తిః॥స్త్రీ॥ఇది,కాఠిన్య=కఠినత్వమునకును,కాయయోః=శరీరమునకును. Body; a definite form.

(విస్తారవల్ల్యోః) ర్వ్రతతి

వ్రతతిః॥స్త్రీ॥ఇది,విస్తార=విరివికిని, వల్ల్యోః=తీఁగకును పేరు. Expansion; a creeping plant.

ర్వసతీ (రాత్రి వేశ్మనోః)॥ ౨౨౩॥

వసతిః॥స్త్రీ॥ఇది, రాత్రి = రాత్రికిని, వేశ్మనోః= ఇంటికిని పేరు. Night; a house.

(క్షయార్చయో) రపచితి

అపచితిః॥స్త్రీ॥ఇది, క్షయ=హానికిని,అర్చయోః= పూజకును పేరు. Loss; worship.

స్సాతి (ర్దానావసానయోః)।

సాతిః॥స్త్రీ॥ఇది, దాన=దానమునకును,అవసానయోః=ముగియుటకును పేరు. Gift; destruction.

ఆర్తిః(పీడాధనుష్కో-

ఆర్తిః॥ స్త్రీ॥ ఇది, పీడా = పీడకును, ధనుష్కో-

ట్యోః) Pain.
జ్ఞాతి (స్సామాన్య జ
న్మనోః)॥ ౨౨౮॥

(ప్రచార స్యన్దయో)
రీతి

Scoria of metals.
ఈతి (ర్డిమ్బ ప్రవాస
యోః)।
Travelling abroad.
(ఉదయేఽధిగమే) ప్రా
ప్తి
త్రేతా (త్వగ్నిత్రయే
యుగే)॥ Second age
of the world.
(వీణాభేదేఽపి) మహ
తీ Narada's harp.
భూతి (ర్భస్మని సంప
ది)। success.
(నదీ నగర్యో ర్నాగా
నాం) భోగవత్య

(థ సంగరే ॥౨౨౬॥
సజ్జేసభాయాం) సమితిః

(క్షయవాసావపి) క్షి
తిః। Abode; earth.
(రవే రర్చిశ్చ శస్త్రం

ట్యోః=వింటికొప్పునకును పేరు. End of a bow.
జాతిః॥సీ॥ఇది, సామాన్య=గోత్వబ్రాహ్మణత్వాదిజాతులకును, జన్మనోః = పుట్టుటకును పేరు. A kind or sort ; birth; lineage.
రీతిః ॥సీ॥ ఇది, ప్రచార=వ్యవహారమునకును, స్యన్దయోః = జాఱుటకును పేరు. చిట్టెమునకును, ఇత్తళికిని పేరని రుద్రుఁడు. "ప్రకారస్యన్దయోః" అనిపాఠముగలదు. Usage; oozing; brass.
ఈతిః ॥సీ॥ ఇది, డిమ్బ=అతివృష్టిమొదలయిన యీతిబాధలాఱింటికిని, ప్రవాసయోః = ప్రవాసమునకును పేరు. Calamity of season.
ప్రాప్తిః॥సీ॥ఇది, ఉదయే=లాభమునకును, అధిగమే=పొందుటకును పేరు. Gain ; rise; obtaining.
త్రేతా ॥సీ॥ ఇది, అగ్నిత్రయే = గార్హపత్యాదులగుమూఁడగ్నులకును, యుగే = త్రేతాయుగమునకును పేరు. Three sacrificial fires.
మహతీ॥సీ॥ఇది, వీణాభేదేఽపి=నారదునివీణకును, అధికమయినదానికిని పేరు. Greatness.
భూతిః॥సీ॥ఇది,భస్మని=భస్మమునకును,సంపది, సంపదకును పేరు. Ashes. Superhuman power.
భోగవతీ॥సీ॥ఇది, నాగానామ్=సర్పములయొక్క, నదీనగర్యోః=నదికిని, పట్టణమునకును పేరు. River of snakes. City of serpents.
సమితిః॥సీ॥ఇది, సంగరే=యుద్ధమునకును, సజ్జే = కూటమికిని, సభాయామ్ = సభకును పేరు, Combat; company; assembly.
క్షితిః॥సీ॥ఇది, క్షయ=నాశమునకును, వాసా=ఉనికికిని, అపిశబ్దమువలన భూమికిని పేరు. Loss.
హేతిః॥సీ॥ ఇది, రవేః అర్చిశ్చ=సూర్యునికిరణ

చవహ్నిజ్వాలాచ) హేతయః॥ ౨౨౭॥

Flame.

మునకును, శస్త్రంచ=ఆయుధమునకును, వహ్నిజ్వాలాచ=అగ్నిజ్వాలకును పేరు. హేతిః = ఆయుధమునకు పేరయినపుడు॥ వ్స్॥ Sun-beam; weapon.

జగతీ(జగతి చ్ఛన్దోవిశేషేఽపి క్షితావపి)।

Sort of metre; earth.

జగతీ॥సీ॥ఇది, జగతి = లోకమునకును, ఛన్దోవిశేషేఽపి=పండ్రెండక్షరముల పాదముగల ఛందస్సునకును, క్షితావపి=భూమికిని పేరు. World.

పఙ్క్తి (శ్ఛన్దోఽపి దశమం)

A row; Ten.

పఙ్క్తిః॥ సీ॥ ఇది, దశమమ్=పదియక్షరముల పాదముగల, ఛన్దోఽపి=ఛందస్సునకును, అపిశబ్దమువలన శ్రేణికిని, పదింటికిని పేరు. A metre.

(స్యాత్ప్రభావేఽపి) చాయతిః॥ ౨౨౮॥

Length.

ఆయతిః॥సీ॥ ఇది,ప్రభావేఽపి=ప్రభావమునకును, అపిశబ్దమువలన భవిష్యత్కాలమునకును, నిడుపునకును పేరు. Majesty; future time.

పత్తి (ర్గతౌ చ)Motion.

A foot soldier.

పత్తిః॥సీ॥ఇది, గతౌ=నడపునకును, కాలిబంటునకును, సేనాభేదమునకును పేరు. A platoon.

(మూలే తు) పక్షతిః (పక్షభేదయోః)॥

First day of a lunar month; root of a wing.

పక్షతిః ॥సీ॥ ఇది, పక్షభేదయోః=పక్షభేదములనఁగా శుక్లకృష్ణపక్షములును, పక్షిరెక్కలును, మూలే=వానిమూలమనఁగా పాడ్యమియు రెక్కమొదలును ఆ రెంటికిని పక్షతియని పేరు.

ప్రకృతి (ర్యోనిలిఙ్గే చ) Material cause. Sex. The constituent elements of the state. The subjects of a king. Natural disposition.

ప్రకృతిః ॥సీ॥ ఇది, యోనిలిఙ్గే = ఉపాదానకారణములకును; స్త్రీపున్నపుంసకలింగములకును చకారమువలన రాజ్యాంగము లేడింటికిని, పౌరశ్రేణులకును, స్వభావమునకును, భగమునకును, సత్త్వాదిగుణములయొక్క సామ్యావస్థకును పేరు.

(కైశిక్యాద్యాశ్చవృ)త్తయః॥ ౨౨౯॥

Profession. Gloss.

వృత్తిః ॥సీ॥ ఇది, కైశిక్యాద్యాః=అలంకారశాస్త్రప్రసిద్ధములయిన కైశిక్యాదివృత్తులకును, (చ) జీవికకును, సూత్రాది వివరణ గ్రంథములకును పేరు. Style of composition.

సికతా (స్స్యు ర్వా

సికతాః॥సీ॥నిత్యబహువచనము॥ ఇది, వాలుకాః

లుకాఽపి) Sand.

ఇసుకకును,ఇసుక నేలకును పేరు.Sandy ground.

(వేదే శ్రవసి చ) శ్రుతిః। Holy scripture.

శ్రుతిః॥సీ॥ఇది, వేదే=వేదమునకును, శ్రవసి=చెవికిని,వినుటకును,వార్తకును పేరు. Ear; listening.

వనితా(జనితాత్యర్థానురాగాయాంచ యోషితి)॥ ౨౩౦॥

వనితా ॥సీ॥ ఇది,జనిత = పుట్టింపఁబడిన, అత్యర్థ=మిక్కిలియు, అనురాగాయామ్=ప్రేమగల, యోషితి = స్త్రీకిని, చకారమువలన స్త్రీమాత్రమునకును పేరు. A beloved woman. A woman.

గుప్తిః (క్షితివ్యుదాసేఽపి)

గుప్తిః॥ సీ॥ ఇది, క్షితివ్యుదాసే = నేలగుంటకును (అపి) రక్షించుటకును, చెఱసాలకును పేరు. A hole in the ground; concealment; prison.

ధృతి (ర్ధారణ ధైర్యయోః)। Holding.

ధృతిః ॥సీ॥ ఇది, ధారణ=ధరించుటకును, ధైర్యయోః=ధైర్యమునకును పేరు. Steadiness.

బృహతీ (క్షుద్రవార్తాకీ ఛన్దోభేదే మహత్యపి)॥ An egg-plant. A metre; a big mantle.

బృహతీ॥సీ॥ఇది, క్షుద్రవార్తాకీ=ములక చెట్టునకును[వ]వాకుడు చెట్టునకును, ఛన్దోభేదే=తొమ్మిదక్షరముల పాదముగలఛందస్సునకును,మహతీ=అధికమైన దానికిని,(అపి)ఉత్తరీయమునకును పేరు.

వాసితా(స్త్రీకరిణ్యోశ్చ) Female elephant.

వాసితా [వ] వాశితా॥సీ॥ ఇది, స్త్రీ=స్త్రీకిని. కరిణ్యోశ్చ=ఆఁడుఏనుఁగునకును పేరు. Woman.

వార్తా (వృత్తౌ జనశ్రుతౌ)। వార్తం (ఫల్గున్యరోగేచ (త్రి) Rumour; chaff; health.

వార్తా॥ ఇది, వృత్తౌ=జీవనోపాయమునకును, జనశ్రుతౌ = లోకవార్తకును పేరైనపుడు॥సీ॥, ఫల్గుని=తుచ్ఛమునకు పేరైనపుడు ॥న॥,అరోగే=రోగము లేనివానికి పేరైనపుడు ॥త్రి॥ Livelihood.

(వ్స్వప్సు చ) ఘృతామృతే॥ ౨౩౨॥ Water; ghee; nectar; residue of a sacrifice.

ఘృతమ్-అమృతమ్॥న॥ ఈ౨ను,అప్సు =నీటిపేళ్లు. చకారమువలనఘృతశబ్దము నేతికిని,అమృతశబ్దము అమృతమునకును, యజ్ఞశేషమునకును, అయాచితమునకును, మోక్షమునకును పేరు.

కలధౌతం(రూప్యహేమ్నోః) Silver.

కలధౌతమ్॥ న॥ ఇది, రూప్య=వెండికిని, హేమ్నోః=బంగారమునకును పేరు. Gold.

ర్నిమిత్తం (హేతుల

నిమిత్తమ్॥న॥ఇది, హేతు=కారణమునకును,

క్ష్మణోః)। cause.

శ్రుతం (శాస్త్రావధృతయోః) Science; heard.

(యుగపర్యాప్తయోః) కృతమ్। ౨౩౩॥

అత్యాహితం (మహాభీతిః కర్మ జీవానపేక్షి చ)। Great dread.

(యుక్తే క్ష్మాదావృతే) భూతం(ప్రాణ్యతీతే సమేత్రిషు)॥ ౨౩౪॥

Truth; a living being; past; like.

వృత్తం (పద్యే చరిత్రే, త్రిష్వతీతే దృఢనిస్తలే)। Conduct; past; firm; round.

మహ (ద్రాజ్యం చా) Realm; great.

వగీతం (జన్యే స్యాద్గర్హితే త్రిషు।) ౨౩౫॥

శ్వేతం (రూప్యేఽపి) Silver; white.

రజతం (హేమ్ని రూప్యే సితే త్రిషు)।

లక్ష్మణోః=చిహ్నమునకును పేరు. Token.

శ్రుతమ్॥ న॥ ఇది, శాస్త్ర = శాస్త్రమునకును, ॥ త్రి॥ అవధృతయోః=వినఁబడిన దానికిని పేరు.

కృతమ్॥ న॥ ఇది, యుగ=కృతయుగమునకును, పర్యాప్తయోః = నివారణమునకును పేరు. The golden age; enough.

అత్యాహితమ్ ॥న॥ ఇది, మహాభీతిః=మహాభయమునకును, జీవానపేక్షి = ప్రాణమునపేక్షించని, కర్మ=సాహసకర్మమునకును పేరు. Valiant act.

భూతమ్॥ఇది, యుక్తే=యోగ్యమయిన దానికిని, క్ష్మాదౌ=పంచభూతములకును, ఋతే=సత్యమునకును, ప్రాణి=ప్రాణిమాత్రమునకును, అతీతే=భూతకాలమునకును పేరైనపుడు ॥న॥, సమే=సమాసమునందు ఉత్తరపదమై సదృశవస్తువునకు పేరైనపుడు॥ త్రి॥ Right; an element.

వృత్తమ్॥ఇది, పద్యే=పద్యమునకును, చరిత్రే=చరిత్రమునకును పేరయినపుడు॥న॥,అతీతే=పోయినదానికిని,దృఢ=బలువైన దానికిని,నిస్తలే=వట్రువయయినదానికిని పేరైనపుడు॥ త్రి॥ Verse.

మహత్ ॥న॥ ఇది, రాజ్యమ్=రాజ్యమునకును చకారమువలన దొడ్డవానికి పేరయినపుడు॥ త్రి॥

అవగీతమ్॥ఇది, జన్యే=జనాపవాదమునకును గర్హితే=నిందింపఁబడినదానికి పేరయినపుడు॥ త్రి॥ Calumny; blamed.

శ్వేతమ్॥ఇది, రూప్యే=వెండికి పేరైనపుడు॥న॥, (అపి) తెల్లని వస్తువునకు పేరైనపుడు॥ త్రి॥

రజతమ్॥ఇది, హేమ్ని = బంగారమునకును, రూప్యే=వెండికిని పేరయినపుడు॥న॥,సితే=తెల్లనివస్తువునకు పేరయినపుడు॥ త్రి॥ Gold; silver; white.

(త్రిష్వితో)
జగ (దిజ్గేఽపి) Air.
The world; Movable.

ఇది మొదలు తాంతశబ్దములన్నియు॥ త్రి॥
జగత్॥ త్రి॥ ఇజ్గే=సంచరించున వస్తువు పేరు,(అపి) ॥న॥ లోకమునకును,॥పు॥ వాయువునకును పేరు.

రక్తం (నీల్యాది రాగి చ)॥ ౨౩౬॥
Tinged ; fond ; red ; saffron.

రక్తమ్॥ త్రి॥ ఇది, నీల్యాది = నీలిమొదలయిన దానిచేత, రాగి=చాయవేయఁబడిన వస్త్రాదులకును, (చ) అనురక్తునికిని, ఎఱ్ఱనిదానికిని పేరు. ॥న॥ కుంకుమమునకును, నెత్తురునకును పేరు. Blood.

అవదాత (స్సితే పీతే శుద్ధే)

అవదాతః॥ త్రి॥ ఇది, సితే= తెల్లనిన వస్తువునకును, పీతే=పచ్చనిన వస్తువునకును. శుద్ధే=పరిశుద్ధమయిన వస్తువునకును పేరు. White; yellow ; clean.

(బద్ధార్జునౌ) సితౌ।

సితః॥ త్రి॥ ఇది, బద్ధ=కట్టఁబడిన దానికిని, అర్జునౌ, తెల్లనిన వస్తువునకును పేరు. Bound; white.

(యుక్తేతి సంస్కృతే మర్షి) ణ్యభినీతో౽
Excellent; patient.

అభినీతః॥ త్రి॥ ఇది, యుక్తే=యోగ్యమైనదానికిని, అతిసంస్కృతే= లెస్సగాఁ జేయఁబడినదానికిని, మర్షిణి = కోపములేనివానికిని [ప]అమర్షిణి= కోపముగలవానికిని పేరు. Fit; impatient.

థ సంస్కృతమ్॥
౨౩౭॥ (కృత్రిమే లక్షణోపేతే౽ప్య)
Wrought, or finished.

సంస్కృతమ్॥ త్రి॥ ఇది, కృత్రిమే = చేయఁబడిన ఘటాదులకును, లక్షణోపేతే = వ్యాకరణలక్షణయుక్తమయిన శబ్దములకును, అపిశబ్దమువలన లెస్సగాఁ జేయఁబడిన వస్తువునకును పేరు. Adorned ; grammatically correct ; excellent.

నన్తో౽(నవధావపి)।
The sky ; earth. Vishnu ; Sesha.

అనన్తః॥ త్రి॥ ఇది, అనవధౌ=అవధిలేనిదానికిని, (అపి) ॥పు॥ ఆదిశేషునికిని, విష్ణువునకును,॥న॥ ఆకాశమునకును,॥స్త్రీ॥ భూమికిని పేరు. Infinite, endless.

(ఖ్యాతే హృష్టే) ప్రతీతో౽ Glad.

ప్రతీతః॥ త్రి॥ ఇది, ఖ్యాతే = పేరుపడ్డవానికిని హృష్టే=సంతోషించినవానికిని పేరు. Famous.

భిజాత స్తు (కులజే బుధే)॥ ౨౩౮॥

అభిజాతః॥ త్రి॥ ఇది, కులజే = కులముగలవానికిని, బుధే = పండితునికిని పేరు. Noble; learned.

వివిక్తౌ (పూతవిజనౌ)

వివిక్తః॥ త్రి॥ ఇది, పూత=పవిత్రమైనదానికిని,

Desert or lonely.

విజనా=ఏకాంతస్థలమునకును పేరు. Pure.

మూర్ఛితే (మూఢసోచ్ఛ్రయా)।

మూర్ఛితః॥ త్రి॥ ఇది, మూఢ=మూర్ఛపోయిన వానికిని, సోచ్ఛ్రయా = వృద్ధిఁబొందిన వానికిని పేరు. Insensible; high; tall.

(ద్వౌ చామ్లపరుషౌ) శుక్తౌ
Sour; vinegar; harsh.

శుక్తః॥ త్రి॥ ఇది, ఆమ్ల=ఆమ్లవిశేషమునకును, పరుషౌ=నిష్ఠురమయిన దానికిని పేరు. ఆమ్లవిశేషముపంగా మంటికుండ మొదలయిన దానియందు తేనె బెల్లముకలిపి ఈమూఁడును గూర్చి ధాన్యరాశియందు మూఁడురాత్రులు పెట్టినపులుసు.

శితీ (ధవల మేచకౌ)॥ ౨౩౯॥

శితి॥ త్రి॥ ఇది, ధవల= తెల్లనిదానికిని, మేచకౌ=నల్లనిదానికిని పేరు. White; black.

(సత్యే సాధౌ విద్యమానే ప్రశస్తే ఽభ్యర్హితేచ) సత్।
Existing; respected.

సత్॥ త్రి॥ ఇది, సత్యే=సత్యమునకును, సాధౌ=సాధువునకును, విద్యమానే=కలిగియున్న దానికిని, ప్రశస్తే=శ్రేష్ఠమయిన దానికిని, అభ్యర్హితే=పూజ్యమయిన దానికిని పేరు. True; right; excellent.

పురస్కృతః (పూజితేఽరాత్యభియుక్తేఽగ్రతఃకృతే)॥ ౨౪౦॥
Placed in front.

పురస్కృతః॥ త్రి॥ ఇది, పూజితే=పూజ్యునికిని, అరాతి=శత్రువుచేత, అభియుక్తే=ఆక్రమింపఁబడ్డవానికిని, అగ్రతః=ముందుగా, కృతే= చేయఁబడినదానికిని పేరు. Revered; distressed by foes.

నివాతా (వాశ్రయావాతౌ శస్త్రాభేద్యంచ వర్మయత్)। Safe (as strong armour.)

నివాతః॥ త్రి॥ ఇది, ఆశ్రయ = ఉండుస్థలమునకును, అవాతౌ = గాలిలేనిచోటికిని, శస్త్ర = శస్త్రములచేత, అభేద్యమ్= భేదింపరాని, వర్మ=జోడునకును పేరు. An abode; free from wind.

(జాతోన్నతప్రవృద్ధాస్స్యు) రుచ్ఛ్రితా
Grown large

ఉచ్ఛ్రితః॥ త్రి॥ ఇది, జాత=పుట్టినదానికిని, ఉన్నత=పొడవైనవస్తువునకును, ప్రవృద్ధాః=బహుళమయినదానికిని పేరు. Produced; high, tall.

ఉత్థితా (స్త్వమీ॥ ౨౪౧॥ వృద్ధిమత్ప్రోద్యతోత్పన్నా) Born.

ఉత్థితః॥ త్రి॥ ఇది, వృద్ధిమత్=వృద్ధిఁబొందిన దానికిని, ప్రోద్యత=ఉద్యోగము గలవానికిని, ఉత్పన్నాః=పుట్టినవానికిని పేరు. Increased; endeavouring.

ఆదృతౌ (సాదరార్చితౌ)। Respected

ఆదృతః ॥త్రి॥ ఇది, సాదర = ఆదరించువానికిని, అర్చితౌ=పూజింపఁబడినవానికిని పేరు. Respectful.

→⁂ ఇతి తాన్తాః. ⁂←

తాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

అర్థో౽(భిధేయ రై వస్తు ప్రయోజన నివృత్తిషు Thing; purpose; prohibition; request.

అర్థః॥పు॥ అభిధేయ=శబ్దమునకు వాచ్యమయినదానికిని, రై=ధనమునకును, వస్తు=వస్తువునకును, ప్రయోజన=ప్రయోజనమునకును, నివృత్తిషు=నివర్తించుటకును పేరు. Meaning; wealth.

(నిపానాఽఽగమయోః) స్తీర్థ(మృషిజుష్టజలే గురౌ)। Piece of water; sacred science; sacred water; holy instructor.

తీర్థమ్ ॥న॥ ఇది, నిపాన = నూతియొద్దినీళ్లతొట్టికిని, ఆగమయోః = శాస్త్రమునకును, ఋషిజుష్టజలే = ఋషులచేత సేవింపఁబడిన జలాశయమునకును, గురౌ = గురువునకును, రేవునకును పేరు. "నిపానాగమయోః" అనిపాఠాంతరము. Ford.

సమర్థ(స్త్రిషు శక్తిష్ఠే సంబద్ధార్థే హితే౽పి చ)॥ ౨౮౩॥

సమర్థః॥త్రి॥ ఇది, శక్తిష్ఠే=మిక్కిలి శక్తిగలవానికిని, సంబద్ధార్థే=అన్వయయోగ్యమయిన యర్థముగలదానికిని, హితే = హితమైనదానికిని పేరు. Powerful; connected in sense; benevolent.

దశమీస్థౌ(క్షీణరాగవృద్ధౌ)

దశమీస్థః॥పు॥ ఇది, క్షీణరాగ=నష్టవీర్యునికిని, వృద్ధౌ=వృద్ధునికిని పేరు. Very old; impotent.

వీథీ (పదవ్యపి)।

వీథీ॥స్త్రీ॥ఇది, పదవీ=మార్గమునకును, అపిశబ్దమువలన పంక్తికిని పేరు. A road; a line.

(ఆస్థానీ యత్నయోః) రాస్థా Effort.

ఆస్థా॥స్త్రీ॥ ఇది, ఆస్థానీ = సభకును, యత్నయోః=యత్నమునకును పేరు. Assembly; care.

ప్రస్థో౽(స్త్రీ సాను మానయోః)॥ ౨౮౪॥

ప్రస్థః॥పు॥ఇది, సాను=కొండనెత్తమునకును, మానయోః = కుంచమునకును పేరు. Side of a hill; a measure of quantity.

→⁂ ఇతి థాన్తాః. ⁂←

థాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

(అభిప్రాయ వశౌ) ఛన్దౌ Subjection.

ఛన్దః॥పు॥ఇది, అభిప్రాయ=అభిప్రాయమునకును, వశౌ=అధీనమునకును పేరు. Opinion.

వబ్దౌ (జీమూత వత్స

అబ్దః ॥పు॥ ఇది, జీమూత = మేఘమునకును,

శా)। A year. | వత్సరాః=సంవత్సరములకును పేరు. A cloud.

అపవాదౌ(తునిన్దాజ్ఞే) | అపవాదః॥ పు॥ ఇది, నిన్దా=నిందకును, ఆజ్ఞే= ఆజ్ఞకును పేరు. Defamation; command.

(దాయాదౌ)సుతబా | దాయాదః॥పు॥ ఇది, సుత = కొడుకునకును,

న్ధవౌ॥ ౨౮౦॥ | బాన్ధవౌ=జ్ఞాతికిని పేరు. Son; kinsman.

పాదా (రశ్మ్యఙ్ఘ్రితు | పాదః॥పు॥ఇది, రశ్మి=కిరణమునకును, అఙ్ఘ్రి=

ర్యాంశాః) | కాలికిని, తుర్యాంశాః=నాలవపాలికిని పేరు. A ray of light; a foot; a fourth part.

(శ్చన్ద్రాగ్న్యర్కా) | శశమానుసత ॥ద,పు॥ చన్ద్ర=చంద్రునికిని, అగ్ని=

స్తమోనుదః। Fire. | అగ్నికిని, అర్క=సూర్యునికని పేరు. Moon; sun.

నిర్వాదో (జనవాదే | నిర్వాదః॥పు॥ ఇది, జనవాదే=నిందకును, అపి

ఽపి) Ill report; a | శబ్దములను నిశ్చితమాయిన వాదమునకును, వాదు

controversy decided. | లేకుండుటకును పేరు. Absence of contest.

శాదో (జమ్బాలశష్ప | శాదః॥పు॥ఇది, జమ్బాల=అడుసునకును, శష్ప

యోః)॥౨౮౧॥ Mud. | యోః=లేతకసవునకును పేరు. Young grass.

(ఆరావే రుదితే త్రా | ఆక్రన్దః॥పు॥ ఇది, ఆరావే = ఆర్తధ్వనితోఁ

తః) ర్యాక్రన్దో(దారుణే | కూడిన, రుదితే=ఏడుపునకును, త్రాతరి=రక్షిం

రణే) । A defender; | చువానికిని, దారుణే = భయంకరమయిన, రణే=

terrific war. | యుద్ధమునకును పేరు. Exclamation in pain.

(స్యా) త్ప్రసాదో(ఽ | ప్రసాదః॥పు॥ ఇది, అనురోధే=అనుసరించుట

నురోధేఽపి) Clearness; | కును, (అపి) నైర్మల్యమునకును, ప్రీతికిని, కావ్య

propitiatory offering | గుణవిశేషమునకును పేరు. Favour; perspicuity.

సూద (స్స్యాద్వ్యఞ్జ | సూదః॥పు॥ఇది, వ్యఞ్జనే = పప్పు మొదలైన వ్యం

నేఽపిచ)॥ a cook. | జనములకును, (అపి) వంటవానికిని.Condiment.

(గోష్ఠాధ్యక్షేఽపి)గో | గోవిన్దః॥పు॥ఇది,గోష్ఠాధ్యక్షే=ఆవులనేలువానికిని, (అపి)కృష్ణునకును, బృహస్పతికని. A cow-

విన్దో | herd; Krishna; Brihaspathi.

(హర్షే)ఽప్యామోద | ఆమోదః-మదః॥పు॥ ఈ-రెండు, హర్షే=సంతోష

వన్మదః । Joy; | మునకు పేళ్లు. (అపి) ఆమోదశబ్దము పరిమళము

fragrancy; pride.

నకును, మదశబ్దము గర్వమునకును పేరు.

(ప్రాధాన్యే రాజలిఙ్గేచ వృషాఙ్గే) కకుదో(౽ స్త్రియామ్)॥ ౨౫౦

కకుదః॥ పు॥(ప)కకుత్ ॥ ద్, సీ॥ ఇది, ప్రాధాన్యే= ప్రధానమయిన దానికిని, రాజలిఙ్గేచ = రాజచిహ్నమునకును, వృషాఙ్గే = ఎద్దు మూఁపురమునకును పేరు. Chief; royal insignia; hump of a bull.

(స్త్రీ)సంవి(జ్జ్ఞానసంభాషా క్రియాకారాజి నామసు)

సంవిత్ ॥ ద్, సీ॥ ఇది, జ్ఞాన = జ్ఞానమునకును, సంభాషా = సంకేతమునకును (ప) సంభాషణమునకును, క్రియాకార=నిశ్చయమునకును, ఆజి=యుద్ధమునకును, నామసు=నామధేయమునకును పేరు.

Watchword;discourse

Knowledge; agreement; war; name.

(ధర్మే రహ)స్యుపనిష

ఉపనిషత్ ॥ద్,సీ॥ ఇది, ధర్మే=ధర్మమునకును, రహసి = రహస్యమునకును పేరు. Religious and moral merit; privacy; sacred lore.

(త్స్యా దృతౌ వత్సరే) శరత్ ॥ Sultry season.

శరత్ ॥ద్, సీ ఇది, ఋతౌ=శరదృతువునకును, వత్సరే=సంవత్సరమునకును పేరు. A year.

పదం(వ్యవసితి త్రాణ స్థాన లక్ష్మాఙ్ఘ్రి వస్తుషు।

Defence; place; mark; token; foot; thing.

పదమ్॥న॥ ఇది, వ్యవసితి=ఉద్యోగమునకును, త్రాణ=రక్షించుటకును, స్థాన = స్థానమునకును, లక్ష్మ=అడియాలమునకును, అఙ్ఘ్రి=అడుగునకును, వస్తుషు=వస్తువునకును పేరు. Industry; word.

గోష్పదం (సేవితే మానే)As much as a cow's footstep will hold.

గోష్పదమ్॥న॥ఇది, సేవితే=ఆవులుతిరుగు ప్రదేశమునకును, మానే=ఆవులగొరిజ దిగఁబడిన గుంటకును పేరు. Spot frequented by kine.

(ప్రతిష్ఠాకృత్యయో) రాస్పదమ్॥ Business.

ఆస్పదమ్॥న॥ ఇది, ప్రతిష్ఠా=స్థానమునకును, కృత్యమ్=చేయఁదగిన దానికిని పేరు. Dignity; place.

(త్రి ష్విష్ట మధురౌ) స్వాదూ Sweet.

స్వాదు॥ త్రి॥ ఇది, ఇష్ట=ఇష్టమయిన దానికిని, మధురౌ=మధురమయిన దానికిని పేరు. Desired.

మృదూ (చాతీక్ష్ణకోమలౌ)। Gentle

మృదుః॥ త్రి॥ ఇది, అతీక్ష్ణ=తీక్ష్ణము కాని దానికిని, కోమలౌ= మెత్తని దానికిని పేరు. Soft; blunt.

(మూఢాల్ప పటు ని

మన్దః॥ త్రి॥ ఇది, మూఢ=మూఢునికిని, అల్ప=అ

ర్భాగ్యౌ) మన్దాస్స్యౌ Little; unlucky.	ల్పమైన దానికిని, అపటు=సమర్థుఁడు కానివానికిని, నిర్భాగ్యః=నిర్భాగ్యునికిని పేరు. Foolish, dull.
(న్ప్రాతు) శారదా ॥ ప్రత్యగ్రాప్రతిభౌ	శారదః॥త్రి॥ఇది, ప్రత్యగ్ర = నూతనమైన దానికిని, అప్రతిభా=సమర్థుఁడు కానివానికిని పేరు. New; diffident.
(విద్వ త్సుప్రగల్భౌ) విశారదౌ। Learned.	విశారదః॥ త్రి॥ ఇది, విద్వత్=విద్వాంసునికిని, సుప్రగల్భ=ప్రౌఢునికిని పేరు. Confident.
॥ఇతి దాన్తాః॥	దాన్తనానార్థకశబ్దములు ముగిసెను.
(వ్యామో వటశ్చ) న్యగ్రోధౌ a fathom.	న్యగ్రోధః॥పు॥ఇది, వ్యామః=బారకును, వట శ్చ=మఱ్ఱిచెట్టునకును పేరు. Banian tree.
ఉత్సేధః (కాయఉన్నతిః)॥ ౨౫౫॥	ఉత్సేధః॥పు॥ఇది, కాయః=శరీరమునకును, ఉన్నతిః=పొడవునకును పేరు. Body; height.
(పర్యాహారశ్చ మార్గశ్చ) వివధో వీవధౌ చ తౌ। Storing of corn; a yoke for burdens.	వివధః-వీవధః॥పు॥ ఈ రెండు, పర్యాహారశ్చ= పర్తకుఁడు దేశాంతరమునుండి తెచ్చివిక్రయస్థానమందునిచిన వస్తువులకును (ప) కావడికిని,మార్గశ్చ=మార్గమునకును పేళ్లు. A high way.
పరిధి (ర్యజ్ఞియతరోః శాఖాయా ముపసూర్యకే) ॥ Branch of a tree at a sacrifice.	పరిధిః॥పు॥ఇది,యజ్ఞియతరోః=యజ్ఞార్హమైన మేడిచెట్టు మొదలైనదానియొక్క, శాఖాయామ్= కొమ్మకును, ఉపసూర్యకే=పరివేషమునకును పేరు. A misty halo round the sun.
(బన్ధకం వ్యసనం చేతః పీడాఽధిష్ఠాన) మాధయః। Calamity; anxiety; residence.	ఆధిః॥ పు॥ ఇది, బన్ధకమ్=క్షేత్రాదులు కుదువ పెట్టుటకును, వ్యసనమ్=జూదము మొదలయినవ్యసనమునకును, చేతఃపీడా = మనోదుఃఖమునకును, అధిష్ఠానమ్=ఆశ్రయించుటకును పేరు. A pledge.
(స్యుస్సమర్థన నీవాక నియమాశ్చ) సమాధయః॥ Reconciling of differences; silence; collecting grain in	సమాధిః॥పు॥ఇది,సమర్థన=శంకాపరిహారమునకును, నీవాక = మౌనముగా నుండుటకును [ప] అగ్గువైనధాన్యములయందు జనుల సంగ్రహ మునకును, నియమ=వ్రతోపవాసాదులకును[ప]అంగీకారమునకును, చకారమువలన చిత్తైకాగ్రము

scarcity.

:కును పేరు. Vow or promise; deep meditation.

(దోషోత్పాదే౽) నుబన్ధస్స్యాత్(ప్రకృత్యాదివినశ్వరే। ముఖ్యానుయాయిని శిశౌ ప్రకృతస్యానువర్తనే)॥ An indicatory letter not sounded; a child following an example. ౨౫౫॥

అనుబన్ధః॥పు॥ ఇది, దోషోత్పాదే=దోషోత్పాదమునకును, ప్రకృత్యాదివినశ్వరే=ప్రకృతిప్రత్యయాదులయందు నశించిపోవునక్షరమునకును, ముఖ్యానుయాయిని=ముఖ్యులయిన తండ్రిమొదలైనవారినిఅనుసరించిపోవు, శిశౌ=శిశువునకును, ప్రకృతస్య అనువర్తనే = ప్రకృతమయినదిమొదటె గొకయనువర్తించుటకును పేరు. ముఖ్యులయినవారికిని, ననుసరించినవారికిని, శిశువునకును పేరనికొందఱు. Offence; continued devotion.

విధు (ర్విష్ణౌ చన్ద్రమసి)

విధుః॥పు॥ఇది, విష్ణౌ=విష్ణువునకును, చన్ద్రమసి=చంద్రునికిని పేరు. Vishnu; moon.

(పరిచ్ఛేదేబిలే) ౽వధిః।

అవధిః॥పు॥ ఇది, పరిచ్ఛేదే=మర్యాదకును, బిలే=బిలమునకును పేరు. Limit; a hole.

విధి (ర్విధానే దైవే౽పి) Performing; fate; Brahma; command.

విధిః॥పు॥ ఇది, విధానే = చేయుటకును, దైవే=దైవమునకును, (అపి) బ్రహ్మదేవునికిని, ప్రకారమునకును, విధాయకవాక్యమునకును పేరు. Form.

ప్రణిధిః (ప్రార్థనే చరే)॥ ౨౫౬॥

ప్రణిధి॥పు॥ఇది, ప్రార్థనే=ప్రార్థనకును, చరే=వేగులవానికిని పేరు. Request; a spy; situation.

బుధవృద్ధౌ(పణ్డితే౽పి)

బుధః॥పు॥-వృద్ధః॥త్రి॥-ఈ అను పణ్డితే=విద్వాంసునికి పేళ్లు. Learned. (అపి) వరుసగా బుధునికిని, (Planet mercury), ముసలివానికిని (old) పేళ్లు.

స్కన్ధ(స్సముదయే౽పి చ)। Shoulder; the trunk of a tree;a troop; the five forms of mundane consciousness.

స్కన్ధః॥పు॥ ఇది, సముదయే=అధ్యాయాది సమూహమునకును, (అపి) మూపునకును, చెట్టుమొదటికిని, సైన్యమునకును, బౌద్ధశాస్త్రోక్తమైన రూపవేదనా విజ్ఞానసంజ్ఞాసంస్కారము లనుపంచస్కంధములకును పేరు. Multitude; chapter.

(దేశే నదవిశేషే౽బ్ధౌ) సిన్ధుర్నా సరితి స్త్రి

సిన్ధుః॥పు॥ దేశే=దేశవిశేషమునకును, నదవిశేషే=నదవిశేషమునకును, అబ్ధౌ=సముద్రమునకును;

యాన్)॥ ౨౫౭॥ The sea; a river

॥సి॥ సరిత్=సామాన్యముగా నదికిని పేరు. Name of a country; name of a river.

విధా (విధౌ ప్రకారే చ) Manner; fodder.; hire.

విధా॥సీ॥ [ప] పు॥ ఇది, విధౌ=చేయుటకును, ప్రకారే=ప్రకారమునకును, (చ) గజాన్నమునకును, కూలికిని పేరు. Action; form or rule.

సాధూ (రమ్యేఽపి చ త్రిషు)। Handsome

సాధు॥ త్రి॥ ఇది, రమ్యే=ఒప్పిదమయినదానికిని, సజ్జనునికిని పేరు Right; virtuous.

వధూః (జాయా స్నుషా స్త్రీ చ)

వధూః సీ॥ ఇది, జాయా = పెండ్లామునకును, స్నుషా = కోడలికిని, స్త్రీ= స్త్రీమాత్రమునకును, Wife; daughter-in-law; woman.

సుధా (లేపోఽమృతం స్నుహీ)॥ ౨౫౮॥ Plaster; nectar.

సుధా॥సీ॥ ఇది, లేప=సున్నముపూయుటకును, అమృతమ్ = అమృతమునకును, స్నుహీ=జెముడు చెట్టునకును పేరు. Euphorbia Tirucalli.

సన్ధా (ప్రతిజ్ఞా మర్యాదా)

సన్ధా॥ సీ॥ ఇది, ప్రతిజ్ఞా = ప్రతిజ్ఞకును, మర్యాదా= మేరకును పేరు. Promise; limit.

శ్రద్ధా (సంప్రత్యయః స్పృహా)। Fondness.

శ్రద్ధా॥ సీ॥ ఇది, సంప్రత్యయః = భక్త్యతిశయమునకును, స్పృహా=ఇచ్ఛకును పేరు. Belief.

మధు (మద్యే పుష్పరసే క్షౌద్రేఽప్య) A month; a demon; bassia latifolia; honey.

మధు॥న॥ ఇది, మద్యే=మద్యమునకును, పుష్పరసే=పూదేనెకును, క్షౌద్రే= తేనెకును, (అపి) చైత్రమాసమునకును, మధువను రాక్షసునికిని, ॥పు॥ ఇప్పచెట్టునకు. Ardent spirit; nectar of flowers.

న్ధం (తమస్యపి)॥ ౨౫౯॥ Darkness.

అన్ధమ్॥ ఇది, తమసి=చీకటికి పేరైనపుడు॥న॥, (అపి) గ్రుడ్డివానికి పేరైనపుడు॥ త్రి॥ Blind.

(అథ త్రిషు)

ముందుచెప్పఁగల ధాంతశబ్దములు॥ త్రి॥

సమున్నద్ధా (పణ్డితంమన్యగర్వితౌ)। Conceited of learning.

సమున్నద్ధః॥ త్రి॥ ఇది, పణ్డితంమన్య = పండితుఁడుగాక యే తాను పండితుఁడనుకొనువానికిని, గర్వితౌ=గర్వముగలవానికిని పేరు. Proud.

బ్రహ్మబన్ధు (రధిక్షేపే నిర్దేశే ఽ)

బ్రహ్మబన్ధుః॥ త్రి॥ ఇది, అధిక్షేపే=బ్రాహ్మణకర్మహీనుఁడైన బ్రాహ్మణునికిని, నిర్దేశే= ద్వేషము చేత

A nominal Brahmana.	పేర్కొనంబడినవానికిని. An unworthy Brahmana.
(ధావలమ్బితః॥ ౨౬౦॥ అవిదూరో) ప్యవష్టబ్ధః Near; bound.	అవష్టబ్ధః॥ త్రి॥ ఇది, అవలమ్బితః=అవలంబింపఁబడినవానికిని, అవిదూరః = దగ్గఱనున్నదానికిని, (అపి) కట్టఁబడినదానికిని పేరు. Relied on.
ప్రసిద్ధౌ (ఖ్యాతభూషితౌ) । Celebrated.	ప్రసిద్ధః॥ త్రి॥ ఇది, ఖ్యాత = ఖ్యాతిగలవానికిని; భూషితౌ=అలంకరింపఁబడినదానికిని. Adorned.
॥ ఇతిధాన్తాః ॥	ధాన్త నానార్థక శబ్దములు ముగిసెను.
(సూర్యవహ్నీ) చిత్రభానూ।	చిత్రభానుః॥ పు॥ ఇది, సూర్య=సూర్యునికిని, వహ్నీ=అగ్నికిని పేరు. Fire; the sun.
భానూ (రశ్మిదివాకరౌ) ॥ ౨౬౧॥	భానుః॥ పు॥ ఇది, రశ్మి=కిరణమునకును, దివాకరౌ=సూర్యునికిని పేరు. Ray of light; the sun.
భూతాత్మానౌ (ధాతృదేహౌ)	భూతాత్మా॥ న్, పు॥ ఇది, ధాతృ=బ్రహ్మకును, దేహౌ=దేహమునకును పేరు. Brahma; body.
(మూర్ఖనీచౌ) పృథగ్జనౌ। One of low tribe.	పృథగ్జనః॥ పు॥ ఇది, మూర్ఖ = మూర్ఖునికిని, నీచౌ=హీనజాతివానికిని పేరు. An ignorant man.
గ్రావాణౌ (శైలపాషాణౌ)	గ్రావా॥ న్, పు॥ ఇది, శైల=పర్వతమునకును, పాషాణౌ=రాతికిని పేరు. Mountain; stone.
పత్త్రిణౌ (శరపక్షిణౌ)॥ ॥ ౨౬౨॥	పత్త్రీ॥ న్॥ ఇది, శర = బాణమునకును, పక్షిణౌ=పక్షికిని పేరు. An arrow; a bird.
(తరుశైలౌ) శిఖరిణౌ	శిఖరీ॥ న్, పు॥ ఇది, తరు=వృక్షమునకును, శైలౌ=పర్వతమునకును పేరు. Tree; mountain.
శిఖినౌ (వహ్నిబర్హిణౌ)	శిఖీ॥ న్, పు॥ ఇది, వహ్ని = అగ్నికిని, బర్హిణౌ=నెమిలికిని పేరు. Fire; a peacock.
ప్రతియత్నౌ (ఉభౌ లిప్సోపగ్రహౌ)	ప్రతియత్నః॥ పు॥ ఇది, లిప్సా=అభిలాషకును, ఉపగ్రహౌ = చెఱపట్టుటకును, ప్రతికారమునకును పేరు. Desire; making prisoner; retaliation.
అథ సాదినౌ॥ (ద్వౌ సారథిహయారోహౌ)	సాదీ॥ న్, పు॥ సారథి=సారథికిని, హయారోహౌ=గుఱ్ఱపురౌతునకును పేరు. Charioteer; horseman.
వాజినో౽ (శ్వేషుప	వాజీ॥ న్, పు॥ ఇది, అశ్వ=గుఱ్ఱమునకును, ఇషు=

క్షిణః) । Arrow; bird. — బాణమునకును, పక్షిణః=పక్షికిని పేరు. Horse.

(కులేఽ) ప్యభిజనో(జ న్మభూమ్యామపి స్మృతః) Native country. — అభిజనః॥పు॥ఇది, కులే=కులమునకును, జన్మభూమ్యాం=జన్మభూమికిని, (అపి) కీర్తికిని, కులాగతమగునట్టి ఖ్యాతిగలవారలకును పేరు. Family; noble birth or descent; fame; retinue.

థ హాయనా॥ ౨౬౮॥ (వర్షార్చి ర్వ్రీహి భేదా స్సుః) Red rice. — హాయనః॥ పు॥ ఇది, వర్ష=సంవత్సరమునకును; అర్చిః=కిరణమునకును, వ్రీహిభేదాః = ధాన్యవిశేషమునకును పేరు. A year; a ray of light.

(శ్చన్ద్రాగ్న్యర్కా-) విరోచనాః । Fire. — విరోచనః॥పు॥ఇది, చన్ద్ర=చంద్రునికిని,అగ్ని=అగ్నికిని,అర్కః=సూర్యునికిని పేరు. Moon; sun.

(కేశేఽపి వృజినో Distress. — వృజినః॥ని॥ కేశే= వెండ్రుకలకును,(అపి)॥న॥పాపమునకును,॥పు॥క్లేశమునకును. Hair; sin.

విశ్వకర్మా(ఽర్క-సురశిల్పినోః)॥ The sun. — విశ్వకర్మా॥ న్,పు॥అర్క=సూర్యునికిని, సురశిల్పినోః = దేవశిల్పికిని. Architect of the gods.

ఆత్మా (యత్నో ధృతి ర్బుద్ధి స్స్వభావో బ్రహ్మ వర్ష్మ చ)। Natural disposition. — ఆత్మా॥న్, పు॥ యత్నః=యత్నమునకును, ధృతిః=ధైర్యమునకును, బుద్ధిః=బుద్ధికిని,స్వభావః=స్వభావమునకును, బ్రహ్మ=పరమాత్మకును, వర్ష్మ=దేహమునకును,(చ)జీవునికిని. Care; firmness; intellect; body; the supreme Brahma; sentient soul.

(శక్ర ఘాతుక మత్తేభ వర్షుకాబ్దా)ఘనాఘనాః॥ ౨౬౯॥ — ఘనాఘనః॥శక్ర=దేవేంద్రునికిని,ఘాతుక=చంపుస్వభావముగల, మత్తేభ=మదపుటేనుఁగునకును, వర్షుకాబ్దాః = వర్షించు మేఘమునకును పేరు. Indra; a vicious elephant; a rainy cloud.

అభిమానోఽ (ర్థాది దర్పేఽజ్ఞానే ప్రణయ హింసయోః)। Request; killing. — అభిమానః॥పు॥అర్థాది=ధనాదుల చేతవచ్చిన, దర్పే=గర్వమునకును, అజ్ఞానే=అజ్ఞానమునకును, ప్రణయ=ప్రార్థనకును, హింసయోః = హింసకును Pride of wealth &c.; ignorance; affection.

ఘనో (మేఘే మూర్తిగుణే త్రిషు మూర్తే — ఘనః॥పు॥ఇది,మేఘే=మేఘమునకును, మూర్తిగుణే=కాఠిన్యమునకును పేరు, మూర్తే=కఠినమైన

నిరన్తరే)॥ ౨౬౭॥
A cloud ; solidity ; solid ; anvil ; cymbal.

ఇన(స్సూర్యే ప్రభౌ)

రాజా (మృగాఙ్కే-క్షత్రియే నృపే) | Moon ; a soldier by tribe.

వాణిన్యౌ (నర్తకీ దూత్యౌ) A woman intoxicated.

(స్రవన్త్యా మపి) వాహినీ॥ ౨౬౮

హ్రాదిన్యౌ (వజ్రతటితౌ) Lightning.

(వన్ధ్యాయామపి) కామినీ। A loving woman.

(త్వగ్దేహయోరపి) తను The skin; body; thin; small.

సూనా-(ధోజిహ్వికాఽపిచ)॥ The uvula.

క్రతు విస్తారయో ర స్త్రీ) వితానం (త్రిషుతుచ్ఛకే। మన్దే)ఽ Dull.

థ కేతనం (కృత్యే కేతా వుపనిమన్త్రణే) ॥ · ౨౭౦॥ an invitation.

వస్తువునకును, నిరన్తరే=దట్టమైన వస్తువునకును పేరై నపుం॥ త్రి॥ ఇది లోహ ముద్గర ముస్తా కాంస్యతాళాదులకును పేరు. Uniformly extended.

ఇనః॥పు॥ఇది, సూర్యే=సూర్యునికిని, ప్రభౌ=ప్రభువునకును పేరు. The sun ; a king.

రాజా న్, పు॥ ఇది, మృగాఙ్కే=చంద్రునికిని, క్షత్రియే=క్షత్రియజాతివానికిని, నృపే=భూమి నేలువానికిని ప్రభువునకును పేరు. A king.

వాణినీ॥స్త్రీ॥ ఇది, నర్తకీ=నాట్యమాడు స్త్రీకిని, దూత్యాం=దూతికా స్త్రీకిని పేరు. ఇచట "మత్తావిదగ్ధే వాణిన్యౌ" అనిపాఠము గలదు. A dancing girl.

వాహినీ॥ స్త్రీ॥ ఇది, స్రవన్త్యామ్=నదికిని, (అపి) సేనావిశేషమునకును పేరు. River; an army.

హ్రాదినీ॥స్త్రీ॥ఇది, వజ్ర=వజ్రాయుధమునకును, తటితౌ=మెఱుపునకును పేరు. The thunderbolt.

కామినీ॥స్త్రీ॥ ఇది, వన్ధ్యాయామ్=బదనికకును, (అపి) విలాసినియైన స్త్రీకిని పేరు. A climbing plant.

తనుః॥ స్త్రీ॥ ఇది, త్వక్=తోలునకును, దేహయోః=దేహమునకును పేరు, (అపి) అల్పమైన దానికిని, సన్నమైన దానికిని పేరై నపుం॥ త్రి॥

సూనా॥స్త్రీ॥ఇది, అధోజిహ్వికా-అపిచ=కొండనాలుకకును, (అపి) వధస్థానమునకును. place of execution.

వితానః॥ క్రతు=యజ్ఞమునకును, విస్తారయోః=విస్తారమునకును,॥ త్రి॥ తుచ్ఛకే=తుచ్ఛమైనదానికిని, మన్దే=మందునికిని. A sacrifice; expansion; empty.

కేతనమ్॥న॥ఇది, కృత్యే=చేయఁదగినదానికిని, కేతౌ=టెక్కెమునకును, ఉపనిమన్త్రణే = బ్రాహ్మణుల నిమంత్రణము చేయుటకును పేరు. An indispensable act; a standard or symbol.

(వేద స్తత్త్వం తపో) బ్రహ్మ బ్రహ్మా (విప్రః ప్రజాపతిః) । Devotion; Brahmin; the creator.

బ్రహ్మ॥న్॥ఇది, వేదః=వేదమునకును, తత్త్వమ్=పరమాత్మకును, తపః=తపస్సునకును పేరైనపుడు॥ న॥, విప్రః=బ్రాహ్మణునికిని, ప్రజాపతిః=బ్రహ్మదేవునికి పేరైనపుడు॥ పు॥ Holy writ; The supreme being.

ఉత్సాహనే చ హింసాయాం సూచనే చాపి) గన్ధనమ్॥ ౨౭౦॥ Manifestation.

గన్ధనమ్॥న॥ఇది, ఉత్సాహనే=ఉత్సాహమునకును, హింసాయామ్ = హింసించుటకును, సూచనే చ=ఎఱిఁగించుటకును పేరు. (అపి) ప్రకాశమునకును పేరు. Perseverance; destruction; hint.

ఆతఞ్చనం(ప్రతీవాప జవ నాప్యాయ నార్థకమ్)।Causing to curdle; calcining; speed; gratifying.

ఆతఞ్చనమ్॥న॥ఇది, ప్రతీవాప=ప్రతివాపమునకును, జవన=వేగమునకును, ఆప్యాయనార్థకమ్=తృప్తిచేయుటకును. ప్రతీవాపమనఁగఁ గరఁగిన బంగారు మొదలైన దానిని ద్రవ్యాంతరముతోఁ గూర్చి పొడి చేయుట, పాలుతోఁడు పెట్టుట యనికొందఱు.

వ్యఞ్జనం (లాఞ్ఛనే శ్మశ్రు నిష్ఠానావయవేష్వపి)॥ ౨౭౧॥ Private part of male or female.

వ్యఞ్జనమ్॥న॥ ఇది, లాఞ్ఛనే=గుఱుతునకును, శ్మశ్రునిష్ఠానావయవేషు=గడ్డము మీసాలకును, తిమ్మనమునకును, స్త్రీపురుషుల గుహ్యావయవములకును, (అపి) కకారాది వర్ణములకును పేరు. A mark; beard; condiment; a consonant.

(స్యా)త్కౌలీనం (లోకవాదే యుద్ధే పశ్వహిపక్షిణామ్) । Rumour;

కౌలీనమ్॥న॥ ఇది, లోకవాదే=లోకాపవాదమునకును, పశ్వహిపక్షిణామ్=పశుసర్పపక్షులయొక్క, యుద్ధే=యుద్ధమునకును పేరు. Combat of animals.

(స్యా)దుద్యానం(నిస్సరణే వనభేదే ప్రయోజనే)॥a garden; purpose.

ఉద్యానమ్॥న॥ఇది, నిస్సరణే=గృహాదులనుండి వెడలుటకును, వనభేదే=శృంగారపుతోఁటకును, ప్రయోజనే=ప్రయోజనమునకును. Going forth;

(అవకాశే స్థితౌ) స్థానం

స్థానమ్॥న॥ఇది, అవకాశే=తావునకును, స్థితౌ=ఉనికికిని పేరు. Place; stay; leisure.

(క్రీడాదావపి) దేవనమ్। Emulation; splendour; praise; business; mo-

దేవనమ్॥ న॥ ఇది, క్రీడాదౌ=క్రీడకును, ఆది శబ్దమువలన విజిగీషా వ్యవహార ద్యుతి స్తుతి మోద మద స్వప్న కాంతి గతులకును, (అపి) విలాపము

tion; grief; gambling.

నకును, జూదమునకును పేరు. Sport or play.

ఉత్థానం (పౌరుషేతన్త్రే సన్నివిష్టోద్గమేఽపిచ) ॥ ౨౭౪॥

Joy; evacuating (by stool &c.,)

ఉత్థానమ్॥న॥ ఇది, పౌరుషే=పురుషప్రయత్నమునకును, తన్త్రే=సైన్యమునకును, సన్నివిష్టోద్గమే=కూర్చున్నవాఁడు లేచుటకును, (అపి)మలోత్సర్గమునకును,హర్షమునకును పేరు. Manly exertion; an army; getting up.

వ్యుత్థానం(ప్రతిరోధే చవిరోధాచరణేఽపిచ

Turning away; independent action.

వ్యుత్థానమ్॥ న ॥ ప్రతిరోధేచ = అడ్డపెట్టుటకును,విరోధాచరణే=ప్రతికూలము చేయుటకును, (అపి) స్వాతంత్ర్యకృత్యమునకును, సమాధిమానుటకును పేరు. Abstract meditation; opposition.

(మారణే మృతసంస్కారే గతౌద్రవ్యేఽర్థదాపనే॥ ౨౭౫॥ నిర్వర్తనోపకరణానువ్రజ్యాసు చ సాధనమ్।

Killing ; obsequies ; motion ; substance ; wealth; means; following;the penis;an army;

సాధనమ్॥న॥ఇది, మారణే=చంపుటకును,మృతసంస్కారే=మృతునిసంస్కరించుటకును [వ]వసనాభి మొదలయిన దానివిషముపోఁగొట్టుటకును, గతౌ = గమనమునకును, ద్రవ్యే = వస్తువునకును, అర్థదాపనే=అప్పుపుచ్చుకొన్నయర్థము నిప్పించుటకును, నిర్వర్తన=సాధించుటకును, ఉపకరణ=ఉపాయమునకును, అనువ్రజ్యాసు=వెంటఁబోవుటకు,(చ)సైన్యమునకు, మేఢ్రమునకును. Enforcement of the payment of debt; accomplishing.

నిర్యాతనం (వైరశుద్ధౌ దానే న్యాసార్పణేఽపిచ)॥ ౨౭౬॥

Delivery of a deposit;

నిర్యాతనమ్॥ న॥ ఇది, వైరశుద్ధౌ=పగసాధించుటకును, దానే=దానమునకును, న్యాసార్పణే=దాఁచఁబెట్టినది తిరుగనిచ్చుటకును, (అపి)అప్పుతీర్చుటకును. Payment of a debt;revenge; gift.

వ్యసనం(విపది భ్రంశే దోషే కామజకోపజే)।

Vice; calamity; fall.

వ్యసనమ్॥న॥ఇది, విపది=ఆపదకును, భ్రంశే=పడుటకును, కామజకోపజేదోషే=కామక్రోధములవలనఁబుట్టిన స్త్రీద్యూతాదిసప్తవ్యసనములకును పేరు.

పక్ష్మ (అక్షిలోమ్ని కిఞ్జల్కే తన్త్వాద్యంశేఽప్యణీయసి)॥ Filament

పక్ష్మ॥న్,న॥ఇది, అక్షిలోమ్ని=ఱెప్పవెండ్రుకలకును, కిఞ్జల్కే=ఆకరుపువ్వులకును,తన్త్వాద్యంశే=సూక్ష్మమైననూలు మొదలైన దానితునుకలకును,

of a flower; a wing.

(తిథిభేదే క్షణే) పర్వ

Festival; a knot or joint; a chapter.

వర్త్మ (నేత్రచ్ఛదే౽ధ్వని)।

(అకార్యగుహ్యే) కౌపీనే

An unfit act.

మైథునం (సఙ్గతౌ రతౌ)॥ ౨౩౦॥

ప్రధానం (పరమాత్మా ధీః)

Minister; chief.

ప్రజ్ఞానం (బుద్ధి చిహ్నయోః)।

ప్రసూనం (పుష్పఫలయోః) A fruit.

నిధనం (కులనాశయోః)॥ ౨౩౧॥

క్రన్దనే (రోదనాహ్వానే)

వర్ష్మ (దేహప్రమాణయోః)।

(గృహదేహత్విట్ప్రభావా) ధామాన్య

Dignity or majesty.

(థ) చతుష్పథే॥ ౨౩౨॥

(అపి) పక్ష్ములతుం పుష్పమునకు.a short thread; eyelash.

పర్వ॥న్,స॥ ఇది, తిథిభేదే=పున్నమ మొదలైన పర్వతిథులకును, క్షణే=ఉత్సవమునకును. ఇది గాక పున్నమ పాడ్యమిసంధికిని, కణుపునకును, ప్రస్తావమునకును. The full and change of the moon.

వర్త్మ॥న్, స॥ ఇది, నేత్రచ్ఛదే=ఱెప్పకును, అధ్వని=తెరువునకును పేరు. Eyelid; a road.

కౌపీనమ్॥ స॥ ఇది, అకార్య=చేయరానిపనికిని, గుహ్య=గుహ్యమునకును [వ] గోచికిని పేరు. Privy part; or covering of it.

మైథునమ్॥ స॥ ఇది, సంగతౌ=సంబంధమునకును, రతౌ=సురతమునకును పేరు. Union; copulation.

ప్రధానమ్॥స॥ ఇది, పరమాత్మా=పరమాత్మకును, ధీః=బుద్ధికిని, ప్రకృతికిని, ప్రధానికిని, ముఖ్యునికిని పేరు. The supreme soul; nature; intellect.

ప్రజ్ఞానమ్॥స॥ ఇది, బుద్ధి=బుద్ధికిని, చిహ్నయోః=గుఱుతునకును పేరు. Knowledge; token.

ప్రసూనమ్॥ స॥ ఇది, పుష్ప=పుష్పమునకును, ఫలయోః=ఫలమునకును పేరు. A blossom.

నిధనమ్॥ స॥ ఇది, కుల=కులమునకును, నాశయోః=నాశమునకును పేరు. A family; death.

క్రన్దనమ్॥ స॥ ఇది, రోదన=ఏడ్పునకును, ఆహ్వానే=పిలుచుటకును పేరు. Weeping; a calling.

వర్ష్మ॥న్,స॥ఇది, దేహ=దేహమునకును, ప్రమాణయోః=కొలతకును పేరు. Body; measure.

ధామ॥న్,స॥ ఇది, గృహ=గృహమునకును, దేహ=దేహమునకును, త్విట్=కాంతికిని, ప్రభావాః=ప్రభావమునకును పేరు. A house; body; light.

సంస్థానమ్॥స॥ఇది, చతుష్పథే=నాలుగుతెరు

సన్నివేశేచ) సంస్థానం Meeting of four roads; form; death; an open place near a town.	ఫ్రులుగూడిన దిక్కునకును, సన్నివేశే=సన్నివేశమునకును,(చ) ఆకృతికిని, మరణమునకును. సన్నివేశమనఁగా అవయవరచనావిశేషమని కొందఱు, ఊరుచుట్టునుండు బయలని కొందఱు. Configuration.
లక్ష్మ (చిహ్నప్రధానయోః)। Chief.	లక్ష్మన్, న॥ ఇది, చిహ్నే = గురుతునకును, ప్రధానయోః=ప్రధానమునకును పేరు. Token.
ఆచ్ఛాదనే। సంపిధానమపవారణ మిత్యుభే)॥ ౨౫౧॥	ఆచ్ఛాదనమ్। న॥ ఇది, సంపిధానమ్ = వస్త్రమునకును, అపవారణమ్ = కప్పుటకును పేరు. Covering; clothing; concealment.
ఆరాధనం (సాధనేప్యవాప్తౌ తోషణేఽపిచ, Gratifying.	ఆరాధనమ్। ఇది, సాధనే = సిద్ధించుటకును, అవాప్తౌ=ప్రాప్తికిని, తోషణే = సంతోషించుటకును పేరు. Accomplishment; attainment.
అధిష్ఠానం (చక్రపుర ప్రభావాధ్యాసనేష్వపి)॥ ౨౫౨॥ Approach	అధిష్ఠానమ్। న॥ ఇది, చక్ర=బండికంటికిని, పుర=పట్టణమునకును, ప్రభావ=ప్రభావమునకును, అధ్యాసనేషు=ఆక్రమించుట. Wheel; a town; dignity.
రత్నం (స్వజాతిశ్రేష్ఠేఽపి) A gem.	రత్నమ్॥ న॥ ఇది, స్వజాతిశ్రేష్ఠే=స్వజాతిలో శ్రేష్ఠమునైన దానికిని, (అపి) వజ్రము మొదలైన మణులకును పేరు. Excellent of its kind.
వనే (సలిలకాననే)।	వనమ్॥ న॥ ఇది, సలిల=ఉదకమునకును, కాననే=అడవికిని పేరు. Water; forest.
తలినం (విరళేస్తోకే) Thin, separate; clear. (వాచ్యలిఙ్గాస్తథోత్తరే)॥ ౨౫౩॥	తలినమ్॥ త్రి॥ ఇది, విరళే=పలుచనిదానికిని, [వ] నిర్మలమైనదానికిని, స్తోకే=ఇంచుకంతకును. Small. ఉత్తరే=ముందుఁజెప్పఁగల నాంతశబ్దములు, తథా=ఆతలినశబ్దమువలె, వాచ్యలిఙ్గాః=విశేష్యలింగములు గలవి.
సమానా (స్సత్సమైకేష్వ)	సమానః॥ త్రి॥ ఇది, సత్=సజ్జనునికిని, సమ=సదృశమయిన దానికిని, ఏకే=ఒక్కటైన వస్తువునకును పేరు. Virtuous; similar; same.
పిశునౌ(ఖలసూచకౌ)।	పిశునః॥ త్రి॥ ఇది, ఖల=దుర్జనునికిని, సూచకౌ=

కొండెకానికిని పేరు. Wicked; tale-bearer.

హీనన్యూనా (న్యూనగర్హ్యా) Deficient.

హీనః-న్యూనః॥ త్రి॥ ఈ ౨ను, ఊనః=తక్కువైనదానికిని, గర్హ్యః=నిందింపఁబడినదానికిని. Blamable.

(వేగిశూరౌ) తరస్వినౌ॥ ౨౭౪॥

తరస్వీ॥న్, త్రి॥ ఇది, వేగి = వేగముగలవానికిని, శూరౌ=బలవంతునికిని పేరు. Swift; valiant.

అభిపన్నో (ఽపరాద్ధోఽరిగ్రస్త వ్యాపద్గతావపి)। Fugitive.

అభిపన్నః॥ త్రి॥ ఇది, అపరాద్ధః=అపరాధముచేసినవానికిని, అరిగ్రస్తః = శత్రువుచేతఁ బట్టుపడినవానికిని, వ్యాపద్గతాఽపి=ఆపదబొందినవానికిని పేరు. Guilty; subdued; involved in calamity.

ఇతి నాన్తాః.

నాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

కలాపో (భూషణేబర్హే తూణీరేసంహతావపి)॥ ౨౭౫॥

కలాపః॥ పు॥ ఇది, భూషణే = తొడవునకును, బర్హే = నెమలిపురికిని, తూణీరే = అమ్ములపొదికిని, సంహతావపి = సమూహమునకును పేరు. An ornament; peacock's tail; a quiver; multitude.

(పరిచ్ఛదే) పరీవాపః (పర్యుప్తౌ సలిలస్థితౌ)। Sowing around; standing water.

పరీవాపః॥ పు॥ ఇది, పరిచ్ఛదే=గుడారము మొదలయినవానికిని, పర్యుప్తౌ= నెదపెట్టుటకును, సలిలస్థితౌ = నీళ్లు నిలుచుటకును [ప] నీళ్లయునికిపట్టునకును పేరు. పరిచ్ఛదమనఁగా పరివారమనికొందఱు. A piece of water; retinue; furniture.

(గోధుగ్గోష్ఠపతీ) గోపౌ The head of a cowpen; a herdsman; a king.

గోపః॥ పు॥ ఇది, గోధుక్=గొల్లవానికిని, గోష్ఠపతీ=ఆవుల నేలువానికిని [ప] రాజునకును, అనేకగ్రామాధికారికిని. superintendent of a district.

(హరవిష్ణూ) వృషాకపీ॥ ౨౭౬॥

వృషాకపిః॥ పు॥ ఇది, హరః= శివునికిని, విష్ణూ=విష్ణువునకును [ప] అగ్నికిని, ఇంద్రునికిని పేరు.

బాష్ప (ఊష్మాశ్రు)

బాష్పః॥ పు॥ ఇది, ఊష్మ=ఆవిరికిని, అశ్రు=కన్నీళ్లకును పేరు. Vapour; a tear.

కశిపు (స్త్వన్నమాచ్ఛాదనం ద్వయమ్)। Food; clothing.

కశిపుః॥ పు॥ ఇది, అన్నమ్=అన్నమునకును, ఆచ్ఛాదనమ్=వస్త్రమునకును, ద్వయం= ఈ రెంటికిని పేరు. Food and clothing.

తల్పం(శయ్యాట్టదా రేషు)

తల్పమ్॥న॥ [పు] ॥పు॥ఇది, శయ్యా=పాన్పునకును, అట్ట = అట్టళ్ళకును, దారేషు= పెండ్లామునకును పేరు. A bed; an upper story; a wife.

(స్తమ్బేఽపి) విటపోఽ (స్త్రియామ్)॥ ౨౧౭

విటపః॥ పు॥ ఇది, స్తమ్బే=కసవుగంటకును, (అపి) చిగురునకును పేరు. A cluster; a sprout; a branch.

ప్రాప్తరూప సురూపా భిరూపా (బుధమనోజ్ఞ యోః॥ భేద్యలిఙ్గాఅమీ

ప్రాప్తరూపః-సురూపః-అభిరూపః త్రి॥ ఈ 3 ను,బుధ=విద్వాంసునికిని, మనోజ్ఞయోః= ఒప్పెడి వానికిని పేరు. Learned; pleasing.

(కూర్మ్యాంవీణాభేదేఽపి) కచ్ఛపీ॥ A lute.

కచ్ఛపీ। స్త్రీ॥ కూర్మ్యాం=ఆడుతాబేటికిని, వీణాభేదే=సరస్వతివీణకును పేరు. A female turtle.

॥ఇతిపాన్తాః॥

పాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

[(రవర్ణే పుంసి) రేఫః (స్యాత్ కుత్సితే నాచ్యలిఙ్గకః)]

రేఫః॥ ఇది, రవర్ణే=రవర్ణమునకు పేరై నపుడు॥ పు॥, కుత్సితే=కుత్సితునికి పేరై నపుడు॥ త్రి॥. The letter R; vile.

॥ఇతి ఫాన్తాః॥

ఫాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

(అన్తరాభవసత్త్వేఽశ్వే) గన్ధర్వో (దివ్యగాయనే)। A horse; a celestial musician.

గన్ధర్వః॥పు॥ఇది, అన్తరాభవసత్త్వే=అంతరపిశాచమునకును, అశ్వే=గుఱ్ఱమునకును, దివ్యగాయనే=దేవలోకమునందు పాడునట్టి విశ్వావసువు మొదలయినవారికిని పేరు. The soul after death and previous to its being born again.

కమ్బు(ర్నా వలయే శఙ్ఖే) A ring.

కమ్బుః॥పు॥ ఇది, వలయే=కడియమునకును, శఙ్ఖే శంఖమునకును పేరు. A conch or shell.

ద్విజిహ్వౌ (సర్పసూచకౌ)॥ A serpent.

ద్విజిహ్వః॥పు॥ఇది, సర్ప=సర్పమునకును, సూచకౌ= కొండెగానికిని పేరు. An informer.

పూర్వో (ఽన్యలిఙ్గః ప్రాగాహ్వపుం బహుత్వేఽపిపూర్వజాన్)। Eastern; prior; forefather.

పూర్వః॥ఇది, ప్రాక్ = పూర్వదిక్కునకునుండు వస్తువునకును, పూర్వకాలమునందుండు వస్తువునకును పేరు.అపుడువిశేష్యలింగము,పూర్వజాన్ ఆహ=పూర్వులయిన పితృపితామహాదులకు పేరై నపుడు, పుంబహుత్వేఽపి=పుంలింగబహువచన

ములయందున ర్తించును. గంధర్వాదిద్విజిహ్వాపూర్వశబ్దములు 'వబయోరభేద' మనుటచేత నీబాంతములయందుఁ జెప్పఁబడియెను.

→ ఇతి బాన్తాః. ←

బాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

కుమ్భౌ (ఘటేభమూర్ధాంశౌ)

కుమ్భః॥ పు॥ ఘటః = కడవకును, ఇభమూర్ధాంశౌ=ఏనుఁగుకుంభస్థలమునకును పేరు. A jar; frontal globe of an elephant's head.

డిమ్భౌతు (శిశుబాలిశౌ)॥ ౨౯౦॥

డిమ్భః॥పు॥ఇది, శిశు=శిశువునకును, బాలిశః=మూర్ఖునికిని పేరు. A child; an ignorant man.

స్తమ్భౌ (స్థూణాజడీభావౌ) Insensibility.

స్తమ్భః॥పు॥ఇది, స్థూణా=కంబమునకును, జడీభావః= స్రుక్కిపడియుండుటకును పేరు. Pillar.

శమ్భూ (బ్రహ్మత్రిలోచనౌ)।

శమ్భుః॥పు॥ఇది, బ్రహ్మ=బ్రహ్మకును, త్రిలోచనః = శివునికిని పేరు. Brahma; Siva.

(కుక్షిభ్రూణార్భకా) గర్భాః

గర్భః॥పు॥ ఇది, కుక్షి=కడుపునకును, భ్రూణః=కడుపులోని శిశువునకును, అర్భక = బాలునికిని పేరు. The belly; A fœtus; a child.

విస్రమ్భః (ప్రణయేఽపి చ)॥ ౨౯౧

Amorous solicitation.

విస్రమ్భః॥పు॥ ప్రణయే చ=పరిచయమునకును, (అపి) క్రీడాకలహమునకును, విశ్వాసమునకును. Acquaintance; playful dispute; confidence.

(స్యాద్భేర్యాం) దున్దుభిః (పుంసి స్యాదక్షే) దున్దుభిః (స్త్రియామ్)।

దున్దుభిః॥ ఇది, భేర్యామ్= భేరికి పేరయినపుడు ॥పు॥, అక్షే=పాచికలయందుండు ఇత్తిగకు పేరైనపుడు॥స్త్రీ॥, అక్షమనఁగా పాచికలని కొందఱు. A large drum; a die; a stake at play.

(స్యాన్మహారజనే క్లీబం) కుసుమ్భం (కరకే పుమాన్)॥ ౨౯౨॥

కుసుమ్భమ్॥ ఇది, మహారజనే=కుసుమపుష్పమునకు పేరయినపుడు ॥న॥, కరకే=కమండలమునకు పేరయినపుడు॥పు॥ Safflower; a water-pot.

(క్షత్త్రియేఽపి చ) నాభి (ర్నా) Nave of a wheel; musk.

నాభిః॥పు॥క్షత్త్రియే చ=క్షత్త్రియునికిని, (అపి) విజిగీషుఁడయిన రాజునకును, ॥పు॥ బొడ్డునకును. ॥స్త్రీ॥బండికంటినడిమికిని, ప్రధానమునకును, కస్తూ

రికని పేరు. An emperor; navel; chief point;

సురభి (ర్గవి చ స్త్రియాం | మ్)॥ fragrant; pleasing.

సురభిః॥స్త్రీ॥, గవి=ఆవునకును, (చ), ॥పు॥ వసంత స్తువునకును, ॥త్రి॥ మంచిపరిమళముగలదానికిని మనోహరమైన దానికని పేరు. A cow; spring.

సభా (సంసది సభ్యే చ) one of a company; a gambling-house.

సభా॥స్త్రీ॥ సంసది=ఆస్థానమునకును, సభ్యే= సామాజికునికని, (చ) సమూహామునకును, ద్యూతిమందిరమునకును పేరు. A hall; an assembly.

(త్రిష్వధ్యక్షేఽపి) వల్లభః॥ Beloved.

వల్లభః॥త్రి॥ ఇది, అధ్యక్షే=అధ్యక్షునికిని, (అపి) ప్రియమయినదానికిని పేరు. A superintendent.

ఇతి భాన్తాః.

భాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

(కిరణప్రగ్రహౌ) రశ్మీ॥ A rein.

రశ్మిః॥పు॥ ఇది, కిరణ = కిరణమునకును, ప్రగ్రహా=పగ్గమునకును పేరు. A ray of light.

(కపిభేకౌ) ప్లవఙ్గమౌ।

ప్లవఙ్గమః॥పు॥ ఇది, కపి=కోతికిని, భేకౌ = కప్పకును పేరు. An ape; a frog.

(ఇచ్ఛా మనోభవౌ) కామౌ

కామః॥పు॥ ఇది, ఇచ్ఛా = ఇచ్ఛకును, మనోభవౌ=మన్మథునికని పేరు. మిక్కిలియనునర్థమున॥న॥ Desire; Cupid; much.

(శౌర్యోద్యోగౌ) పరాక్రమౌ॥ ౨౯౮॥

పరాక్రమః॥పు॥ ఇది, శౌర్య = సామర్థ్యమునకును, ఉద్యోగౌ=చేయవలయుపనులం బ్రారంభించుటకును పేరు. Power; valour; exertion.

ధర్మాః (పుణ్య యమ న్యాయ స్వభావాఽచార సోమపాః)। Nature; usage; a sacrifice.

ధర్మః॥పు॥ ఇది, పుణ్య=పుణ్యమునకును, యమ=యమునికిని, న్యాయ = నీతికిని, స్వభావ = స్వభావమునకును, ఆచార=ఆచారమునకును, సోమపాః = సోమయాజికిని [ప] యజ్ఞమునకును పేరు. Moral and religious merit; Yama; propriety.

(ఉపాయపూర్వ ఆరమ్భ ఉపధాచా) ప్యుపక్రమః॥ ౨౯౯॥ Commencement;

ఉపక్రమః॥పు॥ ఇద, ఉపాయపూర్వ ఆరమ్భః=ఉపాయము నెఱిఁగి యారంభించుటకును, ఉపధా చ=అమాత్యాదులను పరీక్షించుటకును, (అపి) ఇది మొదలని చెప్పుటకును పేరు. Deliberate

test of honesty.

undertaking with knowledge of means.

(వణిక్పథః పురం వేదో) నిగమో

నిగమః ॥పు॥ ఇది, వణిక్పథః = అంగడివీధికని, పురమ్ = పట్టణమునకును, వేదః = వేదమునకును పేరు. A market; a town; Holy writ.

(నాగరో వణిక్) ॥ నైగమౌ A trader.

నైగమః॥పు॥ఇది, నాగరః = పట్టణమునందుండు వానికని, వణిక్=వర్తకునికని పేరు. A citizen.

(బలే) రామో (నీల చారుసితేత్రిషు)॥ white.

రామః॥పు॥బలే = బలభద్రునికని, ॥త్రి॥ నీల= నల్లనివానికని, చారు = ఒప్పెడివానికని, సితే= తెల్లనివానికని పేరు. Balarama; black; pleasing.

శబ్దాది పూర్వో వృన్దేऽపి) గ్రామః

గ్రామః॥పు॥ఇది,శబ్ద=శబ్దము,ఆది= మొదలయి నశబ్దములు, పూర్వః = పూర్వమందుండునవగుచు, వృన్దే=సమూహమునకు పేరు. 'శబ్దగ్రామః-గుణ గ్రామః'అని. (అపి) ఊరికని, స్వరసమూహమునకును పేరు. A multitude; a village.

A octave in music.

(క్రాన్తౌ చ) విక్రమః॥ A stride; valour.

విక్రమః॥పు॥ఇది,క్రాన్తౌ=అక్రమించుటకును, (చ) పరాక్రమమునకును పేరు. overcoming;

[స్తోమః (స్తోత్రే ఽధ్వరే బృన్దే)

స్తోమః॥పు॥ఇది, స్తోత్రే=స్తోత్రమునకును, అధ్వరే=యాగమునకును, బృన్దే = సమూహమునకును పేరు. Praise; a sacrifice; an assembly.

జిహ్మః (స్తుకుటిలేఽలసే)

జిహ్మః॥పు॥కుటిలే=వంకరగానుండువానికిని,అలసే= మందమయినవానికని పేరు. Crooked; slow, lazy.

గుల్మా (రుక్ స్తమ్బ సేనాశ్చ). Body of troops consisting of 9 platoons.

గుల్మః॥పు॥ఇది, రుక్ = గుల్మరోగమునకును, స్తమ్బ= పొదకును, సేనాః = సేనావిశేషమునకును పేరు. A disease of the spleen; a bush.

జామిః(స్వసృకులస్త్రియోః) A chaste woman;

జామిః[పా]యామిః॥సీ॥ఇది, స్వసృ=తోబుట్టినవానికని, కులస్త్రియోః=కులస్త్రీకిని పేరు. జామి॥అన్య॥-అలస్యము పేరందురు. A sister.

(క్షితిక్షాన్త్యోః) క్షమా(యుక్తే) క్షమం (శ

క్షమా॥సీ॥ క్షితి=భూమికిని, క్షాన్త్యోః = ఓర్పునకును, ॥వ॥యుక్తే = ఉచితమయిన వానికిని,

క్తే హితే త్రిషు)। ॥త్రి॥ శక్తే=సమర్థునికిని, హితే=హితునికని పేరు. The earth; patience; fitness; able; benevolent.

త్రిషు) శ్యామా (హరిత్కృష్ణౌ) శ్యామా (స్యాచ్ఛారిబా నిశా)॥ ౨౯౮॥

శ్యామః॥త్రి॥హరిత్=పచ్చనిదానికిని,కృష్ణౌ=నల్లనిదానికని, శ్యామా॥స్త్రీ॥శారిబా=సుగంధపాలకును, నిశా=రాత్రికిని పేరు. green; black; night; convolvulus argenteus.

లలామం (పుచ్ఛ పుణ్డ్రాశ్వ భూషా ప్రాధాన్య కేతుషు)। a horse; a mark on the forehead of a horse.

లలామమ్[ప]లలామః॥న, స॥ఇది,పుచ్ఛ=తోఁకకును,పుణ్డ్ర=తిలకమునకును,అశ్వభూషా = గుఱ్ఱముయొక్క యాభరణమునకును [ప] అశ్వ=గుఱ్ఱమునకును, భూషా=ఆభరణమునకును,ప్రాధాన్య=ప్రధానముయొక్కదానికిని, కేతుషు= టెక్కెమునకును పేరు. A tail; an ornament; chief; flag.

సూక్ష్మమధ్యాత్మమప్యా The supreme soul.

సూక్ష్మమ్॥త్రి॥ అధ్యాత్మమ్ = పరమాత్మకును, (అపి) స్వల్పమైనదానికిని పేరు. An atom.

(ద్యే ప్రధానే) ప్రథమం (త్రిషు) ౨౯౯॥

ప్రథమమ్॥త్రి॥ ఇది, ఆద్యే=మొదటిదానికిని, ప్రధానే=ముఖ్యమయినదానికిని పేరు. First;Chief.

వామౌ (వల్గుప్రతీపౌ ద్వౌ) Pleasing;reverse.

వామః॥త్రి॥ఇది, వల్గు=మనోహరమయినదానికిని, ప్రతీపౌ=ప్రతికూలమయినదానికిని పేరు.

అధమౌ(న్యూనకుత్సితౌ)। Vile.

అధమః॥త్రి॥ఇది, న్యూన=కొదువయైన దానికని, కుత్సితౌ=నిందింపఁబడినదానికిని పేరు. Low.

(జీర్ణంచ పరిభుక్తంచ) యాతయామ (మిదం ద్వయమ్)॥ ౩౦౦॥

యాతయామమ్॥త్రి॥ ఇది,జీర్ణంచ= చివికినదానికని, పరిభుక్తంచ=అనుభవింపఁబడిన దానికిని పేరు. Old; used.

ఇతిమాన్తాః.

మాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

(తురఙ్గగరుడౌ) తార్క్ష్యౌ

తార్క్ష్యః॥పు॥ఇది, తురంగ = గుఱ్ఱమునకును, గరుడౌ=గరుడునికిని పేరు. A horse; Garuda.

(నిలయాపచయౌ) క్షయౌ।

క్షయః॥పు॥ఇది,నిలయ=ఇంటికిని,అపచయౌ=నాశమునకును పేరు. A house; destruction.

శ్వశుర్యౌ (దేవర శ్యా

శ్వశుర్యః॥పు॥ఇది, దేవర=మగనితోఁడఁబుట్టిన

తౌ)

వానికని, శ్యాలౌ=ఆలితోఁడఁబుట్టినవానికని పేరు. Husband's brother; wife's brother.

భ్రాతృవ్యౌ (భ్రాతృజద్విషౌ॥

భ్రాతృవ్యః॥పు॥ ఇది, భ్రాతృజ=తోఁడఁబుట్టినవానికొడుకునకును, ద్విషౌ = పగవానికని పేరు. Brother's son; an enemy.

పర్జన్యౌ (రసదబ్దేన్ద్రౌ) A thunder-cloud

పర్జన్యః॥పు॥ఇది, రసత్=ఉఱుము మిన్న,అబ్ద=మేఘమునకును, ఇన్ద్రౌ=ఇంద్రునకని పేరు. Indra.

స్యా(దర్యః) స్వామివైశ్యయోః।

అర్యః॥పు॥ఇది, స్వామి=ప్రభువునకును, వైశ్యయోః=వైశ్యునకని పేరు. Master; Vysia.

తిష్యః (పుష్యే కలియుగే)

తిష్యః॥పు॥ఇది, పుష్యే=పుష్యనక్షత్రమునకును, కలియుగే=కలియుగమునకును పేరు.

పర్యాయో (ఽవసరే క్రమే)॥ succession.

పర్యాయః॥పు॥ఇది, అవసరే = అవసరమునకును, క్రమే=వరుసకును పేరు. Opportunity.

ప్రత్యయో (ఽధీనశపథజ్ఞానవిశ్వాసహేతుషు। రన్ధ్రే)శబ్దే) oath;knowledge; trust; cause;a hole; an affix.

ప్రత్యయః॥పు॥ ఇది, అధీన= అధీనమునకును, శపథ=శపథమునకును, జ్ఞాన= తెలివికని, విశ్వాస= విశ్వాసమునకును, హేతుషు = హేతువునకును, రన్ధ్రే=అవకాశమునకును, శబ్దే = కృత్తద్ధితములు మొదలగు ప్రత్యయములకును పేరు.subjected.

ఽథానుశయో (దీర్ఘద్వేషానుతాపయోః)౩౦౩॥

అనుశయః॥పు॥ఇది,దీర్ఘద్వేష=దీర్ఘద్వేషమునకును,అనుతాపయోః=పశ్చాత్తాపమునకును పేరు. An old enmity; repentence.

స్థూలోచ్చయ (స్త్వసాకల్యే గజానాం మధ్యమే గతే)।

స్థూలోచ్చయః॥పు॥ఇది, అసాకల్యే=సంపూర్ణముగాకుండుటకును, గజానామ్=ఏనుఁగులయొక్క,మధ్యమే=నడితరమయిన,గతే = (తీవ్రమును మందమును కాని) గమనములకును పేరు. An elephant's middle pace; Incompleteness.

సమయా (శ్శపథాఽఽచార కాల సిద్ధాన్త సంవిదః)॥ ౩౦౪॥

సమయః॥పు॥ఇది, శపథ=శపథమునకును, ఆచార=ఆచారమునకును, కాల=కాలమునకును, సిద్ధాన్త=సిద్ధాంతమునకును, సంవిదః=జ్ఞానమును,

సంకేతము మొదలయినదానికిని పేరు. An oath; usage; time; demonstrated conclusion.

Agreement; hint.

(వ్యసనాన్యశుభం దైవం విపది) త్వనయాః స్త్రియాః। అనయః ॥పు॥ ఇది, వ్యసనాని=జూదము మొదలైన వ్యసనములకును, అశుభం దైవమ్=ప్రారబ్ధమునం జేసిన యశుభకర్మమునకును. విపత్=ఆపదకును పేరు. Vice; ill fortune; calamity.

అత్యయో (ఉతిక్రమే కృచ్ఛ్రేదోషే దణ్డే ఉప్య) punishment; destruction. అత్యయః ॥పు॥ ఇది, అతిక్రమే=అతిక్రమించుటకును, కృచ్ఛ్రే=దుఃఖమునకును, దోషే=దోషమునకును, దణ్డే=దండమునకును, (అపి) నాశమునకును పేరు. Transgression; distress; fault.

(ఆపది॥3౦౫॥యుద్ధాయత్యోః) స్సంపరాయః సంపరాయః ॥పు॥ ఇది, ఆపది=ఆపదకును, యుద్ధ=యుద్ధమునకును, ఆయత్యోః=భవిష్యత్కాలమునకును పేరు. Calamity; war; futurity.

పూజ్యస్తు (శ్వశురే ఉపిచ)। respectable. పూజ్యః ॥పు॥ ఇది, శ్వశురేచ=మామకును, (అపి) పూజార్హునికిని పేరు. Father-in-law.

(పశ్చాదవస్థాయిబలం సమవాయశ్చ) సన్నయః॥ multitude. సన్నయః ॥పు॥ ఇది, పశ్చాత్ అవస్థాయి బలమ్=సేనకు వెనుకనుండుదును దారిపోవునకును, సమవాయః = సమూహమునకును, Rear guard;

(సఙ్ఘాతే సన్నివేశేచ) సంస్త్యాయః సంస్త్యాయః ॥పు॥ఇది, సఙ్ఘాతే = సమూహమునకును, సన్నివేశే=ఊరిచుట్టునుండు బయలునకును,(చ)గృహమునకును. Assemblage; vicinity.

A house.

ప్రణయో (స్త్వమీ। విస్రమ్భ యాచ్ఞా ప్రేమాణో) affection. ప్రణయః ॥పు॥ ఇది, విస్రమ్భ=పరిచయమునకును, యాచ్ఞా=అడుగుటకును, ప్రేమాణః = ప్రేమకును పేరు. Acquaintance; solicitation.

(విరోధేఉపి) సముచ్ఛ్రయః॥ Elevation. సముచ్ఛ్రయః॥పు॥ ఇది, విరోధే = వైరమునకును, (అపి. పొడవునకును పేరు. Enmity.

విషయో (యస్యయో జ్ఞాతస్తత్రశబ్దాదికేష్వపి)। subject-matter; విషయః॥పు॥ ఇది, యస్య = ఎవనికి, యః= ఏది, జ్ఞాతః= పరిచయముచేయబడునో, తత్ర= దానికిని. శబ్దాదికేషు = శబ్దస్పర్శరూపరసగంధ

object of sense.

ములకును, (అపి) దేశమునకును పేరు. Country.

(నిర్యాసేఽపి) కషాయో(ఽస్త్రీ)
Infusion; perfume.

కషాయః॥పు॥ ఇది, నిర్యాసే=కషాయమునకును, (అపి) ఒగరునకును, మైపూఁతకును పేరు. Astringent taste; smearing.

(సభాయాంచ) ప్రతిశ్రయః॥ ౩౦౭॥

ప్రతిశ్రయః॥పు॥ ఇది, సభాయామ్= సభకును, (చ) ఉనికిపట్టునకును, గృహమునకును పేరు. Assembly; refuge; house.

ప్రాయో (భూమ్న్యన్తగమనే)
Starving oneself to death; similar.

ప్రాయః॥పు॥ ఇది, భూమ్ని = బాహుళ్యమునకును, అన్తగమనే=మరణార్థమైయాహారము లేకయుండుటకును పేరు. ఇదిగాక సమానమను సంయుక్తరపదముయి సదృశార్థమగును. Frequency.

మన్యు (ర్దైన్యే క్రతౌ క్రుధి) ।

మన్యుః॥పు॥ఇది, దైన్యే=దైన్యమునకును, క్రతౌ=యజ్ఞమునకును, క్రుధి=కోపమునకును పేరు. Distress; sacrifice; anger.

(రహస్యోపస్థయో) ర్గుహ్యం
Tortoise.

గుహ్యమ్॥త్రి॥రహస్యే=దాఁచఁదగిన దానికిని, ॥న॥ ఉపస్థయోః = స్త్రీపుంసగుహ్యముల యునను యుల కును,॥పు॥ తాఁబేటికిని పేరు..A secret; privy part.

సత్యం (శపథతథ్యయోః) ॥ ౩౦౮॥

సత్యమ్॥న॥ శపథ = ఆనకును, ॥త్రి॥ తథ్యయోః=నిజమునకును. యుగభేదలోకభేదముల కును పేరనికొందఱు. An oath; truth.

వీర్యం (బలే ప్రభావే చ)
Semen virile.

వీర్యమ్॥న॥ఇది, బలే=సత్త్వమునకును, ప్రభావే=ద్రవ్యశక్తికిని, (చ) రేతస్సునకును, తేజస్సునకును పేరు. Animal strength; dignity; splendour.

ద్రవ్యం(భవ్యే గుణాశ్రయే) । The substratum of qualities; wealth.

ద్రవ్యమ్॥న॥ఇది, భవ్యే = మంచిపదార్థమునకును, గుణాశ్రయే = గుణాశ్రయమైన వస్తువునకును పేరు. భవ్యుఁడనఁగా భాగ్యసంపన్నుఁడనియు యోగ్యుఁడనియు కొందఱు. Right; substance.

ధిష్ణ్యం (స్థానే గృహే భేఽగ్నౌ)
Fire.

ధిష్ణ్యమ్॥న॥, స్థానే=తావునకును, గృహే = ఇంటికిని, భే=నక్షత్రమునకును, ॥పు॥అగ్నౌ=అగ్ని

కిని పేరు. A place; a house; an asterism.

భాగ్యం (కర్మశుభాశుభమ్) ॥ ill fate.

భాగ్యమ్॥న॥ శుభాశుభమ్=శుభమును అశుభము నైన, కర్మ=కర్మమునకు పేరు. Destiny; good luck;

(కశేరుహేమ్నో)ర్గాఙ్గేయం

గాఙ్గేయమ్ ॥న॥ ఇది, కశేరు = తామరకలువ మొలకలయినదాని దుంపకును, హేమ్నః=బంగారమునకును పేరు. A pignut; gold.

విశల్యా (దన్తికాఽపిచ)।

విశల్యా॥సీ॥ఇది, దన్తికా చ=దంతిచెట్టునకును, (అపి) పాపరచెట్టునకును, తిప్పతీగెచెట్టునకును, నాగేటిచాలికూరకును పేరు.

వృషాకపాయీ (శ్రీగౌర్యోః)

వృషాకపాయీ॥సీ॥ఇది, శ్రీ=లక్ష్మికిని, గౌర్యోః=పార్వతికిని పేరు.

రభిఖ్యా (నామశోభయోః)॥ ౩౧॥

అభిఖ్యా॥సీ॥ ఇది, నామ = నామధేయమునకును, శోభయోః= కాంతికిని పేరు. Name; beauty.

(ఆరమ్భనిష్కృతిశ్శిక్షా పూజనం సంప్రధారణమ్। ఉపాయఃకర్మ చేష్టా చ చికిత్సా చనవ) క్రియాః॥ ౩౨॥
Instruction; worship; expedient; act; bodily action; remedy; a verb; judicial investigation.

క్రియా॥సీ॥ఇది, ఆరమ్భః=ఉద్యోగమునకును, నిష్కృతిః=ప్రాయశ్చిత్తమునకును, శిక్షా = శిక్షకును, పూజనమ్ = పూజనమునకును, సంప్రధారణమ్=వ్యవహారమునందు నిశ్చయమును బుట్టించు లిఖితసాక్ష్యములకును, ఉపాయః=ఉపాయమునకును, కర్మ=వ్యాపారమునకును, చేష్టా=బుద్ధిపూర్వక వ్యాపారమునకును, చికిత్సా = చికిత్సకును, నవ=ఈతొమ్మిదింటికిని, (చ) ధాత్వర్థము మొదలయిన దానికిని పేరు. Beginning; atonement.

ఛాయా (సూర్యప్రియా కాన్తిః ప్రతిబిమ్బమనాతపః)।

ఛాయా ॥సీ॥ ఇది, సూర్యప్రియా = సూర్యుని భార్యకును, కాన్తిః = కాంతికిని, ప్రతిబిమ్బమ్ = ప్రతిబింబమునకును, అనాతపః = నీడకును పేరు. Wife of the sun; beauty; reflected image; shade.

కక్ష్యా (ప్రకోష్ఠే హర్మ్యాదేః కాఞ్చ్యాం మ

కక్ష్యా ॥సీ॥ ఇది, హర్మ్యాదేః = మేడలు మొదలయిన రాజగృహములయొక్క, ప్రకోష్ఠే=అంత

ధ్యేభబన్ధనే) ॥ ౩౧౩॥ Enclosure of an edifice

రువ్వులకును, కాఞ్చ్యామ్= మొలనూలికిని, మధ్యేభబన్ధనే= ఏనుఁగునడుమునఁగట్టు మోకునకును. A string of bells; a rope round an elephant's body.

కృత్యా (క్రియా దేవతయో స్త్రిషు భేద్యే ధనాదిభిః) । Seduced from an alliance.

కృత్యా॥ స్త్రీ॥ క్రియా = చేయుటకును, దేవతయోః = దేవతావిశేషమునకును, ॥ త్రి॥ ధనాదిభిః= ధనాదులచేత, భేద్యే = లోఁబఱచుకొనందగిన పరరాష్ట్రరాజులు మొదలయినవారికిని పేరు. A act; a certain deity.

జన్యం (స్యాజ్జనవాదే ఽపి) bride's attendant; father; war.

జన్యమ్॥ త్రి॥ జనవాదే= లోకాపవాదమునకును, (అపి) యుద్ధమునకు, ॥ పు॥ పెండ్లికొడుకు చెలికాండ్రకును, పెండ్లికొమారితభృత్యాదులకును, తండ్రికిని పేరు. A rumour; Bridegroom's companion.

జఘ (న్యోఽన్త్యేఽధమేఽపిచ)॥ ౩౧౪॥

జఘన్యః॥ త్రి॥ అన్త్యే= వెనుకఁబుట్టినవానికిని, అధమే చ= అధమునికిని, (అపి) శిశ్నమునకును పేరు. Last; worst; lowest; the penis.

(గర్హ్యాధీనౌ చ) వక్తవ్యో Dependent; fit to be said.

వక్తవ్యః ॥ త్రి ॥ ఇది, గర్హ్యే = కుత్సితునికిని, అధీనౌ= చెప్పినట్టుచేయువానికిని, (చ) పలుకందగిన శబ్దములకును పేరు. Reprehensible.

కల్యో (సజ్జ నిరామయౌ) । Healthy.

కల్యః॥ త్రి॥ ఇది, సజ్జ=సంపాదింపంబడినదానికిని, నిరామయే=రోగములేనిదానికిని పేరు. Ready

(ఆత్మవాననపేతోఽర్థా) దర్థ్యో

అర్థ్యః॥ త్రి॥ ఇది, ఆత్మవాన్= ఎఱుకగలవానికిని, అర్థాత్ = అర్థమువలన, అనపేతః= ఎడఁబాయనివానికిని పేరు. Intelligent; wealthy.

పుణ్యం (తు చార్వపి)॥ ౩౧౫॥

పుణ్యమ్॥ న॥ ఇది, చారు=ఒప్పిడిదానికిని, (అపి) సుకృతమునకును పేరు. Pleasing; a good action.

రూప్యం (ప్రశస్తరూపేఽపి)

రూప్యమ్॥ త్రి॥ ప్రశస్తరూపే= సౌందర్యముగలదానికిని, ॥న॥ ముద్రవేసినబంగారునకును, వెండికిని పేరు. Beautiful; gold or silver coin.

వదాన్యో (వల్గువాగ

వదాన్యః॥ త్రి॥ ఇది, వల్గువాక్= లెస్సగామా

షి) | Eloquent;generous. — టలాడువానికిని, (అపి) దాతకును పేరు.

(న్యాయ్యేఽపి) మధ్య Middle. — మధ్యః॥త్రి॥, న్యాయ్యే = ఉచితమయినదానికిని,(అపి)॥ప్న॥నడుమునకు పేరు. just; reasonable.

సౌమ్యం తు (సున్దరే సోమదైవతే)॥ ౩౧౬॥ Handsome. — సౌమ్యమ్ ॥త్రి॥ ఇది, సున్దరే = ఒప్పుడుదానికిని, సోమదైవతే=సోముఁడు దేవతగాఁగలహవిస్సూక్తములకును పేరు. Sacred to the moon.

ఇతియాన్తాః.

యాన్తనానార్థక శబ్దములు ముగిసెను.

(నివహావసరౌ) వారౌ Occasion. — వారః॥పు॥ఇది, నివహ= సమూహమునకును, అవసరౌ=అవసరమునకును పేరు. Multitude.

సంస్తరౌ (ప్రస్తరాధ్వరౌ) | — సంస్తరః॥పు॥ఇది,ప్రస్తర= దర్భాదులచేతఁజేయఁబడిన పాన్పునకును,అధ్వరౌ=యజ్ఞమునకును పేరు. A bed of grass or bark; a sacrifice.

గురూ)గీష్పతి పిత్రాద్యౌ) A spiritual teacher; heavy; great. — గురుః॥పు॥, గీష్పతి=బృహస్పతికిని, పిత్రాద్యౌ=తండ్రి మొదలైనపూజ్యులకును, భారవస్తువునకును. Jupiter ; a parent or other venerable relative.

ద్వాపరౌ (యుగసంశయౌ)॥ The third age. — ద్వాపరః॥ పు॥, యుగ = మూఁడవ యుగమునకును,సంశయౌ=సంశయమునకును పేరు. Doubt.

ప్రకారౌ (భేద సాదృశ్యే) — ప్రకారః॥పు॥ఇది, భేద=భేదమునకును, సాదృశ్యే=పోలికకును పేరు. Difference; similitude.

ఆకారౌ(ఇఙ్గితాఽకృతీ) | Hint; expression of the face; form. — ఆకారః ॥పు॥ ఇది,ఇఙ్గిత = అభిప్రాయసూచకమయినచేష్టకును, ఆకృతీ = అభిప్రాయసూచకమయిన ముఖరాగాది వికారమునకును పేరు.

కింశారూ (ధాన్యశూకేషూ) An arrow. — కింశారుః ॥పు॥ ఇది, ధాన్యశూక= వరిముంటికిని, ఇషూ=బాణమునకును పేరు. Beard of corn.

మరూ (ధన్వ ధరాధరౌ) ॥ A mountain. — మరుః॥పు॥ ఇది. ధన్వ=నిర్జలభూమికిని,ధరాధరౌ=పర్వతమునకును పేరు. A country void of water.

అద్రయో (ద్రుమశైలార్కాః) — అద్రిః॥పు॥ఇది, ద్రుమ= వృక్షమునకును, శైల=పర్వతమునకును, అర్కాః=సూర్యునికిని పేరు. A tree ; a mountain; the sun.

(స్త్రీ స్తనాబ్దౌ) పయోధరౌ। A cloud.	పయోధరః॥పు॥, స్త్రీ స్తన = స్త్రీ స్తనమునకును, అబ్దౌ=మేఘమునకును పేరు. A woman's breast.
(ధ్వాన్తారిదానవా) వృత్రా Darkness.	వృత్రః॥పు॥,ధ్వాన్త=చీకటికిని,అరి=శత్రువునకును, దానవాః=వృత్రాసురునికిని పేరు. A foe; a demon.
(బలి హస్తాంశవః) కరాః॥ Ray of light.	కరః ॥పు॥, బలి = అప్పనమునకును, హస్త = చేతికిని,అంశవః=కిరణమునకును పేరు. Hand; tax.
ప్రదరా (భఙ్గ నారీరుగ్బాణాః) Excess of menstruation.	ప్రదరః॥పు॥ఇది, భఙ్గ=విఱుచుటకును, నారీరుక్= స్త్రీలయొక్క రక్తస్రావవ్యాధికిని, బాణాః= అమ్మునకును పేరు. Splitting; an arrow.
అస్రాః (కచాఅపి)। Hair; a tear; blood.	అస్రః[స్రా]అస్రః॥పు॥ఇది, కచాః = వెండ్రుకలకును, (అపి) ॥ న ॥ నెత్తురునకును, కన్నీళ్లకును.
(అజాతశృఙ్గో గౌః కాలేఽప్యశ్మశ్రుర్నా చ) తూబరః॥ 3_20॥	తూబరః॥పు॥ఇది, కాలే=కాలమునందు,అజాతశృఙ్గః=కొమ్ములురాని, గౌః=ఎద్దునకును, అశ్మశ్రుః=గడ్డముమీసములురాని పురుషునికిని పేరు. A hornless bull; a beardless man.
(స్వర్ణేఽపి)రాః property.	రాః॥ఐ,పు॥ఇది, స్వర్ణే=బంగారునకును, (అపి) పదార్థమునకును పేరు. Gold; wealth.
పరికరః (పర్యఙ్క పరివారయోః)। A bed.	పరికరః॥పు॥, పర్యఙ్క=మంచమునకును, పరివారయోః= పరివారమునకును. A dependent.
(ముక్తాశుద్ధౌ చ) తారః స్యాత్ A star.	తారః॥పు॥, ముక్తాశుద్ధౌ = ముత్యాలశుద్ధికిని, (చ) ॥సీ॥ నక్షత్రమునకును, కనుగ్రుడ్డునకును,॥త్రి॥గొప్పధ్వనికిని పేరు. Elegance of a pearl; the pupil of the eye; a high note.
శారో (వాయౌ సతు త్రిషు ॥ 3_21 ॥ కర్బురే)	శారః॥ ఇది, వాయౌ=వాయువునకు పేరయిన పుడు॥పు॥,కర్బురే=నానావర్ణములుగలదానికి పేరయినపుడు॥త్రి॥ Air; variegated.
(ప్రతిజ్ఞాజి సంవిదాపత్సు) సఙ్గరః। Bargain; calamity.	సఙ్గరః॥పు॥ ఇది, ప్రతిజ్ఞా=ప్రతిజ్ఞకును, ఆజిః=యుద్ధమునకును, సంవిత్ = క్రియానిశ్చయమునకును, ఆపత్సు=ఆపదకును పేరు. Promise; war.

(వేదభేదేగుప్తవాదే) మన్త్రః Secret consultation.	మన్త్రః॥పు॥ ఇది, వేదభేదే=గాయత్ర్యాదివేద మంత్రములకును, గుప్తవాదే= రహస్యాలోచన మునకును పేరు. Prayers of the vedas.
మిత్రో (రవావపి) ॥ ౩-౨౨॥	మిత్రః॥పు॥, రవౌ= సూర్యునికిని, (అపి)॥ న॥ చెలికానికినిపేరు. The sun; a friend.
(మఖేషు యూపఖ ణ్డేఽపి) స్వరు A piece of sacrificial post.	స్వరుః॥పు॥ఇది, మఖ=యజ్ఞమునకును, ఇషు= బాణమునకును, యూపఖణ్డే= యూపస్తంభము యొక్కతునుకకును, (అపి) వజ్రాయుధమునకును పేరు. A sacrifice; an arrow; thunderbolt.
(గుహ్యే) ప్యవస్కరః। Excrement;sweepings.	అవస్కరః॥పు॥ఇది, గుహ్యే=స్త్రీపురుషులగు హ్యప్రదేశమునకును, (అపి)మలమునకును, కడవ యడుగు అంట్లకును పేరు. Privy part.
ఆడమ్బర(స్తూర్యరవే గజేన్ద్రాణాంచగర్జితే)॥ ౩-౨౩॥ Making a show.	ఆడమ్బరః॥పు॥ఇది, తూర్యరవే = వాద్యధ్వని కిని, గజేన్ద్రాణామ్ = ఏనుఁగులయొక్క, గర్జితే= గర్జించుటకును, (చ) సంరంభమునకును పేరు. Noise of trumpets ; roaring of large elephants.
అభిహారో (ఽభియో గేచ చౌర్యేసన్నహనే ఽపిచ)। Taking arms.	అభిహారః॥పు॥ఇది, అభియోగే= అపకారము చేయుటకొఱకు నెదిరించి యాక్రమించుటకును, చౌర్యే=దొంగిలించుటకును, సన్నహనే=ఆయత్త పడుటకును పేరు. A brisk assault; robbery.
(స్యాజ్జఙ్గమే) పరీవారః (ఖడ్గకోశే పరిచ్ఛదే)॥ An attendant.	పరీవారః॥పు॥ఇది, జఙ్గమే= తిరుగుప్రాణికిని, ఖడ్గకోశే=కత్తియొఱకును, పరిచ్ఛదే=పరిజనమున కును పేరు. A scabbard; the insignia of dignity.
విష్టరో(విటపీదర్భముష్టిః పీఠాద్యమాసనమ్)। A tree; a stool;	విష్టరః॥పు॥,విటపీ=వృక్షమునకును,దర్భముష్టిః = దర్భపిడికిలికిని, పీఠాద్యం ఆసనమ్=పీఁటమొదలైన యాసనములకును.A handful of sacred grass.
(ద్వారిద్వాఃస్థే) ప్రతీహారః (ప్రతీహార్యప్యనన్తరే)॥ ౩-౨౪॥	ప్రతీహారః॥పు॥ఇది, ద్వారి=వాకిలికిని, ద్వాఃస్థే=వాకిటికావలివానికిని పేరు. ప్రతీహారీ॥న్॥-అను రూపమును గలదు, A door; a porter. వాకిలిగా

చు స్త్రీకి ప్రతిహారీ॥స్త్రీ॥అని పేరు. A female porter.

(విపులేనకులే విష్ణౌ)బభ్రు (ర్నాపిఙ్గలేత్రిషు)।

బభ్రుః॥పు॥,విపులేనకులే=గొప్పముంగిసకును, విష్ణౌ=విష్ణువునకును, ॥త్రి॥ పిఙ్గలే=పచ్చనిదానికిని పేరు. A large ichneumon; Vishnu ; tawny.

సారో (బలే స్థిరాంశే చ న్యాయ్యేక్లీబం వరే త్రిషు)॥ 3_౨౬॥

Marrow.

సారః॥పు॥,బలే=సత్తువకును, స్థిరాంశే=స్థిరాంశమునకును, ॥న॥న్యాయ్యే=యుక్తమునకును, (చ) మెదడుకును, ॥త్రి॥ వరే = శ్రేష్ఠమునకును పేరు. Strength; essence; propriety; excellent.

దురోదరో (ద్యూతకారేపణేద్యూతేదురోదరమ్)।

దురోదరః॥పు॥, ద్యూతకారే = జూదమాడువానికిని, ॥న॥పణే=పందెమునకును,ద్యూతే=జూదమునకును పేరు. A gamester ; gaming ; a stake.

(మహారణ్యే దుర్గపథే)కాన్తారం (పున్నపుంసకమ్)॥ 3_౨౭॥

కాన్తారమ్॥న్న॥ఇది, మహారణ్యే=దొడ్డయడవికిని, దుర్గపథే=పోవశక్యముకాని త్రోవకును పేరు. A forest; a difficult road.

మత్సరో (ఽన్యశుభద్వేషే తద్వత్కృపణయో స్త్రిషు)।

మత్సరః॥పు॥, అన్యశుభద్వేషే = పరులమేలు చూడఁజాలమికిని, ॥త్రి॥ మత్సరముగలవానికిని, కృపణునికిని పేరు. Envy; niggardly; envious.

(దేవాద్వృతే) వర (శ్శ్రేష్ఠే త్రిషు క్లీబే మనాక్ప్రియే)॥ 3_౨౮॥

A little approved.

వరః॥పు॥, దేవాత్ వృతే=దేవతలవలనఁబొందఁబడినయభీష్టమునకును, ॥త్రి॥ శ్రేష్ఠే=శ్రేష్ఠవస్తువునకును,మనాక్ప్రియే=ఇంచుకంత ప్రియమయినదానికిని పేరు, అపుడు॥అవ్య॥ A boon; excellent.

(వంశాఙ్కురే)కరీరో (ఽస్త్రీ తరుభేదే ఘటే చ నా)।

కరీరః॥న్న॥,వంశాఙ్కురే= వెదురుకొమ్మకును, ॥పు॥తరుభేదే= వెణుతురుచెట్టునకును, ఘటే=కడవకును పేరు. Shoot of a bambu; a jar.

(నా చమూజఘనేహస్తసూత్రే)ప్రతిసరో(ఽస్త్రియామ్)॥ 3_౨౯॥

ప్రతిసరః॥పు॥, చమూజఘనే=సేన వెనుకదిక్కునకును,॥న్న॥హస్తసూత్రే = పెండ్లిలోఁగట్టుకంకణదారమునకును పేరు.Rear-guard; a string worn on the wrist at nuptials.

(యమానిలేన్ద్ర చ

హరిః॥పు॥,యమ=యమునికిని, అనిల=వాయు

న్ద్రార్క విష్ణుసింహాంశు వాజిషు । శుకాహికపిభేకేషు) హరి (ర్నా కపిలే త్రిషు॥ Yama; wind; Indra; the moon; the sun; Vishnu; a lion; a parrot; a serpent.

వునకును, ఇన్ద్ర=ఇంద్రునికిని, చన్ద్ర= చంద్రునికిని, అర్క=సూర్యునికిని, విష్ణు=విష్ణువునకును,సింహ=సింహమునకును,అంశు=కిరణమునకును,వాజిషు=గుఱ్ఱమునకును, శుక=చిలుకకును, అహి=పామునకును, కపి=కోఁతికిని, భేకేషు= కప్పకును, ॥ త్రి॥ కపిలే=బంగారుచాయ గలదానికిని పేరు. A ray of light; a horse; an ape; a frog; tawny.

శర్కరా (కర్పరాంశేऽపి) Gravel.

శర్కరా ॥సీ॥ ఇది,కర్పరాంశే= పెంచునకును, (అపి) మొరపనేలకును, పంచదారకును పేరు. Soil abounding in stony nodules;candied sugar.

యాత్రా (స్యాద్యాపనే గతౌ)। Livelihood.

యాత్రా॥సీ॥, యాపనే=భోజనము మొదలైన వర్తనలకును, గతౌ = గమనమునకును. Travelling.

ఇరా (భూ వాక్సురాऽప్సు స్యాత్) Water.

ఇరా॥సీ॥ఇది, భూ=భూమికిని, వాక్=వాక్కునకును, సురా=మద్యమునకును, అప్సు = నీళ్లకును పేరు. The earth; speech; ardent spirit.

తన్ద్రీ (నిద్రాప్రమీలయోః)॥ Lassitude.

తన్ద్రీ [సా] తన్ద్రా॥సీ॥, నిద్రా=నిద్రకును, ప్రమీలయోః = ఒడలెఱుంగకుండుటకును, Drowsiness.

ధాత్రీ (స్యాదుపమాతాऽపి క్షితిరప్యామలక్యపి)।

ధాత్రీ॥సీ॥ఇది, ఉపమాతా=దాదికిని, క్షితిః=భూమికిని, ఆమలకీ = ఉసిరికచెట్టునకును పేరు. A nurse; the earth; an emblic myrobalan.

క్షుద్రా (వ్యఙ్గానటీవేశ్యా సరఘా కణ్టకారికా॥33_౨॥ త్రిషు క్రూరేऽధమేऽల్పేऽపి) క్షుద్రం Low; trifling; miserly.

క్షుద్రా ॥సీ॥ వ్యఙ్గా = అంగహీనురాలికిని, నటీ=నాట్యమాడుస్త్రీకిని, వేశ్యా=వేశ్యకును; సరఘా=తేనెటీఁగకును, కణ్టకారికా=వాకుడుచెట్టునకును, ॥త్రి॥ క్రూరే=క్రూరునికిని, అధమే = అధమునికిని, అల్పే=కొంచెమైనదానికిని, (అపి) కృపణునికిని పేరు. A crippled woman; a dancing girl; a whore; a bee; an egg-plant; cruel.

మాత్రా(పరిచ్ఛదేऽల్పే చ పరిమాణే చ)మా

మాత్రా ॥సీ॥,పరిచ్ఛదే = పరివారమునకును, అల్పే=కొంచెమునకును, పరిమాణే = కొలఁదికిని,

త్రం (కార్త్స్న్యే౽వధారణే)॥ 333॥
Half a short syllable.

(చ)అక్షరావయవమునకును, ॥న॥ కార్త్స్న్యే= సకలమునకును, అవధారణే= నిశ్చయమునకును. Requisites; a little; quantity; the whole; only.

(ఆలేఖ్యాశ్చర్యయో)శ్చిత్రం wonder.

చిత్రమ్॥న॥,ఆలేఖ్య=చిత్తరువునకును, ఆశ్చర్యయోః=అద్భుతమునకును పేరు. Painting.

కలత్రం(శ్రోణిభార్యయోః)। a wife.

కలత్రమ్॥న॥,శ్రోణి = పిఱుఁదునకును, భార్యయోః= పెండ్లమునకును పేరు. The hip and loins.

(యోగ్యభాజనయోః)పాత్రం
the channel of a river.

పాత్రమ్॥న॥,యోగ్య=యోగ్యునికిని, భాజనయోః=భోజనపాత్రమునకును పేరు. నద్యాదుల రెండుదరులనడిమికిని పేరు. Capable; a vessel.

పత్త్రం (వాహనపక్షయోః)॥ 334॥

పత్త్రమ్॥న॥ఇది, వాహన=వాహనమునకును, పక్షయోః=ఱెక్కకును పేరు. A vehicle; a wing.

(నిదేశ గ్రన్థయోః) శ్శాస్త్రం

శాస్త్రమ్॥న॥ఇది, నిదేశ = ఆజ్ఞకును, గ్రన్థయోః = వ్యాకరణాది గ్రంథములకును పేరు. Command; institutes of a science.

శస్త్ర (మాయుధలోహయోః)। iron.

శస్త్రమ్॥న॥ఇది, ఆయుధ=ఆయుధమునకును, లోహయోః=లోహమునకును పేరు. A weapon.

(స్యాజ్జటాంశుకయో)ర్నేత్రం
An eye.

నేత్రమ్॥న॥ఇది,జటా = చెట్టువేరునకును, అంశుకయోః=వెలిపట్టు చీరకును పేరు. ఇదిగాక కవ్వపుత్రాటికిని, కంటికిని పేరు. Root of a tree; the rope of a churn; wove silk bleached.

క్షేత్రం (పత్నీశరీరయోః)॥ 335॥
A field; a holy spot.

క్షేత్రమ్॥న॥ఇది,పత్నీ = పెండ్లమునకును, శరీరయోః=దేహమునకును పేరు. ఇదిగాక మడికిని, సిద్ధస్థానమునకును పేరు. A wife; body.

(ముఖాగ్రే క్రోడహలయోః) పోత్రం

పోత్రమ్ ॥న॥ ఇది, క్రోడహలయోః ముఖాగ్రే=పందిమూతికిని నాఁగేటికొనకును పేరు. Snout of a hog; fore-part of a plough.

గోత్రం (తు నామ్ని చ)।

గోత్రమ్॥న॥,నామ్ని= నామధేయమునకును, (చ)కులమునకును, ద్రవ్యమునకును,॥ పు॥ పర్వత

Mountain; the earth; a herd of kine. | మునకును, ॥సీ॥ భూమికిని, గోసమూహమునకును పేరు. Name; family, race; wealth.

సత్త్ర (మాచ్ఛాదనే యజ్ఞేసదాదానేవనేఽపిచ)॥ Scrifice ; liberality; a forest ; fraud. | సత్త్రమ్॥న॥ఇది, ఆచ్ఛాదనే = గృహమునకును, యజ్ఞే = యజ్ఞవిశేషమునకును, సదాదానే= ఎడతెగని యీవికిని, వనేచ=వనమునకును,(అపి) డంభమునకును పేరు. A house; covering.

అజిరం(విషయో కాయో వ్య Wind. | అజిరమ్॥న॥, విషయో=శబ్దాదివిషయములకును, కాయో=శరీరమునకును,(అపి)ముంగిలికిని, వాయువుకును.Object of perception;body; a court-yard.

మ్బరం(వ్యోమ్ని వాససి)। Apparel. | అమ్బరమ్॥న॥ ఇది, వ్యోమ్ని=ఆకాశమునకును, వాససి=వస్త్రమునకును పేరు. The sky.

చక్రం (రాష్ట్రేఽప్య) A potter's wheel; a sharp discus; a ruddy goose; multitude. | చక్రమ్॥న॥,రాష్ట్రే = దేశమునకును, (అపి) సైన్యమునకును, బండికంటికిని, సుడిగుండమునకును, కుమ్మరసానకును, ఆయుధవిశేషమునకును, ॥పు॥ చక్రవాకపక్షికిని, సమూహమునకును పేరు. Realm; an army; wheel; whirlpool.

క్షరం (తు మోక్షేఽపి) a letter. | అక్షరమ్॥న॥ఇది, మోక్షే=మోక్షమునకును, (అపి) అకారాది వర్ణములకును, పరబ్రహ్మకును పేరు. The final beatitude; the supreme soul.

క్షీర(మప్సుచ)॥332॥ | క్షీరమ్॥న॥ ఇది, అప్సు=నీళ్లకును, (చ) పాలకును పేరు. Water; milk.

(స్వర్ణేఽపి) భూరి చన్ద్రౌ (ద్వౌ) camphor; water. | భూరి॥న॥,స్వర్ణే=బంగారమునకును,(అపి)॥త్రి॥ బహుళమునకుపేరు. Gold; numerous. చన్ద్రః॥ పు॥, బంగారమునకును, (అపి) చంద్రునికిని,కర్పూరమునకును, జలమునకును పేరు. Gold; moon.

(ద్వారమాత్రేఽపి) గోపురమ్। Cyperus grass. | గోపురమ్॥న॥ఇది, ద్వారమాత్రే=వాకిలిమాత్రమునకును, (అపి) పట్టణపువాకిటికిని, తుంగముస్తలకును పేరు. Door; a town gate.

(గుహాదమ్భౌ) గహ్వ | గహ్వరమ్॥న॥, గుహా = గుహకును, దమ్భా=

రే ద్వే | కపటమునకును పేరు. A cavern; pride, fraud.

(రహోపాన్తికముప హ్వరే॥ 338॥ Near. | ఉపహ్వరమ్॥ స॥ ఇది, రహః=ఏకాంతమునకును, అన్తికమ్=సమీపమునకును పేరు. Solitude.

(పురోఽధికముప ర్యగ్రాణి Extremity; chief; four mouthfuls; much. | అగ్రమ్॥ ఇది, పురః=ముందరికిని, అధికమ్=అధికమునకును, ఉపరి=మీఁదికిని పేరు. ఇదిగాక ॥త్రి॥ ప్రధానమునకును, ॥స॥ గ్రాస చతుష్టయ ప్రమాణమయిన భిక్షకును, కొనకును పేరు. Front; top.

(గృహే గారే నగరే) పురమ్। మన్దిరంచా | పురమ్-మన్దిరమ్॥ స॥ ఈ రెండును, అగారే=ఇంటికిని, పట్టణమునకును పేరు. A house; a town.

రాష్ట్రో (ఽస్త్రీ విషయే స్యాదుపద్రవే)॥ | రాష్ట్రః॥ పు॥ ఇది, విషయే=దేశమునకును, ఉపద్రవే=ఉపద్రవమునకును పేరు. Country; calamity.

దరో (ఽస్త్రీ యాం భయే శ్వభ్రే) A little. | దరః॥ పు॥ ఇది, భయే=భయమునకును, శ్వభ్రే=గుంటకును పేరు. ఇదిగాక ఈషదర్థమునందు॥అ॥. Fear; a hole in the ground.

వజ్రో (ఽస్త్రీ హీరకే పవౌ)। Thunderbolt. | వజ్రః॥ పు॥ హీరకే=వజ్రమను రత్నమునకును, పవౌ=వజ్రాయుధమునకును. Diamond.

తన్త్రం (ప్రధానే సిద్ధాన్తే సూత్రవాయే పరిచ్ఛదే)॥ 340॥ Dependants. | తన్త్రమ్॥ స॥ ఇది, ప్రధానే=ప్రధానమునకును, సిద్ధాన్తే=సిద్ధాంతమునకును, సూత్రవాయే=నేతగానికుంచెకును, పరిచ్ఛదే = పరివారమునకును పేరు. Chief; right conclusion; a weaver's batten.

ఔశీర (శ్చామరే దణ్డే) ఉశీరం (శయనాసనే)। Fragrant root of grass; a fan. | ఔశీరః॥ పు॥ చామరే=చామరమునకును, దణ్డే=యష్టికిని,॥ స॥ శయన = శయనమునకును, ఆసనే=పీఠమునకును, శయనమునంగా నిద్రయని కొందఱు. (అపి)॥ త్రి॥ వట్టివేళ్ల సంబంధమునకు వానికిని పేరు. The handle of a fan; a bed; a stool.

పుష్కరం (కరిహస్తాగ్రే వాద్యభాణ్డముఖే జలే॥ 341॥ వ్యోమ్ని ఖడ్గఫలే పద్మే తీర్థౌషధివిశేషే | పుష్కరమ్॥ స॥ ఇది, కరిహస్తాగ్రే=ఏనుఁగుతొండముకొనకును, వాద్యభాణ్డముఖే = మద్దెలమొదలైన వాద్యములముఖమునకును, జలే=నీళ్లకును, వ్యోమ్ని=ఆకాశమునకును, ఖడ్గఫలే=కత్తివాదర

షయోః) ।

Head of a drum; edge of a scimitar.

కును, పద్మ=కమలమునకును, తీర్థ=తీర్థవిశేషమునకును, ఓషధివిశేషయోః = ఓషధివిశేషమునకును పేరు. Tip of an elephant's trunk; a lotus; a drug; name of a continent; water; sky.

అన్తర (మవకాశావధి పరిధానాన్తర్ధి భేద తాదర్థ్యే॥ ౩౮౨॥ ఛిద్రాత్మీయ వినా బహిరవసర మధ్యేఽన్తరాత్మని చ ।

Difference; sake; a hole; own; except; outside; opportune time; midst; supreme soul;

అన్తరమ్॥న॥ఇది, అవకాశ=ఎడమునకును, అవధి=మర్యాదకును, పరిధాన = కట్టుకోకకును, అన్తర్ధి=వ్యవధానమునకును, భేద=విశేషమునకును, తాదర్థ్యే=దానికొఱకిదియను నర్థమునకును, ఛిద్ర=రంధ్రమునకును, ఆత్మీయ=తనసంబంధమైనదానికిని, వినా=అదవెలిగానను వినార్థమునకును, బహిః=వెలుపలికిని, అవసర=అవసరమునకును, మధ్యే=మధ్యప్రదేశమునకును, అన్తరాత్మని = పరమాత్మకును, (చ) అన్యమైన దానికిని పేరు. Interval; period; clothing; another; inside.

(ముస్తే ఽపి)పిఠరం

పిఠరమ్॥న॥ఇది, ముస్తే= తుంగముస్తలకును, (అపి)కుండకును, కవ్వపుకోలకును పేరు. A churning stick; a vessel; Cyperus rotundus.

(రాజకశేరుణ్యపి) నాగరమ్॥ ౩౮౩॥

Belonging to a city.

నాగరమ్॥న॥ఇది, రాజకశేరుణి=భద్రముస్తలకును, అపి)సొంటికిని, నగరసంబంధమయినదానికి పేరయినపుడు॥త్రి॥. Cyperus pertenuis; ginger.

శార్వరం(త్వన్ధతమసే ఘాతుకే భేద్యలిఙ్గకమ్)।

Destructive.

శార్వరమ్॥ఇది, అన్ధతమసే=ఘనమయినచీకటికి పేరయినపుడు॥న॥, ఘాతుకే=చంపుస్వభావము గలదానికి పేరయినపుడు॥త్రి॥. Very dark.

గౌరో ఽ (రుణే సితే పీతే)

గౌరః॥త్రి॥ఇది, అరుణే=ఎఱుపువస్తువునకును, సితే=తెలుపువస్తువునకును, పీతే=పచ్చనివస్తువునకును పేరు. Pale red; white; yellow.

(వ్రణకార్యప్య)రుష్కరః॥ ౩౮౪॥

Corrosive.

అరుష్కరః॥త్రి॥ఇది, వ్రణకార=వ్రణమును చేయుదానిపేరు. అపిశబ్దమువలన జీడిచెట్టునకు పేరయినపుడు॥పు॥. Semicarpus Anacardium.

జఠరః(కఠినేఽపిస్యాత్) The belly.

జఠరః॥త్రి॥ఇది,కఠినే=కఠినమయినవస్తువునకు పేరు. (అపి) కడుపునకు పేరగును॥పుం॥న॥. Hard.

(అధస్తాదపి) చాధరః॥ Worse; the lip.

అధరః॥,అధస్తాత్=దిగువనుండునవస్తువునకును, (అపి)॥త్రి॥హీనునికిని,॥పు॥పెదవికిని. Inferior; low.

(అనాకులేఽపి) త్వేకాగ్ర్యో Attentive.

ఏకాగ్ర్యః॥త్రి॥,అనాకులే=కలఁకలేనివానికని,(అపి)సావధానుఁడయినవానికని. Unperplexed.

వ్యగ్రో (వ్యాసక్తఆకులే)॥ ౩౮౫॥ Eagerly occupied.

వ్యగ్రః॥త్రి॥ ఇది, వ్యాసక్తే=ఒకదానియందు మనస్సుతగిలినవానికని,ఆకులే=వేగిరపడువానికని పేరు. Distracted, perplexed; frightened.

(ఉపర్యుదీచ్య శ్రేష్ఠే. ష్వ)ప్యుత్తర (స్స్యాత్) Excellent; an answer.

ఉత్తరః॥త్రి॥,ఉపరి=మీఁదికని,ఉదీచ్య=ఉత్తరపుదిక్కునుండుదానికని,శ్రేష్ఠేషు=శ్రేష్ఠునికి(అపి) ప్రత్యుత్తరమునకును. Superior, high; northern.

దనుత్తరః(ఏషాం విపర్యయే శ్రేష్ఠే) Excellent; silent, unable to answer.

అనుత్తరః॥త్రి॥, ఏషామ్=వీనియొక్క, విపర్యయే=వ్యత్యాసమునందు అనఁగా మీఁదుగానిదానికని,ఉత్తరపు దిక్కునుండని దానికని, శ్రేష్ఠము గానిదానికని, శ్రేష్ఠే=శ్రేష్ఠునికని; ప్రత్యుత్తరము లేనిదానికని పేరు. Inferior; southern; worse.

(దూరానాత్మోత్తమాః) పరాః॥ ౩౮౬॥ Pre-eminent.

పరః॥త్రి॥, దూరే=దవ్వయినదానికని, అనాత్మ=తనకన్యమయినదానికని, ఉత్తమాః=శ్రేష్ఠమయినదానికని పేరు. Distant; other.

(స్వాదుప్రియౌ తు) మధురౌ Pleasing.

మధురః॥త్రి॥,స్వాదు=తియ్యనివస్తువునకును ప్రియః=ఇష్టమయినవస్తువునకును పేరు. Sweet.

క్రూరౌ (కఠిననిర్దయౌ)। Pitiless.

క్రూరః॥త్రి॥ఇది, కఠిన=కఠినమయినదానికని, నిర్దయః=దయలేనివానికని పేరు. Hard; cruel.

ఉదారో (దాతృమహతోః) Great.

ఉదారః॥త్రి॥ఇది, దాతృ=దానముచేయువానికని, మహతోః=దొడ్డవానికని పేరు. Generous.

ఇతర (స్త్వన్యనీచయోః)॥ ౩౮౭॥

ఇతరః॥త్రి॥ఇది, అన్య=పరునికని, నీచయోః=నీచునికని పేరు. Other; low, vile.

(మన్దస్వచ్ఛన్దయోః)

స్వైరః॥త్రి॥,మన్ద=అలసునకును,స్వచ్ఛన్దయోః=

స్వైర Independent. స్వతంత్రునకును పేరు. Indolent; uncontrolled.

శుభ్ర(ముద్దీప్త శుక్ల యోః॥Splendid; white. శుభ్రమ్॥త్రి॥ ఇది,ఉద్దీప్త = మిక్కిలి ప్రకాశించు దానికిని,శుక్ల యోః= తెల్లనివస్తువునకును పేరు.

→॥ ఇతిరాన్తాః. ॥← రాన్తనానార్థక శబ్దములు ముగిసెను.

(చూడా కిరీటం కేశా శ్చ సంయతా) చూడాల య (స్త్రయః) ॥౩౮౮॥ చూడాలిః ॥స్త్రీ॥, చూడా = శిఖకును, కిరీటమ్ = కిరీటమునకును, సంయతాః=ముడిచిన, కేశాశ్చ= వెండ్రుకలకును పేరు. Lock of hair on the head; a diadem; hair tied on the head.

(ద్రుమ ప్రభేదే మాతఙ్గ కాణ్డ పుష్పాణి) పీలవః। arrow; flower. పీలుః॥పు॥ఇది, ద్రుమ ప్రభేద = గోఁగుచెట్టునకును, మాతఙ్గ=ఏనుఁగునకును, కాణ్డ=బాణమునకును,పుష్పాణి=పుష్పమునకును పేరు. An elephant.

(కృతాన్తానేహసోః) కాల ॥ కాలః॥పు॥ఇది, కృతాన్త=యమునికిని, అనేహసోః=కాలమునకును పేరు. Time; Yama.

(శ్చతుర్థేఽపి యుగే) కలిః॥ The fourth age. కలిః ॥పు॥ఇది, చతుర్థే యుగే = నాలవయుగమునకును,(అపి)కలహమునకును పేరు. Quarrel.

(న్యాత్కురఙ్గేఽపి) కమలః Lotus; water; కమలః॥పు॥, కురఙ్గే=ఇఱ్ఱికిని, (అపి)॥న॥ తామరపువ్వునకును, నీళ్లకును, ॥స్త్రీ॥లక్ష్మికిని పేరు. Deer.

(ప్రావారేఽపిచ) కమ్బలః। Chief of serpents. కమ్బలః॥పు॥ ఇది, ప్రావారే= ఉత్తరీయమునకును, (అపి) కంబళికిని, గంగడోలునకును, సర్వవిశేషమునకును పేరు. A blanket; dewlap.

(కరోపహార యోఃపుంసి) బలిః (ప్రాణ్యఙ్గ జే స్త్రియామ్)॥ ౩౯౦॥ A wrinkle; a giant. బలిః॥పు॥ కర = అప్పనమునకును, ఉపహార యోః=పూజోపకరణమునకును, ॥స్త్రీ॥ప్రాణ్యఙ్గజే= జంతువులయవయవములవలనఁబుట్టినట్టిదానికిని అనఁగా నెడలితఱులకును పేరు. బలిచక్రవర్తికిని పేరు. Tax; an oblation.

(స్థౌల్య సామర్థ్య సైన్యేషు)బలం (నా కాక సీరిణోః)। Balarama. బలమ్॥న॥ స్థౌల్య=బలియుటకును, సామర్థ్య= సత్తువకును, సైన్యేషు=సేనకును, ॥పు॥ కాక=కాకికిని, సీరిణోః=బలభద్రునికిని పేరు. Bulkiness; strength; army; a crow.

వాతూలః (పుంసివాత్యాయా మపివాతాసహేత్రిషు॥ Insane.

వాతూలః॥పు॥ వాత్యాయామ్=వాయుసమూహమునకును, ॥త్రి॥ వాతాసహే=గాలిసహింపనివానికిని: ఉన్మత్తునికిని పేరు. Whirl wind, gouty.

(భేద్యలిఙ్గశ్శఠే) వ్యాలః(పుంసి శ్వాపదసర్పయోః)॥

వ్యాలః॥ఇది, శఠే=దుష్టునికిని పేరయినపుడు॥త్రి॥, శ్వాపదః=పులికిని, సర్పయోః=పామునకును పేరయినపుడు॥పు॥. Wicked; a tiger; a serpent.

మలో౽(స్త్రీపాప విట్కిట్టాన్య) Filth; excretion; dregs; rust.

మలః॥న్న॥, పాప=పాపమునకును, విట్=విష్ఠకును, కిట్టాని=వసాశుక్లాది ద్వాదశవిధములయిన దేహమలములకును, చిట్టమునకును పేరు. Sin.

(స్త్రీ) శూలం (రుగాయుధమ్)॥ A weapon.

శూలమ్॥న్న॥ఇది, రుక్= శూలరోగమునకును, ఆయుధమ్=ఆయుధమునకును పేరు. Colic.

(శఙ్కావపిద్వయోః)కీలః A blow with the elbow.

కీలః॥ న్న॥, శఙ్కౌ=మేకునకును, (అపి)అగ్నిజ్వాలకును, ॥సీ॥మోచేతిపోట్లకును. A wedge; a flame.

(పాలిః(స్త్ర్యశ్ర్యఙ్కపఙ్క్తిషు)) A woman with a beard; a measure of capacity.

పాలిః॥సీ॥ ఇది, అశ్రి=అంచునకును, అఙ్క=చిహ్నమునకును [ప]ప్రదేశమునకును, పఙ్క్తిషు=పంక్తికిని, ఇదిగాక మీసాలుగల స్త్రీకిని, ప్రస్థమునకును పేరు. Edge; a mark; a row; the hip.

కలా(శిల్పే కాలభేదేఽప్య) A measure of time; a digit of the moon; skill; Interest on capital.

కలా॥సీ॥,శిల్పే=చిత్తరువు మొదలయినపనులయందలి నేర్పునకును, కాలభేదే=౩౦ రెప్పపాట్లుగల కాలమునకు, (అపి) చంద్రునిలో పదియారవపాలికిని, విద్యకును,వడ్డికిని,॥త్రి॥అవ్యక్తమధురధ్వనికిని. A mechanical art; a low and inarticulate tone.

లి (సఖ్యావళీ అపి)॥ A row; a bridge.

ఆలిః(ప)ఆలీ॥సీ॥, సఖీ=చెలికత్తెకును, ఆవలీ=పంక్తికిని,(అపి) కట్టకును పేరు. A companion.

(అబ్ధ్యమ్బువికృతౌ)వేలా(కాలమర్యాద యోరపి)॥ seashore; easy and sudden death.

వేలా॥సీ॥ఇది, అబ్ధ్యమ్బువికృతౌ=సముద్రజలవికారమందుఅనఁగా సముద్రము పొంగుటకును, కాల=కార్యోచితకాలమునకును,మర్యాదయోః=మర్యాదకును, (అపి) చెలియలికట్టకును, అనాయాసమరణమునకును పేరు. Tide; time; limit.

బహులాః (కృత్తికా గావ్యో) బహులే (గ్నౌ శితౌ త్రిషు)॥ 3౫౪॥
బహులాః॥సీ,బ॥ ఇది, కృత్తికాః = కృత్తికానక్షత్రమునకును, ॥సీ॥ గావః=గోవులకును, (చ) ఏలకులకును, ॥త్రి॥ నల్లనివస్తువునకును, ॥పు॥ అగ్నికిని, కృష్ణపక్షమునకును పేరు. The pleiades, black; fire; cardamom; the dark fortnight; a cow.

లీలా (విలాసక్రియయోః)
లీలా॥సీ॥ఇది,విలాస=స్త్రీలశృంగార చేష్టకును, క్రియయోః=క్రియకును పేరు. Sport; gesture.

ఉపలా (శర్కరాచ)॥
ఉపలా॥ సీ॥ శర్కరాచ = మొరపమంటికిని, చక్కెరకును, (అపి) ॥పు॥ రత్నమునకును, రాతికిని పేరు. Stony nodule; sugar; a gem; a stone.

(శోణితేఽమ్భసి) కీలాలం
కీలాలమ్॥న॥ఇది, శోణితే=నెత్తురుటికిని, అమ్భసి=నీళ్లకును పేరు. Blood; water.

మూలం (మాద్యే శిఫాభయోః)॥ 3౫౫॥
మూలమ్॥న॥ఇది, ఆద్యే=మొదటికిని,శిఫా=ఊడకును, భయోః=మూలనక్షత్రమునకును పేరు. Origin; root; an asterism.

జాలం (సమూహ ఆనాయో గవాక్ష క్షారకా నపి)।
Trichosanthes dioica; magic.
జాలమ్॥న॥, సమూహః=సమూహమునకును, ఆనాయః=వలకును, గవాక్ష= కిటికికిని, క్షారకాః= పసరుమొగ్గకును,(అపి) గారిడివిద్యకును, డమ్బమునకును, జాలీ॥ సీ॥పొట్లచెట్టునకును. A multitude; a net; a window; an unblown flower; pride.

శీలం (స్వభావే సద్వృత్తే) Good conduct.
శీలమ్॥న॥,స్వభావే=స్వభావమునకును,సద్వృత్తే = మంచినడతకును పేరు. Disposition.

(సస్యే హేతుకృతే) ఫలమ్॥ 3౫౬॥
Edge of a weapon.
ఫలమ్॥న॥ఇది, సస్యే = పైరునకును, హేతుకృతే=ప్రయోజనమునకును; బాణాగ్రమునకును, డాలునకును పేరు. Fruit; result; shield.

(ఛదిర్నేత్రరుజోః క్లీబం సమూహే) పటలం (నవా)। Roof;
పటలమ్॥న॥ఛదిః=ఇంటికప్పునకును, నేత్రరుజోః=నేత్రరోగమునకును,॥స్న॥సమూహే=సమూహమునకును. Film over the eye; multitude.

(అధస్స్వరూపయో
తలమ్॥స్న॥, అధః=క్రిందికిని,స్వరూపయోః=

ర(స్త్రీ) తలం

Essential character.

(స్యాచ్చామిషే) పలమ్॥ ౩౫౭॥ a weight.

(ఔర్వానలేఽపి) పాతాలం infernal regions.

చేలం (వస్త్రేఽధమే త్రిషు)॥ Inferior.

కుకూలం (శఙ్కుభిః కీర్ణే శ్వభ్రే నా తుతుషానలే)॥ ౩౫౮॥

A fire made of chaff.

నిర్ణీతే) కేవల (మితి త్రిలిఙ్గం త్వేక కృత్స్నయోః)।

పర్యాప్తి క్షేమ పుణ్యేషు) కుశలం (శిక్షితే త్రిషు)॥ ౩౫౯॥

ప్రవాల(మఙ్కురేఽప్యస్త్రీ)

Neck of a lute.

(త్రిషు) స్థూలం (జడేఽపిచ)।

కరాలో (దన్తురే తుఙ్గే)

Uneven; having projecting teeth; terrible.

స్వరూపమునకును, ఇదిగాక హస్తకవచమునకును, అఱచేతికొట్టునకును పేరు. Bottom; a slap with the hand; leathern fence for the arm.

పలమ్॥న॥ఇది, ఆమిషే=మాంసమునకును, (చ) ౩౨౦ గురిగింజలయెత్తునకును పేరు. Flesh.

పాతాలమ్॥న॥, ఔర్వానలే = బడబాగ్నికిని, (అపి) నాగలోకమునకును పేరు. Submarine fire.

చేలమ్॥న॥, వస్త్రే=వస్త్రమునకును, ॥త్రి॥ అధమే=అధమమైనదానికిని పేరు. Clothes.

కుకూలమ్॥న॥, శఙ్కుభిః=మేకులచేత, కీర్ణే=నాటంబడిన, శ్వభ్రే=పల్లమునకు, అనఁగాఁ బసులనిమిత్తము మేకులునాటిన గుంటకును, ॥పు॥ కుమ్మునకును పేరు. A hole filled with stakes.

కేవలమ్॥న॥, నిర్ణీతే=నిర్ణయింపఁబడినదానికిని, (ఇతి) మూఁతమగునన్యయమని కొందఱు. ॥పు॥ ఏక=ఒకటికిని, కృత్స్నయోః=అంతటికిని పేరు. Absolute; alone; entire, all.

కుశలమ్॥న॥, పర్యాప్తి=సామర్థ్యమునకును, క్షేమ=శుభమునకును, పుణ్యేషు=పుణ్యమునకును, ॥త్రి॥ శిక్షితే = శిక్షింపఁబడిన వానికిని పేరు. Adequacy; welfare; virtue; well-versed.

ప్రవాలమ్॥పు॥, అఙ్కురే = మొలకకును, (అపి) చిగురునకును, వీణాదండమునకును, పగడమునకును పేరు. A shoot; tender leaf; coral.

స్థూలమ్॥త్రి॥, జడేచ=మందబుద్ధిగలవానికిని, (అపి) బలిసినవానికిని పేరు. Stupid; bulky.

కరాలః॥త్రి॥, దన్తురే=ఒత్తుబుట్టుకును[ప]మిట్ట పండ్లవానికిని, తుఙ్గే = పొడవైనదానికిని, వెఱపుఁబుట్టించుదానికిని పేరు. High.

(చారౌ దక్షేచ) పేశ లః॥ ౩౬౦॥ Soft.	పేశలః॥త్రి॥,చారౌ=మనోహరమయిన దానికిని, దక్షే=నేర్పరికిని పేరు. Beautiful; expert.
మూర్ఖేఽర్భకేఽపి) బాల(స్స్యాత్) Tail; young; hair.	బాలః॥త్రి॥, మూర్ఖే=మూర్ఖునికిని, అర్భకే=పిన్నవానికిని, (అపి) ॥న॥ కురువేరునకును, ॥పు॥ పుచ్ఛమునకును, కేశమునకును పేరు. Ignorant. Andropogon Schoenanthœus.
లోల (శ్చల సతృష్ణయోః)। Eager for.	లోలః॥త్రి॥ఇది, చలః=కదలుదానికిని, సతృష్ణయోః=ఆశగలదానికిని పేరు. Tremulous.
ఇతిల్లాన్తాః.	లాన్తనానార్థకశబ్దములు ముగిసెను.
దవదావౌ(వనారణ్యవహ్నీ) Forest.	దవః-దావః॥పు॥-అను,వనే= అడవికిని, అరణ్యవహ్నౌ=కారుచిచ్చునకును. Forest conflagration.
(జన్మహరౌ) భవౌ॥ ౩౬౧॥ Worldly life.	భవః॥పు॥,జన్మ=పుట్టుకకును, హరౌ=శివునికిని, మరియు సంసారమునకును పేరు. Birth; Siva.
(మన్త్రిసహాయ)స్సచివౌ A companion.	సచివః॥పు॥ఇది, మన్త్రి=మంత్రికిని,సహాయః=తోడై యుండువానికిని పేరు. A counsellor.
(పతి శాఖి నరా) ధవాః। Lythrum fruticosum.	ధవః॥పు॥ఇది, పతి=పెనిమిటికిని [ప] ఏలువానికిని, శాఖి=చండ్రచెట్టునకును,నరాః=మనుష్యునికిని పేరు. A husband; a master; a man.
అవయః (శైల మేషార్కాః) A sheep.	అవిః॥పు॥, శైలః=పర్వతమునకును, మేషః=గొఱ్ఱెకును,అర్కాః=సూర్యునికిని.A mountain; the sun.
(ఆజ్ఞాఽఽహ్వానాధ్వరా) హవాః॥ ౩౬౨॥	హవః॥పు॥ఇది, ఆజ్ఞా=ఆజ్ఞకును, ఆహ్వానః= పిలుచుటకును, అధ్వరాః=యజ్ఞమునకును పేరు. Command; call; sacrifice.
భావ (స్సత్తా స్వభావాభిప్రాయ చేష్టాఽఽత్మ జన్మసు)। Birth; emotion; purport; abstract idea; soul.	భావః॥పు॥,సత్తా= ద్రవ్యాదులకలిమికిని, స్వభావః=స్వభావమునకును, అభిప్రాయ = అభిప్రాయమునకును, చేష్టా=ధాతువాచ్యక్రియకును,ఆత్మ=ఆత్మకును, జన్మ=పుట్టుకకును,మరియు మనోవికారమునకును, శబ్దప్రవృత్తినిమిత్తమునకును పేరు. State of being; disposition; intention; gesture.

(స్యాదుత్పాదేఫలేపుష్పే) ప్రసవో (గర్భమోచనే)॥ blossom;

ప్రసవః॥పు॥,ఉత్పాదే=పుట్టుకకును, ఫలే=ఫలమునకును, పుష్పే=పుష్పమునకును, గర్భమోచనే=ప్రసూతికిని. Production; fruit; bringing forth.

(అవిశ్వాసేఽపహ్నవేఽపి నికృతావపి)నిహ్నవః।

నిహ్నవః॥పు॥ ఇది, అవిశ్వాసే=అవిశ్వాసమునకును, అపహ్నవే=దాఁచుటకును, నికృతౌ=తిరస్కరించుటకును, (అపి) కపటమునకును పేరు. Distrust; concealment; denial; wickedness.

(ఉత్సేకామర్షయో రిచ్ఛాప్రసవే మహే) ఉత్సవః॥ ౩౬౪॥

ఉత్సవః॥పు॥ఇది, ఉత్సేకే=ఉప్పొంగుటకును, అమర్షయోః=కోపమునకును, ఇచ్ఛాప్రసవే= ఇచ్ఛపుట్టుటకును, మహే= పండుగకును పేరు. Elevation; impatience;rising of a wish; festival.

అనుభావః (ప్రభావే చ సతాంచ మతినిశ్చయే)। Firm opinion; indication.

అనుభావః॥పు॥ ఇది, ప్రభావే=ప్రభావమునకును, సతామ్=పెద్దలయొక్క, మతినిశ్చయే= బుద్ధినిశ్చయమునకును, (చ) సాత్త్వికాదిభావమునుగుఱుతించిన భ్రూవిక్షేపాదులకును పేరు. Dignity.

(స్యాజ్జన్మహేతుః)ప్రభవః(స్థానంచాద్యోపలబ్ధయే)॥ ౩౬౫॥ Source; strength.

ప్రభవః॥పు॥,జన్మహేతుః=జననమునకు కారణమయిన దానికిని, ఆద్యోపలబ్ధయే = మొదట ఎఱుంగుటకు, స్థానంచ = స్థానమయిన దానికిని, (చ) పరాక్రమమునకును పేరు.Generative cause. origin; place where a thing is first perceived;

(శూద్రాయాం విప్రతనయే శస్త్రే) పారశవః(పుమాన్)॥

పారశవః॥పు॥ఇది, శూద్రాయాంవిప్రతనయే=శూద్రస్త్రీయందు బ్రాహ్మణునివలనఁబుట్టినకుమారునికిని, శస్త్రే=ఆయుధమునకును పేరు. A son born in adultery; battle-axe.

ధ్రువో (భభేదే క్లీబే తు నిశ్చితే శాశ్వతే త్రిషు)।

ధ్రువః॥పు॥,భభేదే=ధ్రువనక్షత్రమునకును,॥న॥ నిశ్చితే = నిశ్చయింపఁబడిన దానికిని, ॥త్రి॥శాశ్వతే=నిత్యమయిన దానికిని పేరు. The polar star; certainty; perpetual; immovable.

స్వో (జ్ఞాతావాత్మని

స్వః॥పు॥,జ్ఞాతౌ=జ్ఞాతికిని,॥న॥ఆత్మని=ఆత్మకును,

స్వం త్రిష్వాత్మీయే స్వోఽస్త్రియాం ధనే)॥ ॥త్రి॥ఆత్మీయే=తనసంబంధమైనదానికిని,॥పు॥ధనమునకును. A kinsman; the soul; own; wealth.

(స్త్రీకటీవస్త్రబన్ధేఽపి) నీవీ (పరిపణేఽపిచ)। The knot of a woman's wearing garment. నీవీ॥సీ॥, ఇది, స్త్రీకటీవస్త్రబన్ధే=స్త్రీలకటిప్రదేశమందలి పోఁకముడికిని, పరిపణేచ= మొదటిసొమ్మునకును, (అపి) పందెముగట్టిన ద్రవ్యమునకును పేరు. A stake at play; principal.

శివా(గౌరీఫేరవయోః) A jackal; Siva; myrobalan; auspiciousness. శివా॥సీ॥ఇది, గౌరీ=గౌరీదేవికిని, ఫేరవయోః=నక్కకును పేరు. మరియు కరకచెట్టునకును,ఉసిరికచెట్టునకును పేరయినపుడు॥సీ॥, శివునికి పేరయినపుడు॥పు॥,శుభమునకుపేరయినపుడు॥న॥.Gauri.

ద్వన్ద్వం (కలహాయుగ్మయోః)॥ ౨౨౭॥ Union of the sexes. ద్వన్ద్వమ్॥న॥ ఇది, కలహ= యుద్ధమునకును, యుగ్మయోః=రెంటికిని పేరు. మరియు మిథునమునకును, రహస్యమునకును పేరు. Quarrel; a pair.

(ద్రవ్యాసు వ్యవసాయేషు)సత్త్వ (మస్త్రీతు జన్తుషు)। సత్త్వమ్॥న॥, ద్రవ్య=పృథివ్యాదిద్రవ్యములకును, అసు=ప్రాణమునకును, వ్యవసాయేషు = ఉద్యోగమునకును, ॥పు॥జన్తుషు = జంతువునకును పేరు. Substance; breath; an animal; vigour.

క్లీబం(నపుంసకంషణ్ఢే వాచ్యలిఙ్గమవిక్రమే) ॥ ౨౨౮॥ క్లీబమ్॥ఇది, షణ్ఢే=నపుంసకునికి పేరయినపుడు॥న॥, అవిక్రమే=పరాక్రమహీనునికి పేరయినపుడు ॥త్రి॥. A eunuch; weak; neuter gender.

ఇతివాన్తాః.

వాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

(ద్వౌ) విశౌ వైశ్యమనుజౌ) A man. విట్॥శ్,పు॥,వైశ్య=వైశ్యునికిని,మనుజౌ=మనుష్యునికిని. A man of the commercial tribe.

(ద్వౌచారాభిమరౌ) స్పశౌ । Conflict with a dangerous animal. స్పశః॥పు॥,చార=వేగులవానికిని, అభిమరౌ=యుద్ధమునకును, [ప] పులితోఁగాని ఏనుఁగుతోఁగాని పోట్లాడువానికిని పేరు. A spy; war.

(ద్వౌ)రాశీ (పుఞ్జమేషాద్యౌ) A heap. రాశిః॥పు॥,పుఞ్జ=ప్రోగునకును. మేషాద్యౌ=మేషాదిరాసులకును పేరు. A sign of the zodiac.

(ద్వౌ) వంశౌ (కులమ వంశః॥ పు॥, కుల=కులమునకును, మస్కరౌ=

స్కరౌ॥ ౩౬౯ ॥
(రహఃప్రకాశౌ) వీకా
శౌ Display.
నిర్వేశో (భృతిభోగ
యోః)।
(కృతాన్తేపుంసి) కీనా
శః (క్షుద్రకర్షకయో
స్త్రిషు) ॥ ౩౭౦॥
(పదే లక్ష్యే నిమిత్తే)
ఽపదేశ A butt; a
cause; fame; pretext.
(స్యా) త్కుశ(మ
ప్సుచ)।
దశా(ఽవస్థాఽనేకవి
ధాఽప్యా) Edge of
cloth; age; wick.
శా(తృష్ణాఽపిచాయ
తా)॥౩౭౧॥ quarter.
వశా(స్త్రీకరిణీవన్ధ్యా)
A barren cow;
dependent.
దృగ్ (జ్ఞానేజ్ఞాతరి త్రి
షు)।
An eye; sight.
(స్యా)త్కర్కశ(స్సా
హసికః కఠో రామసృ
ణావపి) ॥ ౩౭౨॥

వెదురునకును పేరు. Family; a bamboo.

వీకాశః॥పు॥, రహః = ఏకాంతస్థలమునకును, ప్రకాశౌ=స్ఫుటమైనదానికిని పేరు. Solitude.

నిర్వేశః॥పు॥, భృతి=కూలికిని, భోగయోః = భోగమునకును పేరు. Wages; enjoyment..

కీనాశః॥పు॥, కృతాన్తే=యమునికిని, ॥త్రి॥క్షుద్ర=దరిద్రునికిని, కర్షకయోః=దున్నువానికిని పేరు. Yama; niggardly; cultivator.

అపదేశః॥పు॥, పదే=స్థానమునకును, లక్ష్యే=వ్యాజమునకును [ప] గుఱికిని, నిమిత్తే=నిమిత్తమునకును, మరియుప్రసిద్ధికిని పేరు. A place.

కుశమ్॥న॥ ఇది, అప్సు = నీళ్ళకు పేరు. (చ) దర్భకును పేరు. Water; sacrificial grass.

దశా॥స్త్రీ॥, అనేకవిధా = అనేకవిధములయిన, అవస్థా=అవస్థలు అనఁగా బాల్యము మొదలయిన యవస్థలకును, (అపి) వత్తికిని, కోకబద్దకును పేరు.

ఆశా॥స్త్రీ॥, ఆయతా=అధికమయిన, తృష్ణా= అపేక్షకును, (అపి) దిక్కునకును పేరు. Desire.

వశా॥స్త్రీ॥, స్త్రీ=స్త్రీకిని,కరిణీ=ఆఁడుఏనుఁగునకును, వన్ధ్యా = గొడ్డుటావునకును, ॥త్రి॥ అధీనమైనదానికిని పేరు. A woman; a female elephant.

దృక్॥శ్,స్త్రీ॥,జ్ఞానే=జ్ఞానమునకును,॥త్రి॥జ్ఞాతరి= ఎఱుఁగువానికిని, మఱియు నేత్రమునకును, చూపునకును పేరైనపుడు॥స్త్రీ॥,చూచువానికి పేరైనపుడు॥త్రి॥.Knowledge; one who knows or sees;

కర్కశః॥త్రి॥, సాహసిక=సాహసమునుగలవానికిని, కఠోర=గట్టియైనదానికిని,అమసృణౌ=పరుసనిదానికిని, (అపి) దయలేనివానికిని పేరు. Violent; hard; intangible; unmerciful.

ప్రకాశో(ఽతిప్రసిద్ధే ఽపి) Light.

ప్రకాశః॥త్రి,॥ అతిప్రసిద్ధే= మిక్కిలి ప్రసిద్ధమయినదానికిని,(అపి)॥పు॥ ఎండకును పేరు. Famous.

(శిశావజ్ఞేఽపి) బాలిశః। Ignorant.

బాలిశః॥త్రి॥,శిశౌ=పిన్నవానికిని, అజ్ఞే= ఎఱుకలేనివానికిని, (అపి)మూర్ఖునికిని పేరు. Young.

(నృశంసఖడ్గౌ)నిస్త్రింశౌ

నిస్త్రింశః॥త్రి॥, నృశంస = హింసించువానికిని, ॥పు॥ ఖడ్గే=కత్తికిని పేరు. Cruel; a sword.

పాశో (బన్ధన శస్త్రయోః)॥ 323॥

పాశః॥పు॥, బంధన=త్రాటికిని, శస్త్రయోః=ఆయుధమునకును పేరు. A rope; a weapon.

కోశో(ఽస్త్రీ కుడ్మలే ఖడ్గపిధానేఽర్థౌఘదివ్యయోః) ॥ Ordeal; lexicon; an oath.

కోశః॥ ప్న॥, కుడ్మలే= మొగ్గకును, ఖడ్గపిధానే =కత్తియొఱకును, అర్థౌఘ=ధనముయొక్క సమూహమునకును, దివ్యయోః= దివ్యప్రమాణభేదమునకును పేరు. A bud; scabbard; treasure.

॥ ఇతి శాన్తాః ॥

శాన్త నానార్థకశబ్దములు ముగిసెను.

(సురమత్స్యౌ)వనిమిషౌ

అనిమిషః॥పు॥, సుర= దేవతలకును,మత్స్యౌ= మత్స్యమునకును పేరు, A god; a fish.

పురుషా(వాత్మమానవౌ)।

పురుషః॥పు॥, ఆత్మ=ఆత్మకును, మానవౌ=మనుష్యునికిని పేరు. The soul; a man.

(కాకమత్స్యాత్ఖగౌ) ధ్వాఙ్క్షౌ

ధ్వాఙ్క్షః॥పు॥, కాక = కాకికిని, మత్స్యాత్= మత్స్యములనుదిను,ఖగౌ=కొక్కెరపక్షికిని పేరు. A crow; any bird which preys on fish.

కక్షౌ(చ తృణవీరుధౌ)॥ The arm-pit; a forest of dead trees; sin. 324॥

కక్షః॥పు॥, తృణ=కసవునకును, వీరుధౌ=తీఁగెపొదకును, (చ) చంకకును,ఎండినయడవికిని, ॥న॥ పాపమునకును పేరు. Grass; a climbing plant.

అభీషుః (ప్రగ్రహే రశ్మౌ)

అభీషుః ॥పు॥, ప్రగ్రహే=పగ్గమునకును,రశ్మౌ= కిరణమునకును పేరు. A rein; a ray of light.

ప్రైషః (ప్రేషణ మర్దనే)। paining.

ప్రైషః॥పు॥, ప్రేషణ=అంపుటకును, మర్దనే= పీడించుటకును పేరు. Despatch; fatigue.

పక్ష(స్సహాయేఽప్యు)

పక్షః॥పు॥,సహాయే=సహాయమునకును,(అపి) శుక్లకృష్ణపక్షములకును, ఱెక్కకును, పార్శ్వము

నకును పేరు. Partisan; fortnight; wing; side.

ష్ణీష (శ్శిరోవేష్ట కిరీటయోః)॥ ౩౭౫॥

ఉష్ణీషః॥పు॥, శిరోవేష్టే=తలకుచుట్టెడు పాగా మొదలయినవానికిని, కిరీటయోః=కిరీటమునకును పేరు. A turban; a diadem.

శుక్రలే మూషికే శ్రేష్ఠే సుకృతే వృషభే)వృషః।
A bull.

వృషః॥పు॥, శుక్రలే = వీర్యవృద్ధిగలవానికిని, మూషికే=ఎలుకకును, శ్రేష్ఠే=శ్రేష్ఠునికిని, సుకృతే=పుణ్యమునకును, వృషభే = వృషభమునకును పేరు. Lustful; a rat; pre-eminent; virtue.

(ద్యూతేఽక్షే శారిఫలకేఽ)ప్యాకర్షోఽ

ఆకర్షః॥పు॥, ద్యూతే=జూదమునకును, అక్షే=పాచికలకును, శారిఫలకే=జూదమాడు పలకకును, (అపి) ఆకర్షించుటకును పేరు. Gaming with dice; a die; a board for playing; attraction.

థాక్ష (మిన్ద్రియే) ॥ ౩౭౬॥ (నా ద్యూతాఙ్గే కర్ష చక్రే వ్యవహారే కలిద్రుమే)।
The belleric myrobalan.

అక్షమ్॥న॥, ఇన్ద్రియే = ఇంద్రియమునకును, ॥పు॥ ద్యూతాఙ్గే=పాచికలకును, కర్షే=ఎనుబదిగురిగింజలయెత్తుగలదానికిని, చక్రే=బండికంటికిని, వ్యవహారే= వ్యవహారమునకును, కలిద్రుమే=తాండ్రచెట్టునకును పేరు. An organ of sense; a die; a measure; a wheel; a lawsuit.

కర్షూ (ర్వార్తాకరీషాగ్ని)కర్షూ(కుల్యాభిధాయినీ)॥ ౩౭౭॥

కర్షూః॥పు॥, వార్తా=కృషికిని, కరీషాగ్నిః=పిడకనిప్పునకును, ॥స్త్రీ॥ కుల్యాభిధాయినీ=నదికిని పేరు. Agriculture; fire with cowdung; a river.

(పుంభావే తత్క్రియాయాం చ) పౌరుషం

పౌరుషమ్॥న॥, పుంభావే=మగతనమునకును, తత్క్రియాయామ్=పురుషుఁడు చేయుపనికిని, (చ) మానిసిచే యెత్తుపొడవునకును పేరు. Virility; manly act; the height of a man's stature.

విష (మప్సు చ)।

విషమ్॥న॥, అప్సు=నీళ్లకును, చకారమువలన విషమునకును పేరు. Water; poison.

(ఉపదానే) ఽప్యామిషం (స్యా) Offering.

ఆమిషమ్॥న్న॥, ఉపదానే=కానుకకును,(అపి) మాంసమునకును పేరు. A bribe; flesh.

(దపరాధేఽపి) కిల్బిషమ్॥ ౩౭౯॥	కిల్బిషమ్॥న॥, అపరాధే=అపరాధమునకును, (అపి) పాపమునకును పేరు. An offence; sin.
(స్యాద్వృష్టౌ లోకధాత్వంశే వత్సరే) వర్ష (మస్త్రియామ్)। Rain;a country;a year.	వర్షమ్॥న్న॥, వృష్టౌ=వానకును, లోకధాత్వంశే=భారతవర్షము మొదలయిన భూఖండములకును, వత్సరే=సంవత్సరమునకును పేరు. 'లోకధాత్వంశే, అను పాఠమునను నిదియ యర్థము.
ప్రేక్షా (నృత్తేక్షణం ప్రజ్ఞా)Dancing; view.	ప్రేక్షా॥సీ॥,నృత్త=నాట్యమునకును, ఈక్షణ=చూచుటకును, ప్రజ్ఞా=బుద్ధికిని పేరు. Intellect.
భిక్షా (సేవాఽర్థనా భృతిః)॥ Begging.	భిక్షా॥సీ॥,సేవా=సేవించుటకును,అర్థనా=అడుగుటకును, భృతిః=కూలికిని పేరు. Service; wages.
త్విట్ (శోభాఽపి)	త్విట్॥ష్,సీ॥ఇది, శోభా=కాంతికిని, (అపి) దీప్తికిని పేరు. Splendour; a ray of light.
(త్రిషు పరే)	తక్కినషాంతములన్నియు॥త్రి॥
న్యక్షం (కార్త్స్న్యే నికృష్టయోః)।	న్యక్షమ్॥త్రి॥,కార్త్స్న్యే=అంతయుననుటకును, నికృష్టయోః=అధమునకును. Entire; inferior.
(ప్రత్యక్షేఽధికృతేఽ) ధ్యక్షో Superintendent.	అధ్యక్షః॥త్రి॥, ప్రత్యక్షే = సాక్షాత్తుగా నెఱుంగంబడుదానికిని, అధికృతే = గ్రామాదులకు నధికారియైన వానికిని పేరు. Preceptible.
రూక్ష (స్త్వప్రేమ్ణ్యచిక్కణే)॥౩౮౦॥ rough	రూక్షః॥త్రి॥, అప్రేమ్ణి = ప్రేమలేనిదానికిని, అచిక్కణే=పసునని దానికిని పేరు. Unfriendly.
॥ఇతిషాన్తాః.॥	షాన్తనానార్థక శబ్దములు ముగిసెను.
(రవిశ్వేతచ్ఛదౌ హంసౌ One free from malice; Vishnu; the soul; an ascetic; an unambitious king.	హంసః॥పు॥, రవి=సూర్యునికిని, శ్వేతచ్ఛదౌ=హంసకును పేరు. మఱియులోభములేని రాజునకును, విష్ణువునకును, అంతరాత్మకును,మత్సరములేనివానికిని, ఉత్తమసన్న్యాసికిని, ఉత్తరపదమయినపుడు శ్రేష్ఠునికిని పేరు. The sun; swan.
(సూర్యవహ్నీ) విభావసూ।	విభావసుః॥పు॥,సూర్య=సూర్యునికిని, వహ్నీ=అగ్నికిని పేరు. The sun; fire.
వత్సౌ (తర్ణక వర్షౌ	వత్సః॥పు॥, తర్ణక=దూడకును, వర్షౌ=సంవత్స

ద్యాః)

రమునకును పేరు. A calf; a year.

(సారఙ్గాశ్చ) దివౌకసః॥ a god; a bird.

దివౌకాః॥స, పు॥, సారఙ్గాః = చాతకపక్షులకును, (చ) దేవతలకును, పక్షికిని పేరు. Cuculus.

(శృఙ్గారాదౌ విషే వీర్యే గుణే రాగే ద్రవే) రసః॥ Poison; water; virility; quicksilver; zeal; liquid; sentiment.

రసః॥ పు॥, శృఙ్గారాదౌ=శృంగారాదిరసములకును, విషే=విషమునకును, నీళ్లకును, వీర్యే = బలమునకును, పాదరసమునకును, గుణే = మధురాదిషడ్రసములకును, రాగే=అనురాగమునకును, ద్రవే=ఆర్ద్రమైన దానికిని, పుల్లనీళ్లకును పేరు. Taste;

(పుంస్యు) త్తంసావతంసౌ (ద్వౌ కర్ణపూరేఽపి శేఖరే)॥ ౩౮౨॥

ఉత్తంసః - అవతంసః॥ పు॥ ఈ ౨ను. కర్ణపూరే = చెవులఁబెట్టుపువ్వులు సొమ్ములు మొదలయిన వానికిని, శేఖరే = కిరీటాది శిరోభూషణమునకును పేరు. An ear-ring; a crest.

(దేవభేదేఽనలే రశ్మౌ) వసూ(రత్నే ధనే) వసు। Wealth.

వసుః ॥ పు ॥, దేవభేదే = అష్టవసువులకును, అనలే = అగ్నికిని, రశ్మౌ = కిరణమునకును, ॥ న ॥ రత్నే=రత్నమునకును, ధనే=ధనమునకును పేరు. A class of deities; fire; a ray of light; a gem;

(విష్ణౌ చ) వేధాః Brahma; intelligent.

వేధాః ॥స, పు॥ ఇది, విష్ణౌ=విష్ణువునకును, (చ) బ్రహ్మకును, విద్వాంసునికిని పేరు. Vishnu.

(స్త్రీ) త్వాశీ (ర్హితాఽశంసాఽహిదంష్ట్రయోః)॥ Benediction.

ఆశీః॥ స, స్త్రీ॥ ఇది, హితాఽశంసా = హితమయినవస్తువు కావలెననుటకును, అహిదంష్ట్రయోః= పాముకోఱకును పేరు. Fang of a serpent.

లాలసే (ప్రార్థనౌత్సుక్యే) Eagerness. Taking pleasure in.

లాలసః ॥ పు॥, ప్రార్థన = వేఁడుకోలునకును, ఔత్సుక్యే = ఇష్టవస్తువెప్పుడు కలుగునను రాగవిశేషమునకును,॥ త్రి ॥విషయాసక్తునికిని, Request.

హింసా (చౌర్యాదికర్మ చ)। slaughter.

హింసా॥స్త్రీ॥ ఇది, చౌర్యాదికర్మ=దొంగతనము కొట్టుట కట్టుట మొదలయినదానికిని, (చ) చంపుటకును పేరు. Mischief, as robbery &c.

ప్రసూ (రశ్వాపి) A mother.

ప్రసూః॥ స్త్రీ॥ ఇది, అశ్వా = ఆఁడుగుఱ్ఱమునకును, అపిశబ్దమువలన తల్లికిని పేరు. A mare.

(భూద్యావౌ) రోదస్యౌ
రోదస్యౌ చ తే)॥ ౩౦౪॥

రోదసీ॥ సీ॥ ఇది, భూ = భూమికిని, ద్యావౌ = ఆకాశమునకును పేరు. The earth; the sky.

రోదః॥స్,న॥ ఇది, తే= ఆభూమికిని, ఆయాకాశమునకును పేరు. The earth and sky.

(జ్వాలాభాసోర్న పుం) స్యర్చి

అర్చిః॥స్, స్త్రీ॥ ఇది, జ్వాలా=మంటకును, భాసోః=కాంతికిని పేరు. Flame; light.

ర్జ్యోతి(ర్భ ద్యోత దృష్టిషు)। A star; light; pupil of the eye.

జ్యోతిః॥స్, న॥ ఇది, భ = నక్షత్రమునకును, ద్యోత = తేజస్సునకును, దృష్టిషు = దృష్టికిని పేరు. ॥పు॥సూర్యునికిని, అగ్నికిని పేరు. The sun; fire.

(పాపాపరాధయోః) రాగః　Sin.

ఆగః॥స్,న॥ఇది, పాప=పాపమునకును, అపరాధయోః=అపరాధమునకును పేరు. An offence.

(ఖగబాల్యాదినో) ర్వయః॥ ౩౦౫॥　A bird.

వయః॥స్, న॥, ఖగ=పక్షికిని, బాల్యాదినోః=బాల్య యౌవనాది వయస్సులకును పేరు. Age.

(తేజఃపురీషయోః) ర్వర్చః

వర్చః॥స్,న॥, తేజః = తేజస్సునకును, పురీషయోః=విష్ఠకును పేరు. Splendour; ordure.

మహః (స్మూత్సవ తేజసోః)।

మహః॥స్,న॥,ఉత్సవ=పండుగకును, తేజసోః=తేజస్సునకును పేరు. Festival; light.

రజో (గుణేఽపి స్త్రీపుష్పే)

Dust; pollen.

రజః॥స్,న॥, గుణే = రజోగుణమునకును, స్త్రీపుష్పే= స్త్రీలముట్టురక్తమునకును, (అపి) ధూళికిని పేరు. Quality of passion; woman's menses.

రాహౌ ధ్వాన్తే గుణే) తమః॥　౩౦౬॥

తమః॥స్, న॥, రాహౌ=రాహువునకును, ధ్వాన్తే=చీకటికిని, గుణే=తమోగుణమునకును పేరు. Moon's ascending node; darkness; illusion.

ఛన్దః (పద్యేఽభిలాషే చ)

Desire; uncontrolled conduct; the Veda.

ఛన్దః॥స్,న॥, పద్యే= గాయత్రి మొదలయిన ఛందస్సులకును, అభిలాషే = ఇచ్ఛకును, (చ) వేదమునకును పేరు. ఇచ్ఛకు పేరయినపుడు అకారాంత పుంలింగముంగలదు. Poetical metre.

తపః(కృచ్ఛ్రాది కర్మ చ)। the cold season;

తపః॥స్,న॥, కృచ్ఛ్రాది=కృచ్ఛ్రము మొదలుగాంగల, కర్మ=చాంద్రాయణము మొదలయిన

name of a month; austerity; virtue. — తపస్సునకును, (చ) ధర్మమునకును, ॥పు॥ శిశిర ఋతువునకును, మాఘ మాసమునకును పేరు.

సహో(బలం) సహో (మార్గో) winter. — సహః॥స,న॥, బలమ్=బలిమికిని,॥పు॥ మార్గః= మార్గశీర్ష మాసమునకును పేరు. Strength.

నభః(ఖం శ్రావణో) నభాః॥౩౦౨॥ a month. — నభః॥స,న॥, ఖమ్=ఆకాశమునకును, ॥పు॥ శ్రావణః=శ్రావణ మాసమునకును పేరు. The sky;

ఓక (సద్మాఽఽశ్రయ శ్చౌ)కాః A bird. — ఓకః॥స,న॥[స]॥అ,పు॥ సద్మ= ఇంటికిని, ఆశ్రయః= తావునకును, (స) పక్షికిని. A house; an asylum.

పయః (క్షీరం పయోఽమ్బు చ)। — పయః॥స,న॥, క్షీరమ్= పాలకును, అమ్బుచ= నీళ్లకును పేరు. Milk; water.

ఓజో (దీప్తౌ బలే) — ఓజః॥స, న॥, దీప్తౌ=తేజస్సునకును, బలే=బలిమికిని పేరు. Splendour; strength.

స్రోత (ఇన్ద్రియే నిమ్నగారయే)॥ ౩౦౩॥ — స్రోతః॥స,న॥, ఇన్ద్రియే=శ్రోత్రాదీంద్రియములకును, నిమ్నగారయే = నదీ వేగమునకును పేరు. Stream of a river; organ of sense.

తేజః(ప్రభావే దీప్తౌ చ బలే శుక్రేఽప్య) Semen virile. — తేజః॥స,న॥, ప్రభావే= ప్రభావమునకును, దీప్తౌ చ= కాంతికిని, బలే=బలిమికిని, శుక్రే= రేతస్సునకును, (అపి) తిరస్కారము నోర్వకుండుటకును పేరు. Dignity; splendour; strength; strength of character, not bearing insult with impunity.

(అత్ త్రిషు)। — ఇది మొదలు సాంతములన్నియు॥ త్రి॥ స్త్రీలింగవిషయమందు బీభత్స శబ్దముతప్ప కడమ శబ్దములు ఈకారాంతములౌను.

విద్వా(న్విదంశ్చ) learned. — విద్వాన్॥స,త్రి॥, విదన్=ఎఱుకగలవానికిని, (చ) ఆత్మజ్ఞునికిని, విద్వాంసునికిని పేరు. Intelligent; having a true knowledge of the soul.

బీభత్సో (హింస్రోఽప్య) Envious; Arjuna. (తిశయే త్వమీ)॥ — బీభత్సః॥త్రి॥, హింస్రః=చంపు స్వభావముగలవానికిని, (అపి)రోతగలదానికిని, అర్జునునికిని. Cruel; ముందరఁజెప్పంబడు జ్యాయశ్శబ్దము మొదల

లైనవి రను స్వార్థాతిశయమునందు వర్తించును.

(వృద్ధప్రశస్యయో) ర్జ్యాయాన్

జ్యాయాన్॥స, త్రి॥, వృద్ధ=మిక్కిలి వృద్ధునికిని, ప్రశస్యయోః=మిక్కిలి శ్రేష్ఠునికిని పేరు. Very old; very excellent.

కనీయాంస్తు (యువాల్పయోః)।

కనీయాన్॥స, త్రి॥, యువా=మిక్కిలి ప్రాయపువానికిని, అల్పయోః=మిక్కిలి యల్పునికిని పేరు. Very young; very small.

వరీయాం (స్తూరువరయో) Very excellent.

వరీయాన్॥స, త్రి॥, ఉరు=మిక్కిలి ఘనునికిని, వరయోః=మిక్కిలి శ్రేష్ఠునికిని పేరు. Very great.

స్సాధీయాన్ (సాధుబాఢయోః)॥ ౩౮౦॥

సాధీయాన్॥స, త్రి॥, ఇది, సాధు = మిక్కిలి మంచివానికిని, బాఢయోః = మిక్కిలి దృఢమైన వానికిని పేరు. Very right; very firm.

ఇతి సాన్తాః

సాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

(దలేఽపి) బర్హం A peacock's tail.

బర్హమ్॥న॥, దలే=ఆకునకును, (అపి)పరివారమునకును, నెమిలిపురికిని పేరు. A leaf; retinue.

(నిర్బన్ధోపరాగార్కాదయో) గ్రహాః।

గ్రహః॥పు॥, నిర్బన్ధ = ఆగ్రహమునకును, ఉపరాగ = చంద్రసూర్యగ్రహణములకును, అర్కాదయః = సూర్యుఁడు మొదలుగాఁగల నవగ్రహములకును పేరు. Seizure; an eclipse; a planet.

(ద్వారాపీడే క్వాథరసే) నిర్యూహో (నాగదన్తకే)॥ ౩౮౧॥ Extracted juice; a chaplet.

నిర్యూహః॥పు॥, ద్వారి=వాకిటికిని, ఆపీడే=సిగను జుట్టిన పూలదండకును, క్వాథరసే = కషాయమునకును, నాగదన్తకే=కొయ్యకు నాధారముగా గోడను నాటినకొయ్యకును, [వ] చిలుకుకొయ్యకును పేరు. A door; wood jutting out of a wall.

(తులాసూత్రేఽశ్వాదిరశ్మౌ) ప్రగ్రాహః ప్రగ్రహో(ఽపిచ)।

ప్రగ్రాహః-ప్రగ్రహః॥పు॥ ఈ-రెండు, తులాసూత్రే=త్రాసుకోల మొదలైనవానిత్రాటికిని, అశ్వాదిరశ్మౌ=గుఱ్ఱము మొదలుగాఁగలవాని గట్టుపగ్గము మొదలయినవానికిని పేళ్లు. The string suspending a balance; halter for horses.

(పత్నీ పరిజనాదానమూలశాపాః) పరిగ్రహాః॥ Acceptance; origin; root.

పరిగ్రహః॥పు॥, పత్నీ= పెండ్లమునకును, పరిజన=పరివారమునకును. ఆదాన = పుచ్చుకొనుటకును, మూల= మొదటికని, శాపః = శపథమునకును పేరు. A wife; family, dependent; oath.

(దారేష్వపి) గృహాః

గృహః॥ పు, నిత్యబ॥, దారేషు = పెండ్లమునకును,(అపి)॥న॥ ఇంటికిని పేరు. Wife; a house.

(శ్రోణ్యా మప్యా)రోహో(వరస్త్రియాః)। Ascent; rider of an elephant;length;height

ఆరోహః॥పు॥, వరస్త్రియాః = ఉత్తమ స్త్రీయొక్క, శ్రోణ్యామ్=పిఱుదునకును, (అపి) ఏనుగు మావటివానికని, ఎక్కుడుకును, నిడుపునకును, పొడవునకును పేరు. A woman's waist.

వ్యూహో (బృన్దే ప్య) Array of troops.

వ్యూహః॥పు॥, బృన్దే=సమూహమునకును, (అపి) పౌజుబారు తీర్చుటకును, మిక్కిలితర్కమునకును, రచనకును పేరు. Multitude; fabrication; reasoning.

అహి (ర్వృత్రే ప్య)

అహిః॥పు॥, వృత్రే = వృత్రాసురునికని, (అపి) పామునకును పేరు. A demon; A serpent.

(అగ్నీన్ద్వర్కాః) స్తమోపహాః॥ 3౬3॥

తమోపహః॥పు॥, అగ్ని=అగ్నికని, ఇన్దు = చంద్రునికని, అర్కః = సూర్యునికని పేరు. Fire; the moon; the sun.

(పరిచ్ఛదే నృపార్హేర్థే) పరిబర్హో Insignia of royalty.

పరిబర్హః॥పు॥, పరిచ్ఛదే = పరివారమునకును, నృపార్హే = రాజునకు యోగ్యమయిన, అర్థే=ఛత్ర చామరాదివస్తువునకును పేరు. Retinue.

ఇతి హాన్తాః.

హాన్తనానార్థకశబ్దములు ముగిసెను.

(అవ్యయాఃపరే)। The following are indeclinable.

ఇదిమొదలు లింగాది సంగ్రహవర్గ మనుకం జెప్పంగలశబ్దము లవ్యయంబులు. అందులో నానార్థావ్యయంబులు మునుముందుం జెప్పి వెనుక నేకార్థకావ్యయంబులు చెప్పంబడుచున్నవి.

ఇతినానార్థవర్గః.

{ అనేకములైన యర్థములుగల పద సమూహము ముగిసెను. }

ఆఙ్ (ఈషదర్థేఽభివ్యాప్తౌ సీమార్థే ధాతుయోగజే)॥ 3౯-౮॥

టీ.-ఆఙ్॥అ॥ ఇది, ఈషదర్థే=ఇంచుక యనునర్థమునందును,॥ఉ॥ఆపాణ్డురీభూతముఖచ్ఛవీనామ్; అభివ్యాప్తౌ=ఒక క్రియకు మేరను జెప్పునపుడు దానితో గూడ ననునర్థమునందును, ॥ఉ॥ఆకుమారంయశఃపాణినేః; సీమార్థే=ఒక క్రియకు మేరను జెప్పునపుడు అందాఁక అనునర్థమునందును,॥ఉ॥ఓడకాన్తంప్రియం పాన్థమనువ్రజేత్; ధాతుయోగజే=క్రియయొక్క సంబంధమువలనఁ బుట్టుదానియందు అనఁగా క్రియాయోగమువలనఁ బుట్టినక్రియార్థద్యోతకత్వమునందును వర్తించును,॥ఉ॥ఆహరతి. A little; up to; including; down to.

మూ॥ ఆ(ప్రగృహ్యః స్మృతౌ వాక్యే)

టీ.-ఆ॥అ॥ ఇది,స్మృతౌ=తలంపునందును,॥ఉ॥ఆఏవంకిలతత్; వాక్యే=వాక్యపూరణమునందును వర్తించును,॥ఉ॥ఆఏవంనుమన్యసే;ఆఅద్యస్వాద్వష్టభోజనం లబ్ధమితి; ప్రగృహ్యః=దీనికి ప్రగృహ్యమన్నందున సంధిలేదు. Oh (remembering); expletive.

ప్యాః(కోపేతాప పీడయోః)।

టీ.-ఆః॥అ॥ ఇది, కోప=కోపమునందును,॥ఉ॥ఆఃరత్ క్షిప్త; తాప=తాపమునందును,॥ఉ॥ఆఃక్వాసి ప్రియే; పీడయోః=పీడయందును వర్తించును, ఉ॥ విద్యాంమాతరమాఃప్రదర్శ్యస్పృపశూన్ భక్షుస్వ; ఆఃకష్టంపర్వర్తే. Alas (sorrowfully, angrily, painfully).

(పాప కుత్సేషదర్థే) కు

టీ.=కు॥అ॥ఇద, పాప=పాపమునందును,॥ఉ॥ త్యజేత్కుజనసంగతిమ్;కుత్సా=నిందయందును,॥ఉ॥కుభోజనమ్; ఈషదర్థే=ఇంచుకయనునర్థమునందును వర్తించును,॥ఉ॥ కవూష్ణమ్; కోష్ణమ్. Sinful; bad; a little.

ధిఙ్(నిర్భర్త్సన నిన్దయోః)॥ 3౯-౫॥

టీ.-ధిక్॥అ॥ ఇది, నిర్భర్త్సన=అదలించుటయందును,॥ఉ॥ ధిక్గ్రామం నిష్ఠురాలాపమ్;నిన్దయోః=నిందయందునువర్తించును, ॥ఉ॥ధిగిమాం దేహభృతామసారతామ్. Fy! (menacingly, reproachfully.)

మూ॥చా (న్వాచయ సమాహారేతరేతర సముచ్చయే)।

టీ. చ॥అ॥ఇది,అన్వాచయ = రెండుక్రియలలో నొకటిప్రధానమైయొ

కటియప్రధానమైయుండుటయను నన్వాచయమునందును,॥ఉ॥ భిక్షామట గాంచానయ; సమాహారే=ఒక క్రియతో ననయవవస్తువులకు ప్రాధాన్యము లేక సముదాయమే ప్రధానమయియుండుటయను సమాహారమునందును,॥ఉ॥ ఛత్త్రోపానహమ్; అశ్వబలీవర్దమ్; ఇతరేతర=పరస్పరసాపేక్షములయిన యనయవవస్తువులకు నొక క్రియతో సంబంధముగలుగుట యను నితరేతరయోగమునందును, ॥ఉ॥ దేవదత్తయజ్ఞదత్తాభ్యామిదం కార్యమ్; సముచ్చయే=పరస్పరనిరపేక్షములయిన యనయవవస్తువులకు నొక క్రియతో సంబంధముగలుగుటయను సముచ్చయమునందును వర్తించును, ॥ఉ॥ రాజ్ఞో గౌరశ్వః పురుషశ్చ. పాదపూరణపక్షాంతరహేతునిశ్చయములయందును వర్తించును. Moreover; and; mutually; also.

స్వస్త్యా (శీః క్షేమపుణ్యాదౌ)

టీ.-స్వస్తి॥అ॥ఇది, ఆశీః=ఆశీర్వాదమునందును, ॥ఉ॥స్వస్తి తేఽస్తులతాయూనమహావృక్ష; క్షేమ=నిరుపద్రవమునందును,॥ఉ॥స్వస్తి ప్రజాభ్యః; భూతానుకమ్పాతప చేదియంగా లేకాథనేత్స్వస్తిమతీత్వద్గస్తే; పుణ్యా = పుణ్యమునందును, ॥ఉ॥ స్వస్తిమాన్ స్వర్గమశ్నుతే; ఆదిశబ్దమువలన శుభాదులయందును వర్తించును,॥ఉ॥ప్రాస్థానికం స్వస్త్యయనం ప్రయుజ్య. Well (a benediction;); safe; right; auspicious.

(ప్రకర్షే లఙ్ఘనే) ప్యతి॥ 3౯౬॥

టీ.-అతి॥అ॥ఇది, ప్రకర్షే=మిక్కిలియనునర్థమునందును,॥ఉ॥అతివృద్ధః; అతిశేతే; లఙ్ఘనే=దాటుననుటయందును,॥ఉ॥అతీతకాల స్త్వహామభుస్యేతిః; అతిశబ్దమువలన పూజయందును వర్తించును. Very; past; surpassing; excellent.

మూ॥స్వి(త్ప్ర)శ్నే చ వితర్కే చ)

టీ.-స్విత్॥అ॥ఇది, ప్రశ్నయందును, ॥ఉ॥ కస్స్విదేకాకీ చరతి; వితర్కే చ=వితర్కమునందును వర్తించును, ॥ఉ॥ అధస్స్విదాసీదుపరిస్విదాసీత్. What (interrogative); what (doubtingly)

తు(స్యాద్భేదేఽవధారణే॥

టీ.=తు॥అ॥ఇది, భేదే=భేదమునందును, ॥ఉ॥ పూజ్యాగౌః కపిలాతు పూజ్యతరా; అవధారణే=నిశ్చయమందును వర్తించును,॥ఉ॥ వేదాస్తుప్ర

మానమ్. But (indicating difference); indeed.

సకృ (త్స హైకవారే స్యాత్)

టీ.-సకృత్ ॥అ॥ ఇది,సహ=తోడననునర్థమునందును, ॥ఉ॥ దేవదత్తయజ్ఞదత్తౌ సకృద్భుఞ్జాతే; ఏకవారే= ఒకసారియనునర్థమునందును వర్తించును, ॥ఉ॥ సకృత్ప్రీయతే కన్యా. Together; once.

ఆరా (ద్దూర సమీపయోః)॥

టీ.-ఆరాత్ ॥అ॥ ఇది, దూర=దూరమునందును,॥ఉ॥ ఆరాద్గతోదృష్టిపథంవ్యతీతః; సమీపయోః=సమీపమునందును వర్తించును, ॥ఉ॥ తమర్చ్య సమారాదభివర్తమానమ్. Far; near.

మూ॥ (ప్రతీచ్యాం చరమే) పశ్చాత్

టీ.- పశ్చాత్ ॥అ॥ఇది,ప్రతీచ్యామ్=పడమటిదిక్కునందును,॥ఉ॥ పశ్చాదస్తంగతోరవిః;చరమే= వెనుకదిక్కునందును వర్తించును,॥ఉ॥ పశ్చాద్యాతి; శ్రోత్రియేభ్యః పూర్వం గీయతాం పశ్చాదితరేభ్యః. Westward; afterwards; lastly; behind.

ఉతా(ప్యర్థ వికల్పయోః)।

టీ.-ఉత॥అ॥ఇది,అప్యర్థ=అప్యర్థమునందును,॥ఉ॥ ఉతభిన్ద్యాచ్ఛిరసానిలోచ్చయమ్: ఉతదణ్డఃపతిష్యతి; వికల్పయోః=ఇటోఅటో అనువికల్పార్థమునందును వర్తించును, ॥ఉ॥ఉతపర్వతోభిద్యేత;ఉతత్వప్యేదస్త్రీ. అప్యర్థమనఁగా గృహార్థమును ప్రశ్నయును. Also; what (doubtingly); either.

(పున స్సదార్థయో)శ్శశ్వత్

టీ.-శశ్వత్ ॥అ॥ఇది,పునః=మరియు ననునర్థమునందును, ॥ఉ॥ శశ్వత్పశ్యతిశశ్వనార్గలహాగి విద్యోల్బణమ్; సదార్థయోః= ఎల్లపుడు ననునర్థమునందును వర్తించును,॥ఉ॥శాశ్వతంనైరమ్. Again; constantly; for ever.

సాక్షా(త్ప్రత్యక్షతుల్యయోః) ॥3౯౮॥

టీ.-సాక్షాత్ ॥అ॥ఇది, ప్రత్యక్ష=ప్రత్యక్షమునందును, ॥ఉ॥ సాక్షాద్దృష్టోఽసి; తుల్యయోః=సమానమునందును వర్తించును,॥ఉ॥ ఏషాసాక్షాల్లక్ష్మీః. Actually; like; in person.

మూ॥(ఖేదానుకమ్పాసన్తోష విస్మయామన్త్రణే) బత ।

టీ.- బత॥అ॥ఇది, ఖేద=ఖేదమునందును, ॥ఉ॥ అహోబత మహత్క

ష్టమ్; అనుకమ్పా=దయయందును,॥ఉ॥ మాంగోశ్రీ గృతపుత్రత్వమ్, సన్తోష=సంతోషమునందును, ॥ఉ॥ బతమూ కృ్య్ సస్కణిబ్రష్టాత్ ; విస్మయ=ఆశ్చర్యనందును, ॥ఉ॥ అహో బతాసిస్పృహణీయ వీర్యః; ఆమన్త్రణే=పిలుచుటయందును వర్తించును, ॥ఉ॥ ఏహి బత. Alas! (expressing sorrow, pity, joy, surprise); oh! (calling).

హన్త (హర్షేఽనుకమ్పాయాం వాక్యారమ్భవిషాదయోః)॥

టీ.-హన్త॥అ॥ఇది, హర్షే=సంతోషమునందును,॥ఉ॥ హన్త ప్రీతి తాత్; అనుకమ్పాయామ్=దయయందును, ॥ఉ॥ హన్త దీనః సుహృత్; వాక్యారమ్భ = వాక్యారంభమునందును, ॥ఉ ॥ హన్త తే కథయిష్యామః; విషాదయోః=దుఃఖించుటయందును వర్తించును, ॥ఉ॥ హన్త హతోస్మి గేహినః. Oh (expressing joy, compassion, grief); certainly.

మూ॥ ప్రతి(ప్రతినిధౌ వీప్సా లక్షణేత్థంభూతాఖ్యానభాగప్రతిదానయోః)।

టీ.-ప్రతి॥అ॥ఇది, ప్రతినిధౌ=సదృశార్థమునందును,॥ఉ॥ అభిమన్యుర్జగస్త్యం వాత్స్ప్రతి; వీప్సా=గుణక్రియల చేత వ్యాప్తిని పొందినవాని ప్రత్యేకముగా వ్యాపింపనిచ్ఛయించుట యనువీప్సయందును, ॥ఉ॥ వృక్షం వృక్షం ప్రతిసించతి; లక్షణ=చిహ్నమునందును, ॥ఉ॥ వృక్షం వృక్షం ప్రతి విద్యోతతే విద్యుత్ ; ఆదౌ = మొదలయినవానియందును, ఆదిపదముచేత నొకప్రకారమును బొందినవానిం గాం జేయుట యనునిత్థంభూతాఖ్యానమునందును, ॥ఉ॥ సాధుర్మాతరం ప్రతి; ప్రయోగతః=ఒకటిచ్చి మరియొకటిపుచ్చుకొనుట యను ప్రతిదానమునందును,॥ఉ॥ తిలేభ్యో మాషాన్ ప్రతియచ్ఛతి; భాగమునందును వర్తించును,॥ఉ॥ యదత్ర మాం ప్రతి స్యాత్ తద్దీయతామ్. Instead; each; towards; for; belonging to (as a portion); in exchange.

ఇతి (హేతు ప్రకరణ ప్రకాశాదిసమాప్తిషు)॥ ౮౦౦

టీ.-ఇతి॥అ॥ఇది, హేతు=కారణమునందును, ॥ఉ॥ హన్తీతి పలాయతే; ప్రకరణ=ప్రకరణమునందును,॥ఉ॥ ఇతి గాగశ్లోకహ స్తీతిజాతః; ప్రకాశ=ప్రకాశమునందును,॥ఉ॥ఇతి ప్రాణినః; ఆది=మొదలనుసర్థమునందును,॥ఉ॥ స్వేతలాశీ చేత్యచి హోవాః; సమాప్తిషు=ముగియుటయందును వర్తించును, ॥ఉ॥ఇతి ప్రథమస్సర్గః. Therefore; thus; well known as such; Etcetera; finis.

మూ॥ (ప్రాచ్యాం) పురస్తా (త్ప్రథమే పురార్థేఽగ్రత ఇత్యపి)।

టీ.-పురస్తాత్ ॥అ॥ఇది, ప్రాచ్యామ్=తూర్పుదిక్కునందును,॥ఉ॥పురస్తాదుదేతిసూర్యః;ప్రథమే=మొదలనునర్థమునందును,॥ఉ॥పురస్తాత్క్రియతే కర్మ పశ్చాత్సిధ్యతి తత్ఫలమ్;పురార్థే=తొల్లి యనునర్థమునందును, ॥ఉ॥ పురస్తాద్రామోఽభూత్ ;అగ్రతఇత్యపి=ముందర అనునర్థమునందును వర్తించును,॥ఉ॥పురస్తాత్సేనానిర్యాతి.Eastward; first; formerly; in front.

యావత్తావ (చ్చసాకల్యేఽవధౌ మానేఽవధారణే)॥౨౦౧॥

టీ.-యావత్ - తావత్ ॥అ॥ఈ౨ను, సాకల్యే=అంతయు ననునర్థమునందును,॥ఉ॥యావత్కార్యం తావత్కురు;అవధౌ=మేరయందును,॥ఉ॥యావత్ససస్యం క్షేత్రంతావత్కణ్టకైవృత్తైః పరివృతమ్;మానే=పరిమాణమునందును,॥ఉ॥యావద్దత్తం తావద్భుక్తమ్;అవధారణే=పరిమాణనిశ్చయమునందునువర్తించును,॥ఉ॥యావదమత్రంతావద్బ్రాహ్మణానామత్రయస్వ. As much as (the whole); until; as many as (number); so much (affirmative).

మూ॥ (మఙ్గలానన్తరారమ్భ ప్రశ్న కార్త్స్న్యే)ష్వథో అథ।

టీ-అథో- అథ॥అ॥ ఈ౨ను,మఙ్గల=మంగళార్థమునందును, ॥ఉ॥అథ వర్ణసమామ్నాయః; అనన్తర=తర్వాత ననునర్థమునందును, ॥ఉ॥అథప్రజనామధిపఃప్రభాతే; ఆరమ్భ=దొరకొనుటయందును, ॥ఉ॥ అథేదానీమేతన్నిరూప్యతే; ప్రశ్న=అడుగుటయందును, ॥ఉ॥ అథైకధేనోరపరాధచణ్డాద్గురోః కృశానుప్రతిమాద్బిభేషి;కార్త్స్న్యేషు=అంతయు ననునర్థమునందును వర్తించును, ॥ఉ॥ అథ చురాదయః కథ్యన్తే. Auspicious particle; after; now; what ?; all (comprehensively).

వృథా(నిరర్థకావిధ్యోః)

టీ.-వృథా॥ అ॥ ఇది, నిరర్థక=వ్యర్థమనుటయందును, ॥ఉ॥ ప్రాసాదశృఙ్గాణివృథాఽధ్యరుక్షన్; అవిధ్యోః=విధిలేక చేయుటయందును వర్తించును,॥ఉ॥ ప్రపచ్యతే స నరకే యో వృథాఽలభతే పశుమ్. In vain; improperly.

నానా (అనేకోభయార్థయోః) ॥౨౦౨॥

టీ;-నానా॥అ॥ఇది,అనేక=బహుప్రకారమునందును,॥ఉ॥నానాచేష్టైర్జలదలలితైర్నిర్గతంతంసగేన్ద్రైః; ఉభయార్థయోః = రెంటియందును

వర్తించును, ॥ఉ॥ నానాగ్రామం సమాగంతవ్యస్త్వేన. Many; both.

మూ॥ ను (పృచ్ఛాయాం వికల్పే చ)

టీ. ను॥అ॥ఇది, పృచ్ఛాయామ్=ప్రశ్నయందును, ॥ఉ॥ కోనుధావతి; వికల్పే చ = వికల్పమునందును వర్తించును, ॥ఉ॥ భీమోను ఫల్గునోను యోద్ధా. What ?; or.

(పశ్చాత్సాదృశ్యయో)రను ।

టీ.-అను॥అ॥ఇది, పశ్చాత్ = వెనుక అనునర్థమునందును, ॥ఉ॥ తమను ధావతి; సాదృశ్యయోః = సాదృశ్యమునందును వర్తించును. మూలాంతరమనుకరోతి; మరియు లక్షణేత్థం భూతాఖ్యానభాగవీప్సలయందును వర్తించును. After; like; near; severally; in regard to; a share; inferior to.

(ప్రశ్నావధారణానుజ్ఞానునయామంత్రణే) నను॥ ౨౦౩॥

టీ.-నను॥అ॥ఇది, ప్రశ్న=ప్రశ్నయందును, ॥ఉ॥ ననుస్వపిషి; అవధారణా= నిశ్చయమునంచును, ॥ఉ॥ నన్వథగచ్ఛామః; అనుజ్ఞా-- అనుమతియందును, ॥ఉ॥ నన్వాదిశ; అనునయ=ఊరడించుటయందును, ॥ఉ॥ ననుచణ్డి ప్రసీద మే; ఆమంత్రణే = సంబోధనమునందును వర్తించును, ॥ఉ॥ ననుదేవదత్త. What ?; certainly; indicating assent; a consolatory and kind expression; vocative particle.

మూ॥(గర్హా సముచ్చయ ప్రశ్న శంకా సంభావనా) స్వపి।

టీ.-అపి॥అ॥ఇది, గర్హా=నిందయందును, ॥ఉ॥ అపిసిఞ్చేత్పలాణ్డుమ్; సముచ్చయ = సముచ్చయమునందును, ॥ఉ॥ భీమోఽస్తినోఽపి; ప్రశ్న=ప్రశ్నయందును, ॥ఉ॥ అపి క్రియార్థం సులభం సమిత్కుశమ్; శంకా-అనిష్టము నూహించుటయందును, ॥ఉ॥ అప్యాగచ్ఛేద్వ్యాఘ్రః; సంభావనాసు=ఇది యిటువలె సంభవించు ననుసంభావనయందును వర్తించును, ॥ఉ॥ సముద్రమపిలఙ్ఘయేత్. Reprehensive particle; and; earnest inquiry; doubt or suspicion; possibility and likelihood; even.

(ఉపమాయాం వికల్పే) వా

టీ.-వా॥అ॥ఇది, ఉపమాయామ్=పోలికయందును, ॥ఉ॥ ఆశీవిషో వా సంక్రుద్ధః; వికల్పే=వికల్పమునందును వర్తించును, ॥ఉ॥ యజ్ఞైస్తపోభి ర్వా యజేత. Like; or, either.

సామి (త్వర్ధే జుగుప్సనే)॥ ౨౦౪॥

టీ.-సామి॥అ॥ ఇది, అర్ధే=సగమును స్థముసందును,॥ఉ॥సామినిమీలితాక్షీ; జుగుప్సనే=నిందయందును వర్తించును,॥ఉ॥సామ్యధ్యయనమనధ్యాయే. Half; blamably.

మూ॥ అమా (సహ సమీపేచ)

టీ.-అమా॥అ॥ఇది,సహ=కూడననునర్థమునందును,॥ఉ॥అమావాస్యా; సమీపేచ=సమీపమునందును వర్తించును,॥ఉ॥అమాత్యః.With; near.

కం (వారిణి చ మూర్ధ్నిచ)।

టీ.-కమ్॥అ॥ఇది, వారిణి=నీళ్ళయందును,॥ఉ॥కంజంపద్మమ్;మూర్ధ్నిచ=శిరస్సునందును, ॥ఉ॥కన్ధరా; చకారమువలన సుఖమునందునువర్తించును, ॥ఉ॥కన్దర్పః. Water; head; pleasure; ease.

(ఇ వేత్థమర్థయో) రేవం

టీ.-ఏవమ్॥అ॥ఇది, ఇవ=పోలికయందును,॥ఉ॥భానురేవంమునిర్భాతి; ఇత్థమర్థయోః=ఈప్రకారమనుటయందును వర్తించును,॥ఉ॥ఏవంవాదిని దేవర్షౌ. Like, as; thus.

నూనం (తర్కే-ర్థనిశ్చయే)　॥౨౦౫॥

టీ.-నూనమ్॥అ॥ ఇది, తర్కే=ఊహయందును,॥ఉ॥నూనమున్నమతి యజ్వనాంపతిః; అర్థనిశ్చయే=అర్థనిశ్చయమునందును వర్తించును,॥ఉ॥ క్షుద్రేఽపినూనం శరణం ప్రపన్నే; ఉత్ప్రేక్షకు ॥ఉ॥ మదనస్యేషప్రాణూనం యువతీనాం దృశశ్శితాః. Perhaps; certainly; indicating recollection.

మూ॥(తూష్ణీమర్థే సుఖే) జోషం

టీ.-జోషమ్॥అ॥ఇది,తూష్ణీమర్థే=మౌనమునందును,॥ఉ॥ఇతిజోషమవస్థితేమునౌ; సుఖే=సుఖమునందునువర్తించును,॥ఉ॥జోషమాసీతవర్షాసు. Silently; at ease.

కిం (పృచ్ఛాయాం జుగుప్సనే)।

టీ.-కిమ్॥అ॥ఇది, పృచ్ఛాయామ్=ప్రశ్నయందును, ॥ఉ॥ కింగతోఽసి; జుగుప్సనే= నిందయందును వర్తించును, ॥ఉ॥ కింరాజాయోనరక్షతి. What?; bad.

నామ (ప్రాకాశ్య సంభావ్య క్రోధోపగమ కుత్సనే)॥ ౪౭౬॥

టీ.- నామ॥ అ॥ ఇది, ప్రాకాశ్య=ఎఱుకపడఁదగిన యర్థమునందును, ॥ఉ॥ హిమాలయో నామ నగాధిరాజః; సంభావ్య=ఇట్టువలెసంభవించు ననుసర్థమునందును, ॥ఉ॥ అకీహాసీతా నామ సంభవిష్యతి; క్రోధ=కోపమునందును ॥ఉ॥ అరికం నస్య భయం నామ గోపాన్నాపసురగ్వషః, ఉపగమ=అంగీకారమునందును, ॥ఉ॥ అస్తు నామ సేనాంచిన్మ బాలి; [ప] కోపముచేతసంగీకరించుటయందును, కుత్సనే=నిందయందును వర్తించును, ॥ఉ॥ కో నామాయం ప్రలపతి విఘ్నోఽర్త్విగ్ద్విజసాం సభాయామ్. Evidently; possibly; wrath; indignant consent; reproach.

మూ॥ అలం (భూషణ పర్యాప్తి శక్తి వారణవాచకమ్)।

టీ.- అలమ్॥ అ॥ ఇది, భూషణ=భూషణమునందును; ॥ఉ॥ అలం చకారాస్య నఘూరిహాస్కరః; పర్యాప్తి=పర్యాప్తమనునర్థమునందును, ॥ఉ॥ తస్యాలమేషా క్షుదితస్య తృప్త్యై; శక్తి=సమర్థుఁడనునర్థమునందును, ॥ఉ॥ అలం దశాస్యస్య వధాయ రాఘవః; వారణవాచకమ్=చాలింపుమను నర్థమునందును వర్తించును, ॥ఉ॥ అలం వివాదేన యథా శ్రుతం త్వయా. Enough; able; prohibition; ornament.

హుం (వితర్కే పరిప్రశ్నే)

టీ.- హుమ్॥ అ॥ ఇది, వితర్కే=ఊహాయందును, ॥ఉ॥ హుం జలం మృగతృష్ణా; పరిప్రశ్నే=ప్రశ్నయందును, ॥ఉ॥ హుం దేవదత్తోఽయమ్; కోపమునందును, ॥ఉ॥ హుం సిహాన్నిసహా నాయుధిశత్రూన్; భర్త్సనంచుటయందును వర్తించును, ॥ఉ॥ హుం నిర్లజ్జమ్. Indicative of doubt and reflection; what (indicating anger, fear, dislike or reproach.)

సమయా (అన్తికె మధ్యయోః)॥

టీ.- సమయా॥ అ॥ ఇది, అన్తికె=సమీపమునందును, ॥ఉ॥ గఙ్గా సమయా వారాణసీ; మధ్యయోః=నడిమియందును వర్తించును, ॥ఉ॥ సమయా శైలయోర్నదీ. Near; within, midst.

మూ॥ పున (రప్రథమే భేదే)

టీ.- పునర్॥ అ॥ ఇది, అప్రథమే=మఱియుననునర్థమునందును, ॥ఉ॥ పునర్భాషేతు రగిస్య ఱక్షితా; భేదే = విశేషమునందును వర్తించును, ॥ఉ॥

భ్రాతృషు పునర్దీర్ఘోభవాన్. Again; but on the contrary.

నిర్నిశ్చయ నిషేధయోః) ।

టీ.-నిర్॥అ॥ ఇది, నిశ్చయ=నిశ్చయమునందును,॥ఉ॥నిర్ణయః; నిషేధయోః=నిషేధమునందును వర్తించును,॥ఉ॥ నిర్ధనః. Certainly; negation.

(స్యాత్ప్రబన్ధేచిరాతీతే నికటాగామికే)పురా॥ ౨౦౮॥

టీ.- పురా॥అ॥ ఇది, ప్రబన్ధే=వాక్యరచనయందును,॥ఉ॥ పురాణమ్; చిర=దీర్ఘకాలమునందును, ॥ఉ॥ పురాతనమ్; అతీతే = పోయినకాలమునందును, ॥ఉ॥ పురాగతః;నికట=సమీపమునందును, ॥ఉ॥పురాగచ్ఛతి; ఆగామికే=రాఁగలదానియందును వర్తించును, ॥ఉ॥ఆలోకే తేనిపతతిపురాసాఽబలావ్యాకులావా;మఱియు నెడతెగనిపారమునందును,॥ఉ॥ఉపాధ్యాయేనపురాఽధీయతేస్మ; పూర్వమనుకాలము పోయినదానియందును,॥ఉ॥ పురాతనంత్వాం పురుషంపురావిదః; ఆసన్నభవిష్యదర్థమందున్నను,॥ఉ॥గచ్ఛశీఘ్రంపురాదేవోఽవర్షతి. Ancient story; old; past; near; future;long since past; proximate future.

మూ॥ ఊరర్యురీచోరరీ (చవిస్తారేఽఙ్గీకృతౌ త్రయమ్)।

టీ.-ఊరరీ-ఉరీ[సా]ఊరీ-ఉరరీ॥అ॥ ఈమూడును, విస్తారే=విస్తారమునందును, ॥ఉ॥ అర్థిషుస్వ్యయమురీకృతకామ్యః; అఙ్గీకృతౌ = ఈయకొనుటయందును వర్తించును, ॥ఉ॥ అజ్ఞామురరీకృత్యయాతి. Expansion; assent.

(స్వర్గేచ పరలోకే) స్వర్

టీ.- స్వర్॥అ॥ఇది,స్వర్గే=స్వర్గమునందును,॥ఉ॥స్వర్నద్యాంస్నాతినారదః; పరలోకే=పరలోకమునందును, చకారమువలన జన్మాంతరమునందును, ॥ఉ॥ స్వర్గతస్యక్రియాఃకుర్యాత్పుత్రఃపరమభక్తితః; స్వర్యాతస్యహ్యాపుత్రస్యపత్నీతద్భాగమర్హతి; సుఖమునందును, ఆకాశమునందును వర్తించును. Heaven; the next world; the sky.

(వార్తా సంభావ్యయోః) కిల॥ ౨౦౯॥

టీ.-కిల॥అ॥ఇది, వార్తా=లోకవాడుకయందును,॥ఉ॥ జఘానకంసంకిలవాసుదేవః;సంభావ్యయోః=ఇది సంభవించునను సర్థమునందును, ॥ఉ॥ అర్జునఃకిలవిజేష్యతేకురూన్;మరియు, అసత్యమందును వర్తించును,॥ఉ॥గోత్రస్ఖలితంకిలాఽశ్రితమ్.News;probably; falsely indicating displeasure.

మూ॥ (నిషేధ వాక్యాలంకార జిజ్ఞాసానునయే)ఖలు।

టీ.- ఖలు॥అ॥ ఇది, నిషేధ = ప్రతిషేధమునందును, ॥ఉ॥ నిర్ధారితేర్థే లేఖ్యేనఖలుతే ఖ్యాఖలు వాచికేన; వాక్యాలంకారం=వాక్యాలంకారమునందును,॥ఉ॥అథఖలుభగవాన; జిజ్ఞాసా=తెలియగోరుటయందును,॥ఉ॥కింఖల్వధీతేపుత్త్రః,అనునయ=సమాధానము చేయుటయందును వర్తించును, ॥ఉ॥ సఖలుసఖలు నూర్థ్నే సాహసం కార్యమేతత్. Prohibition; expletive; indicating enquiry; a conciliatory expression.

(సమీపోభయతశ్శీఘ్రసాకల్యాభిముఖ్యే)ఽభితః॥ ౨౧౦॥

టీ.- అభితః॥అ॥ఇది, సమీప=సమీపమునందును, ॥ఉ॥ వారాణసీమభితో భాగీరథీ;ఉభయతః=ఇరుపార్శ్వములయందును, ॥ఉ॥తిష్ఠత్యభితః పాతుకసిద్ధసిద్ధోః; శీఘ్రమునందును, ॥ఉ॥ అభిత స్త్రాహి; సాకల్య=అంతయునను అర్థమునందును,॥ఉ॥గ్రామ స్యాభితఃక్షేత్రాణి;అభిముఖ్యే=ఎదురుగా నను అర్థమునందును వర్తించును, ॥ఉ॥ అభితః సారథిం తిష్ఠ మామేవ పరిధావతి. Near; on both sides; quickly; entirely; in front.

మూ॥ (నామప్రాకాశ్యయోః)ప్రాదుః

టీ.-ప్రాదుః॥అ॥ ఇది, నామ = నామధేయమునందును, ॥ఉ॥ పుణ్యార్ద్ధశ్ప్రాదుర్భ్యావాః; [ప] సంభావనయందును, ప్రాకాశ్యదములు = ప్రకాశించుటయందును వర్తించును, ॥ఉ॥ప్రాదురాసీద్వసుంధరా; "జన ప్రాకాశ్యయోఃప్రాదుః"అనిపాఠముగలదు. Name; appearance.

మిథో(ఽన్యోన్యం రహస్యపి)।

టీ.-మిథః॥అ॥ ఇది, అన్యోన్యమ్ = తమలోతమనను అర్థమునందును, ॥ఉ॥వాసిష్ఠకౌణ్డిన్యసుత్రావసినామిథోనవివాహ్యౌః: రహస్య=ఏకాంతమునందును వర్తించును, ॥ఉ॥మిథస్త్వదాభాషణలోలుపం మనః;మిథఃకృతే మన్మథపశునాశ్రీః. Mutually; in private.

తిరో (ఽన్తర్ధౌ తిర్యగర్థే)

టీ.-తిరస్॥అ॥ఇది, అన్తర్ధా=కప్పుటయందును,॥ఉ॥గృహ్ణన్ పుష్పం తిరోధత్తే; తిర్యగర్థే=అడ్డముగానను అర్థమునందును వర్తించును,॥ఉ॥ గతంతిరశ్చీనమనూరుసారథేః. Concealment; awry.

హా (విషాద శుగార్తిషు)॥౨౧౧॥

టీ.-హా॥అ॥ ఇది, విషాద=వ్యథపడుటయందును,॥ఉ॥పుణ్యా_స్తే పుర మేవహా ప్రవిశతి త్రుద్ధో మునిర్భ్యాన్తవః; శుక్=శోకమునందును,॥ఉ॥హా ప్రియే జనక రాజపుత్రి;ఆ_ర్తిషు=పీడయందును వ_ర్తించును,॥ఉ॥హాహా తోఽస్మి. Alas!; regret.

మూ॥అహ (హేత్వద్భుతే ఖేదే)

టీ.-అహహ[ప]అహహా॥అ॥ఇది,అద్భుతే=ఆశ్చర్యమునందును, ॥ఉ॥ అహహానుహతాం నిస్సీమానశ్చరిత్ర విభూతయః; ఖేదే = వ్యసనపడుట యందునును వ_ర్తించును,॥ఉ॥అహహా కష్టమపణ్డిత తావిధేః,॥ఉ॥అహహా భిక్షుమాణోఽపి క్షుధా సంపీడ్యతే జనః. Indication of wonder, of pain or fatigue.   హి (హేతా నవధారణే)।

టీ.-హి॥అ॥ఇది, హేతౌ=కారణమునందును, ॥ఉ॥జానామ్యగ్ని రిహా _స్తీతి మహాన్ధూమో హి దృశ్యతే; అవధారణే=నిశ్చయమునందును వ_ర్తించును,॥ఉ॥చన్ద్రో హి శీతః; పరుషో_క్తికథం తస్మిన్ బ్రూహి త్వం హి తపోధన. Because; indeed; what.

{ ఇతి నానార్థావ్యయవర్గః=అనేకార్థములు
గల అవ్యయపదసమూహము ముగిసెను. }

చిరాయ చిరరాత్రాయ చిరస్యాద్యాశ్చిరార్థకాః ॥ ౪౧ ౨॥

టీ॥ చిరాయ-చిరరాత్రాయ-చిరస్య॥అ॥ఈ 3 ను ఆద్యశబ్దముచేత,చిరమ్-చిరేణ-చిరాత్,అను నవ్యయములును, చిర=బహుకాలమను,అర్థకాః=అర్థమునందును వ_ర్తించును,తెనవనుట,॥ఉ॥చిరాయసంతర్ప్య సమిద్భిరగ్నిమ్; చిరరాత్రాయ సంచితాః; చిరస్యదృష్టేవ న్మృతోత్థితేవ; చిరం ససహాతే సాతుం సౌఖ్యం ఖేదశబ్దయా; చిరేణ నాభిం ప్రథమోదబిన్దవః; చిరాత్సుతస్పర్శరసజ్ఞతాంయయౌ. Long time.

మూ॥ ముహుః పునఃపున శ్శశ్వ దభీక్ష్ణ మసకృ (త్సమాః)।

టీ.- ముహుః-పునఃపునః-శశ్వత్-అభీక్ష్ణమ్-అసకృత్॥అ॥ఈ 5 ను, సమాః=సమానార్థకములు,అనగా మాటికిమాటికి అను నర్థమునందు వర్తించును,॥ఉ॥అనేకేషూనాణాం మహతీం ముహుర్ముహుః;పునఃపునస్సూతనిషిద్ధ చాపలమ్; సస్యస్సృ_ష్టిరమాంశశ్వత్ ;అభీక్ష్ణమాస్వాలయతీవ కుమ్భమ్; అసకృదసనగీతం గీతమాకర్ణయ_స్తః.Again and again;frequently.

ప్రాగ్ఝటిత్యఞ్జసాఽహ్నాయ ద్రాఙ్మఙ్క్షు సపది (ద్రుతే) ॥౪౧౩॥

టీ.- ప్రాక్-ఝటితి [పా] ఝటిటి-అఞ్జసా-అహ్నాయ-ద్రాక్-మఙ్క్షు-సపది॥ అ॥ ఈరెను, ద్రుతే=శీఘ్రమను నర్థమునందు వర్తించును, ॥ఉ॥ ప్రాగ్వ యో యాతి దేహినామ్; సుతిశితమత్యస్తదుర్భరం ఝటితి; అఞ్జసాయాతి తురగః; అహ్నాయ తాన నగుణేన తమూనిగ స్తమ్; ద్రాగ్వివృత్తి సుఖంతవ ప్రియో; మఙ్క్షూదపాగపరితశిపటుత్తైగణానామ్; వచన స్తస్యసప ది క్రియా కేవల ముత్తరమ్. Soon; instantly.

మూ॥ బలవత్సుష్ఠు కిముత స్వత్యతీవ (చ నిర్భరే)।

టీ.-బలవత్-సుష్ఠు-కిముత-సు-అతి - అతీవ ॥అ॥ ఈ ఆరును, నిర్భరే= మిక్కిలియను నర్థమునందు వర్తించును, ॥ఉ॥ పునర్వశితా బలవన్ని గృహ్య; సుష్ఠుపీతం మయాఘృతమ్; కిముతాధ్యక్షకృతంకార్యమ్; సువృష్టిస్సస్యవర్ధనీ; అతివృష్టి రనావృష్టిః; అతీవ శోభతే రాజా. Much; very.

పృథగ్వినాఽన్తరేణ ర్తేహిరు న్నానా (చ వర్జనే)॥ ॥౪౧౪॥

టీ.-పృథక్-వినా-అన్తరేణ-ఋతే-హిరుక్-నానా ॥ అ॥ ఈ ఆరును, వర్జనే=అది తప్పించియనుటయందు వర్తించును, ॥ఉ॥ కించిద్దత్వా పృథక్క్రియామ్; ఋణమప్యుత్సహతే సమాంసినా; అన్తరేణ మతంనాస్తి సుఖం సంసారిణాం భువి; ఋతేరనేః తాతియోగం తమేతి కః; హిరుక్కర్మ సమోక్షఃస్యాత్; నానాపిష్టం మూసిదో నాస్తిదేవః. Without; except.

మూ॥ యత్తద్యత స్తతో (హేతౌ)

టీ.-యత్-తత్-యతః-తతః ॥అ॥ ఈ నాలుగును, కారణమునందు వర్తించును,॥ఉ॥యద్విద్యాసు ప్రగల్భోఽసి తత్సుభైరపి పూజ్యసే; యతో గఙ్గాఽమ్భసిస్నాత స్తతోనిష్కల్మషోనరః. Because; therefore.

(అసాకల్యేతు) చిచ్చన।

టీ.-చిత్-చన ॥అ॥ ఈ రెండును, అసాకల్యే=కొంచెమను నర్థమునందు వర్తించును,॥ఉ॥కరోతి కించిదభ్యాసాత్, అన్నప్ర కుశలైరేయం నకించన ధనం సఖా. కించిత్=Some; కశ్చన=Somebody.

కదాచి జ్జాతు

టీ.-కదాచిత్-జాతు ॥అ॥ ఈ రెండును, ఒకానొకప్పుడు అను నర్థము

నందు వర్తించును.॥ఉ॥కదాచి దాసన్నసఖీముఖేనసా; నజాతుకామఃకి కామానా ముపభోగేన శామ్యతి. Sometimes.

సార్ధం(తు) సాకం సత్రా సమం సహ॥ ౪౧౫ ॥

టీ.-సార్ధమ్-సాకమ్-సత్రా-సమమ్-సహ ॥అ॥ ఈ౫ను, తోడ నను నర్థమునందు వర్తించును,॥ఉ॥సార్ధముద్ధవసీరిభ్యామ్; సాకం శక్తిధరేణ తత్ర భవతో దేవాధ్వవానీపతేః;సత్రాకలత్రేణ సుఖంసమశ్ను తే;సమంవ ధూభిర్వలభీర్వ్యవానః; నిఃశ్వాసహామంసహరత్నభాభిః.Together with.

మూ॥ (అనుకూల్యార్థకం) ప్రాధ్వం

టీ.-ప్రాధ్వమ్॥అ॥ ౧, అనుకూల్యే=అనుకూలతయను, అర్థకమ్=అర్థ ముగలది అనఁగా బంధన హేతుకమైన యానుకూల్యమునందు వర్తిం చును. ॥ఉ॥ నవ్యేతరం ప్రాధ్వ మితః ప్రయుక్తే. Conformity.

(వ్యర్థకేతు) వృథా ముధా।

టీ.-వృథా-ముధా॥ ఈ౨ను, వ్యర్థకే=వ్యర్థమనునర్థమందు వర్తిం చును,॥ఉ॥ప్రయుక్త మప్యస్త్ర మితో వృథా స్యాత్; తత్ర భ్రమత్యేవ ముధామడక్షిః. In vain.

ఆహో ఉతాహో కిముత (వికల్పే) కిం కి ముత చ॥౪౧౬॥

టీ.-ఆహో [హా] అహో-ఉతాహో-కిముత-కిమ్-కిము-ఉత ॥అ॥ ఈ౬ను, వికల్పే=వికల్పమునందు వర్తించును, ॥ఉ॥ స్థాణు రయ మాహోపురుషః; ఉతాహోస్విద్ధ్వ ఫ్రోరాజా నలఃపరపురంజయః; కిముత త్వం శివో బ్రహ్మ; స్థాణురయం కింపురుషః; కిము తేకార్యము తాన్యదీయకార్యమ్. Either, or (indicating deliberation.)

మూ॥ తు హి చ స్మ హ వై (పాదపూరణే)

టీ.-తు-హి-చ-స్మ-హ-వై ॥అ॥ ఈ౬ను, పాదపూరణే=పాదపూర ణమునందు వర్తించును,॥ఉ॥రామస్తులక్ష్మణంప్రాహ; అహంహియాస్యే నగరమ్; సచప్రాహచరాజానమ్; మయాస్మభుక్తం నహసా; రామం హప్రాహలక్ష్మణః; తేనవై రాక్షసో హతః. Epletives.

(పూజనే) స్వతి।

టీ.-సు-అతి ॥అ॥ ఈ౨ను, పూజనే=పూజార్థమందు వర్తించును, ॥ఉ॥ సుపక్షా అతిపక్షాశ్చ. Particles of praise and reverence.

దివాఽ(హ్నీత్య)

టీ.-దివా॥అ॥౧,అహ్నీతి=పగటియుం దనునర్థమునందు వర్తించును, ॥ఉ॥ కేచిద్దివా తథారాత్రౌ ప్రాణిన స్థూల్యదృష్టయః. By day.

(థ) దోషా(-న) క్తం(చ రజనా వితి)॥ ౪౧౭॥

టీ.-దోషా-నక్తమ్॥అ॥ ఈ ౨ను, రజనావితి=రాత్రియం దనునర్థము నందు వర్తించును, ॥ఉ॥ చోరా దోషా యాయుఃపథి; నక్తమూపాన భూమిష్ఠః. By night.

మూ॥ (తిర్యగర్థే) సాచి తిరో(ఽప్య) Crooked, bent; awry.

టీ.-సాచి-తిరః॥అ॥ ఈ ౨ను, తిర్యక్=అడ్డముగానను, అర్థే=అర్థము నందు వర్తించును,॥ఉ॥ సాచిలోచనయుగం నమయ స్త్రీ; తిరోఽఞ్చతి.

(థ సంబోధ నార్థకాః।

స్యుః) ప్యా డ్పా డఙ్గ హే హై భోః

టీ.-ప్యాట్-పాట్ [పా] ఫాట్-అఙ్గ-హే-హై-భోః [పా] భో॥అ॥ ఈ౬ను, సంబోధనార్థకాః=సంబోధనార్థములు సంగ.. వర్తించును, ॥ఉ॥ ప్యాట్ పుత్త్రి పరసర్వదా; పాట్ప్రియే హేహ్యహిమస్థిరమ్; ఫాట్సఖేఫలి తశ్చ్యాతః; శ్రూయతామఙ్గవామపి; హేఽసటోఽ్హ్య మమాహార; హైవృ షుకింకమ్పసే; భోస్సుప్తద్వీపన గ్ననోరాజాంస క్షేతయధ్వమ్; భోరావణో త్తిష్ఠ మహాగ్రతోయుధి. Vocative particles.

స్సమయా నికషా హిరుక్॥

టీ.-సమయా-నికషా-హిరుక్॥అ॥ ఈ ౩ను, సమీపార్థమునందు వర్తించును, ॥ఉ॥ సమయా పర్వతం నదీ; విలఙ్ఘ్య లఙ్కా నికషా హ నిష్యతి; పర్వతస్య హిరుఙ్నదీ; సమయా-నికషా-ఈ-౨ను, మధ్యము నందు వర్తించునని కొందఱు. Near; midst.

మూ॥ (అతర్కితే తు) సహసా

టీ.-సహసా॥అ॥౧,అతర్కితే=విచారింపక యనునర్థమునందువర్తిం చును, ॥ఉ॥ సహసా విదధీత న క్రియామ్. Inconsiderately; suddenly.

(స్యాత్)పురః పురతో౽గ్రతః।

టీ.-పురః-పురతః-అగ్రతః॥అ॥ ఈ౩ను, ముందర సనునర్థమునందు వర్తించును, ॥ఉ॥ పురస్స్థితా మమిమీత లోచనే; నాసీరధూలి ధవ

లాః పురతః ప్రయాన్తి; ప్రత్యర్థినో౽గ్రతో లేఖ్యమ్. Before, in front.

స్వాహా (దేవ హవిర్దానే) శ్రౌష డ్వౌష డ్వష ట్స్వధా॥౨౧౯॥

టీ.-స్వాహా-శ్రౌషట్-వౌషట్-వషట్-స్వధా ॥అ॥ ఈ ౫ను, దేవ=దేవతలకు, హవిః=హవిస్సుయొక్క, దానే=ఇచ్చుటయందు వర్తించును, ॥ఉ॥ అగ్నయే స్వాహా ; అస్తు శ్రౌషట్ ; శిఖాయై వౌషట్ ; వషట్కరోతి; స్వధా పితృభ్యః. Invocations with the offerings made to the gods or manes.

మూ॥ కించి దీష న్మనా (గల్పే)

టీ.-కించిత్-ఈషత్-మనాక్ ॥అ॥ ఈ ౩ను, అల్పే=ఇంచుకంతయనుటయందు వర్తించును, కొంచెమనుట. ॥ఉ॥ కించిత్కుఞ్చితమూర్ధజః; ఈషదుష్ణం పయః పిబ, మనాగ్విహాస్య సన్తుష్టః. A little.

ప్రేత్యాముత్ర (భవాన్తరే)।

టీ.-ప్రేత్య-అముత్ర ॥అ॥ ఈ ౨ను, భవాన్తరే=జన్మాంతరమునందు వర్తించును, ॥ఉ॥ ప్రేత్య స్వర్గేమహీయతే; ఇహ చాముత్ర చ ఫలం. In the next life.

వ ద్వా యథా తథే వైవం(సామ్యే)

టీ.-వత్-వా-యథా-తథా-ఇవ-ఏవమ్॥అ॥ ఈ ౬ను, సామ్యే=పోలికయందు వర్తించును, ॥ఉ॥ సోమవత్ప్రియదర్శనః; పుష్పేషుశ్రైర్లమ్బిత లోచనైర్వా; తస్యార్థస్య యథౌషధమ్; యథా చైత్ర స్తథా మైత్రః; ఇన్దుఃక్షీరనిధావివ ; అగ్నిరేవం ద్విజో భస్మసాత్కుర్యాదవమానితః. As; like.

అహాహా హీ (చ విస్మయే)॥౨౨౦॥

టీ.-అహాహా-హీ॥అ॥ ఈ ౨ను, విస్మయే=ఆశ్చర్యమునందు వర్తించును, ॥ఉ॥ అహాహా మే సౌభాగ్యం మమ చ భవభూతేశ్చ భణితౌ; హతవిధిలసితానాం హీ విచిత్రో విపాకః. Ah! (indicating surprise.)

మూ॥ (మౌనే తు) తూష్ణీమ్ తూష్ణీకాం

టీ.-తూష్ణీమ్-తూష్ణీకామ్॥అ॥ ఈ ౨ను, మౌనే=మౌనమునందు వర్తించును, ॥ఉ॥ మునిస్తూష్ణీమాస్తే ; జపన్నాస్తే మునిస్త్వేవం తూష్ణీకాం జలమధ్యగః. Silently.

సద్యస్సపది(తత్క్షణే)।

టీ.-సద్యః-సపది॥అ॥ఈ రెండును, తత్క్షణే=అప్పుడను నర్థమునందువర్తించును, ॥ఉ॥ సద్యశ్శిపతతిమాంసేన; సపది ప్రదహాత్యేష సేతీశోఽగ్నిః. Instantly.

దిష్ట్యా సముపజోషం (చేత్యానన్దే)

టీ.-దిష్ట్యా-సముపజోషమ్ ॥అ॥ ఈ రెండును, ఆనన్దే=సంతోషమునందు వర్తించును, ॥ఉ॥ దిష్ట్యా త్వమసి మేధావీ; సముపజోషం భవాన్జయతి. కొందఱు, దిష్ట్యా-శమ్-ఉపజోషమ్-అని మూఁడుపేళ్లుగాఁ జెప్పిరి, ॥ఉ॥ శఙ్కరశ్శంకరోతు నః; ఉపజోష మిహాస్యతే. Indication of joy.

ఽథాన్తరేఽన్తరా॥౪౨౧॥

మూ॥ అన్తరేణ (చ మధ్యే స్యుః)

టీ.-అన్తరే-అన్తరా-అన్తరేణ ॥అ॥ ఈ మూడును, మధ్యే=నడుమ ననుట యందు, స్యుః = వర్తించును, ॥ఉ॥ ఆనయోరన్తరేజాతాః; అన్తరా త్వాం చ మాం చ కమణ్డలుః; మృణాలసూత్రామల మన్తరేణ స్థితశ్చలచ్చామరయోర్ద్వయం సః; Between; amidst.

ప్రసహ్య (తు హఠార్థకమ్)।

టీ.-ప్రసహ్య॥అ॥ ౧, హఠార్థకమ్=బలాత్కారమునందు వర్తించును, ॥ఉ॥ ప్రసహ్య విత్తాని హరన్తి చోరాః. Forcibily; violently.

(యుక్తే ద్వే) సాంప్రతం స్థానే Properly.

టీ.-సాంప్రతమ్-స్థానే॥అ॥, ద్వే = ఈ రెండును, యుక్తే= యుక్తమను నర్థమునందు వర్తించును,తగుననుట.॥ఉ॥స్వయంఛేత్తుమసాంప్రతమ్;సంప్రత్యసాంప్రతంవక్తుముక్తేముసలపాణినా;స్థానేభవానేకనరాధిపస్సన్.

ఽభీక్ష్ణం శశ్వ (దనారతే)॥౪౨౨॥

టీ.-అభీక్ష్ణమ్-శశ్వత్ ॥అ॥ ఈ రెండును, అనారతే=ఎల్లప్పుడును నర్థమునందు వర్తించును, ॥ఉ॥ అభీక్ష్ణముష్ణైరపి తస్య సోష్మణః; శశ్వద్యాతి. Continually. Perpetually.

మూ॥ (అభావే) నహ్యనో నా(ఽపి)

టీ.-నహి-అ-నో-న॥ ఈ ౪ అవ్యయములును అపిశబ్దమువలన, అన-అనునదియు, అభావే= లేదనుటయందును, కాదనుటయందును వర్తించు

ను, ॥ఉ॥ నహి స్వాత్మారామం విషయమృగతృష్ణా భ్రమయతి; అవిప్ర ఇభాష సే; నోచక్రే కింశుకాలాః; నమే కించన దహ్యతే. No; not.

Negative and prohibitive. మాస్మ మా ఽలం (చవారణే)।

టీ.-మాస్మ-మా-అలమ్॥అ॥ ఈమూడును, వారణే=వద్దనుటయందువర్తించును, ॥ఉ॥ సౌధోత్సఙ్గప్రణయవిముఖో మాస్మభూ రుజ్జయిన్యాః; మాభూదాశ్రమపీడేతి; అలం మహీపాల తవ శ్రమేణ.

(పక్షాన్తరే) చేద్యది చ

టీ.-చేత్-యది॥అ॥ఈ రెండును, పక్షాన్తరే=పక్షాంతరమునందువర్తించును. ఇట్టువలెనైననను ట, ॥ఉ॥ సత్యం చేత్తపనా చకిమ్; శుచిమనో యద్యస్తితీర్థేనకిమ్. If.

(తత్త్వే) త్వద్ధాఽఞ్జసా (ద్వయమ్)॥

టీ.-అద్ధా-అఞ్జసా॥అ॥, ద్వయమ్ = ఈ రెండును, తత్త్వే= సత్యమను నర్థమునందు వర్తించును,॥ఉ॥ ఆరాధితోఽద్ధామనురప్సరోభిః; అఞ్జసేతి గురుడుగి కచగ్రహైః. Truly.

మూ॥ (ప్రకాశే) ప్రాదు రావి (స్స్యాత్)

టీ.-ప్రాదుః-ఆవిః ॥అ॥ ఈ రెండును, ప్రకాశే = అగపడుటయందువర్తించును, ॥ఉ॥ ప్రాదురాసీ ద్వసుంధరా; ఆవిర్బభూవ కుశగర్భముఖం మృగాణాం యూథమ్. Apparent.

ఓ మేవం పరమం (మతే)।

టీ.-ఓమ్-ఏవమ్-పరమమ్॥అ॥ఈమూడును, మతే=అంగీకరించుటయందు వర్తించును, ॥ఉ॥ ఓమిత్యుక్తవతోఽథ శార్ఙ్గిణఇతి; ఏవంయదాత్థభగవన్; తతఃపరమ మిత్యుక్త్వా. Yes.

సమన్తత (స్తు)పరిత స్సర్వతో విష్వ (గిత్యపి)॥ ౪౨౪॥

టీ.-సమన్తతః-పరితః-సర్వతః-విష్వక్ ॥అ॥ ఈరను, ఇత్యపి అన్నందున విశ్వతః-సమంతాత్-అనునదియు అంతటను అనునర్థమునందు వర్తించును,॥ఉ॥సమన్తతోవర్షతి మేఘసఙ్ఘః; ఆయాన్తిపరితఃశ్రియః; స్వంసర్వతోగామిచ సాధకంచ; విష్వక్తటేషు పతతి స్ఫుటమన్తరిక్షమ్. All around. Every way.

మూ॥ (అకామానుమతౌ) కామమ్

టీ.-కామమ్॥అ॥ ౧, అకామ=మనసురాక, అనుమతౌ = అంగీకరించుటయందు వ ర్తించును, ॥ఉ॥ కామం నృపా స్సన్తు సహస్రశో౽న్యే. Acquiescing with reluctance. కొందఱు 'అకామానుమతౌ' అనుపాఠముసంగీకరించిమిక్కిలి యంగీకరించుటయందు వ ర్తించు ననిరి. Willing compliance.

(అసూయోపగమే)౽స్తు(చ)।

టీ.-అస్తు-చకారమువలన-భవతు॥అ॥ ఈ_రెను, అసూయోపగమే=ఓర్వమిచేత, ఉపగమే=పొందుటయందు, అనఁగాఁ గోపముచే సంగీకరించుటయందు వ ర్తించును, ॥ఉ॥ ధ్యానస్సేన దశాననిప్రహారతే మత్ప్రియసీమస్తువా ; భవతు భవ త్వసుహృజ్జనస్య కామః. Be it so (implying regret in the acquiescence.)

నను చ (స్యాద్విరోధోక్తౌ) Indicating contradiction.

టీ.-నను చ॥అ॥౧.విరోధ=ఒకఁడు పలికినందులకు విరుద్ధముగా,-ఉక్తౌ=పలుకుటయందు వ ర్తించును,॥ఉ॥ననుచాత్ర సొరగాగమణికథంభవతి.

కచ్చి (త్కామప్రవేదనే)॥ర_౨౫॥

టీ.-కచ్చిత్॥అ॥౧, కామ=ఇష్టార్థమును, ప్రవేద నే=తెలియఁజేయుటయందు. అనఁగా నిష్టార్థప్రశ్నయందు వ ర్తించును, ॥ఉ॥ కచ్చిజ్జీవతి మే మాతా. I hope.

మూ॥ నిష్షమం దుష్షమం (గర్హ్యే) Improperly; unseasonably.

